


RNI No. APTEL/2008/23088

# తెలంగాణ పత్రిక

TELANGANA PATRIKA
TELUGU DAILY

తెలుగు దిన పత్రిక

నిజం మా విజన్

Epaper.Telanganapatrika.in

ఎడిటర్ : బూర్ల వెంకన్న   కరీంనగర్   సంపుటి : 17   సంచిక : 83   గురువారం , జూలై 10 , 2025 ,   పేజీలు -20   వెల : 5/-


## పాఠశాల్లలో మధ్యాహ్నభోజనానికే కరువు

### మాజీమంత్రి హరీష్ రావు విమర్శలు

**హైదరాబాద్,జూలై9:** రాష్ట్రంలోని కాంగ్రెస్ ప్రభుత్వం పాఠశాలల్లో మధ్యాహ్నభోజనం పెట్టలేని దుస్థితిలో ఉందని మాజీ మంత్రి, బిఆర్ఎస్ ఎమ్మెల్యే హరీశ్‌రావు విమర్శించారు. విద్యార్థుల కడపునింపని సీఎం.. విజన్ 2047 గురించి మాట్లాడుతున్నారని ఎద్దేవా చేశారు. విద్యా వ్యవస్థను నిర్వీర్యం చేసిన ఘనత కాంగ్రెస్ ప్రభుత్వానికే దక్కుతుందని మండిపడ్డారు. మధ్యాహ్న భోజనం బిల్లులు 3 నెలలుగా చెల్లించలేదు. మెనూ ప్రకారం పోషకాలతో కూడిన భోజనం అందించాల్సి ఉన్నప్పటికీ ప్రభుత్వ అలసత్వం వల్ల ఎక్కడా అమలు కావడం లేదు. విద్యార్థులకు ఒకపూట అన్నంపెట్టే పరిస్థితిలో కూడా లేరా? మంత్రి లేని అనాథగా విద్యాశాఖ ఇంకెన్నాళ్లు ఉండాలి విద్యాశాఖ చూసేందుకు కాంగ్రెస్‌లో సమర్థమైన మంత్రి లేరా అని హరీశ్‌రావు ప్రశ్నించారు.

## తెలంగాణకు కేసీఆర్
# మరణశాసనం రాశారు

**కాళేశ్వరంపై వాస్తవాలతో కూడిన నివేదికను మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి వివరించారని చెప్పిన సీఎం రేవంత్**

**హైదరాబాద్,తెలంగాణ పత్రిక :** చచ్చిపోయిన బీఆర్ఎస్ పార్టీని బతికించుకోవడానికే కేసీఆర్ నానా పాట్లు పడుతున్నారని సీఎం రేవంత్ రెడ్డి అన్నారు. కాళేశ్వరంపై వాస్తవాలతో కూడిన నివేదికను మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి వివరించారని చెప్పిన సీఎం రేవంత్, నివేదికల వాస్తవ పరిస్థితులను కేంద్రం ఎదుట ఉంచామన్నారు. తెలంగాణ సాధన కోసం ఎంతోమంది కొట్లాడారని, తెలంగాణ వచ్చాక కేసీఆర్ పదేళ్లు ముఖ్యమంత్రిగా ఉన్నారని రేవంత్ గుర్తు చేశారు.గత ప్రభుత్వ నిర్ణయాల వల్లే తెలంగాణకు నష్టం వాటిల్లిందని సీఎం రేవంత్ అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వంపై అసత్య ప్రచారం చేస్తున్నారని, కాంగ్రెస్ రెండేళ్ల పాలనలో తెలంగాణ నష్టపోయినట్లు దుష్ప్రచారం చేస్తున్నారని రేవంత్ మండిపడ్డారు. కృష్ణా జలాలపై అసెంబ్లీలో చర్చిద్దామని కేసీఆర్‌కు సూచించానని, సవాల్ చేయలేదని సీఎం రేవంత్ స్పష్టత ఇచ్చారు.కేసీఆర్ పాలనలోనే కృష్ణా, గోదావరి జలాల్లో తెలంగాణకు తీవ్ర నష్టం వాటిల్లిందని సీఎం రేవంత్ చెప్పారు. నీళ్లు, నిధుల శాఖలను కేసీఆర్ కుటుంబమే పదేళ్లు నిర్వహించిందని గుర్తు చేసిన సీఎం రేవంత్.. చచ్చిపోయిన బీఆర్ఎస్ పార్టీని బతికించుకోవడానికే కేసీఆర్ నీళ్ల సెంటిమెంట్ రేపుతున్నారన్నారు.ఇంకా సీఎం రేవంత్ ఏమన్నారంటే.. 'ఒకాయన ప్రెస్ క్లబ్‌కి వెళ్లి చర్చకు రమ్మని సవాల్ చేశారు. వీధులు, క్లబ్బులు, పబ్బుల్లో కాకుండా అసెంబ్లీలో చర్చకు రమ్మన్నాం. ఆయన పేరు చెప్పడం కూడా నా స్థాయికి తగదు. కృష్ణా జలాల్లో తెలంగాణకు 299 లు చాలని కేసీఆర్ సంతకం చేశారు. బేసిన్లు లేవు, భేషజాలు లేవు.. గోదావరి నీరు కూడా రాయలసీమకు.. తరలించుకోండని జగన్‌కి



కేసీఆర్ సలహాలు ఇచ్చారు. పదేళ్ల పాలనలో జల విద్యుత్ ప్రాజెక్టులను నిర్వీర్యం చేశారు. రూ.1000 కోట్లు ఖర్చు చేసి ఉంటే పూర్తయ్యేది. పాలమూరు-రంగారెడ్డి అంచనాలు పెంచి కూడా పూర్తి

మిగతా 2లో...




**విండ్‌హుక్:** ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ కి మరో అరుదైన గౌరవం లభించింది. నమీబియా పర్యటనలో ఉన్న ఆయనకు ఆ దేశ అత్యున్నత పౌర పురస్కారం 'ఆర్డర్ ఆఫ్ ది మోస్ట్ ఏన్షియంట్ వెల్‌విచ్చియా మిరాబిలిస్'ను ప్రధానం చేశారు. నమీబియా అధ్యక్షురాలు డాక్టర్ నెటుంబో నంది-ఎన్‌ద్వైతా ఈ అవార్డును మోదీకి అందజేశారు. నమీబియాతో పాటు ప్రపంచ శాంతి, న్యాయం, సామాజిక ఆర్థిక అభివృద్ధికి మోదీ చేసిన సేవలను అధ్యక్షురాలు ప్రశంసించారు.నమీబియా అత్యున్నత పౌర పురస్కారం 'వెల్‌విచ్చియా మిరాబిలి'తో అందుకోవడం చాలా ఆనందంగా ఉందని మోదీ అన్నారు. నమీబియా అధ్యక్షురాలు, ప్రభుత్వం, ప్రజలకు కృతజ్ఞతలు తెలిపారు. భారతదేశంలోని 140 కోట్ల మంది భారతీయుల తరపున ఈ పురస్కారాన్ని అందుకుంటున్నానని చెప్పారు.

మిగతా 2లో...

## ఆ ఉద్యోగాలపై తెలంగాణ ప్రభుత్వం కీలక నిర్ణయం




**హైదరాబాద్ తెలంగాణ పత్రిక :** కాంట్రాక్ట్ అండ్ ఔట్ సోర్సింగ్ ఉద్యోగాలపై తెలంగాణ ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. గత కేసీఆర్ ప్రభుత్వ హయాంలో నియామకం చేసిన కాంట్రాక్ట్ అండ్ ఔట్ సోర్సింగ్ ఉద్యోగాలపై సమీక్షించాలని ఈ మేరకు రేవంత్

మిగతా 2లో...

## ఆర్టికల్ 326 ప్రకారమే ఓటర్ల జాబితా రివిజన్: ఈసీ




**న్యూఢిల్లీ:** బిహార్‌లో ఎన్నికల జాబితా రివిజన్ వివాదం ముదురుతుండటంతో ఎన్నికల కమిషన్ మరోసారి స్పష్టత ఇచ్చింది. బిహార్‌లో ప్రస్తుతం నిర్వహిస్తున్న ప్రత్యేక విస్తృత సమీక్ష చట్టపరంగానే జరుగుతోందని తెలిపింది. తమ వాదనకు బలం చేకూరేలా రాజ్యాంగంలోని 326వ నిబంధనకు చెందిన స్నాప్‌షాట్‌ను సామాజిక మాధ్యమం 'ఎక్స్'లో పోస్ట్ చేసింది. బిహార్ అసెంబ్లీ ఎన్నికలకు ముందు ఓటర్ లిస్ట్‌ను తారుమారు చేసే ప్రయత్నంలో భాగంగానే ప్రత్యేక విస్తృత సమీక్షకు ఈసీ ఆదేశాలిచ్చిందంటూ 'ఇండియా'

మిగతా 2లో...



సిగాచి పరిశ్రమ పేలుడు ఘటన..

## తెలంగాణ ప్రభుత్వం కీలక నిర్ణయం

**సంగారెడ్డి తెలంగాణ పత్రిక :** సిగాచి పరిశ్రమ పేలుడు ఘటనలో ఆచూకీ లభించని ఎనిమిది మంది కార్మికులపై తెలంగాణ ప్రభుత్వంకీలక నిర్ణయం తీసుకుంది. ఈ మేరకు సంగారెడ్డి జిల్లా అడిషనల్ కలెక్టర్ చంద్రశేఖర్ ఓ ప్రకటన విడుదల చేశారు. ఇక ఎనిమిది మంది కార్మికుల ఆచూకీ లభించడం అసాధ్యమని అధికారులు తేల్చివేశారు. రాహుల్,

మిగతా 2లో...



## పారదర్శకంగా మైనింగ్ ప్రక్రియ

- మైనింగ్ ఆదాయంపై పూర్తి అకౌంటబులిటీ
- కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి వ్యాఖ్య

వివరాలు 2లో

ఫలించిన సిఎం రేవంత్ అభ్యర్థన

## తోణం యూరియా సరఫరాకు నడ్డా ఆదేశం

**న్యూఢిల్లీ,తెలంగాణ పత్రిక :** యూరియా కోటా పెంచాలని ఇటీవల దిల్లీ పర్యటనలో తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డి చేసిన విజ్ఞప్తిపై కేంద్ర ప్రభుత్వం సానుకూలంగా స్పందించింది. ఎరువుల కొరత లేకుండా రాష్ట్రానికి సహకరిస్తామని తెలిపింది. ఈ మేరకు రాష్ట్ర అవసరాల మేరకు ఎరువులను సరఫరా చేయాలని కేంద్ర రసాయనాలు, ఎరువుల శాఖ మంత్రి జేపీ నడ్డా ఆదేశాలు జారీ చేశారు. యూరియాను సాగేతరాలకు మళ్లించకుండా చూడాలన్నారు. అన్ని జిల్లాలకు యూరియా పంపిణీ చేసేలా చూడాలని సూచించారు.



మిగతా 2లో...

సిగాచీ ఘటనలో

## ఆచూకీ లేని 8మంది



- వారు మరణించినట్లుగా ప్రకటించిన అధికారులు
- కాలి బూడిదై ఉంటారని వెల్లడి..కుటుంబాలకు సమాచారం

**హైదరాబాద్,తెలంగాణ పత్రిక :** సిగాచీ పరిశ్రమ ప్రమాదం విషయంలో ఆచూకీ లేని 8మంది కార్మికులు కూడా మృతి చెందినట్లు అని అధికారులు కీలక నిర్ణయం తీసుకున్నారు. ఈ ఘటనలో 8 మంది ఆచూకీ లభించడం కష్టమేనని నిర్ణయానికి వచ్చారు. రాహుల్, శివాజీ, వెంకటేష్, విజయ్, అఖిలేష్, జస్టిన్, రవి, ఇర్ఫాన్‌లు పూర్తిగా కాలి బూడిదైపోయి ఉంటారని భావిస్తున్నారు. ఆచూకీ లభించని ఆ 8 మంది చనిపోయినట్లుగా అధికారులు ప్రకటించారు. అంత్యక్రియలకు సంబంధించిన కార్యక్రమాలు చేసుకోవాలని వారి కుటుంబ సభ్యులకు సూచించారు. ఆచూకీ తెలిస్తే సమాచారమిస్తామని బాధిత కుటుంబాలకు తెలిపారు. డీఎన్ఏ గుర్తింపు ప్రక్రియ కొనసాగుతుందన్నారు. సంగారెడ్డి జిల్లా పాశమైలారంలోని సిగాచీ పరిశ్రమలో జరిగిన దుర్ఘటనలో ఇదివరకు 44 మృతదేహాలు గుర్తించిన విషయం తెలిసిందే.ప్రమాదం జరిగిన రోజు గల్లంతైన 8 మంది కార్మికులు ఇంకా

మిగతా 2లో...



## దేశవ్యాప్తంగా కార్మిక సంఘాల బంద్

- బంద్‌కు పది ట్రేడ్ యూనియన్ల మద్దతు
- దాదాపు 25కోట్ల మంది విధులు బహిష్కరించినట్లు సమాచారం

**న్యూఢిల్లీ,తెలంగాణ పత్రిక :** కేంద్ర ప్రభుత్వం కార్మికులు, రైతులకు వ్యతిరేకంగా అనుసరిస్తున్న వైఖరికి నిరసనగా ట్రేడ్ యూనియన్ సంస్థలు బుధవారం దేశవ్యాప్త బంద్‌కు పిలుపునిచ్చాయి. దేశ వ్యాప్తంగా ఉన్న 10 సెంట్రల్ ట్రేడ్ యూనియన్లు బంద్‌లో పాల్గొన్నాయి.

మిగతా 2లో...

## నేనూ కష్టపడి చదివి పైకి వచ్చా

- మీరూ తల్లిదండ్రులకు పేరు తెండి
- పుట్టినరోజు సందర్భంగా విద్యార్థులకు సైకిళ్లు పంపిణీ
- మోడీ గిఫ్ట్ అని పేర్కొన్న కేంద్రమంత్రి బండి సంజయ్



**కరీంనగర్,తెలంగాణ పత్రిక :** తల దించుకుని చదవండి.. తలెత్తుకునే స్థాయికి చేరండి అని విద్యార్థులను ఉద్దేశించి కేంద్రమంత్రి బండి సంజయ్ అన్నారు. మీ తల్లిదండ్రుల కష్టాన్ని గుర్తుపెట్టుకోండి, మీరు చదువులో పైకి వెళ్లాలి. నేనంటే అభిమానించే పిల్లలే నా గెలుపుకు ప్రధాన కారణం. 50 శాతం ఓట్లు వారి వల్లే వచ్చాయి. పిల్లలపై మీరు చూపుతున్న ప్రేమకి నేను ఏం ఇచ్చినా రుణం తీరదని తెలిపారు. కేంద్ర మంత్రి బండి సంజయ్ పుట్టినరోజు సందర్భంగా కరీంనగర్ అంబేద్కర్ స్టేడియంలో సైకిళ్ల పంపిణీ కార్యక్రమం నిర్వహించారు. ప్రభుత్వ పాఠశాలల్లో 10వ తరగతి విద్యార్థులకు ఉచితంగా సైకిళ్లు పంపిణీ చేశారు. దేశ ప్రధాని నరేంద్ర మోదీ స్ఫూర్తిని తెలుపుతూ ఈ కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా మంత్రి బండి సంజయ్ మాట్లాడుతూ.. ఈ సైకిళ్లు మోదీ ఇస్తున్న గిఫ్ట్ అన్నారు.విద్యారంగానికి ఎనలేని ప్రాధాన్యతనిస్తున్న మోదీ

మిగతా 2లో...



## ముఖాముఖితో ప్రజలకు మేలు: వివేక్

వివరాలు 2లో

## నటులు శ్రీకాంత్, కృష్ణలకు బెయిల్

- షరతలుతో కూడిన బెయిల్ ఇచ్చిన హైకోర్టు



వివరాలు 2లో

## జగన్‌తో కలసి తెలంగాణకు మరణశాసనం



- ములాఖత్‌లతో కృష్ణా జలాల వాటాకు తిలోదకాలు
- జగన్‌తో అంటకాగి ప్రయోజనాలు దెబ్బతీసిన కెసిఆర్
- బేసిన్లు లేవు..భేషజాలు లేవంటూ కొంపముంచిన గులాబీ బాస్
- ఉత్తమ్ పవర్ పాయింట్ ప్రజెంటేషన్‌లో సిఎం రేవంత్ వ్యాఖ్యలు పదేళ్లలో ప్రాజెక్టులు పూర్తి చేయకపోవడంతోనే సమస్యలన్న ఉత్తమ్

వివరాలు 2లో

RNI No. APTEL/2008/23088
తెలంగాణ పత్రిక
TELANGANA PATRIKA TELUGU DAILY
తెలుగు దిన పత్రిక
నిజం మా విజన్
Epaper.Telanganapatrika.in



(మొదటి పేజీ తరువాయి)

## సిగాచి పరిశ్రమ పేలుడు ఘటన..



శివాజీ, వెంకటేష్, విజయ్, అఖిలేష్, జస్టిన్, రవి, ఇర్ఫాన్ ప్రమాద సమయంలో కాలి బుడిదై ఉంటారని అధికారులు అనుమానం వ్యక్తం చేశారు. ఇప్పటికే వందశాంపిల్స్ సేకరించిన డీఎన్ఏ మ్యాచ్ కాలేదని అధికారులు తెలిపారు. ఎనిమిది మంది కార్మికుల కుటుంబ సభ్యులను ఇంటికి వెళ్లిపోవాలని అధికారులు సూచించారు. మూడు నెలల తర్వాత తిరిగి రావాలని సంగారెడ్డి జిల్లా అడిషనల్ కలెక్టర్ చంద్రశేఖర్ తెలిపారు. అప్పటి వరకు రాష్ట్ర, కేంద్ర హోంశాఖలతో సంప్రదింపులు జరుపుతామని అడిషనల్ కలెక్టర్ చంద్రశేఖర్ పేర్కొన్నారు.

## ఆ ఉద్యోగాలపై తెలంగాణ ప్రభుత్వం కీలక నిర్ణయం




ప్రభుత్వం నిర్ణయం తీసుకుంది. ప్రభుత్వ శాఖలు, కార్పొరేషన్లు, పీఎస్‌యూలు ,స్థానిక సంస్థలు, సొసైటీలు, విశ్వవిద్యాలయాలు, సంస్థల్లో కాంట్రాక్ట్ ఔట్ సోర్సింగ్ పోస్టుల నియామకాలపై సమీక్షకు ఓ కమిటీని ఏర్పాటు చేసింది తెలంగాణ ప్రభుత్వం. ఈ కమిటీలో రిటైర్డ్ సీఎస్ ఏ.శాంతికుమారి, రిటైర్డ్ ఐఏఎస్ ఎన్.శివశంకర్, ఫైనాన్స్ ప్రిన్సిపల్ సెక్రటరీ సందీప్ కుమార్ సుల్తానియా, ఐఏఎస్ అధికారి రఘునందన్ రావు ఉన్నారు. మంజూరు చేయబడిన పోస్టులు, వాటి కొనసాగింపు, కొత్త ఆంక్షలు, సవరణలపై ఈ కమిటీ అధ్యయనం చేయనుంది. శాఖా కార్యదర్శులు, విభాగాల అధిపతులతో సంప్రదించి సమగ్ర అధ్యయనం చేసి తెలంగాణ ప్రభుత్వానికి తుది నివేదికను ఈ కమిటీ ఇవ్వనుంది.

## ఆర్టికల్ 326 ప్రకారమే ఓటర్ల జాబితా




కూటమి విమర్శలు ఉధృతం చేస్తున్న నేపథ్యంలో ఈసీ తాజా వివరణ ఇచ్చింది. ఎన్నికల నిర్వహణ, పర్యవేక్షణ అధికారాన్ని ఎన్నికల కమిషన్ కలిగి ఉంటుందని రాజ్యాంగంలోని 324వ అధికరణ చెబుతోంది. 326వ అధికరణ ఓటర్ల రివిజన్ ఎక్సర్‌సైజ్‌తో అడల్ట్ ఇండియన్ సిటిజన్లకు ఓటు హక్కును తప్పనిసరి చేస్తోంది. రాజ్యాంగంలోని ఈ నిబంధనలను తు.చ. తప్పకుండా తాము పాటిస్తున్నట్టు ఎన్నికల కమిషన్ స్పష్టం చేసింది. బిహార్‌లో ప్రత్యేక రివిజన్ రెండో దశాబ్దాల క్రితం 2003లో జరిగిందని ఈసీ తెలిపింది. ర్యాపిడ్ అర్బనైజేషన్, పెద్దఎత్తున వలసలు, తొలిసారి ఓటువేసే వారి సంఖ్య పెరగడం, మరణాలను రిపోర్ట్ చేయకపోవడం వంటివి కూడా ఓటర్ రివిజన్‌కు కారణాలని పేర్కొంది. ఎన్నికల కమిషన్ తాజాగా నిబంధనలను సడలిస్తూ కీలక నిర్ణయం సైతం తీసుకుంది. ఓటర్లు తమ దరఖాస్తులను సమర్పిస్తే చాలని, ప్రస్తుతం సపోర్టింగ్ డాక్యుమెంట్లు అవసరం లేదని ప్రకటించింది. తద్వారా ఓటర్లకు ఉపశమనం కలిగించింది. బిహార్‌లో ఎన్నికల జాబితా రివిజన్ ప్రక్రియ జూన్ 25న ప్రారంభమైంది. పబ్లిక్ స్క్రూటినీ, కరెక్షన్ల కోసం డ్రాఫ్ట్ ఎలక్టోరల్ రోల్‌ను ఆగస్టు 1న పబ్లిష్ చేసే అవకాశం ఉంది. సెప్టెంబర్ 30న తుది ఓటర్ల జాబితా విడుదలవుతుంది. అక్టోబర్-నవంబర్‌లో బిహార్ అసెంబ్లీ ఎన్నికలు జరుగనున్నాయి.

## ఫలించిన సిఎం రేవంత్ అభ్యర్థన



అలాగే, రాష్ట్రంలో యూరియా వినియోగం పెరగడంపైనా నడ్డా ఆందోళన వ్యక్తం చేశారు. 2024-25లో యాసంగిలో యూరియా అమ్మకాలు 21శాతం పెరిగాయన్న ఆయన.. సేంద్రి య సాగు ప్రోత్సాహానికి కేంద్రం సహకారం అందిస్తుందన్నారు. ప్రణామ్ పథకం ద్వారా రాష్ట్రాలకు ప్రోత్సాహకాలు ఉంటాయని చెప్పారు. రైతులను ఈ దిశగా చైతన్యం చేయాలన్నారు. సేంద్రియ ఎరువుల ద్వారా సాగు విస్తీర్ణం పెరగాల్సి ఉందన్నారు. రసాయన ఎరువుల వాడకం తగ్గాల్సిన అవసరం ఉందన్నారు. అతిగాయూరియా వాడకం కూడా అనర్థాలకు దారితీయగలదన్నారు.

## సిగాచీ ఘటనలో...



కనిపించకపోవడంతో, ఇక వారి ఆచూకీ లభించడం అసాధ్యమే అని అధికారులు తేల్చేశారు. ఇప్పటివరకు 100కి పైగా శాంపిల్స్‌ను సేకరించి డిఎన్ఏ పరీక్షలు నిర్వహించినా ఒకటికీ కూడా తగిన పోలిక లభించలేదు. ఈ నేపథ్యంలో, బాధిత కార్మికుల కుటుంబ సభ్యులను పరిశ్రమ వద్ద నుంచి ఇళ్లకు వెళ్లిపోవాలని అధికారులు ఆదేశించారు. ఈ సందర్భంగా జిల్లా అదనపు కలెక్టర్ చంద్రశేఖర్ మాట్లాడుతూ.. మూడునెలల తర్వాత తిరిగి రావాలని సూచించారు. అప్పటివరకు రాష్ట్ర, కేంద్ర హోంశాఖలతో సంప్రదింపులు కొనసాగిస్తామని తెలిపారు. ఇలాంటి సంఘటనలు తిరిగి జరగకుండా కఠిన చర్యలు తీసుకుంటామని తెలిపారు. ఘటనలో బాధిత కుటు-ంబాలకు న్యాయం జరగాలని తమవారిని కోల్పోయిన ప్రజలు, కార్మిక సంఘాలు డిమాండ్ చేస్తున్నాయి.

## దేశవ్యాప్తంగా కార్మిక సంఘాల బంద్

ట్రేడ్ యూనియన్లకు రైతు సంఘాలు సైతం మద్దతుగా నిలిచాయి. దేశ వ్యాప్తంగా దాదాపు 25 కోట్ల మంది ప్రభుత్వ ఉద్యోగులు తమ విధుల్ని బహిష్కరించినట్లు సమాచారం. ఇక, కేరళలో బంద్ ప్రభావం బాగా కనిపిస్తోంది. ప్రజా రవాణా వ్యవస్థ పూర్తిగా ఆగిపోయింది. ప్రభుత్వ, ప్రైవేట్ రంగ సంస్థలు, షాపులు మూతపడ్డాయి. కోయికోడ్, మలప్పురం, కన్నూర్, కాసర్‌గడ్‌లలో బంద్ పూర్తి స్థాయిలో జరుగుతోంది. రోడ్లు మొత్తం నిర్మానుషంగా మారాయి. ఒడిశా రాష్ట్రంలో సీఐటీ-యూ శ్రేణులు రోడ్లపై నిరసనలు వ్యక్తం చేశాయి. ప్రభుత్వ ఉద్యోగుల కనీస పెన్షన్ 9 వేల రూపాయలు చేయాలని డిమాండ్ చేశాయి. పశ్చిమ బెంగాల్లో ట్రేడ్ యూనియన్ల నిరసలు ఉద్రిక్తతలకు దారి తీస్తున్నాయి. నిరసనకారులు ఓ చోట రోడ్డుపై దిష్టి బొమ్మను దగ్ధం చేశారు. మిద్నాపూర్ బస్ట్ స్టేషన్‌ను సైతం ముట్టడించారు. బీహార్‌లో అయితే ఏకంగా రైల్వే ట్రాకులపైకి వచ్చి మరీ ఆందోళనకారులు నిరసన వ్యక్తం చేస్తున్నారు. ఆర్జేడీ శ్రేణులు దర్భంగాలో నమో భారత్ రైలును ఆపేశాయి. ఇక, ముంబైలో భారత్ బంద్‌ను దృష్టిలో పెట్టుకుని పలు ప్రైవేట్ రంగ సంస్థలు ఉద్యోగులకు వర్క్ ఫ్రమ్ హోమ్ ఇచ్చాయి.

## తెలంగాణకు కేసీఆర్ మరణశాసనం రాశారు

(మొదటి పేజీ తరువాయి)

చేయలేదు. కేసీఆర్ పదేళ్ల పాలనలో కృష్ణా నదిపై ఒక్క ప్రాజెక్టునూ పూర్తి చేయలేదు. కృష్ణా, గోదావరి జలాల్లో తెలంగాణకు కేసీఆర్ మరణశాసనం రాశారు. మరణశాసనం రాసే హక్కు కేసీఆర్‌కి ఎవరు ఇచ్చారు. అని సీఎం రేవంత్‌రెడ్డి ప్రతిపక్షాన్ని నిలదీశారు.'కృష్ణా ప్రాజెక్టులను పూర్తిచేసి ఉంటే మనం వదిలితేనే ఏపీకి నీళ్లు వెళ్లేవి. కేసీఆర్ కారణంగానే కృష్ణా జలాల్లో ఏపీ నీటి దోపిడీ చేస్తోంది. గతంలో మంచి సూచనలు చేసిన చిన్నారెడ్డిని అవమానించారు. ఈ ప్రశ్నలు అడుగుదామంటే కేసీఆర్ అసెంబ్లీకి రావడం లేదు. ఉమ్మడి రాష్ట్రం కంటే తెలంగాణకు కేసీఆర్ వల్లే ఎక్కువ అన్యాయం. కేసీఆర్ చేసిన తప్పులకు వంద కొరడా దెబ్బలు కొట్టినా తప్పులేదు. కృష్ణా జలాల్లో న్యాయమైన వాటా కోసం సమర్థంగా వాదనలు వినిపిస్తున్నాం. రాయలసీమకు నీళ్లు తీసుకోమని చెప్పే హక్కు కేసీఆర్‌కి ఎవరిచ్చారు. రాయలసీమ వాసులకు కేసీఆర్ పాలెగాడిగా మారారా?.' అని రేవంత్ రెడ్డి ప్రశ్నించారు. 'ప్రాజెక్టులు పూర్తి చేయకపోవడం వల్లే మన హక్కులు కోల్పోయాం. తప్పులు చేసి మాపై నెపం మోపుతున్నారు. మీరు చేసిన తప్పులను సరిదిద్దుతుంటే మాపై ఆరోపణలా?. ఏపీ వాళ్ల మెప్పు కోసం తెలంగాణకు కేసీఆర్ అన్యాయం చేశారు. జగన్, కేసీఆర్ మధ్య ఏముందనేది మాకు అనవసరం. కేసీఆర్ ఎప్పుడంటే అప్పుడు అసెంబ్లీ నిర్వహిస్తాం. కేసీఆర్.. మీరు రండి, నిపుణులను పిలిపిస్తాం, చర్చిద్దాం. అసెంబ్లీలో మా డాక్యుమెంట్లు కూడా ప్రవేశపెడతాం. కేసీఆర్ అసెంబ్లీకి వస్తే ప్రభుత్వ చర్యలను వివరిస్తాం. కేసీఆర్ ప్రతిపక్ష నాయకుడు.. ఆయన ఆరోగ్యంగా ఉండాలి. కేసీఆర్ అసెంబ్లీకి రావాలి, తెలంగాణ అభివృద్ధికి సహకరించాలి. మీ ఇంట్లో సమస్యలు ఉంటే మీరు తీర్చుకోండి. కేసీఆర్ ఆరోగ్యం బాగా లేదంటే.. ఎర్రవల్లి ఫామ్‌హౌస్‌లోనైనా చర్చకు సిద్ధం. మంత్రులతో మాక్ అసెంబ్లీ నిర్వహిద్దాం. క్లబ్‌లు, పబ్‌లు అంటే మాకు ఇబ్బంది. క్లబ్‌లు, పబ్‌లకు మేం మొదటి నుంచి దూరం. దయచేసి నన్ను క్లబ్‌లు, పబ్‌లకు పిలవొద్దు.' అని సీఎం రేవంత్ రెడ్డి అన్నారు.




ఇండియా-నమిబియా మధ్య ఎప్పటికీ చెక్కుచెదరని చిరకాల స్నేహం ఉందని, ఈరోజు ఇక్కడ అందరినీ కలుసుకోవడం ఆనందంగా ఉందని అన్నారు. తనకు ఇచ్చిన పురస్కారాన్ని నమీబియా, ఇండియా ప్రజలకు అంకితమిస్తున్నానని తెలిపారు. కష్టకాలంలో ఉన్నప్పుడు చేయూత నిచ్చినవారే నిజమైన మిత్రులని, స్వాతంత్ర్య పోరాటం సమయం నుంచి కూడా ఒకరికొకరు బాసటగా ఇండియా, నమీబియా నిలబడ్డాయని చెప్పారు. ఇరుదేశాల మైత్రి రాజకీయాల నుంచి పుట్టిన మైత్రి కాదని, పరస్పరం ఎదుర్కొన కష్టాలు, సహకారం, పరస్పరం విశ్వాసం నుంచి బలపడందని చెప్పారు. భవిష్యత్తులో కూడా ఇరుదేశాలు మైత్రీ సంబంధాలతో అభివృద్ధి పథం దిశగా పయనించనున్నాయని అన్నారు.నరేంద్ర మోదీ 2014 మేలో ప్రధానిగా బాధ్యతలు చేపట్టినప్పటి ఇంతవరకూ 26 అంతర్జాతీయ పురస్కారాలు అందుకోగా, నమీబియా పురస్కారం 27వది. ఐదు దేశాల పర్యటనల్లో భాగంగా చివరిగా నమీబియాలో మోదీ పర్యటిస్తున్నారు. నమీబియా అధ్యక్షురాలితో ద్వైపాక్షిక సమావేశంలో మోదీ పాల్గొన్నారు. ఇంధన, హెల్త్‌కేర్ వంటి రంగాల్లో పరస్పర సహకారానికి సంబంధించిన ఇండియా-నమీబియా మధ్య నాలుగు ఒప్పందాలపై సంతకాలు జరిగాయి.

## నటులు శ్రీకాంత్, కృష్ణలకు బెయిల్

### షరతలుతో కూడిన బెయిల్ ఇచ్చిన హైకోర్టు



**చెన్నై,జూలై9:** డ్రగ్స్ కేసులో నటులు శ్రీకాంత్, కృష్ణకు మద్రాస్ హైకోర్ట్ షరతులతో కూడిన బెయిల్ ఇచ్చింది. చిత్ర పరిశ్రమలో కలకలం రేపిన డ్రగ్స్ కేసులో నటులు శ్రీకాంత్, కృష్ణకు మద్రాస్ హైకోర్ట్ షరతులతో కూడిన బెయిల్ మంజూరు చేసింది. డ్రగ్స్ సేవించిన ఆరోపణలతో గత జూన్‌లో శ్రీకాంత్, కృష్ణను పోలీసులు అరెస్ట్ చేశారు. వీరిద్దరి వ్యక్తిగత బెయిల్ పిటిషన్లపై బుధవారం మద్రాస్ హైకోర్టులో విచారణ జరిగింది. మరోవైపు, ఈ కేసుకు సంబంధించిన దర్యాప్తు కొనసాగుతోంది. జూన్ 23వ తేదీన శ్రీకాంత్‌ను చెన్నై నగరంలోని డ్రగ్ నెట్‌వర్క్‌లో పాలుపంచుకున్నారనే ఆరోపణలతో నంగనల్లూరు పోలీసులు అరెస్ట్ చేశారు. వారం రోజుల తర్వాత కృష్ణ, ఆయన సహచరుడిని కూడా అదే కేసులో బ్యాంక్ లావాదేవీలు, సాక్షుల వాంగ్మూలాల ఆధారంగా పోలీసులు అరెస్ట్ చేశారు. మద్రాసు హై కోర్టు బెయిల్ మంజూరు చేయడంతో నటు-లు శ్రీకాంత్, కృష్ణ విడదల అయ్యారు.

## నేనూ కష్టపడి చదవి...



సర్కార్ కు ఇది చిన్న ఉదాహరణ అని తెలిపారు. అలాగే, నేను మీలాగే పేదరికం నుంచి వచ్చిన వాడినే.. తిండికి ఇబ్బందులు పడ్డ రోజులు నాకు ఉన్నాయి. కానీ, మా తల్లిదండ్రులు ఎంతో కష్టపడి మమ్మల్ని ఈ స్థాయికి తీసుకువచ్చారని భావోద్వేగం చెందారు. బండి సంజయ్ తమ ఎంపీ పదవిలో ఉన్నంత కాలం ప్రతి ఏటా టెన్త్ పిల్లలకు సైకిళ్లు అందిస్తానని హామీ ఇచ్చారు. అంతేకాదు, త్వరలోనే ప్రతి విద్యార్థికి 'మోదీ కిట్'ను అందిస్తానని ప్రకటించారు. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి మాట్లాడుతూ.. సైకిల్ అనేది సెల్ఫ్ కాన్ఫిడెన్స్ కు ప్రతీక అని పేర్కొన్నారు. ఇక కార్యక్రమంలో కేంద్ర మంత్రిని ఎమ్మెల్సీ కొమరయ్య ఘనంగా సత్కరించారు. రాబోయే నెల రోజుల్లోనే కరీంనగర్ పార్లమెంట్ పరిధిలోని అన్ని ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులకు సైకిళ్ల పంపిణీ పూర్తి చేయనున్నట్లు- బండి సంజయ్ తెలిపారు.

## పారదర్శకంగా మైనింగ్ ప్రక్రియ

### మైనింగ్ ఆదాయంపై పూర్తి అకౌంటబులిటీ కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి వ్యాఖ్య

**న్యూఢిల్లీ,జూలై9** ప్రధానమంత్రి నరేంద్రమోదీ తీసుకున్న చర్యల ద్వారా మైనింగ్ పక్రియ మొత్తం పారదర్శకంగా జరుగుతోందని కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి వ్యాఖ్యానించారు. మైనింగ్ ద్వారా వచ్చే ప్రతి పైసకు అకౌంటబిలిటీ ఉంటుందని ఉద్ఘాటించారు. గతంలో ఇల్లీగల్ మైనింగ్ జరిగేదని విమర్శించారు. బుధవారం ఢిల్లీలో డిస్టిక్ మినరల్ ఫౌండేషన్ వర్క్‌షాప్ నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా కేంద్రమంత్రి కిషన్ రెడ్డి హాజరయ్యారు. ఈ వర్క్‌షాప్‌లో దేశవ్యాప్తంగా



గనులు ఉన్న జిల్లాల కలెక్టర్లు, ఆయా రాష్ట్రాల గనుల శాఖ అధికారులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా కిషన్‌రెడ్డి మీడియాతో మాట్లాడారు. మైనింగ్ ద్వారా రాష్ట్ర ప్రభుత్వాలకు ఆదాయం పెరుగుతోందని చెప్పుకొచ్చారు. మైనింగ్ మంత్రిత్వ శాఖ ద్వారా డిస్టిక్ మినరల్ ఫౌండేషన్ ఏర్పాటు- చేశామని వెల్లడించారు. డిస్టిక్ మినరల్ ఫౌండేషన్‌కు వచ్చే ఫండ్ మైనింగ్ ప్రభావిత ప్రాంతాల్లో అభివృద్ధి కోసం ఉపయోగిస్తామని వివరించారు. డిస్టిక్ మైనింగ్ ఫౌండేషన్‌కు కలెక్టర్లు చైర్మన్లుగా వ్యవహరిస్తారని తెలిపారు కిషన్‌రెడ్డి. మూడు రోజుల క్రితం వరకు తెలంగాణలో కూడా మంత్రులే డిస్టిక్ మైనింగ్ ఫౌండేషన్‌కు చైర్మన్లుగా ఉండేవారని కిషన్‌రెడ్డి గుర్తుచేశారు. తెలంగాణ ప్రభుత్వం డిస్టిక్ మైనింగ్ ఫౌండేషన్‌కు కలెక్టర్లను చైర్మన్లుగా నియమిస్తూ ఆదేశాలు ఇచ్చిందని తెలిపారు. డీఎంఎఫ్‌లో ఎమ్మెల్యేలు, ఎంపీలు భాగస్వాములుగా ఉంటారని స్పష్టం చేశారు. మైనింగ్ ప్రాంతాల అభివృద్ధిలో కీలక పాత్ర కలెక్టర్లదేనని ఉద్ఘాటించారు. డిస్టిక్ మినరల్ ఫౌండేషన్ స్థాపించి పదేళ్లు అయ్యిందని కిషన్‌రెడ్డి పేర్కొన్నారు.

## జగన్‌తో కలసి తెలంగాణకు మరణశాసనం

**ములాఖత్‌లతో కృష్ణా జలాల వాటాకు తిలోదకాలు**
**జగన్‌తో అంటకాగి ప్రయోజనాలు దెబ్బతీసిన కెసిఆర్**
**బేసిన్లు లేవు..భేషజాలు లేవంటూ కొంపముంచిన గులాబీ బాస్**
**ఉత్తమ్ పవర్ పాయింట్ ప్రజెంటేషన్‌లో సిఎం రేవంత్ వ్యాఖ్యలు**
**పదేళ్లలో ప్రాజెక్టులు పూర్తి చేయకపోవడంతోనే సమస్యలన్న ఉత్తమ్**

**హైదరాబాద్,జూలై9:** గత పదేళ్లలో కెసిఆర్ అనుసరించిన విధానాల వల్ల తెలంగాణకు నీటి వాటాల్లో తీరని నష్టం జరిగిందని సిఎం రేవంత్ రెడ్డి అన్నారు. కేసీఆర్ నిర్ణయాలు కృష్ణా పరివాహక ప్రాంతాల రైతులకు మరణ శాసనంగా మారాయి. జగన్‌తో అంటకాగడం వల్ల పరయోజనాలు దెబ్బతీసారని అన్నారు. మాజీ సీఎంలు కేసీఆర్, జగన్ అనుబంధం ఎలాంటిదైనా తెలంగాణకు తీరని నష్టం జరిగిందని సీఎం రేవంత్‌రెడ్డి అన్నారు. తెలంగాణ ప్రజలకు మరణశాసనం రాసే అధికారం కేసీఆర్‌కు ఎవరూ ఇవ్వలేదని చెప్పారు. గత ప్రభుత్వం వాదించి ఉంటే హైదరాబాద్‌కు తాగునీరు సాధించేవాళ్లమని అన్నారు. కృష్ణా జలాల అంశంపై మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి ఇచ్చిన పవర్ పాయింట్ ప్రజంటేషన్‌కు సీఎం హాజరై మాట్లాడారు. బేసిన్లు లేవు.. భేషజాలు లేవని కేసీఆర్ గతంలో అన్నారు. గోదావరి నుంచి 3వేల టీఎంసీలు సముద్రంలో కలుస్తున్నాయని చెప్పారు. గోదావరి, కృష్ణా, పెన్నా బేసిన్ వరకు నీళ్లు తరలించు కోవచ్చన్నారు. రాయలసీమను రతనాల సీమ చేస్తామన్నారు. జగన్‌కు సూచనలతో పాటు టెండర్లు, జీవోలు ఇచ్చేలా సహకరించారు. ఉమ్మడి కోటా నుంచి హైదరాబాద్‌కు తాగునీరు జలాలను వేరు చేయాల్సి ఉంది. మిగిలిన జలాలను పరివాహక ప్రాంతాలకు పంపకాలు చేసి ఉంటే బాగుండేది. తుంగభద్ర, కృష్ణా, బీమా జలాలు తొలుత గద్వాలకు వస్తాయి. తెలంగాణకు



వచ్చిన వెంటనే ఒడిసి పట్టుకోవాల్సి ఉంది. వెంటనే పాలమూరు-రంగారెడ్డి, నల్గొండ ఇతర ప్రాంతాలకు తరలించాలి. తెలంగాణ వదిలితేనే ఏపీ ప్రాజెక్టులకు నీళ్లు వెళ్తాయి. రాష్ట్రానికి వచ్చినప్పుడు వదిలేసి ఏపీ నుంచి తిరిగి వచ్చాక చివరకు తీసుకునేలా చేశారు. రాయలసీమకు వెళ్లిన జలాలను ఏపీ ఒడిసి పట్టుకుంటోంది. జూరాల నుంచే తెచ్చుకుంటే ఏపీ జలాలను కొల్లగొట్టే అవకాశం ఉండేది కాదు. ప్రాజెక్టుల్లో రాష్ట్రానికి వాటా వస్తే తక్కువ ధరకు విద్యుత్ దక్కేదని రేవంత్‌రెడ్డి అన్నారు. గత పదేళ్లలో కొన్ని ప్రాజెక్టుల నిర్మాణం పూర్తి చేసి ఉంటే కృష్ణా జలాల్లో తెలంగాణకు న్యాయం జరిగేదని మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి అన్నారు. కానీ, గత ప్రభుత్వం నిర్లక్ష్యంగా వ్యవహరించిందని విమర్శించారు. ఈ మేరకు రాష్ట్రంలోని నీటిపారుదల ప్రాజెక్టుల అంశంపై ప్రజాప్రతినిధులకు ప్రజాభవన్‌లో మంత్రి ఉత్తమ్‌కుమార్ రెడ్డి పవర్‌పాయింట్ ప్రజెటేషన్ ఇచ్చారు. దీనికి సీఎం రేవంత్‌రెడ్డి, డిప్యూటీ- సీఎం భట్టి విక్రమార్క, పలువురు మంత్రులు, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, ఇతర ప్రజాప్రతినిధులు హాజరయ్యారు. ఈ సందర్భంగా ఉత్తమ్ మాట్లాడుతూ.. 1976లో బచావత్ ట్రైబ్యునల్ నీటి కేటాయింపులు చేసింది. మూడు రాష్ట్రాలకు 2130 టీఎంసీలు కేటాయించింది. ఉమ్మడి ఏపీ 811, కర్ణాటక 734, మహారాష్ట్రకు 585 టీ-ఎంసీలు కేటాయించింది. బచావత్ ట్రిబ్యునల్ తర్వాత కేంద్రం ఆమోదం లేకుండా ఉమ్మడి ఏపీలో ప్రాజెక్టులు చేపట్టారు. ఎస్ఎల్‌బీసీ, కల్వకుర్తి, నెట్టెంపాడు, డిండి, పాలమూరు-రంగారెడ్డి, కోయిల్‌సాగర్, బీమా ప్రాజెక్టులు చేపట్టారు. ఉమ్మడి ఏపీలో 261 టీ-ఎంసీలతో ప్రాజెక్టులు చేపట్టినా పూర్తి చేయలేదు. ఈ ప్రాజెక్టులు గత పదేళ్లలో పూర్తి చేసి ఉంటే కృష్ణా జలాల్లో న్యాయం జరిగేదన్నారు. ఆల్మట్టి ప్రాజెక్టుపై ఉమ్మడి ఏపీ హయాంలో సుప్రీంకోర్టులో కేసు వచ్చింది. తెలంగాణకు 575 టీఎంసీలు ఇవ్వాలని బ్రిజేశ్‌కుమార్ ట్రైబ్యునల్ ముందు వాదనలు వినిపించాం. ఏపీకి 236 టీఎంసీలు ఇవ్వాలని -ట్రైబ్యునల్ ముందు తెలంగాణ వాదించింది. గత ప్రభుత్వం ఏపీకి 512, తెలంగాణకు 299 టీ-ఎంసీలు చాలని చెప్పింది. 2016లో అపెక్స్ కౌన్సిల్‌కు 66:34 శాతంపై లిఖితపూర్వకంగా రాసి ఇచ్చారు. 2025 మార్చిలో తెలంగాణకు 71శాతం కృష్ణా జలాలు ఇవ్వాలని లేఖ రాశాం. తెలంగాణ వచ్చిన తర్వాత కృష్ణా జలాల్లో ఎక్కువ అన్యాయం జరిగింది. మల్యాల సామర్థ్యాన్ని 3850 నుంచి 6300 క్యూసెక్కులకు పెంచారు. 2017లో రాయలసీమకు రోజూ 1.09 టీఎంసీలు తీసుకొనే సామర్థ్యాన్ని ఏపీ పెంచుకుందని ఉత్తమ్ అన్నారు. 2020లో పోతిరెడ్డిపాడు హెడ్ రెగ్యులేటర్ సామర్థ్యాన్ని 44వేల నుంచి 92వేల క్యూసెక్కులకు ఏపీ పెంచుకుంది. జగన్ హయాంలో గోదావరి, కృష్ణా జలాలపై ప్రగతి భవన్‌లో చర్చించారు.

## ముఖాముఖితో ప్రజలకు మేలు: వివేక్

**హైదరాబాద్,జూలై9:** కాంగ్రెస్ పార్టీ మంత్రులతో ప్రజలు నేరుగా కలిసి సమస్య చెప్పుకునే అవకాశం ఉండటం చాలా బాగుందని మంత్రి జి.వివేక్ వెంకటస్వామి తెలిపారు. కాంగ్రెస్ ప్రభుత్వంలో నిజంగా ప్రజాపాలన నడుస్తోందని అన్నారు. గాంధీభవన్ లో ఆయన మీడియాతో మాట్లాడుతూ.. మంత్రులతో ముఖాముఖి చాలా మంచి కార్యక్రమం అని తెలియజేశారు. గత ప్రభుత్వం కంటే భిన్నంగా ప్రజాస్వామ్య పాలన నడుస్తోందని, జిల్లాల్లో కూడా కలెక్టర్లు ప్రజాపాలనను సమర్థవంతంగా (ఊ÷బి।-షు। ÷ఔషశ్గి-÷ శపషసశషు) నిర్వహిస్తున్నారని, గ్యారంటీల అమలును పరిశీలించడానికి ఇలాంటి కార్యక్రమాలు చాలా అవసరం అని వివేక్ వెంకటస్వామి పేర్కొన్నారు.

# దోమకొండ సొసైటీ కార్యదర్శి ఆకస్మిక బదిలీ పై మతలబ్ ఏమిటి

- గన్నీ బ్యాగుల గడబిడ
- రాని గన్ని బ్యాగులకు రిసీవ్డ్ లెటర్ కోరిన రైస్ మిల్ యజమాని
- రైస్ మిల్ అసోసియేషన్ అధ్యక్షుని
- కనుసన్నాలలో సొసైటీ సెక్రటరీ బదిలీ





**కామారెడ్డి ,జులై 9,(తెలంగాణ పత్రిక జిల్లా ప్రతినిధి) :**కామారెడ్డి జిల్లా దోమకొండ ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం లో జరుగుతున్న అవకతవకలపై సొసైటీ కార్యదర్శి బాల్ రెడ్డి ని వివరణ కోరగా రైస్ మిల్ యజమాని సొసైటీకి ఇవ్వవలసిన గన్ని బ్యాగులు సొసైటీకి ఇవ్వకపోవడంపై రైస్ మిల్ యజమాని దురుసుగా ప్రవర్తించడంతో వారిరువురి మధ్య చిన్న తగాదా ఏర్పడ్డ దని దాన్ని పరిష్కరించే క్రమంలో ఒకరి పై ఒకరము దురుసుగా మాట్లాడ్డంతో ప్రభుత్వ ప్రధాన నాయకుడి తో జిల్లా అధికారులకు చరవాణి ద్వారా ఆదేశించి ఆకస్మిక బదిలీ చేయడానికి పూనుకున్నారని ఆయన తెలిపారు. వివరాల్లోకి వెళ్తే రైస్ మిల్ యజమాని గత కొన్ని రోజులు గా ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘానికి రావలసిన గన్ని బ్యాగులు సుమారు 8000 వరకు రావలసి ఉండగా వాటిని ఇవ్వకపోవడమే కాకుండా సొసైటీకి అప్పగించినట్లు నో డ్యూ సర్టిఫికెట్ ఇవ్వమని తనపై దురుసుగా ప్రవర్తిస్తున్నాడని తెలిపారు. రైస్ మిల్ ఓనర్ వ్యవహారం సరిగా లేకపోవడంతో సొసైటీకి సొసైటీ ద్వారా కొనుగోలు చేసిన వడ్లు తన రైస్ మిల్స్ కు పంపాలని ఎప్పటికప్పుడు ఒత్తిడి చేస్తూనే ఉన్నాడని, రైస్ మిల్ కు వడ్ల లోడ్ పంపితే తరుగు పేరుతో అన్ని రైస్ మిల్ల కన్నా ఎక్కువ తరుగు తీస్తూ ఉండేవాడని తెలిపారు. ఈ క్రమంలో వడ్ల లారీ అన్లోడింగ్ చేయడానికి ఎక్కువ సమయం వెయిటింగ్ లో పెట్టేవాడని ,మిగతా రైస్ మిల్ కు పంపి ఈ రైస్ మిల్ కు తక్కువ వడ్లు పంపడంతో తనపై కక్ష సాధింపుగా గన్ని బ్యాగులు పంపడాన్ని నిలిపివేసి పంపినట్లుగా ప్రచారం చేసుకుంటూ నాతో నో డ్యూ సర్టిఫికెట్ తీసుకోవాలని ఒత్తిడి తేగా నేను అందుకు ససేమీరా ఒప్పుకోకపోవడంతో నాపై మాటలతో దాడి చేశాడు. ఈ దాడి కన్న ఇరువురి మధ్య వివాదాలు పెంచిందని ఇదే క్రమంలో అధికార పార్టీ నాయకులతో తనపై లేనిపోనివి చెప్పి బదిలీ చేయించాలని ఒత్తిడి తెచ్చారని తెలిపారు. రైస్ మిల్ యజమాని వ్యవహారం ప్రవర్తన తీరుపై సొసైటీ బాల్ రెడ్డి పెదవి విరిస్తూ తనకు ఇబ్బంది కలగజేశాడని ఆయన తెలిపాడు. రైస్ మిల్ యజమాని రైతులకు సంబంధించిన వడ్లు కొనుగోలు చేయడంపై లారీలో నుంచి అన్లోడ్ చేసుకోవడంపై సక్రమంగా ఉండేవాడు కాదని తరుగు తరచుగా ఎక్కువ తీసేవాడని ఈ క్రమంలో రైస్ మిల్ యజమానులతో మాట్లాడి ఎవరు తొందరగా సరుకు దింపుకుంటే వారికే పంపించానని తెలిపారు. తక్కువ తరుగు తీసుకున్న వారికి ఎక్కువ లోడ్లు పంపించానని ఆయన తెలిపారు. దోమకొండ తన రైస్ మిల్ కు ఎక్కువ లోడ్లు పంపించాలని సొసైటీ బాల్ రెడ్డి పై ఒత్తిడి తేవడంతో తను రైతుల పక్షాన త్వరగా అన్లోడ్ చేసుకున్న రైస్ మిల్ కు ఎక్కువ పంపిస్తామని తెలుపగా నేను అధికార పార్టీ నాయకుడని , అసోసియేషన్ అధ్యక్షుడనీ తెలిసి నా గ్రామంలో నాకే పంపవా అని అక్కస్తో తనపై ఫిర్యాదు చేశాడని ఆరోపించారు. ఈ విషయమై సొసైటీ చైర్మన్ నాగరాజు రెడ్డిని వివరణ కోరగా: గన్ని బ్యాగులపై ఏర్పడ్డ సందిగ్ధతను వివరిస్తూ రైస్ మిల్ యజమాని గన్ని బ్యాగులు ఒక లోడు పంపించానని చెప్పగా సొసైటీ కార్యదర్శి పంపించలేదని చెబుతున్నారు. వారి ఇరువుల మధ్య వివాదం రాజుకోవడంతో ఈ బదిలీ ప్రభుత్వ ప్రధాన నాయకుల దృష్టికి వెళ్లి జిల్లా అధికారులకు చరవాణి లో ఆకస్మిక బదిలీ కు పంపించారు. సొసైటీ డైరెక్టర్లు, చైర్మన్ గా, మా ప్రమేయం లేకుండానే రైస్ మిల్ ఓనర్ తమ పార్టీ నాయకులకు చెప్పడంతో ఈ చర్యలు జరుగుతున్నాయని తెలిపారు. ఈ చర్య వల్ల సొసైటీకి అన్యాయం జరుగుతుందని ఆయన తెలిపారు. ఉన్నత నాయకులు రైతులను దృష్టిలో ఉంచుకొని రైస్ మిల్ యజమాని మాటలు పట్టించుకోకుండా రైతుల క్షేమం కోరి పని చేసే అధికారులను ఇక్కడ ఉంచాలని కోరారుఇదిలా ఉండగా రైతులు ఈ వ్యవహారంపై పెదవి విరిస్తున్నారు. తమకు ప్రయోజనము కలిగే ఈ ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం ప్రయోజనాలను దెబ్బతీయకుండా పనిచేసే అధికారులే మాకు కావాలని వారు కోరుతున్నారు. రైస్ మిల్ యజమాని ఆగడాలకు సొసైటీ బలి కావాల్సిందేనా? సొసైటీలో నష్టం వస్తే రైతులకు నష్టం కలుగుతుంది. కనుక అలాంటి నష్టపరిచే రైస్ మిల్ యజమానులను, అధికారుల తీరుపై తీవ్ర విమర్శలు చేస్తున్నారు. ఏది ఏమైనా రైతులకు లాభం చేకూర్చే పనులు జరిగే విధంగా ఉన్నత అధికారులు ప్రభుత్వ ప్రధాన నాయకులు చర్యలు తీసుకోవాలని వారంటున్నారు. ఇది ఇలా జరుగుతుంటే ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం పరిధిలో జరిగిన లావాదేవీలపై అనుమానాలు రేకెత్తుతున్నాయని వాటిపై దర్యాప్తు చేసి ఆడిట్ చేసి నిజానిజాలు నెగ్గు తేల్చాలని రైతులు భావిస్తున్నారు. ఒక రైస్ మిల్ యజమాని మాట్లాడితేనే సెక్రటరీ ఆకస్మిక బదిలీ చేస్తే వాటి అంతరార్థం ఏమై ఉంటుంది. సొసైటీ మొత్తాన్ని రైస్ మిల్ యజమానులే కబ్జా చేస్తున్నట్లు, రైస్ మిల్ యజమాని సొసైటీని పాలిస్తున్నట్లా? అని అనుమానాలు వ్యక్తం అవుతున్నాయి. వ్యవసాయ సహకార సంఘం ఆర్థిక లావాదేవీల పై, సహకార సంఘం పరిధిలో కొన్న వరి కొనుగోళ్ల లావాదేవీలపై, కొనుగోలు చేయగా వచ్చిన కమిషన్లపై అనుమానాలు వ్యక్తం అవుతున్నాయి. ఏ లీడర్ ఏ రూపంలో దండుకున్నాడో తెలియక ఆర్థిక పరిస్థితులు అవగాహన లేని రైతులు అనుమానాలు వ్యక్తం చేస్తున్నారు. ఈ కోణంలో ప్రభుత్వ అధికారులు ఇంటలిజెన్స్ అధికారులు సొసైటీ ఆర్థిక లావాదేవీలపై నిఘవేయడం రైతులకు క్షేమకరమని రైతులు ఆలోచిస్తున్నారు.

# ఫండ్ రైజింగ్ పోస్టుతో దొడ్డ ప్రభుదాస్ చేతుల మీదుగా ఆర్థిక సహాయం

- ఎదుటివారు కష్టాల్లో ఉన్నప్పుడే అందరం ఒకటై సహాయం చేద్దాం చైర్మన్ లయన్ నీలి ప్రకాష్



**చర్ల జులై 9(తెలంగాణ పత్రిక) :**చర్ల మండల కేంద్రంలో ఉన్న మేమున్నాం కార్యాలయంలో ఒక బీద కుటుంబానికి చెందిన మటన్ వ్యాపారి కుటుంబానికి ఆర్థిక సహాయం అందించారు. మండల కేంద్రంలో ఉన్న పాతచర్ల కు చెందిన గోలీకర్ స్వరూప (51), (భర్త గోలీకర్ రవిబాబు లేటు) ఒంటరి మహిళ - కు ఇద్దరు ఆడపిల్లలు, ఓ అబ్బాయి ఉన్నారు. అందరికీ పెళ్లిళ్లు చేసిన తరుణంలో భర్త గుండెపోటుకు గురై మరణించడంతో వారి ఆర్థిక పరిస్థితి అస్తవ్యస్తంగా తయారైంది. తనకు వచ్చే వితంతు పెన్షన్ తో జీవనం ముందుకు సాగిస్తున్నారు. వారి గృహం ఇంటి పైనున్న రేకులు విరిగి పోవడంతో వర్షం పడుతుందని, కప్పుపై బరకాలు వేసుకొని ఉన్నారు. వర్షం వలన చాలా ఇబ్బందులు పడుతున్నారని తెలుసుకున్న మీకోసం మేమున్నాం టీం - చర్ల కమిటీ వారి కుటుంబానికి భరోసాగా ఉంటామని వారికి చెప్పారు. కమిటీ అధ్వర్యంలో ఫండ్ రైజింగ్ పోస్టు పెట్టి సేకరించిన రూ 12,600 లను బుధవారం చర్ల లోని మేమున్నాం కార్యాలయంలో వద్ద దొడ్డ ప్రభుదాస్ చేతుల మీదుగా వారి కుటుంబ సభ్యులకు అందించారు. ఈ సంధర్భంగా చైర్మన్ లయన్ నీలి ప్రకాష్ మాట్లాడుతూ పేదవారు కష్టాల్లో ఉన్నప్పుడు, మనమంతా తలా ఓ చేయి వేసి సహాయమందిస్తే వారు అవలీలగా గట్టెక్కు తారని, ప్రతీ ఒక్కరూ కూడా ముం దుకొచ్చి తమ బాధ్యతగా భావించి పేదలకు అండగా నిలవాలని కోరారు. సహకరించిన దాతలకు పైకప్పుకు టాటా రేకును వితరణగా పంపిన దొడ్డ ప్రభుదాస్ కు ధన్యవాదములు తెలిపారు. అదేవిధంగా వాల్ ఆఫ్ క్రైండ్ నెస్ కార్యక్రమంలో సేకరించిన బట్టలను, శ్రీ దుర్గా క్లాత్ మర్చెంట్ అధినేత జక్క దుర్గాప్రసాద్ పంపిన చీరలను వారి కుటుంబ సభ్యులకు అందించారు. ఈ కార్యక్రమంలో దొడ్డి సూరిబాబు, బీవీ ప్రతాప్, గాదె రాజు ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

# కార్మిక వ్యతిరేక నాలుగు కార్మిక కోడ్లను వెంటనే రద్దు చేయాలి

- తెలంగాణ ఆదివాసీ గిరిజన సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పూసం సచిన్







**తెలంగాణ పత్రిక-బోథ్ ఆర్సీ షేక్ షాకీర్ -జులై 09 :-**కేంద్ర ప్రభుత్వం తీసుకొచ్చిన 4 లేబర్ కోడ్ లను రద్దు చేయాలనీ తెలంగాణ ఆదివాసీ గిరిజన సంఘం (టాగ్స్) రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పూసం సచిన్ డిమాండ్ చేశారు. బుధవారం ఇచ్చోడ మండల కేంద్రం లో సీఐటీయూ ఆధ్వర్యంలో జరిగిన సమ్మె లో ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. కనీస వేతనం నెలకు . 26,000 చెల్లించాలి. కాంట్రాక్ట్ కార్మికులను, స్కీమ్ వర్కర్లను రెగ్యులర్ చేయాలి. ఉపాధిని అవుట్సోర్సింగ్ చేయడం, స్థిర-కాల ఉపాధిని తీసుకురావడం ఆమోదయోగ్యం కాదు. అన్ని రకాల కాంట్రాక్టు కార్మికులకు సమాన పనికి సమాన వేతనం కల్పించాలి. ఇ.పి.ఎఫ్ పెన్షన్ కనీసం రూ.9000 చెల్లించాలి. వ్యవసాయ కార్మికులతో సహా అన్ని వర్గాల కార్మికులకు సామాజిక భద్రత కల్పించాలి. గిగ్ వర్కర్లు, మత్స్యకారులు, గృహ కార్మికులు, అతిథి కార్మికులు, స్కీమ్ వర్కర్లు, పోర్టర్లు, దుకాణదారులు, మోటారు కార్మికులు, నిర్మాణ కార్మికులు, భద్రతా కార్మికులు, హౌస్ కీపింగ్ కార్మికులు మొదలైన వారికి వైద్య సహాయం, క్రమబద్ధమైన ఆదాయం, పెన్షన్ ఉండేలా చూడాలి.ఎన్.పి.ఎస్-యు.పి.ఎస్ ని రద్దు చేసి పాత చట్టబద్ధమైన పెన్షన్ను పునరుద్ధరించాలి.. పిఎఫ్, బోనస్పై ఉన్న అన్ని పరిమితులను తొలగించాలి. గ్రాట్యుటీ మొత్తాన్ని పెంచాలి. దరఖాస్తు సమర్పించిన 45 రోజుల్లోపు ట్రేడ్ యూనియన్ను నమోదు చేసుకోవాలి. సమ్మె కార్మికుల హక్కు అని ప్రకటించిన ఐ.ఎల్.ఒ కన్వెన్షన్లను కేంద్ర ప్రభుత్వం ఆమోదించాలి.

ద్రవ్యోల్బణాన్ని నియంత్రించాలి. ఆహార పదార్థాలు, మందులు, వ్యవసాయ పరికరాలు మొదలైన వాటిపై వస్తు సేవల పన్నును మినహాయించాలి. వంట గ్యాస్, పెట్రోలియం ఉత్పత్తులపై కేంద్ర ఎక్సైజ్ సుంకాన్ని తగ్గించాలి. ప్రజా పంపిణీ వ్యవస్థను సార్వత్రికం చేయడం ద్వారా ఆహార భద్రత కల్పించాలి.. ప్రభుత్వ రంగ సంస్థలను, ప్రభుత్వ సంస్థలను ప్రైవేట్ రంగానికి బదిలీ చేయడాన్ని ఆపాలి. జాతీయ ఆస్తుల అమ్మకాన్ని నిలిపివేయాలి. ఖనిజ వనరుల తవ్వకాల ప్రతిపాదిత చట్టాన్ని సవరించాలి. బొగ్గు, ఇతర గనుల నుండి వచ్చే లాభాలలో 50 శాతాన్ని సంబంధిత కార్మికుల కోసం, ముఖ్యంగా రైతులు, గిరిజన వర్గాల సంక్షేమం కోసం కేటాయించాలి.ప్రభుత్వం అన్ని ఆహార ధాన్యాలను స్వామినాథన్ సిఫార్సు ప్రకారం (సి2 ప్లస్ 50) మద్దతు ధరకు కొనుగోలు చేయాలి. విత్తనాలు, ఎరువులు, విద్యుత్తుపై రైతులకు ఇచ్చే రాయితీలను పెంచాలి. పంటల బీమాను ప్రవేశపెట్టాలి. రుణ బాధ్యతను రద్దు చేయాలి. కిసాన్ మోర్చా ప్రారంభించిన చారిత్రాత్మక పోరాటం నేపథ్యంలో, కేంద్ర ప్రభుత్వం రైతు సంఘాలకు ఇచ్చిన అన్ని లిఖితపూర్వక హామీలను వెంటనే అమలు చేయాలి.. విద్యుత్ సవరణ చట్టం-2022ని రద్దు చేయాలి. విద్యుత్ రంగంలో ప్రైవేటీకరణను విరమించుకోవాలి. ప్రీపెయిడ్ స్మార్ట్ మీటర్లను రద్దు చేయాలి.. ఉపాధిని ప్రాథమిక హక్కుగా చేయాలి. ఖాళీలను వెంటనే భర్తీ చేయాలి. నిరుద్యోగ సమస్యను పరిష్కరించాలి. సంవత్సరానికి 200 రోజుల ఉపాధి హామీ ఇవ్వాలి. రోజుకు రూ.600 వేతనం ఇవ్వాలి. పట్టణ ఉపాధి హామీ పథకాన్ని అమలు చేయాలి.

అందరికీ ఉచిత విద్యను అందించాలి. ఆరోగ్య సంరక్షణ, తాగు నీరు, పారిశుధ్యం, గృహ నిర్మాణం వంటి అంశాలపై ప్రభుత్వం హామీ ఇవ్వాలి. 2020 నూతన విద్యా విధానాన్ని ఉపసంహరించుకోవాలి.అటవీ హక్కుల చట్టాన్ని (ఎఫ్.ఆర్.ఎ) కఠినంగా అమలు చేయాలి. జీవ వైవిధ్య చట్టం, 2023-అటవీ వినియోగ చట్టానికి చేసిన సవరణలను ఉపసంహరించుకోవాలి. అటవీ భూములను పెద్ద ఎత్తున దోచుకోవడానికి ప్రభుత్వానికి అధికారాలను కట్టబెట్టే సవరణలన్నిటినీ తొలగించాలి. తద్వారా అటవీ భూమిని రక్షించాలి.. భవన నిర్మాణ కార్మికులు, స్కీమ్ వర్కర్లను ఇ.ఎస్.ఐ పరిధిలోకి తీసుకురావాలి. ఈ-శ్రమ్ పోర్టల్ నమోదు చేసుకున్న కార్మికులందరికీ కార్మిక సంక్షేమ నిధిని ఉపయోగించి ఆరోగ్య బీమా, ప్రసూతి ప్రయోజనాలు వంటి సహాయక చర్యలు అందించాలి. ఇంటి పనివారికి ఐ.ఎల్.ఒ సిఫార్సులను వర్తింపజేయడం ద్వారా ఉద్యోగ భద్రతను కల్పించేలా చట్టం రూపొందించాలి.బిలియనీర్లపై కార్పొరేట్ పన్ను, ఇతర మూలధన పన్నులను పెంచడం ద్వారా సామాజిక సంక్షేమానికి డబ్బును సేకరించాలి.భారత రాజ్యాంగం ప్రతి పౌరుడికి హామీ ఇచ్చిన మత స్వేచ్ఛ, సాంస్కృతిక బహుళత్వం, భాష, సమానత్వం వంటి వాటిని దెబ్బ తీసే, దేశ సమాఖ్య రక్షణను దెబ్బ తీసే చర్యలను కేంద్ర ప్రభుత్వం విరామించికోవాలి ఈ కార్యక్రమం లో అశోక్, రవి, అంజి, సునీత, అనుసయా, సునీత లక్ష్మి పోశెట్టి తదితరులు పాల్గొన్నారు..

# కాంగ్రెస్ నాయకుడికి మాజీ జెడ్పిటిసి పరామర్శ



**కామారెడ్డి ,జిల్లా 9 ,(తెలంగాణ పత్రిక జిల్లా ప్రతినిధి) :** కామారెడ్డి జిల్లా దోమకొండ మండలంలోని గొటముక్కల గ్రామానికి చెందిన మద్దుల సత్యనారాయణ ఈనెల 4న హైదరాబాద్ లో జరిగిన కాంగ్రెస్ పార్టీ సమావేశానికి వెళ్లి గుండెపోటుకు గురై ఆస్పత్రిలో చికిత్స పొంది గొట్టిముక్కుల గ్రామానికి చేరుకున్నారు. బుధవారం మాజీ జెడ్పిటిసి తీగల తిరుమల గౌడ్ కాంగ్రెస్ నాయకులతో కలిసి ఆయనను పరామర్శించారు. కార్యక్రమంలో దోమకొండ పట్టణ అధ్యక్షులు సీతారాం మధు, గొట్టిముకుల గ్రామ అధ్యక్షులు సంతోష్ రెడ్డి,అబ్రబోయిన రాజేందర్,పూలబోయిన రమేష్ తదితరులు పాల్గొన్నారు.

## వన మహోత్సవ కార్యక్రమంలో మొక్కలు నాటిన ఎంఈఓ



**సంగారెడ్డి జులై 9 (తెలంగాణ పత్రిక) న్యూస్ ప్రతినిధి టీ మాణిక్యం :**సంగారెడ్డి లోని మాణిక్ ప్రభు హై స్కూల్ నూతన భవన నిర్మాణ ప్రాంగణంలో నిర్వహించిన వన మహోత్సవ కార్యక్రమంలో భాగంగా ముఖ్య అతిథిగా ఎంఈఓ మానేయ పాల్గొని మొక్కలు నాటడం జరిగినది. అనంతరం ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం నిర్వహిస్తున్నటువంటి వన మహోత్సవ కార్యక్రమంలో ప్రతి ఒక్కరూ మొక్కలు నాటే విధంగా విద్యార్థులను ప్రోత్సహించాలని తెలిపారు. మాణిక్ ప్రభు పాఠశాల ఇంత పెద్ద ఎత్తున వన మహోత్సవ కార్యక్రమం నిర్వహించడం ఎంతో అభినందనీయమని ఆయన పేర్కొన్నారు. స్కూలు యాజమాన్యం మనము నాటితే సరిపోదు కావున పాఠశాల విద్యార్థుల చేత ప్రతి ఒక్కరికి ఒక మొక్క నాటించి ప్రయత్నం చేయాలని తప్పకుండా నాటించాలని ఆయన తెలిపారు. ప్రతి ఒక్క విద్యార్థి మొక్కనాటిని వన మహోత్సవ నిర్మాణం జరుగుతుందని ఆయన తెలిపారు.

## జిల్లాలోని ప్రభుత్వ పాఠశాలల్లో తక్షణ మరమ్మత్తుల కోసం అవసరమైన నివేదికలను సిద్ధం చేయాలి

- జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ అధికారులకు ఆదేశాలు



**నిర్మల్ జిల్లా:- ప్రతినిధి జులై 9 తెలంగాణ పత్రిక :** మంగళవారం సాయంత్రం కలెక్టరేట్ సమావేశ మందిరంలో ప్రభుత్వ పాఠశాలలలో వివిధ మరమ్మత్తుల పనుల నిర్వహణ పై కలెక్టర్ సమీక్షా సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, పాఠశాలల్లో మరుగుదొడ్లు, పైకప్పులు (స్లాబ్), ప్రహరీ గోడలు తదితర మౌలిక సదుపాయాలకు సంబంధించిన మరమ్మత్తులపై స్పష్టమైన అంచనాల నివేదికలను తక్షణం రూపొందించాలని ఆదేశించారు. అత్యవసరంగా అవసరమైన పనులను మంజూరైన నిధులతోనే పూర్తిచేయాలని సూచించారు. ఇప్పటికే శిథిలావస్థలో ఉన్న పాఠశాల భవనాల కూల్చివేతను దశలవారీగా చేపడుతున్నట్టు తెలిపారు. భవిత కేంద్రాల్లో దివ్యంగా పిల్లలకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా అవసరమైన సౌకర్యాలు కల్పించాలని పేర్కొన్నారు.ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) ఫైజాన్ అహ్మద్, కేజీబీవీ సమన్వయకర్త సలోమి కరుణ, అధికారులు ప్రవీణ్, రాజేశ్వర్, తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా ఏబీవీపీ 77వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు



**ముస్తాబాద్ ప్రతినిధి జూలై 9(తెలంగాణ పత్రిక) :** ముస్తాబాద్ మండల కేంద్రంలో ఏబీవీపీ మండల శాఖ ఆధ్వర్యంలో ఘనంగా ఏబీవీపీ 77వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలను నిర్వహించారు.ఈ సందర్భంగా రాష్ట్ర నాయకులు ఫణి కిషోర్ మాట్లాడుతూ సాధారణ విద్యార్థులను అసాధారణ విద్యార్థులగా మలచి ,సమాజంలోని అన్ని రంగాలలో ప్రతిభావంతులుగా తీర్చిదిద్దే విద్యార్థి సంస్థ అని,విద్యార్ది తన కోసం కాక సమాజ హితం కోసం పనిచేయాలనే సంకల్పాన్ని కల్పించే బృహత్తర యజ్ఞవాటిక అని అన్నారు.పుస్తకాలను చదువుతూ సమాజాన్ని చదివిపించే జ్ఞాన భాండాగారం అని,విద్యార్థులలో సామాజిక స్పృహను కలిగిస్తూ, దేశహితం కోసం పని చేసే విధంగా దేశభక్తిని రగిలించి, విద్యార్థులలో నాయకత్వ లక్షణాలను పెంపొందించే సామాజిక జాతీయ వాద విద్యార్థి సంస్థ అఖిల భారతీయ విద్యార్థి పరిషత్ అని,విద్యారంగ సమస్యలపై అనేక పోరాటాలు నిర్వహిస్తూ సమాజ హితం కోసం నాటి నుంచి నేటి వరకు అలుపెరగకుండా పోరాటం చేస్తున్న ఏకైక సంస్థ ఏబీవీపీ అని కొనియాడారు. ఈ కార్యక్రమంలో ముస్తాబాద్ మండల కన్వీనర్ బండారి రాజేష్,స్టేట్ ఎగ్జిక్యూట్ మెంబర్ బొలగం పనికిషోర్,మండల కో కన్వీనర్ గంప విష్ణు,ఎస్ ఎఫ్ డి కన్వీనర్ బట్టు రామ్ చరణ్, టౌన్ సెక్రెటరీ సిందే అరుణ్,పూర్వ ఏబీవీపీ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## కార్మికులకు నష్టం కలిగించే నాలుగు లేబర్ కోడ్లను రద్దు చేయాలని భారీ ర్యాలీ నిర్వహించారు



**జూలై 9(తెలంగాణ పత్రిక)జన్నారం మండలం :** కార్మికులకు నష్టం కలిగించే నాలుగు లేబర్ కోడ్సును రద్దు చేయాలని జన్నారం మండల కేంద్రం బస్టాండ్ నుండి ఎమ్మార్వో కార్యాలయం వరకు సిఐటియు నాయకులు బుధవారం ర్యాలీ నిర్వహించారు. కార్మికులకు నష్టం కలిగించే 282 జీవో ను కార్మికులకు 10 గంటల పనిని రద్దు చేయాలని సిఐటియు పార్టీ నాయకులు డిమాండ్ చేశారు. పెట్టుబడిదారుల ప్రయోజనాల కోసం కార్మిక వర్గాన్ని భరించే నాలుగు లేబర్ కోడ్సును రద్దు చేయాలని సిఐటియు పార్టీ ఆధ్వర్యంలో డిమాండ్ చేశారు.



ఈ కార్యక్రమంలో సిఐటియు సీనియర్ నాయకులు కుకటికారి బుచ్చన్న, సిఐటియు మండల నాయకులు అంబటి లక్ష్మణ్, రైతు సంఘం జిల్లా నాయకులు కొండ గొర్ల లింగన్న, ఆశా వర్కర్ మండల నాయకురాలు నీరజ, సువర్ణ, ఐద్వా జిల్లా నాయకురాలు ఓడి పెల్లి ప్రమీల, ఐద్వా మహిళా సంఘం పోతు విజయ, వొడిపల్లి చంద్రయ్య, వ్యవసాయ కార్మిక సంఘం మండల నాయకులు గుడ్లరాజన్న, బీడీ సంఘం మండల నాయకుడు దాసండ్ల రాజన్న, నాయకురాలు కోరుట్ల యశోద, కోరుట్ల శంకరయ్య, పోషన్న, టైలర్ కార్మికులు, మధ్యాహ్న భోజన కార్మికులు తదితరులు పాల్గొన్నారు....

## బహుజన హమపక్ష ఆధ్వర్యంలో ఆర్డీవోకు వినతిపత్రం అందజేత




**కామారెడ్డి, జూలై 9,( తెలంగాణ పత్రిక జిల్లా ప్రతినిధి) :** దేశ వ్యాప్తసమ్మెలో భాగంగా కామారెడ్డి జిల్లా కేంద్రంలోని స్థానిక ఆర్డీఓ కార్యాలయం ముందు జేయసి ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించడం జరిగింది ఈ సందర్భంగా జబ్బర్ నాయక్ ఎల్లయ్య లక్ష్మి లు మాట్లాడుతూ దేశవ్యాప్తంగా నరేంద్ర మోడీ మూడోసారి అధికారంలోకి వచ్చిన తర్వాత రైతన్న నిరూయం చేసే కుట్ర చేస్తుందని అలాగే ప్రభుత్వ సంస్థలను ప్రైవేటుపరం చేసే ఆలోచన ప్రభుత్వం విరమించుకోవాలని అలానే ఇవైతే 44 కోట్లుగా కొనసాగుతున్నటువంటి కోడ్లను నాలుగు కోట్లుగా విభజించి రైతులను కార్మికులను నటించడం ముంచే విధానాలను విరమించుకోవాలని డిమాండ్ చేశారు అలాగే తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అధికారంలోకి రాకముందు ఇస్తానన్న హామీలను అమలుపరచడంలో విఫలమైందని ఆరు గ్యారెంటీలను అమలు చేసి అలాగే ఇచ్చిన వాగ్దానాన్ని కూడా అమలు చేయాలని డిమాండ్ చేశారు సమ్మెలో భాగంగా అనంతరం అడివిలో కార్యాలయం అధికారి ఆడియోకు వినతిపత్రం అందజేశారు ఈ కార్యక్రమంలో సదానందం బాల్ సింగ్ నాయక్ నర్సింహులు ఎల్లయ్య గంగామణి గంగన్న విజయలక్ష్మి తో పాటు 100 మంది పాల్గొన్నారు

RNI No. APTEL/2008/23088
తెలంగాణ పత్రిక
TELANGANA PATRIKA TELUGU DAILY
తెలుగు దిన పత్రిక
నిజం మా విజన్
Epaper.Telanganapatrika.in



## “ఘనంగా విబీజీ పౌండర్ రాజు గుప్తా జన్మదిన వేడుకలు”




**యాదాద్రి భువనగిరి జిల్లా ప్రతినిధి జులై 09 (తెలంగాణ పత్రిక) :**తెలంగాణ రాష్ట్ర వాసవి బిజినెస్ గ్రూప్(వీబీజీ) ఫౌండర్ మడిపడిగే రాజు గుప్తా 50వ జన్మదినోత్సవ సందర్భంగా యాదాద్రి జిల్లా వీబీజీ కమిటీ ఆధ్వర్యంలో ఆలేరు స్థానిక ప్రభుత్వ హాస్పిటల్ లో రోగులకు పండ్లు,బ్రెడ్ పంపిణీ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో యాదాద్రి జిల్లా వాసవి బిజినెస్ గ్రూపు( వీబీజీ) కన్వీనర్ సముద్రాల ఐడియా శ్రీనివాస్ సభ్యులు కస్తూరి వెంకటేష్ సముద్రాల రవి బెలదే కాశీనాథ్ జిల్లాల శీను తదితరులు పాల్గొన్నారు.

## వేములవాడ టాక్సీ ఓనర్స్, డ్రైవర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో బోనాల మహోత్సవానికి హాజరైన చల్మెడ







**వేములవాడ, జూలై,09, తెలంగాణ పత్రిక :**వేములవాడ పట్టణానికి చెందిన టాక్సీ ఓనర్స్ అండ్ డ్రైవర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో బుధవారం పోచమ్మ – మైసమ్మ తల్లి అమ్మవార్లకు ఘనంగా బోనాల పండుగ నిర్వహించారు. ఈ మహోత్సవానికి బిఆర్ఎస్ పార్టీ వేములవాడ నియోజకవర్గ ఇన్చార్జి చల్మెడ లక్ష్మీనరసింహారావు హాజరై ప్రత్యేక పూజలు చేశారు. ఈ సందర్భంగా చల్మెడ మాట్లాడుతూ ప్రతి సంవత్సరం ఓనర్స్ అండ్ డ్రైవర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో బోనాల మహోత్సవం నిర్వహించడం చాలా శుభప్రదం అని పేర్కొన్నారు. వారి వ్యాపారాలు, కుటుంబాలు మంచిగా ఉండాలని అమ్మవారిని వేడుకున్నామని తెలిపారు. ఈ వేడుకలో మాజీ సెస్ డైరెక్టర్లు రామతీర్థపు రాజు, గజానంద రావు, పట్టణ ప్రధాన కార్యదర్శి క్రాంతి కుమార్, మాజీ కౌన్సిలర్లు నిమ్మశెట్టి విజయ్, సిరిగిరి చందు, నరాల శేఖర్, గోలి మహేష్, జోగిని శంకర్, ముద్రకోల వెంకటేశం, నాయకులు నరాల దేవేందర్, నీలం శేఖర్, కొండ కనకయ్య, కొండ నర్సయ్య, వాసాల శ్రీనివాస్, వెంకట్ రెడ్డి, మల్లేశం,
సుంకపాక రాజు, రాజేం దర్, గోస్కుల రవి, మాడిశెట్టి కృపాల్, మంతె సందీప్, రాకేష్, బియ్యాల ప్రమోద్, డ్రైవర్ అసోసియేషన్ అధ్యక్షులు వాసాల మధుసుదన్, ఉపాధ్యక్షులు వెంకటేష్, సభ్యులు తదితరులు ఉన్నారు.

## దేశవ్యాప్త కార్మికుల సమ్మెకు మద్దతుగా సమ్మెలో పాల్గొన్న టీడబ్ల్యూజేఎఫ్ నాయకులు




**జమ్మికుంట జూలై 09 (తెలంగాణ పత్రిక) :**దేశవ్యాప్తంగా బుధవారం రోజున జాతీయ కార్మిక సంఘాల ఆధ్వర్యంలో నిర్వహించిన సమ్మెకు మద్దతుగా జమ్మికుంట పట్టణంలో జరిగిన జాతీయ కార్మిక సంఘాల సమ్మెకు తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్ ఫెడరేషన్ (టిడబ్ల్యూజేఎఫ్) నియోజకవర్గ కమిటీ ఆధ్వర్యంలో సంపూర్ణ మద్దతుగా సమ్మెలో పాల్గొని నిరసన తెలియజేశారు. ఈ సందర్భంగా నియోజకవర్గ అధ్యక్ష కార్యదర్శులు. సౌదమల్ల యోహాన్, ఏబూసి. సంపత్ లు మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం తీసుకొచ్చిన నూతన కార్మిక చట్టాలతో కార్మికులకు ఏ విధంగా అయితే నష్టం వాటిల్లుతుందో అదేవిధంగా వర్కింగ్ జర్నలిస్టుగా పనిచేస్తున్న జర్నలిస్టులకు కూడా 44 కార్మిక చట్టం ప్రకారం అన్యాయం జరుగుతుందని అన్నారు. వెంటనే కేంద్ర ప్రభుత్వం తీసుకొచ్చిన నూతన చట్టాలను వెనక్కి తీసుకోవాలని అన్నారు. కేంద్ర ప్రభుత్వం ఇప్పటికే జర్నలిస్టులకు ఉన్నటువంటి రైల్వే పాసులను రద్దుచేసి ఇప్పటివరకు పునరుద్ధరించలేదని , రైల్వే పాస్ లను వెంటనే ప్రారంభించాలని వారు కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు భూపతి. సం తోష్, జిల్లా నాయకులు ఎండి ఖాజా ఖాన్, వలిపిరెడ్డి శ్రీనివాస్,కందుకూరి రాజు, అంబాల శ్రీ రామ్, పెద్ది సంతోష్,కండెం వంశీకృష్ణ, బడుగు రవికుమార్, జర్నలిస్టులు తదితరులు పాల్గొన్నారు.

## లక్ష్మణచాంద తహసీల్దార్‌కు సమాచార హక్కు చట్టం (ఆర్‌టీఐ ) పుస్తకం అందజేత




**నిర్మల్ జిల్లా:- ప్రతినిధి జులై 9 ( తెలంగాణ పత్రిక) :**నిర్మల్ జిల్లా లక్ష్మణచాంద మండలంలోని తహసీల్దార్ కు సమాచార హక్కు చట్టం (ఆర్‌టీఐ) పరిరక్షణ కమిటీ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ సయ్యద్ హైదర్, నిర్మల్ జిల్లా అధ్యక్షులు సి. హెచ్. వినోద్, అదేవిధంగా వర్కింగ్ ప్రెసిడెంట్ అబ్దుల్ సాదిక్ ఆధ్వర్యంలో ఈరోజు లక్ష్మణచాంద తహసీల్దార్, పీఐఓ (పబ్లిక్ ఇన్ఫర్మేషన్ ఆఫీసర్) సరిత గారికి సమాచార హక్కు చట్టాల పుస్తకాన్ని అందజేశారు. ఈ సందర్భంగా కమిటీ ప్రతినిధులు మాట్లాడుతూ, సమాచార హక్కు చట్టం సామాన్యుడికి ఒక బ్రహ్మాస్త్రం లాంటిదని, ఇది ప్రజలందరికీ అందుబాటులో ఉండాలని ఉద్ఘాటించారు. ప్రభుత్వ కార్యాలయాల్లో పారదర్శకతను పెంచడంలో ఈ చట్టం కీలక పాత్ర పోషిస్తుందని వారు తెలిపారు. ఆర్‌టీఐ చట్టంపై అవగాహన కల్పించడం, దాని అమలును పర్యవేక్షించడం తమ కమిటీ ప్రధాన లక్ష్యమని వారు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో సహా చట్ట హక్కు పరిరక్షణ కమిటీ వైస్ ప్రెసిడెంట్ సోఫీ ఇలియాజ్, ఇమ్రాన్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ పాఠశాలల్లో నాణ్యమైన విద్య,సకల సదుపాయాలు : జిల్లా కలెక్టర్





**యాదాద్రి భువనగిరి జిల్లా ప్రతినిధి జులై 09 (తెలంగాణ పత్రిక) :**ప్రభుత్వ పాఠశాలలో చదివే విద్యార్థిని, విద్యార్థులకు నాణ్యమైన విద్య తో పాటు సకల సదుపాయాలు కల్పిస్తుందని వాటిని సద్వినియోగం చేసుకోవాలని యాదాద్రి భువనగిరి జిల్లా కలెక్టర్ హనుమంత రావు అన్నారు. బుధవారం రోజు యాదగిరిగుట్ట మండలం లోని మహబాబ్ పేట ప్రాథమిక పాఠశాలను జిల్లా కలెక్టర్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. క్లాస్ రూమ్ లోకి వెళ్లి విద్యార్థులకు
విద్యా బోధన ఎలా చెప్తున్నారని అని టీచర్ ని అడిగి తెలుసుకున్నారు. క్లాస్ రూమ్ లో విద్యార్థులతో ముచ్చటించారు. విద్యార్థుల నుండి బోధన సామర్థ్యాన్ని రాబట్టారు. విద్యార్థులు గణితంలో టేబుల్స్,రైమ్స్ వినిపించడం జరిగింది. కలెక్టర్ అడిగిన ప్రశ్నలకు చాలా బాగా చెప్పారని,వాళ్లకి స్వీట్స్ ఇవ్వడం జరిగింది. ప్రైవేట్ స్కూల్ కంటే ప్రభుత్వ పాఠశాలలో చదివే విద్యార్థులు చాలా చక్కగా ఇంగ్లీష్ లో రైమ్స్ చెప్పడం తో వాళ్ళని కలెక్టర్ అభినందించారు. మెనూ ప్రకారం విద్యార్థులకు సకాలంలో పౌష్టికాహారాన్ని అందించాలన్నారు. పరిశుభ్రమైన మంచినీటిని వాడాలన్నారు. విద్యార్థుల ఆరోగ్యం పట్ల శ్రద్ధ చూపాలన్నారు. ఈ కార్యక్రమం లో స్కూల్ టీచర్ సుమిత్ర ఉన్నారు.

## అతి త్వరలో ప్రభుత్వ స్కూల్ విద్యార్థులందరికీ మోదీ కిట్స్ ఇస్తా

- ఈ సైకిళ్లు మోదీ ఇస్తున్న గిఫ్ట్
- బండి సంజయ్ చేతులు మీదుగా సైకిళ్ల పంపిణీ ప్రారంభం





**కరీంనగర్ టౌన్,జూలై9(తెలంగాణ పత్రిక) :**కరీంనగర్ అంబేద్కర్ స్టేడియంలోకేంద్ర మంత్రి బండి సంజయ్ కుమార్ టెన్త్ చదివే విద్యార్థులకు సైకిళ్లను పంపిణీ చేసే కార్యక్రమానికి హాజరయ్యారు. మొత్తం 20 వేల సైకిళ్లను స్వయంగా కొనుగోలు చేసిన బండి సంజయ్ వాటిని దశల వారీగా పంపణీ చేసే కార్యక్రమానికి శ్రీకారం చుట్టారు. తొలుత కరీంనగర్ టౌన్ లోని ప్రభుత్వ పాఠశాలల్లో పదో తరగతి చదువుతున్న విద్యార్థులందరికీ సైకిళ్లను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా బండి సంజయ్ మాట్లాడుతూప్రజలకు నిరంతరం అండగా ఉంటూ సమాజానికి సేవ చేయాలనే మాలో ఎప్పటికప్పుడు స్ఫూర్తినింపిన నాయకుడు ప్రియతమ ప్రధాని నరేంద్రమోదీ. వారి బాటలో నడుస్తూ మాకు చేతనైనంత సాయం చేస్తున్నాం. ఈ సైకిళ్ల పంపిణీ ఆలోచన ఇచ్చిందే జిల్లా కలెక్టర్,బేటీ బచావో బేటీ పడావో కార్యక్రమంలో బాలికలకు సైకిళ్లు ఇస్తే బాగుంటుందని కలెక్టర్ ప్రతిపాదించారు. ఆ ఆలోచనతోనే ఈరోజు టెన్త్ విద్యార్థినీ, విద్యార్థులందరికీ సైకిళు పంపిణీ చేస్తున్నం. ఇవి ప్రభుత్వ నిధులు కావు, అట్లని నేను కోట్లు ఖర్చు పెట్టేంత సంపన్నుడిని కాదు, మా దగ్గరకు వచ్చిన కొందరు కార్పొరేట్ కంపెనీల యాజమానులను మీరు సంపాదించిన సొమ్ములో కొంత సీఎస్సార్ ఫండ్ కింద ఇవ్వాలని కోరితే వారు సానుకూలంగా స్పందించి ఆ నిధులు అందిస్తే వాటితో సైకిళ్లను కొని మీకు పంపిణీ చేస్తున్నా,నేను కూడా చిన్నప్పటి నుండి మీలాగే పేదరికంలో పెరిగిన,ఇక్కడే కాపువాడలో పుట్టి పెరిగిన, తినడానికి ఇబ్బంది పడ్డ, మా తల్లిదండ్రులు మమ్ముల్ని ఎంతో కష్టపడి చదివించారు. మీలాగే అనేక కష్టాలు పడ్డ, మీ అమ్మనాన్నల్లాగే మా అమ్మనాన్న కూడా వంట చేయడానికి, చదివించడానికి నానా కష్టాలు పడ్డవాళ్లే, కష్టపడి ఈ స్థాయికి వచ్చిన. కష్టాలు తెలిసిన వ్యక్తిని కాబట్టే మీరు పడుతున్న ఇబ్బందులు తెలుసుకుని సైకిళ్లను పంపిణీ చేస్తున్నా. జిల్లా కలెక్టర్ ఈ విషయంలో రోల్ మోడల్, ఒడిశా నుండి వచ్చి కష్టపడి పనిచేస్తూ మీ అందరికీ స్ఫూర్తిగా ఉన్నారు. పోలీస్ కమిషనర్ బీహార్ నుండి ఇక్కడికి వచ్చారు. ఆయన తండ్రి మిలటరీలో పనిచేశారు. క్రమశిక్షణతో ఎదిగి వచ్చారు. వీళ్లే కాదు మహాత్మాగాంధీ, అంబేద్కర్, మోదీ కూడా పేదరికం నుండి ఎదిగిన వాళ్లే, ముఖ్యంగా అంబేద్కర్ ఎన్ని కష్టాలు అనుభవించారో, అంటరానితనాన్ని ఎదుర్కొన్నారే మాటల్లో చెప్పలేం, ఇప్పుడు మీ కష్టాలను తీర్చడానికి మోదీ ఉన్నాడు. మా హయాంలో ఆదుకునే వాళ్లే లేరు,మోదీ ప్రభుత్వం విద్యా రంగానికి ఎనలేని ప్రాధాన్యమిస్తోంది. యూపీఏ హయాంలో (2014 15 బడ్జెట్‌లో) విద్యా రంగానికి కేంద్రం 68 వేల 728?కోట్లు మాత్రమే కేటాయిస్తే,ఈ ఒక్క ఏడాదే(2025 26) 1 లక్షా 28 వేల 650?కోట్ల రూపాయలు కేటాయించింది. అంటే యూపీఏతో పోలిస్తే విద్యా రంగానికి నిధుల కేటాయింపు రెట్టింపు పెరిగింది. ఈ 11 సంవత్సరాల్లో ఒక్క విద్యా రంగానికే దాదాపు 8?లక్షల కోట్ల రూపాయలకుపైగా ఖర్చు చేశామంటే విద్యా రంగంపై మోదీ ప్రభుత్వానికి ఉన్న చిత్తశుద్ధి ఏమిటో అర్థం చేసుకోవచ్చు. అయితే ఇన్ని నిధులు ఖర్చు చేస్తున్నా విద్య అనేది 1976 వరకు రాష్ట్ర ప్రభుత్వాల నిధుల విషయానికొస్తే రాష్ట్ర ప్రభుత్వంతోపాటు కేంద్రం కూడా నిధులు కేటాయిస్తుంది. అయితే పాఠశాలలను నడిపే బాధ్యతను, స్థానిక భాషలో పాఠ్యంశాలు బోధించే అంశాలను అమలు చేయాల్సింది మాత్రం రాష్ట్ర ప్రభుత్వమే. ఎందుకంటే కేంద్ర, రాష్ట్రాల సమన్వయంతో విద్యా రంగం ముందుకు సాగుతుందనే నమ్మకంతోనే ఈ జాతీయ విద్యా విధానాన్ని మోదీ ప్రభుత్వం తీసుకొచ్చింది. ఈరోజు మీకందిస్తున్న సైకిళ్లు మోదీ గిఫ్ట్. అతి త్వరలో ప్రభుత్వ పాఠశాలల్లో చదువుకునే విద్యార్థులకు అతి త్వరలో “మోదీ కిట్స్”ను అందజేయబోతున్నాం. ఎన్ని వేల మంది ఉన్నా, ఎన్ని లక్ష ల మంది ఉన్నా వాళ్లందరికీ మోదీ కిట్స్ ను అందిస్తా,మీ తల్లిదండ్రులు ఎంతో పేదరికంలో ఉంటూ మిమ్ముల్ని కష్టపడి చదివిస్తున్నారు. భవిష్యత్తులు ఉన్నత స్థానంలోకి రావాలని కలలు కంటున్నారు. దీనిని దృష్టిలో ఉంచుకుని తలదించుకుని చదవాలి బాగా చదివి తల ఎత్తుకు తిరిగేలా బతకాలి, మిమ్ముల్ని చదివించేందుకు మీ తల్లిదండ్రులు పడుతున్న బాధలను గుర్తు చేసుకుంటూ బాగా చదవాలి,ఎందుకంటే ప్రజా సంగ్రామ యాత్ర చేస్తున్నప్పుడు ప్రజలు పడుతున్న బాధలను కళ్లారా చూసిన,ఇయాళ నేను ఎంపీగా గెలిచానంటే అందులో 50 శాతం ఓట్లు పిల్లలు తమ కుటుంబ సభ్యులపై ఒత్తిడి తెచ్చి ఓట్లు వేయించుకుని పువ్వు గుర్తుపై ఓటేసేలా చేశారు. నామీద ఇంత అభిమానం కురిపిస్తున్న పిల్లల రుణం ఏ విధంగా తీర్చుకోవాలని నిరంతరం ఆలోచిస్తున్నా. మనస్ఫూర్తిగా నాకు చేతనైనంతా ఈ సమాజానికి, పిల్లలకు సేవ చేస్తున్నా. అందులో భాగంగానే ఈ సైకిళ్లను పంపిణీ చేస్తున్నా. భవిష్యత్తులో మరిన్ని కార్యక్రమాలు చేస్తూ కరీంనగర్ పార్లమెంట్ నియోజకవర్గ అభివృద్ధి చేస్తా నేను ఎంపీగా ఉన్నంత కాలం ప్రతి ఏటా టెన్త్ చదివే విద్యార్థులందరికీ సైకిళ్లను అందజేస్తా,మోదీ కిట్స్ కూడా అందజేస్తా, ఇది నా హామీ. సైకిల్ తీసుకున్న వాళ్లంతా నెల రోజుల తరువాత ఆ సైకిల్ ను పూర్తిగా ఫిట్ చేయించుకోవాలి. మీ భవిష్యత్తుకు సైకిల్ ను వాడుకోండి. ఆయురారోగ్యాలతో నిండు నూరేళ్లు వర్థిల్లుతూ మిమ్ముల్ని కన్న తల్లిదండ్రుల కలలను నెరవేర్చాలని అమ్మవారిని ప్రార్థిస్తున్నా అని అన్నారు. ఈ కార్యక్రమం లో టీచర్ ఎమ్మెల్సీ మల్క కొమరయ్య, జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి, నగర పోలీస్ కమిషనర్ గౌస్ ఆలం, అదనపు కలెక్టర్ అశ్వినీ, మున్సిపల్ కమిషనర్ ప్రఫుల్ దేశాయ్, మాజీ ఎమ్మెల్యే బొడిగె శోభ, బీజేపీ కరీంనగర్, సిరిసిల్ల జిల్లాల అధ్యక్షులు గంగాడి క్రిష్ణారెడ్డి, రెడ్డబోయిన గోపి, మాజీ మేయర్లు, డి.శంకర్, సునీల్ రావు, మాజీ డిప్యూటీ మేయర్ గుగ్గిళ్ల రమేశ్, ఆర్డీవో, డీఈవోతోపాటు పలువురు అధికారులు పాల్గొన్నారు.

## గత ఎమ్మార్వో తో మండలంలో గందరగోళం

- భూముల లేకుండానే పాస్ పుస్తకాలు మంజూరి
- విస్తరణ కొంచెం యాజమాన్యం హక్కులు మరింత
- సార్ వారు ఎక్కడ విధులు నిర్వహించిన సంచలనమే
- పత్రిక కథనాల కోసం పేదోడు సర్వీస్ అంటూ ప్రచారం
- భూమికోసం న్యాయస్థానాన్ని ఆశ్రయిస్తున్న అమాయకులు








**అశ్వారావుపేట జులై 9 (తెలంగాణ పత్రిక) :**తెలంగాణ రాష్ట్రంలోని పలు రెవెన్యూ కార్యాలయంలో కొందరు అధికారులు భారీ స్థాయిలోనే చేతువాట ప్రదర్శించి భారీ స్థాయిలో ముడుపులను కూడా పెట్టుకుంటున్నారు. ఇందుకు ఉదాహరణ అశ్వారావుపేట రెవెన్యూ కార్యాలయం. గత కొన్ని సంవత్సరాల క్రితం 2017 నుండి 2020 వరకు అప్పుడు విధులు నిర్వహించిన ఓ తాసిల్దార్ పలు సర్వే నెంబర్ లో విస్తరణ కంటే భూమి యాజమాన్యం హక్కు పత్రాలను ఎక్కువ శాతం లో పంపిణీలు చేయటం తో అమాయక ప్రజలు న్యాయస్థానంలో భూమి గుర్తింపు కోసం ఏళ్ల తరబడి న్యాయ పోరాటాలు కొనసాగిస్తున్నారు. సారు వారి ఎక్కడ విధులు నిర్వహించిన సంచలనమే అన్నట్లుగా వారు కేవలం పత్రిక కథనాల కోసం పేదోడు ఇంటికి సర్వీస్ అన్నట్లుగా ఒకటి రెండు సన్నివేశాలను సృష్టించి గొప్పగా సర్వీసులు కొనసాగిస్తున్నామని ప్రజలను నమ్మబలికే విధంగా సృష్టించటంతో మీడియా సోదరుల సైతం ఆ తాసిల్దార్ సర్వీసులు అమోహం అంటూ గొప్ప గొప్పగా కథనాలు రాయడం షరా మామూలు అంతా అయిపోయిందని ప్రజలు అనుకునే సమయానికి సార్ వారు విశ్వరూపం తదుపరి ఘటనలో ప్రదర్శిస్తారని విధులు నిర్వహించిన ప్రదేశాలలో భారీ స్థాయిలో ప్రచారాలు కొనసాగిస్తున్నారు. తదుపరి ఘటనలో సారు వారు భూముల లేకుండానే పట్టా పాస్ పుస్తకాలను మంజూరు చేయటం బాధితుల వద్ద నుంచి భారీ స్థాయిలో ముడుపులు తీసుకోవటం వారికి వారే సాటి అని చెప్పుకోవచ్చు. ఇటువంటి తాసిల్దార్ పనితానం పదులే కాకుండా లక్షల రూపాయలు సైతం వసూళ్లకు పాల్పడుతున్న బాధితులు మాత్రం బయట వారికి చెప్పుకోలేక ఇచ్చిన ముడుపులు తిరిగి పొందలేక తర్జనభజన పడటం నియోజకవర్గం లోనే కాదు ఉమ్మడి ఖమ్మం జిల్లాలో సైతం సంచలనాలు సృష్టిస్తుంది. రెవెన్యూ కార్యాలయంలోని భూ యాజమాన్యం హక్కులు అమోహం !అశ్వారావుపేట పట్టణ పరిధిలోని ప్రభుత్వ సర్వే నెంబర్లు అయినా 1228, 104, 108 109,1130,1134. 1185. వంటి భూములు ప్రభుత్వానికి చెందిన ఎస్సైన్మెంట్ భూములే ఇటు భూములు విస్తరణ వందల సంఖ్యల నుండి వేల సంఖ్యలో కలిగి ఉండటంతో అప్పటి సారువారికి కలిసొచ్చిన వరంగా మారింది. దీంతో తాసిల్దార్ సారు వారు విస్తరణ కంటే ఎక్కువ సంఖ్యలో భూ యాజమాన్య హక్కులను భారీ సంఖ్యలో పంపిణీ కార్యక్రమానికి పూనుకున్నట్లు తెలుస్తుంది భూములు లేకపోయినా సర్వే నెంబర్లు ఇస్తున్నామని అంతర్గత రహస్యంగా ప్రచారం నిర్వహించడం దీనికిగాను అశ్వారావుపేట మండల పరిధిలోని ఉన్న 30 గ్రామాలలో ఒక్కొక్క గ్రామానికి వ్యక్తిని ఇన్ ఫార్మర్లు లాగా ఏర్పాట్లు చేసుకుని వాడుకోవడంలో వారి ఆనవాయితీలో ఒక భాగమే! వారితో అమాయక ప్రజలకు స్థానిక రెవెన్యూ కార్యాలయం నందు యాజమాన్య హక్కులను తాసిల్దార్ మంజూరు చేస్తున్నారని దానికి కొంత నగదును చెల్లించాలని ప్రచారం నిర్వహిస్తూ భారీ స్థాయిలో భూ యాజమాన్య హక్కులను కట్టబెట్టినట్లు భారీ స్థాయిలో ప్రచారం కొనసాగుతుంది. భూమి లేకపోయినా పాసు పుస్తకాలు మంజూరురెవెన్యూ కార్యాలయంలోని సారు వారు చేసిన ఘనత వల్ల సామాన్యులకు ఒరిగిందేమీ లేదని తెలుస్తుంది కొందరు బడా బాబులకు అప్పటికే వందల సంఖ్యలో కబ్జాలు చేసి భూమిని ఆక్రమించుకొని కాపు కాసుకుని ఉన్న అగ్రకులస్తులకు అప్పటి తాసిల్దార్ కాసులకు కక్కుర్తి పడి సర్వే నెంబర్లు సైతం పాత రికార్డులో లేకుండా కొత్తగా ఏర్పాటు చేసి వందల సంఖ్యలో పట్టా పాస్ పుస్తకాలను విడుదల చేయడం జరిగింది. కొందరికి భూమి లేకపోయినా పదుల సంఖ్యలో భూమి విస్తరణ నమోదు చేసి యాజమాన్య హక్కు పత్రాలను మంజూరు చేయడం తదుపరి వాటి సర్వే కోసం కార్యాలయాలు చుట్టూ ప్రదక్షిణలు చేయటం నిత్యం ఒక దినచర్యగా మారింది ఏది ఏమైనా అప్పటి రెవెన్యూ అధికారి చేసిన ఘనకార్యాలు ప్రస్తుత ప్రజలకు శాపంగా మారాయని భూ యాజమాన్య హక్కు పత్రాలు ఇచ్చాడని సంతోషపడాలో భూమి లేదని కాకపోయినా భూమి కోసం పోరాటం చేయాలో తెలియక తికమకలో ప్రజలు పడుతున్నారు. ఇదిలా ఉండగా భూ యాజమాన్య హక్కు పత్రాలను ఒక్కసారి మంజూరు చేసిన పిమ్మట వాటిని మరల రద్దు పరచాలంటే జిల్లా స్థాయి అధికారులకు మాత్రమే సాధ్యం కానీ ఎక్కడ బయటపడితే అట్టి యాజమాన్య హక్కు పత్రాలు ఎలా వచ్చాయని ప్రశ్నిస్తారని కొందరు బయటపెట్టే పరిస్థితి లేక భూమి లేకపోయినా పరవాలేదు రైతుబంధు రుణమాఫీయా వంటి ప్రభుత్వ పథకాలకు దోహద పడతాయని మండల ప్రజలు ఊహాగానాలతో కాలం గడిపేస్తున్నారు ఏది ఏమైనా గత వారు చేసిన పనులకు నేడు ప్రజలు శాపగస్తులేనా! లేక రుణగస్తుల వేచి చూడాలి మరి.

## కేంద్ర ప్రభుత్వం తెచ్చిన కార్మిక వ్యతిరేక 4 లేబర్ కోడ్ లను రద్దు చేయాలి

- బీఎల్ టియూ రాష్ట్ర అధ్యక్షులు
- దండి వెంకట్, ప్రధాన కార్యదర్శి
- ఎస్ సిద్ది రాములు డిమాండ్






**కామారెడ్డి , జులై 9,(తెలంగాణ పత్రిక జిల్లా ప్రతినిధి) :**బిజెపి కేంద్ర ప్రభుత్వం తెచ్చిన నాలుగు లేబర్ కోడ్ లను రద్దు చేయాలని డిమాండ్ చేస్తూ బుధవారం దేశ వ్యాప్తంగా జరిగిన సమ్మెలో భాగంగా కామారెడ్డి జిల్లా కేంద్రంలో పాత మున్సిపల్ కార్పొరేషన్ ముందు పార్క్ లో జరిగిన ధర్నా లో బహుజన లెఫ్ట్ ట్రేడ్ యూనియన్స రాష్ట్ర అధ్యక్షులు దండి వెంకట్, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎస్ సిద్ది రాములు మాట్లాడుతూ బిజెపి కేంద్ర ప్రభుత్వం తెచ్చిన నాలుగు లేబర్ కోడ్ లను రద్దు చేయాలని డిమాండ్ చేశారు. ఎంతో ముందు చూపుతో డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ రాజ్యాంగంలో పొందుపరిచిన కార్మిక రక్షణ చట్టాలను, మోదీ నాయకత్వంలోని బిజెపి కేంద్ర ప్రభుత్వం స్వదేశీ,విదేశీ గుత్త పెట్టుబడిదారుల లాభాల కోసం రద్దు చేసిందని తెలిపారు.
మోదీ ప్రభుత్వం చెప్పేది సబకా వికాస్ సబకా సాత్ కానీ ఆయన ప్రభుత్వం అనుసరిస్తున్నది మాత్రం అంబానీ, ఆదాని ఇతర విదేశీ కార్పోరేట్ కంపెనీల వికాసించే విధానాలను అనుసరిస్తూ భారత బహుజన కార్మిక వర్గాన్ని గుత్తా పెట్టుబడిదారలకు కట్టు బానిసలుగా మార్చేందుకు నాలుగు లేబర్ కోడ్ లను తెచ్చిందని విమర్శించారు. తెలంగాణ రాష్ట్రంలో లక్షలాది బీడీ కార్మికులు ఉపాధి పొందుతున్న పరిశ్రమపై ఆంక్షలు విధించింది లక్షలాది మంది బీడీ కార్మికుల ఉపాధి దెబ్బతీస్తుందని ఆందోళన వ్యక్తం చేశారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం కనీసం వేతనం రూ 26 అమలు చేయాలని డిమాండ్ చేశారు. అనంతరం బహుజన లెఫ్ట్ మహిళా సంఘం రాష్ట్ర కన్వీనర్ సబ్బని లత మాట్లాడుతూ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అనుసరిస్తున్న ఆధిపత్య దోపిడి ఆర్థిక విధానాల వల్ల బహుజన శ్రామిక మహిళల శ్రమ దోపిడి తోపాటు లైంగిక వేధింపులకు గురవుతున్నారని ఆందోళన వ్యక్తం చేశారు.
అనంతరం మున్సిపల్ కార్పొరేషన్ నుండి జిల్లా కోర్టు మీదుగా రాజీవ్ గాంధీ ఆడిటోరియం రైల్వే స్టేషన్ నుండి ప్రదర్శన నిర్వహించి ధర్నా చౌక్ లో మానవహారం నిర్వహించారు.
ఈ కార్యక్రమంలో బహుజన లెఫ్ట్ ట్రేడ్ యూనియన్స్ బి ఎల్ టి యు జిల్లా ప్రధాన కార్యదర్శి మేకల రాజేందర్, మున్సిపల్ వర్కర్స్ అండ్ ఎంప్లాయీస్ యూనియన్ బిఎల్ టీయూ నాయకులు కె. రాహుల్ ,ఆర్. మురళి ,గంగా శంకర్, మున్సిపల్ డ్రైవర్స్ యూనియన్ నాయకులు నవీన్ , అబ్బాపూర్ సాయిలు, మోహన్ గౌడ్, శ్రీశైలం,రాజేశ్వర్, శ్రీనివాస్, వసంత్,కిషోర్, అమేర్ బహుళజన బీడీ కార్మిక సంఘం రాష్ట్ర నాయకులు ఎం.డి. సయ్యద్ బహుళజన బీడీ టేకేదర్ సంఘం రాష్ట్ర అధ్యక్షులు సుదర్శన్ నాయకులు ప్రభాకర్, మారుతి స్థానిక బిఎల్ టీయూ నాయకులు, మున్సిపల్, బీడీ, భవన నిర్మాణ, ఆటో తదితర రంగాలకు చెందిన కార్మికులకు పాల్గొన్నారు

తెలంగాణ పత్రిక
TELANGANA PATRIKA TELUGU DAILY
తెలుగు దిన పత్రిక
నిజం మా విజన్
Epaper.Telanganapatrika.in
గురువారం,
జూలై 10, 2025
కరీంనగర్



# 10 వేల పీస్ హెడ్మాస్టర్ పోస్టులు వెంటనే మంజూరు చేయాలి




**కామారెడ్డి ,జూలై 9,( తెలంగాణ పత్రిక జిల్లా ప్రతినిధి) :** కామారెడ్డి జిల్లా ప్రాథమిక పాఠశాలలో రేషనలైజేషన్ నిబంధనలు మార్చాలిటీపీటీఫ్ కామారెడ్డి జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు చింతల లింగం, చింతల శ్రీనివాస్ రెడ్డి డిమాండ్.ఈ రోజు టీపీటీఫ్ కామారెడ్డి జిల్లా కమిటీ సమావేశం వశిష్ఠ డిగ్రీ కాలేజీలో నిర్వహించడం జరిగింది . ఈ సమావేశంలో జిల్లా అధ్యక్షులు చింతల లింగం మాట్లాడుతూ ప్రభుత్వం ఇదివరకే ప్రకటించిన 10 వేల పిఎస్ హెచ్ఎం పోస్టులు మంజూరు చేసి ప్రతి ప్రాథమిక పాఠశాలకు ఒక ప్రధానోపాధ్యాయ పోస్టు ఇవ్వాలని అన్నారు గత ప్రభుత్వం ప్రకటించిన పదివేల పోస్టులు ఇంతవరకు మంజూరు చేయలేదని వాటిని వెంటనే మంజూరు చేసి ప్రాథమిక పాఠశాలను అభివృద్ధి చేయాలని ముఖ్యమంత్రి ఆకాంక్షలకు అనుగుణంగా పాఠశాలలను తీర్చిదిద్దాలని వారు డిమాండ్ చేశారు ప్రాథమిక పాఠశాలలో విద్య బాగుంటేనే విద్యా రంగం అభివృద్ధి చెందుతుందని ప్రాథమిక స్థాయిని నిర్లక్ష్యం చేయడం వల్లనే ప్రభుత్వ విద్యా వ్యవస్థ తీవ్రమైన సమస్యలను ఎదుర్కొంటుందని వారు అన్నారు..అదేవిధంగా బీఈడీఅర్హత కలిగిన ఎస్ జి టి ఉపాధ్యాయులకు కూడా ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయ పోస్టు ఇవ్వాలని డిమాండ్ చేశారు , అంతే కాకుండా ప్రాథమిక పాఠశాల లో రేషనలైజేషన్ పేరుతో ప్రాథమిక పాఠశాలను మూసివేసే కుట్ర జరుగుతుందని 60 మంది విద్యార్థులకు కూడా ఇద్దరు ఉపాధ్యాయులను కేటాయించడం వల్ల విద్యార్థుల అభ్యసన తీవ్రంగా నష్టపోతుందని అందువల్ల ప్రభుత్వం 20 మంది విద్యార్థులు ఉన్న పాఠశాలకు ఇద్దరు ఉపాధ్యాయులను కేటాయించాలని 20 నుంచి 40 మంది విద్యార్థులు ఉంటే ముగ్గురు ఉపాధ్యాయులను 40 విద్యార్థుల పైన ప్రతి 20 మంది విద్యార్థులకు ఒక ఉపాధ్యాయుడిని కేటాయించాలని వారు డిమాండ్ చేశారు.. అదేవిధంగా ప్రతి పాఠశాలలో కనీ సం ఇద్దరు ఉపాధ్యాయులు ఉండే విధంగా నిబంధనలను స వరి ంచాలని వారు పేర్కొన్నార ఈ కా ర్యక్రమంలో ముఖ్యఅతిథిగా రాష్ట్ర అధ్యక్షులు సిహెచ్ అ నిల్ కుమార్ గారు జిల్లా అధ్యక్షులు చింతల లింగం,జిల్లా ప్రధాన కార్యదర్శి చింతల శ్రీనివాస్ రెడ్డి, జిల్లా ఉపాధ్యక్షులు టి వాసు,లక్ష్మి నరేందర్, విజయ శ్రీ, నాగభూషణం ఫెడరేషన్ సీనియర్ నాయకులు రామ గౌడ్ పాల్గొన్నారు

# కార్మిక చట్టాల కోసం కదిలిన సీఐటీయూ







**భద్రాద్రి కొత్తగూడెం ప్రతినిధి జూలై 9 (తెలంగాణ పత్రిక) :** అన్నపురెడ్డిపల్లి : దేశంలో కార్మికులను అణిచివేయాలని కార్పొరేట్ శక్తులను పెంచాలని చూస్తుంది అని అందుకోసం కార్మిక చట్టాలను రద్దు చేసే ప్రయత్నం జరుగుతుంది అని దేశంలో వున్న ప్రతి కార్మికుడు బిజెపి విధానాలను తరిమి కొట్టాలనే పిలుపుతో అన్నపురెడ్డిపల్లి మండల కేంద్రంలో సీఐటీయూ జిల్లా కమిటీ సభ్యులు ఉప్పతల నరసింహారావు వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కమిటీ సభ్యులు జంగిలి వెంకటరత్నం ఆధ్వర్యంలో కార్మికులుతో కలసి భారీ ర్యాలీ నిర్వహించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ బీజేపీ కార్మికులు పని దినాలు 12 గంటలు చేసి వారి శ్రమను దోపిడీ దారులుకు పెట్టుబడి దారులకు పంచి పెట్టాలని చూస్తుందని అంతేకాకుండా ప్రభుత్వ రంగ సంస్థలను ప్రేవెట్ పరం చేసి కార్పొరేట్ శక్తులకు అండగా నిలిచి వారితో ఎన్నికల్లో పెట్టుబడులు పెట్టించి మరోసారి దేశంలో అధికారంలోకి రావాలని చూస్తుందని విమర్శించారు.గతంలో రైతులకు వ్యతిరేకంగా నల్ల చట్టాలు తీసుకువస్తే ఎంతో మంది పెద రైతులు ప్రాణాలు అర్పించి రైతు నల్ల చట్టాలకు వ్యతిరేకంగా పోరాడి రైతులు విజయం సాధించారని అదేవిధంగా దేశ వ్యాప్తంగా కార్మిక సార్వత్రిక సమ్మెలో బాగంగా మండలంలో పలు గ్రామాల నుండి కార్మికులు వందల సంఖ్యలో పాల్గొని

ఈ సమ్మెను విజయంవతం చేయడం పట్ల బిజెపి ప్రభుత్వం ఇప్పటికి అయిన బుద్ధి తెచ్చుకొని కార్మిక వ్యతిరేక చట్టాలను రద్దు చేసి కార్మికులకు న్యాయం చేయాలని లేని పక్షంలో రానున్న రోజుల్లో పెద్ద ఎత్తున ఉద్యమం చేస్తామని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో రైతు సంఘం మండల కమిటీ సభ్యులు ఆదినారాయణ,సీఐటీయూ మండల కమిటీ సభ్యురాలు విజయలక్ష్మి,ఆశావర్కర్లు,మధ్యాహ్న భోజన కమిటీ మండల కన్వీనర్ అనసూర్య,తాపీ యూనియన్ మండల అధ్యక్షులు కృష్ణ,ఆటో యూనియన్ నాయకులు రవి పలు శాఖ కార్మికులు పాల్గొన్నారు.

# కార్మిక వ్యతిరేక లేబర్ కోడ్ లను రద్దు చేయాలి : బోలగాని జయ రాములు






**యాదాద్రి భువనగిరి జిల్లా ప్రతినిధి జులై 09 (తెలంగాణ పత్రిక) :** ఆలేరు పట్టణంలో నరేంద్ర మోడీ ప్రభుత్వం తీసుకువచ్చిన 4 లేబర్ కోడ్లను రద్దు చేయాలని కార్మిక వ్యతిరేక విధానాలను నిరసిస్తూ ఈరోజు జరుగుతున్న దేశవ్యాప్త సార్వత్రిక సమ్మెలో భాగంగా బుధవారం రోజున వివిధ కార్మిక సంఘాల ఆధ్వర్యంలో పాల కేంద్రం నుండి అంబేద్కర్ విగ్రహం వరకు పెద్ద ఎత్తున ప్రదర్శన నిర్వహించి కేంద్రం లోని నరేంద్ర మోడీ ప్రభుత్వాన్ని వ్యతిరేకంగా నినాదాలు చేశారు.ఈ కార్యక్రమానికి హాజరైన చేతివృత్తిదారుల సంఘం జిల్లా కన్వీనర్ బోలగాని జయరాములు మాటా ్లడుతూ..కేంద్రంలోని నరేంద్ర మోడీ ప్రభుత్వం 29 కార్మిక చట్టాలను రద్దుచేసి వాటి స్థానంలో 4 లేబర్ కోడ్ల ను తీసుకు రావడం వెనుక దేశంలోని కార్మికులను కార్పొరేట్ కంపెనీలకు బానిసలుగా మార్చే కుట్ర దాగి ఉందని,దేశంలోని కార్మిక కర్షక శక్తి ఐక్యంగా నిలబడి ఈ కుట్రలకు వ్యతిరేకంగా పోరాటం నిర్వహిస్తుందని ఆయన అన్నారు.కార్మికులు తమ హక్కుల కోసం కంపెనీలలో సంఘం పెట్టుకునే హక్కును లేకుండా చేయాలని చూస్తున్నారని అదేవిధంగా కార్మికులు తమ జీతాల పెంపు కోసం తమ సమస్యల పరిష్కారం కోసం సమ్మె లు చేయకుండా బానిసలుగా మారే విధంగా లేబర్ కోడ్లు ఉన్నాయని అన్నారు.ఎన్నో పోరాటాలు రక్త తర్పణలతో చికాగో అమరవీరుల స్ఫూర్తితో సాధించుకున్న 8 గంటల పని హక్కును సైతం కాల రాయాలని నరేంద్ర మోడీ ప్రభుత్వం కార్మికులపై కుట్రలు పన్నుతుందని అన్నారు.కార్పొరేట్ కంపెనీలకు దాసోహం అయిన నరేంద్ర మోడీ ప్రభుత్వం కార్మిక వర్గ శక్తిని గుర్తించి ఇప్పటికైనా తాను తీసుకువచ్చిన లేబర్ కోడ్లను వెనక్కి తీసుకోవాలని లేనియెడల భవిష్యత్తులో కార్మిక వర్గ ఆగ్రహానికి మోడీ ప్రభుత్వం పతనం కాక తప్పదని ఆయన ఈ సందర్భంగా హెచ్చరించారు.ఈ కార్యక్రమా హాజరైన ఏఐటీయూసీ జిల్లా నాయకులు చెక్క వెంకటేష్ ఐ ఎన్ టి యు సి జిల్లా కన్వీనర్ ఆలేటి అనిల్ ఐ ఎఫ్ టి యు జిల్లా అధ్యక్షులు పద్మ సుదర్శన్ సీఐటీయూ జిల్లా నాయకులు మోరిగాడి రమేష్ ఐ ఎఫ్ టి యు న్యూ జిల్లా కార్యదర్శి కేమిడి ఉప్పలయ్య లు మాట్లాడుతూలి దేశంలోని నరేంద్ర మోడీ ప్రభుత్వం గడిచిన 11 సంవత్సరాలుగా కార్మిక కర్షక వర్గాలకు వ్యతిరేకంగా అనేక చట్టాలు చేసి ఈ దేశాన్ని అధోగతి పాలు చేస్తున్నారని దేశ సంపదను కార్పొరేట్ శక్తులకు కట్టబెట్టడం కార్మిక వర్గాన్ని కార్పొరేట్ శక్తులకు బానిసలుగా మార్చడమే వారి ప్రధాన ఉద్దేశం గా పరిపాలన సాగుతుందని గతంలో నరేంద్ర మోడీ తీసుకువచ్చిన రైతు వ్యతిరేక నల్ల చట్టాలకు యావత్ రైతాంగం కలసి నరేంద్ర మోడీకి బుద్ధి చెప్పినట్టుగానే కార్మిక వ్యతిరేక లేబర్ కోడ్లను తీసుకువచ్చిన మోడీ ప్రభుత్వానికి భవిష్యత్తులో కర్షకులు కార్మికులు తో పాటుగా దేశంలోని అన్ని రకాల అసంఘటితరంగా కార్మికులు ఉద్యోగ సంఘాలు కలిసి నరేంద్ర మోడీ ప్రభుత్వాన్ని గద్దె దింపే రోజులు దగ్గరలోనే ఉన్నాయని ఇప్పటికైనా నరేంద్ర మోడీ ప్రభుత్వం కార్పొరేట్ శక్తులకు తొత్తుగా పనిచేయకుండా కార్మికులు కర్షకులు పేదల కోసం పనిచేయాలని లేనియెడల చరిత్రలో ఎంతోమంది నియంతలకు పట్టిన గతే నరేంద్ర మోడీకి కూడా పడుతుందని వారు సందర్భంగా హెచ్చరించారు ఈ కార్యక్రమంలో ఆవాజ్ జిల్లా అధ్యక్షులు ఎంఏ ఇక్బాల్ గీత కార్మిక సంఘం జిల్లా నాయకులు దూపటి వెంకటేష్ ఏఐకేఎంఎస్ జిల్లా ఉపాధ్యక్షులు మామిడాల సోమయ్య రజక సంఘం జిల్లా నాయకులు వడ్డేమాన్ బాలరాజు ఏఐటీయూసీ జిల్లా అధ్యక్షులు పల్లె శీను సిపిఎం సీనియర్ నాయకులు మోరిగాడి చంద్రశేఖర్ జిల్లా ప్రధాన కార్యదర్శి బొమ్మకంటి బాలరాజు ఏఐకేఎంఎస్ జిల్లా నాయకులు మామిడాల బాల మల్లేష్ ఇక్కిరి శ్రీనివాస్ తమ్మిడి అంజయ్య ఆర్ ఉదయ్ సిపిఐ నాయకులు చౌడబోయిన కనకయ్య పరుష రాములు గ్రామపంచాయతీ కార్మికుల సంఘం అధ్యక్ష కార్యదర్శులు గాదపాక నర్సింగరావు గౌతమి ఎక్స్లూజివ్స్ జనరల్ సెక్రెటరీ దూడల శ్రీధర్ నంద ఐలయ్య అయోధ్య వీరస్వామి సిపిఎం సీరియల్ నాయకులు సూదగాని సత్య రాజయ్య అంగన్వాడి నాయకులు గంగుల రమ, లక్ష్మి రుద్రవేణి సరిత చింతల సరిత, లక్ష్మి, హమాలీ కార్మిక సంఘం నాయకులు గోపాల జగన్ ఎగిరి అయిలయ్య చిమ్మి సుధాకర్ చిమ్మి ప్రభాకర్ బండి సిద్ధులు మార్కెట్ హమాలీ కార్మికులు పేరబోయిన కృష్ణ గ్రామీణ హమాలీలు సీర బోయిన రామ నర్సయ్య బైరపాక అశోక్ ఉప్పలయ్య యాదగిరి గ్రామపంచాయతీ కార్మికులు కొమరయ్య నాగరాజు శ్రీకాంత్ మున్సిపల్ కార్మికులు సిహెచ్ యాదగిరి కోనాపురం జయమ్మ ఆటో కార్మికులు గంధ మల్ల వెంకటయ్య కొరుటూరు సిద్ధులు సిపిఎం సీనియర్ నాయకులు నల్ల మాస తులసయ్య పిక్క గణేష్ చౌడబోయిన యాదగిరి పారుపల్లి సత్తయ్య ఎస్ఎఫ్ఐ డివైఎఫ్ఐ నాయకులు చెన్న రాజేష్ కాసుల నరేష్ యాసరపు ప్రసాద్ బర్ల సిద్ధులు తమ్ముడి రమేష్ కొత్తపేట వీరమల్లు చింతగింది సత్యనారాయణ దార యాదగిరి కుమ్మిడి గోపాల్ రెడ్డి కే నర్సింహారెడ్డి కళ్లెపు నర్సింహులు కుర్రి మార్కండేయ

# కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం ప్రజల కోసమే నిరంతరం పనిచేస్తున్నది

- మండలం లో అర్హులకే ఇందిరమ్మ ఇళ్ళు
- ఇందిరమ్మ ఇళ్ళ విషయం లో అవకతవకలు అవాస్తవం
- మండల కాంగ్రెస్ అధ్యక్షులు గుర్నులె నారాయణ








**వాంకిడి జూలై 9 (తెలంగాణ పత్రిక) :** రాష్ట్రంలో ప్రజా పాలన నడుస్తున్నదని అన్ని వర్గాలకు లబ్ధి చేకూర్చడమే కాంగ్రెస్ పార్టీ కర్తవ్యం అని నారాయణ గారు అన్నారు. మండల కేంద్రంలో అర్హులకే ఇందిరమ్మ ఇళ్ళు మంజూరు అయ్యాయి అని, ఇందిరమ్మ ఇళ్ళ విషయంలో అవకతవకలు ఆవాస్తవమని, రాష్ట్రంలోబి.ఆర్.ఎస్ పార్టీ 10 సంవత్సరాలు అధికారంలో ఉండగా, వాంకిడి మండలం లో ఒక్క డబుల్ బెడ్రూమ్ ఇల్లు కూడా పేద ప్రజలకు కట్టలేదని ఆయన తీవ్రంగా విమర్శించారు. సోమవారం మండలంలోని ఎనోలి గ్రామంలో మంజూరైన ఇందిరమ్మ ఇళ్ళకు భూమి పూజ చేసి , ఇళ్ళు మంజూరు అయిన గౌత్రే ఈశ్వర బాయి, తాక్రే మిటబాయి లకు ఇందిరమ్మ ఇళ్ళ మంజూరు పత్రాలు అందజేశారు. రాష్ట్రంలో వచ్చే 4 సంవత్సరాల లోపు ఐదు లక్షల ఇళ్లు లేని పేదలకు ఇందిరమ్మ ఇళ్ళు నిర్మించడమే కాంగ్రెస్ పార్టీ లక్ష్యం గా పెట్టుకున్నాదని కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన ఒక్కొక్క హామీలను నెరవేరుస్తూ వస్తుందని , కాగా ఇళ్ళు మంజూరైన లబ్ధిదారులు సంవత్సరంలోపు ఇంటిని పూర్తి చేయాలనిఇందిరమ్మ ఇళ్ళ నిర్మాణానికి లబ్ధిదారులకు 5 లక్షల నగదును 4 విడతల్లో అకౌంట్ లో సర్కార్ జమ చేస్తుంది.లి మొదటి బిల్లు పునాది నిర్మించిన తరువాత ఒక లక్ష లి రెండవ బిల్లు గోడలు కట్టిన తరువాత ఒక లక్ష ్మూడవ బిల్లు స్లాబు వేసిన తరువాత రెండు లక్షలు చివరి బిల్లు ఇంటి నిర్మాణం పూర్తి అయిన తరువాత (ప్లాస్టరింగ్ తలుపులు, అమర్చిన తరువాత) 1లక్ష జమ చేస్తారు. ఈ కార్యక్రమంలో వాంకిడి మాజీ ఉపసర్పంచ్ , పెంటు, లబ్ధిదారులు, గ్రామస్తులు పాల్గొన్నారు. వైయస్ రాజశేఖర్ రెడ్డి జయంతి వేడుకలువాంకిడి మండల కేంద్రం లోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయం లో ఉమ్మడి ఏపీ మాజీ ముఖ్యమంత్రి దివంగత వైఎస్ రాజశేఖర్ రెడ్డి జయంతి వేడుకలు నిర్వహించారు.ఈ సందర్భంగా యూత్ అధ్యక్షులు దుర్గం ప్రశాంత్ మాట్లాడుతు, వైఎస్సార్ సేవలను స్మరించుకున్నారు. పేదలకు ఉచితంగా ఇందిరమ్మ ఇళ్ళు ,ప్రైవేట్ ఆసుపత్రిలో ఆరోగ్య శ్రీ పథకం ద్వారా పేదలకు ఉచితంగా చికిత్స,ఉచిత 108 అంబులెన్స్ సేవలు అమలు పర్చారు. ప్రాజెక్టు ల ద్వారా రైతులకు సాగు , తాగు నీరు,ఇంటర్ ఆ పై చదివే కాలేజ్ విద్యార్థులకు ఎస్సీ, ఎస్టీ మరియు బీసీ విద్యార్థులకు ఉపకార వేతనాలు, రాష్ట్రం లో రిమ్స్ వైద్య శాలలు, గ్రామీణ ప్రాంతా లలో ఉన్న పేద విద్యార్థులకు సాంకేతిక విద్యను అందించే ప్రయత్నం లో ట్రిబుల్ ఐటి లను స్థాపించారు అని ఆయన అన్నారు.ఈ కార్యక్రమం లో వాంకిడి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు గుర్నులే నారాయణ, టౌన్ అధ్యక్షులు అనిల్ , ఓబీసీ సెల్ అధ్యక్షులు కృష్ణ, కిసాన్ సెల్ అధ్యక్షులు గణేష్ , మాజీ ఉపసర్పంచ్ పెంటు, మాజీ ఎం.పి టి.సి మారుతి ,జమాల్ పూరి సుధాకర్, సోమ , ధర్ము మరియు ఇతర కాంగ్రెస్ పార్టీ నాయకులు మరియు కార్యకర్తలు పాల్గొన్నారు.

# ఇందిరా మహిళ స్వశక్తి శక్తి సంఘాల సంబరాలు



**మల్లాపూర్ జూలై 9 (తెలంగాణ పత్రిక) :** మల్లాపూర్ మండల కేంద్రంలోని గ్రామపంచాయతీ కార్యాలయంలో ఇందిరమ్మ మహిళ స్వశక్తి సంఘం సంబరాలు నిర్వహించారు. మల్లాపూర్ మండల మహిళా సంఘాల అధ్యక్షురాలు తేజశ్రీ బుధవారం మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం ఇందిరమ్మ స్వశక్తి బస్సు సబ్సిడీ ,వడ్డీ లేని రుణం ,శ్రీనిధి ఇన్సూరెన్స్, ఎంటర్ప్రైజెస్ ,పర్టికుల పెంపకం ,పాల కేంద్రం, బేకరీలు అందజేసినందుకు ప్రభుత్వానికి ధన్యవాదాలు తెలిపి కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షురాలు తేజశ్రీ సీసీలు స్రవంతి సిఏలు కృష్ణవేణి, వసంత, ప్రవళిక ,రోజా ,జయ గ్రామ సంఘ సభ్యురాలు తదితరులు పాల్గొన్నారు.

# రైతు బజార్ ను వినియోగించుకోవాలి జిల్లా వ్యవసాయ అధికారి అఫ్జల్ బేగం

- కలెక్టర్ ఆదేశాలతో కూరగాయల వ్యాపారులకు షెడ్ల నిర్మాణం
- కూరగాయలు, మాంసం, చేపల షాపులు తరలింపు



**రాజన్న సిరిసిల్ల జిల్లా తెలంగాణ పత్రిక జులై 09 :** సిరిసిల్ల పట్టణంలోని బతుకమ్మ ఘాట్ రైతు బజార్ ను కూరగాయలు, మాంసం, చేపల విక్రయదారులు వినియోగించు కోవాలని బుధవారం జిల్లా వ్యవసాయ అధికారి అఫ్జల్ బేగం ఒక ప్రకటనలో తెలిపారు.జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు కూరగాయల వ్యాపారులను బతుకమ్మ ఘాట్ రైతు బజార్ లోకి తరలించేందుకు అవసరమైన షెడ్ల నిర్మాణం చేస్తున్నామని, అదేవిధంగా ఈ రైతు బజార్ లోకి మటన్ షాపులు, మాంసం షాప్ లు, చేపల విక్రయం షాపులు సైతం తరలించాలని, ఎవరు కూడా రోడ్డు పక్కన అమ్మకూడదని అన్నారు.బతుకమ్మ ఘాట్ రైతు బజార్ ను జిల్లాలోని వినియోగదారులు, ప్రజలు ఈ విషయాన్ని గమనించి వాడుకోవాలని జిల్లా వ్యవసాయ అధికారి ఈ ప్రకటనలో పేర్కొన్నారు.

# బాధిత కుటుంబాలను పరామర్శించిన నిజామాబాద్ జిల్లా మాజీ జెడ్పీ చైర్మన్



**నిర్మల్ జిల్లా లోకేశ్వరం జులై 09 (తెలంగాణ పత్రిక):** ఇటీవల పలు అనారోగ్య కారణాలతో మండలంలోని బిలోలి గ్రామానికి చెందిన గజ్జయ్యోల్ల కాంతారావు, రిటైర్డ్ టీచర్ జలపతిరావులు మరణించటంతో విషయం తెలుసుకున్న నిజామాబాద్ జిల్లా మాజీ జడ్పీ చైర్మన్ దాదన్నగారి విట్టల్ రావు బుధవారం బిలోలి గ్రామానికి వచ్చి బాధిత కుటుంబ సభ్యులను పరామర్శించి తన ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు. ఆయన వెంట నిజామాబాద్ జిల్లా కేసీఆర్ సేవాదళం అధ్యక్షులు రమణారావు, నిజామాబాద్ జిల్లా నాయక్పోడ్ సంఘం అధ్యక్షులు డి.అంజయ్య, సీనియర్ కాంగ్రెస్ నాయకులు పి.విట్టల్ రావు తదితరులు ఉన్నారు.

# బీఆుర్ఎస్ కార్యాులయ ప్రారయిభోుత్సువాన్ని విజుయుువంతం చేయండి

- బి అర్ ఎస్ మండల అధ్యుక్షుడు తోట శ్రీనుివాస్



**మల్లాుపూర్ జూలై 09 (తెలంగాణ పత్రిక) :** మల్లాుపూర్ మండల కేంద్రంలో గురువారం బీఆుర్ఎస్ కార్యాులయ ప్రారయిభోుత్సువాన్ని విజుయుువంతం చేయాులని ఆ పార్టీ మండల అధ్యుక్షుడు తోట శ్రీనుివాస్ అన్నారు. మల్లాుపూర్ మండల కేంద్రంలో నిర్వుహియిచిన బుధవారం విలేుకర్లతో మాట్లాుడారు. మల్లాుపూర్ మండల కేంద్రంలో బీఆుర్ఎస్ పార్టీ కార్యాులయం ప్రారయిభోుత్సవం నిర్వుహియుస్తుున్నయిదున ముఖ్య అతిుథుులుగా బీఆుర్ఎస్ రాష్ట్ర నాయుకుడు ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్, మాజీ మంత్రి కొప్పుల ఈశ్వర్, మాజీ జిల్లా జడ్పీ చైర్మన్ దావ వసంత, ఎమ్మెల్సీ ఎల్ రమణ, పార్టీ జిల్లా అధ్యుక్షుడు కల్వుకుంట్ల విద్యాుసాుగర్ రావు, కోరుట్ల శాసునుసుభ్యుడు కల్వకుంట్ల సంజయ్ హాజరు అవుుతుున్నాురని తెలుపారు.అలాగే మండల కేంద్రంతో పాటు ఆయా గ్రామాల బీఆుర్ఎస్ కార్యుకుర్తలు పెద్ద ఎత్తున హాజరై విజుయుువంతం చేయుములుసియిదిగా కోరారు.

# స్థానిక సంస్థల ఎన్నికల కొరకై సీనియర్ నాయకులతో సన్నాహక సమావేశం



**కథలాపూర్ తెలంగాణ పత్రిక జులై 9 :** భారతీయ జనతా పార్టీ కథలాపూర్ మండల కార్యాలయంలో మండల అధ్యక్షులు మల్యాల మారుతి ఆధ్వర్యంలో ఈరోజు స్థానిక సంస్థల ఎన్నికల కొరకై సీనియర్ నాయకులతో సమావేశం ఏర్పాటు చేసి స్థానిక సమరానికి సిద్ధంగా ఉండాలని అలాగే గ్రామాల్లో కేంద్ర ప్రభుత్వం అందజేస్తున్న నిధుల గురించి అభివృద్ధి పనులపై ఇంటింటికి వెళ్లి తెలియజేయాలనీ సూచించారు ముఖ్య విషయాలపై చర్చించి పక్క ప్రణాళికతో ముందుకు వెళ్లి గెలుపే లక్ష్యంగా పని చేయాలని సూచించారు పార్టీ కోసం పని చేసే ప్రతి ఒక్క కార్యకర్తకు పార్టీలో తప్పకుండ గుర్తింపు ఉంటుందని అన్నారు.కేంద్ర హెూమ్ శాఖ సహాయ మంత్రి శ్రీ బండి సంజయ్ కుమార్ జన్మదినం సందర్భంగా కరీంనగర్ పార్లమెంట్ మొత్తంలో మోడీ కానుకగా సైకిల్లను పంపిణి చేసే ప్రక్రియలో భాగంగా కథలాపూర్ మండలంలోని అన్నీ స్కూల్ లో ఉన్న పదవ తరగతి అమ్మాయిలకు,అబ్బాయిలకు పక్క ప్రణాళికతో పంపిణి జరుగుతుందని తెలిపారు.ఈ కార్యక్రమంలో కిసాన్ మోర్చా జిల్లా అధ్యక్షులు కోడిపెల్లి గోపాల్ రెడ్డి,మాజీ మండల అధ్యక్షులు కంటే సత్యనారాయణ, సీనియర్ నాయకులు రాచమడుగు వెంకటేశ్వర్రావు,ఎడమల వినోద్ రెడ్డి,బద్రి సత్యం,గాంధారి శ్రీనివాస్, బండ అంజయ్య,నరెడ్ల రవి,యాటకర్ల అశోక్,ధర్మపురి జలందర్,కథలాపూర్ మహేష్,అల్గొట్ ప్రమోద్,గట్ల అంజయ్య,కాసోజీ ప్రతాప్,గంగాధర్, నారాయణ,రాజేష్,లింగం, భూమయ్య పాల్గొన్నారు.

# సీతారామస్వామి దేవస్థానం భద్రాచలం కార్య నిర్వహణ అధికారి పై దాడిని ఖండిస్తున్నాం

- దుబ్బా రాజన్న ఆలయ సిబ్బంది పెంబట్ల



**సారంగాపూర్ మండలం (తెలంగాణ దినపత్రిక) జూలై 9 :** శ్రీ సీతారామచంద్రస్వామి దేవస్థానం భద్రాచలం కార్యనిర్వాహణాధికారిపై నిన్న జరిగినటువంటి దాడి విషయములో తీవ్రంగా ఖండిస్తు, ఇలాంటి దాడులు జరగకుండా, దేవాలయ భూములు ఆక్రమించుకున్న వారి నుండి భూములను వెనక్కి తీసుకునేలా కఠినమైన చట్టాలు చేయుటకు నిర్ణయాలు తీసుకోవాలని ప్రభుత్వానికి విజ్ఞప్తి చేస్తూ శ్రీ దుబ్బ రాజేశ్వర స్వామి దేవస్థానం పెంబట్ల-కోనాపూర్ కార్యనిర్వహణాధికారి, ఉద్యోగస్తులు, అర్చకులు అందరు సంఘీభావం తెలుపడం జరిగినది.ఇలాంటి దాడులు పునరావృతం కాకుండా కఠినమైన చర్యలు తీసుకోవాలని కోరుకుంటూ.శ్రీ దుబ్బ రాజేశ్వర స్వామి దేవస్థానం గ్రామం పెంబట్ల-కోనాపూర్, సారంగాపూర్ మండలము, జగిత్యాల జిల్లా.

RNI No. APTEL/2008/23088
తెలంగాణ పత్రిక
TELANGANA PATRIKA TELUGU DAILY
తెలుగు దిన పత్రిక
నిజం మా విజన్
Epaper.Telanganapatrika.in



# బంజారా లు ప్రకృతిని ఆరాధించే సాంప్రదాయ పండుగ సీత్ల పండుగ

- ఉత్సవాల్లో పాల్గొన్న మల్లాపూర్ మండల బిజెపి అధ్యక్షులు



మల్లాపూర్ జూలై 9 (తెలంగాణ పత్రిక) : మల్లాపూర్ మండలం కేంద్రంతో పాటు వేంపల్లి గ్రామంలో శీతల భవాని మాత ఉత్సవాల్లో మల్లాపూర్ మండలం బిజెపి అధ్యక్షులు గోపిడి శ్రీనివాస్ రెడ్డి పాల్గొన్నారు వారు మాట్లాడుతూ లంబాడీలు, బంజారాలు ప్రకృతిని ఆరాధించే పండుగ అని పిల్లలు, పశువులు, చల్లగా ఉండాలని పంటలు సమృద్ధిగా రావాలని వర్షాలు సమృద్ధిగా కురవాలని ఈ సందర్భంగా వారు కోరుకున్నారు.తాజా మాజీ ఎంపిటిసి సభ్యులు గుగ్లావత్ రాజేందర్,ఆకుల సతీష్, మిట్టపల్లి దివాకర్ రెడ్డి , గోపిడి రాజేందర్, నరేష్,సతీష్, భుఖ్య శేఖర్ ఇస్లావత్ జీవన్ ఇస్లావత్ తిరుపతి గుగ్లావత్ రాజు మురళి తేజు నందు. మల్లాపూర్ పట్టణ అధ్యక్షులు ముష్కురి రాజ్ కుమార్ బిజెపి నాయకులు పాల్గొనడం జరిగింది.

## క్రిస్టియన్ మైనార్టీ శాఖ ద్వారా మంజూరైన కుట్టుమిషన్లను పంపిణీ చేసిన:రూరల్ ఎమ్మెల్యే డాక్టర్:భూపతిరెడ్డి



నిజామాబాద్ జిల్లా ప్రతినిధి ( తెలంగాణ పత్రిక ) జూలై 09 :నిజామాబాద్ రూరల్ ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో బుధవారం రోజు క్రిస్టియన్ మైనార్టీ శాఖ ద్వారా మంజూరైన ఏడు కుట్టు మిషన్లను లబ్ధిదారులకు నిజామాబాద్ రూరల్ ఎమ్మెల్యే డాక్టర్:రేకులపల్లి భూపతిరెడ్డి పంపిణీ చేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... ప్రజా ప్రభుత్వం తెలంగాణ మహిళలను కోటి మందిని కోటీశ్వర్లు గా చేయడమే ప్రధాన ఉద్దేశమని అన్నారు.మహిళ సహాయక సంఘాల ద్వారా వడ్డీ లేని రుణాలు ఇప్పించి,సోలార్ ప్లాంట్లను ఇప్పించి విద్యుత్ ఉత్పత్తి చేసి ప్రభుత్వంకే అద్దెకు ఇవ్వాలని చేశారు, దీని ద్వారా మహిళలకి ప్రభుత్వం అద్దె చెల్లిస్తుందని అన్నారు. మహిళలకు మంచి వ్యాపారమని ప్రతి ఒక్కరూ భాగస్వామ్యం కావాలని అన్నారు.ఈ కార్యక్రమంలో జక్రాన్ పల్లి తహసిల్దార్,ఎంపిడిఒ డెలికేట్ శేఖర్ గౌడ్,జక్రాన్ పల్లి మండల అధ్యక్షుడు చిన్నారెడ్డి,నిజామాబాద్ రూరల్ యూత్ నాయకులు ఉమ్మాజీ నరేష్,క్రిస్టియన్ మైనార్టీ శాఖ అధికారులు, లబ్ధిదారు తదితరులు పాల్గొన్నారు.

# డా.పాల్వాయి హరీష్ బాబు



తెలంగాణ పత్రిక/ఆసిఫాబాద్ ప్రతినిధి: మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ప్రాథమిక మరియు ఉన్నత పాఠశాలల ఆవరణలో ఈరోజు మొక్కలు నాటి వన మహోత్సవాన్ని నిర్వహించిన సిర్పూర్ శాసనసభ్యులు డా. పాల్వాయి హరీష్ బాబు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వన మహోత్సవాన్ని పండగ లాగా నిర్వహించి మొక్కలను కాపాడుకోవాల్సిన బాధ్యత విద్యార్థులపై ఉందని తెలియజేశారు.అనంతరం ఉపాధ్యాయులు పాఠశాలలో నెలకొన్న పలు సమస్యలను ఎమ్మెల్యే గారి దృష్టికి తీసుకురావడం జరిగింది. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ దేవయ్య, తాసిల్దార్ ప్రమోద్, ఎంపీడీవో రమేష్, ఎంఈఓ హనుమంతు,నాయకులు ధోని శ్రీశైలం,కుంచాల విజయ్,రాజేందర్ గౌడ్, మోతిరాం, తిరుపతి గౌడ్, మధుకర్, చందు, మహేష్, శ్రీనివాస్, మేకల తిరుపతి తదితరులు పాల్గొన్నారు.

## గంగిశెట్టి మధురమ్మ మెమోరియల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో విద్యార్థులకు ప్రతిభా పురస్కారములు...



వీణవంక ప్రతినిధి,జూలై 9( తెలంగాణ పత్రిక) :హుజురాబాద్ కు చెందిన గంగిశెట్టి మధురమ్మ మెమోరియల్ ట్రస్ట్ వారు జూలై 9 బుధవారం రోజున గత విద్యా సంవత్సరం 10వ తరగతిలో మంచి మార్కులు సాధించిన వీణవంక మండలంలోని మొదటి 10 ర్యాంకులు సాధించిన విద్యార్థులకు ఘనపుకుల మోడల్ స్కూల్ నందు (ట్రస్ట్ నిర్వాహకులు గం గిశెట్టి జగదీశ్వర్( రిటైర్డ్ టీచర్ ) మండల విద్యాధికారి శోభారాణి, మోడల్ స్కూల్ ప్రిన్సిపాల్ మెయిజ్ బేగ్ చేతుల మీదుగా బహుమతులుగా డిక్షనరీలు, మెమెంటోలను అందజేశారు. ఈ సందర్భంగా ముఖ్య అతిథిగా పాల్గొన్న మండల విద్యాధికారి అవార్డు గ్రహీతలను ఉద్దేశించి మాట్లాడుతూ.. పదవ తరగతిలో విజయం సాధించడం తొలిమెట్టు మాత్రమేనని భవిష్యత్తులో ఉన్నత చదువులలో ఇలాగే విజయం సాధించి నిర్ణయించుకున్న నిర్దిష్ట లక్ష్యాలను చేరుకోవాలని, బహుమతులు ఆత్మవిశ్వాసాన్ని పెంచుతాయని ఇలాంటి కార్యక్రమాలు మధుర మ్మ మెమోరియల్ ట్రస్ట్ వారు చేయడము సంతోషకరమని, ట్రస్ట్ వారు చేసే సేవా కార్యక్రమాలు అమూల్యమని పేర్కొన్నారు. మోడల్ స్కూల్ ప్రిన్సిపాల్ మాట్లాడుతూ.. ట్రస్ట్ వారు ప్రతి సంవత్సరము ప్రభుత్వ సెక్టార్లలోని విద్యార్థులకు పరీక్ష ప్యాడ్లు ఇవ్వడము,టాలెంట్ టెస్టులు నిర్వహించడం, పదవ తరగతిలో మంచి మార్కులు సాధించిన విద్యార్థులకు మెరిట్ అవార్డ్ ఇవ్వడము అభినందనీయమని తెలిపారు. వీరు కూడా బాగా చదివి తల్లిదండ్రులకు, పాఠశాలకు మంచి పేరు తీసుకురా వాలని,భవిష్యత్తులో ఉన్నత స్థాయిలో స్థిరపడాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో వెంకట నరసింహారెడ్డి, నాగిరెడ్డి,మోడల్ స్కూల్ టీచింగ్ సిబ్బంది,విద్యార్థులు పాల్గొన్నారు.

# దుబ్బ రాజేశ్వర స్వామి ఆలయంలో ప్రత్యేక పూజలలో పాల్గొని రాజరాజేశ్వర స్వామి వారిని మాజీ మంత్రి తాటిపర్తి జీవన్ రెడ్డి

సారంగాపూర్ మండలం (తెలంగాణ దినపత్రిక) జూలై 9 :సారంగాపూర్ మండలంలోని పెంబట్ల కోనాపూర్ దుబ్బ రాజేశ్వర స్వామి ఆలయంలో ప్రత్యేక పూజలలో పాల్గొని రాజరాజేశ్వర స్వామి వారిని మాజీ మంత్రి తాటిపర్తి జీవన్ రెడ్డి. దుబ్బ రాజేశ్వర స్వామి ఆలయ నూతన కమిటీ సభ్యులకు శుభాకాంక్షలు తెలిపారు.ఈ సందర్భంగా మాజీ మంత్రి తాటిపర్తి జీవన్ రెడ్డి మాట్లాడుతూ...దుబ్బ రాజేశ్వర స్వామి వారి క్షేత్రం కేవలం సారంగాపూర్ మండలానికి పరిమితం కాకుండా యావత్ ఉత్తర తెలంగాణ ప్రాంతానికి చాలా పవిత్రమైన పుణ్యక్షేత్రం ఇటువంటి పవిత్రమైనటువంటి పుణ్యక్షేత్రానికి నిర్మాణ కార్యక్రమాలలో సేవ చేసే అటువంటి గౌరవ సభ్యులకు లభించడం వారికో విధంగా పూర్వ జన్మ సుప్రీతంగా భావించాలి భగవంతుడు వారికి కల్పించినటువంటి అవకాశం వారు భక్తిశ్రద్ధలతో ప్రతి సంవత్సరం విస్తరింప బడుతుంది కావలసినటువంటి మౌలిక సదుపాయాల కల్పన ప్రధానం త్రాగునీటి సౌకర్యం గాని కోనేరు స్థానాల సౌకర్యం కాని వసతి సంబంధించి కానీ ముఖ్యంగా శివరాత్రి సందర్భంగా పెద్ద



సంఖ్యలో భక్తులు శివరాత్రి ఉత్సవాల సందర్భంగా లక్షల సంఖ్యలో వస్తారు.భక్తులకు మౌలిక సదుపాయాలు మరింత మెరుగుపరిచే విధంగా చర్యలు చేపట్టాలి ప్రభుత్వ పరంగా మీకు ఏ విధమైన సౌకర్యాలు నిధులు సమకూర్చటానికి ప్రభుత్వం సిద్ధంగా ఉంది రాష్ట్రంలో ముఖ్యమంత్రిగా రేవంత్ రెడ్డి బాధ్యతలు చేపట్టిన తర్వాత దేవాదాయ శాఖ మంత్రిగా కొండ సురేఖ బాధ్యతలు చేపట్టిన తరువాత రెండు సంవత్సరాలు దైవ క్షేత్రానికి అన్నిటికీ కూడా విస్తరింప చేయాలని భక్తులలో ఒక దార్మరికచింతన పెంపొందింప చేయాలని ప్రయత్నం చేయడం జరుగుతుందో దానికి అందరం కూడా తోడు ఉండాలని కోరుతున్నాను .నూతన కమిటీ సభ్యులు దుబ్బ రాజన్న దైవక్షేత్రం నిర్మాణ పనులలో బాధ్యత నిర్వహించబడే విధంగా మా మిత్రులకు అందరికీ కూడా గతంలో నుండి సేవ తత్వంతో ఉన్నవారు అవకాశం కల్పించబడడం జరిగింది వారందరినీ హృదయపూర్వకంగా అభినందిస్తున్నాను లభించిన ఈ అవకాశం సద్వినియోగం అయ్యే విధంగా దైవచింతనతో మీ యొక్క బాధ్యతలు నిర్వహించి దైవ క్షేత్రాన్ని మరింత విస్తరింప చేయాలని కోరుతున్నాను...

# గంజాయి ముఠాను పట్టుకున్న "జమ్మికుంట"పోలీసులు

- 15 కిలోల గజాయి పట్టివేత..
- సుమారు 3 లక్షల 50 వేల రూపాయల ఉంటుంది అని అంచనా..
- నలుగురు వ్యక్తులను అరెస్టు రిమాండ్ కు తరలింపు..
- హుజురాబాద్ ఏసిపి మాధవి, జమ్మికుంట పట్టణ సి ఐ రామకృష్ణ

హుజురాబాద్ జూలై 09 (తెలంగాణ పత్రిక) :జమ్మికుంట పట్టణంలోని ఎఫ్ సి ఐ గోదాం వద్దా జమ్మికుంట పట్టణ సీఐ రామకృష్ణ ఆధ్వర్యంలో తనిఖీలు నిర్వహించడం జరిగింది, 15 కిలోల గంజాయి, టాస్క్ ఫోర్స్ సహకారం తో కరీంనగర్ కి చెందిన ఆఫ్రిద్, శశి ప్రీతం, తరుణ్, ప్రేమ్ చంద్ కుమార్ అను, వ్యక్తులు గంజాయి రవాణా చేస్తుండగా మంగళవారం నాడు పట్టుకోవడం జరిగింది.ఈ సందర్భంగా హుజురాబాద్ ఏసిపి మాధవి మాట్లాడుతూ.. మాకు వచ్చిన ముందస్తు సమాచారం మేరకు టాస్క్ ఫోర్స్ పోలీస్ సహకారంతో



జమ్మికుంట పట్టణంలోని ఎఫ్ సి ఐ గోదాం పరిధిలో రెండు ద్విచక్ర వాహనాలపై వెళ్తున్న అనుమానస్పద వ్యక్తులను పట్టుకొగా వారి దగ్గర 15 కిలోల గంజాయి దొరకడం జరిగింది అని అన్నారు. వీరు కరీంనగర్ చెందిన వారీగా గుర్తించమన్నారు. వీరు ఒక్క ముఠా గా ఏర్పాడి ఆంధ్రప్రదేశ్-ఒరిస్సా సరిహద్దుల్లో తక్కువ ధరకు కొనుగోలు చేసి, జమ్మికుంట పరిసర ప్రాంతాలలో ఎక్కువ రేటుకు అమ్ముకోవచ్చు అని, ఈజీ మనీ సంపాదించాలి అనే ఉద్దేశంతో వారు గంజాయి సరఫరా చేస్తున్నామని తెలిపారు అన్నారు. 5 ప్యాకెట్ల గంజాయి దొరకగా, 15 కిలోల వరకు ఉందని తెలిపారు. సుమారు, 3 లక్షల 50 వేల రూపాయల ఉంటుంది అని అన్నారు. గత 6 నెలల క్రితం నుండి వీరు ఇదే పనిగా చేస్తున్నారన్నారు.గతంలో కూడా వీరిలో



ఒక్కరి పై క్రిమినల్ కేసులు ఉన్నాయని కరీంనగర్ 2 టౌన్ మరియు 3 టౌన్ లో ఒక మర్డర్ కేసు కూడా ఉంది అని తెలిపారు. ఈ మత్తు పదార్థాలు గ్రామాల్లోకి రావడం జరిగింది అని, స్కూల్ విద్యార్థులు, యువతనే వీరి టార్గెట్ అని తెలిపారు. టెస్టింగ్ కిట్స్ కూడా అందుబాటులోకి వచ్చాయి అని, బ్లడ్ శాంపిల్ తీసుకుని టెస్ట్ కూడా చేయడం జరుగుతుంది అని అన్నారు. రెండు ద్విచక్ర వాహనాలు పల్సర్ మరియు సెల్ ఫోన్లు సీజ్ చేయడం జరిగింది అని వివరించారు. ఇలాంటి అసంఘిక కార్యకలాపాలకు ఎవరైనా పాల్పడితే సమాచారం ఇచ్చే బాధ్యత ప్రతి ఒక్కరి పైన ఉంది అని ఈ సందర్భంగా తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎ సి పి మాధవి తోపాటు జమ్మికుంట పట్టణ సిఐ రామకృష్ణ, ఎస్సై సతీష్, పోలీస్ కానిస్టేబుల్స్ అబ్దుల్ ఖదీర్, జలంధర్ సిబ్బంది పాల్గొన్నారు.

## బిజెపి కేంద్ర ప్రభుత్వం తెచ్చిన కార్మిక వ్యతిరేక 4 లేబర్ కోడ్ లను రద్దు చేయాలి బిఎల్టియు డిమాండ్

నిజామాబాద్ జిల్లా ప్రతినిధి ( తెలంగాణ పత్రిక ) జూలై 09 : బిజెపి కేంద్ర ప్రభుత్వం తెచ్చిన నాలుగు లేబర్ కోడ్ లను రద్దు చేయాలని డిమాండ్ చేస్తూ దేశ వ్యాప్తంగా జరిగిన సమ్మెలో భాగంగా బుధవారం పాత మున్సిపల్ కార్పొరేషన్ ముందు పార్క్ లో జరిగిన ధర్నా లో బహుజన లెఫ్ట్ ట్రేడ్ యూనియన్స్ బి ఎల్ టి యు రాష్ట్ర అధ్యక్షులు దండి వెంకట్,రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎస్ .సిద్ది రాములు మాట్లాడుతూ.. బిజెపి కేంద్ర ప్రభుత్వం తెచ్చిన నాలుగు లేబర్ కోడ్ లను రద్దు చేయాలని డిమాండ్ చేశారు.ఎంతో ముందు చూపుతో డాక్టర్:బాబాసాహెబ్ అంబేద్కర్ రాజ్యాంగంలో పొందుపరిచిన కార్మిక రక్షణ చట్టాలను,మోదీ నాయకత్వంలోని బిజెపి కేంద్ర ప్రభుత్వం స్వదేశీ,విదేశీ గుత్త పెట్టుబడిదారుల లాభాల కోసం రద్దు చేసిందని తెలిపారు.మోదీ ప్రభుత్వం చెప్పేది సబకా వికాస్ సబకా సాత్ కానీ ఆయన ప్రభుత్వం అనుసరిస్తున్నది మాత్రం అంబానీ,ఆదాని ఇతర విదేశీ కార్పోరేట్ కంపెనీల వికాసించే విధానాలను అనుసరిస్తూ భారత బహుజన కార్మిక వర్గాన్ని గుత్తా పెట్టుబడిదారలకు కట్టు బానిసలుగా మార్చేందుకు నాలుగు




లేబర్ కోడ్ లను తెచ్చిందని విమర్శించారు.
తెలంగాణ రాష్ట్రంలో లక్షలాది బీడీ కార్మికులు ఉపాధి పొందుతున్న పరిశ్రమపై ఆంక్షలు విధించింది లక్షలాది మంది బీడీ కార్మికుల ఉపాధి దెబ్బతీస్తుందని ఆందోళన వ్యక్తం చేశారు.తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం కనీసం వేతనం రూ 26 అమలు చేయాలని డిమాండ్ చేశారు.అనంతరం బహుజన లెఫ్ట్ మహిళా సంఘం రాష్ట్ర కన్వీనర్ సబ్బని లత మాట్లాడుతూ.. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అనుసరిస్తున్న ఆధిపత్య దోపిడి ఆర్థిక విధానాల వల్ల బహుజన శ్రామిక మహిళల శ్రమ దోపిడి తోపాటు లైంగిక వేధింపులకు గురవుతున్నారని ఆందోళన వ్యక్తం చేశారు.అనంతరం మున్సిపల్ కార్పొరేషన్ నుండి జిల్లా కోర్టు మీదుగా రాజీవ్ గాంధీ ఆడిటోరియం రైల్వే స్టేషన్ నుండి ప్రదర్శన నిర్వహించి ధర్నా చౌక్ లో మానవహారం నిర్వహించారు.ఈ కార్యక్రమంలో బహుజన లెఫ్ట్ ట్రేడ్ యూనియన్స్ బి ఎల్ టి యు జిల్లా ప్రధాన కార్యదర్శి మేకల రాజేందర్,మున్సిపల్ వర్కర్స్ అండ్ ఎంప్లాయిస్ యూనియన్ బిఎల్ టీయూ నాయకులు కె.రాహుల్,ఆర్. మురళి,గంగా శంకర్, మున్సిపల్ డ్రైవర్స్ యూనియన్ నాయకులు నవీన్,అబ్బాపూర్ సాయిలు,మోహన్ గౌడ్, శ్రీశైలం,రాజేశ్వర్,శ్రీనివాస్, వసంత్,కిషోర్,అమేర్ బహుళజన బీడీ కార్మిక సంఘం రాష్ట్ర నాయకులు ఎం.డి.సయ్యద్ బహుళజన బీడీ టేకేదర్ సంఘం రాష్ట్ర అధ్యక్షులు సుదర్శన్ నాయకులు ప్రభాకర్,మారుతి స్థానిక బిఎల్ టీయూ నాయకులు, మున్సిపల్,బీడీ,భవన నిర్మాణ,ఆటో తదితర రంగాలకు చెందిన కార్మికులకు పాల్గొన్నారు.

## ఆధార్ బయోమెట్రిక్ తప్పనిసరిగా అప్ డేట్ చేసుకోవాలి జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝ

- అదనంగా సి.ఎస్.సి సెంటర్ల ఏర్పాటు నోటిఫికేషన్ జారీ చేయాలి
- జిల్లా స్థాయి ఆధార్ మానిటరింగ్ కమిటీ సమావేశం నిర్వహించిన జిల్లా కలెక్టర్

రాజన్న సిరిసిల్ల జిల్లా తెలంగాణ పత్రిక జూలై 09 :ప్రతి ఒక్కరూ తమ ఆధార్ కార్డ్ లో వివరాలు, బయోమెట్రిక్ అప్ డేట్ చేసుకోవాలని జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝ అన్నారు.బుధవారం జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝ సమీకృత జిల్లా కలెక్టరేట్ లో ఎస్పీ మహేష్ బి గీతే తో కలిసి జిల్లా స్థాయి ఆధార్ మానిటరింగ్ కమిటీ సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ... సంతృప్త పద్ధతిలో పౌరులందరికీ తప్పనిసరిగా ఆధార్ కార్డు జారీ చేయాలని కలెక్టర్ తెలిపారు. ప్రైవేట్, ప్రభుత్వ ఆసుపత్రిలో జరిగే ప్రసవాల వివరాలు ఈ బర్త్ పోర్టల్ లో నమోదు చేయాలని అన్నారు.ప్రతి 10 వేల జనాభాకు ఒక సి.ఎస్.సి సెంటర్ ఏర్పాటు చేయాలని, 7 రోజుల సమయంలో అదనంగా మరో 36 సి.ఎస్.సి సెంటర్ల ఏర్పాటు నోటిఫికేషన్ జారీ చేయాలని, ప్రస్తుతం ఉన్న కొన్ని సెంటర్లు మార్చాలని అన్నారు. జిల్లాలో 5 నుంచి 15





సంవత్సరాల లోపు గల 27 వేల పైగా ఉన్న జనాభా కు తప్పనిసరిగా బయోమెట్రిక్ అప్డేట్ చేయించాలని కలెక్టర్ సూచించారు. పాఠశాలలో చదువుతున్న విద్యార్థులకు ఆధార్ బయోమెట్రిక్ అప్ డేషన్ కోసం ప్రభుత్వ, ప్రైవేటు స్కూల్స్ , కాలేజీలలో ప్రత్యేక అవగాహన క్యాంపులను ప్రతి 6 నెలలకు ఒకసారి ఏర్పాటు చేయాలని కలెక్టర్ ఆదేశించారు.జిల్లా సంక్షేమ అధికారి 0 నుంచి 5 సంవత్సరాల వయస్సు పిల్లలకు ఆధార్ కార్డు అందేలా చూడాలని అన్నారు.18 సంవత్సరాలు దాటిన వారి ఆదార్ నమోదుకు సంబంధించి తహసిల్దార్ లాగిన్ లో పెండింగ్ దరఖాస్తులను పరిష్కరించాలని తెలిపారు. మండల కేంద్రాలలో ఆధార్ కార్డు వివరాల అప్ డేట్ చేసేందుకు ప్రత్యేక క్యాంపుల ఏర్పాటు ప్రణాళిక తయారు చేయాలని అన్నారు.జిల్లాలో మీ సేవా కేంద్రాల్లో ఆధార్ సెంటర్ ఏర్పాటుకు చర్యలు తీసుకోవాలని కలెక్టర్ అధికారులకు సూచించారు. పోస్టల్ కార్యాలయం నుంచి ఎన్ని ఆధార్ కార్డు తప్పుడు అడ్రెస్ ల కారణంగా వెనక్కి వచ్చాయో వివరాలు అందించాలని అన్నారు.జిల్లాలోని వివిధ అనాధ శరణాలయాల్లో పెరుగుతున్న వారికి ఆధార్ ఎన్ రొల్మెంట్లో వచ్చే సమస్యలను పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ కోరారు.ఈ సమావేశంలో యూ.ఐ.డి.ఏ.ఐ ప్రాజెక్టు మేనేజర్ నరేష్ చంద్ర,జిల్లా సంక్షేమ అధికారి లక్ష్మీ రాజం,జిల్లా విద్యాశాఖ అధికారి వినోద్, జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి డా.రజిత, ఈ.డి.ఎం. శ్రీనివాస్, లీడ్ బ్యాంకు మేనేజర్ మల్లికార్జున్, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# సార్వత్రిక సమ్మెకు మద్దతు పలికిన వీణవంక మండల కార్మిక సంఘాలు

వీణవంక ప్రతినిధి, జులై 9( తెలంగాణ పత్రిక) :దేశవ్యాప్త సార్వత్రిక సమ్మె లో భాగంగా బుధవారం వీణవంక మండల కేంద్రంలో సిఐటియు కార్మికుల ఆధ్వర్యంలో బస్టాండ్ నుండి బ్యాంక్ కార్యాలయం వరకు ర్యాలీ నిర్వహించారు.సిఐటియు మండల కన్వీనర్ పిల్లి రవి యాదవ్ మాట్లాడుతూ.. కేంద్ర ప్రభుత్వం కార్మికులకు వ్యతిరేకంగా తీసుకువచ్చిన నాలుగు లేబర్ కోడ్ రద్దు చేయాలి. 29 చట్టాలను పాత పద్ధతిలో యధావిధిగా కొనసాగించాలని అలాగే రోజుకు 12 గంటల సమయం పని దినంగా కాకుండా పాత పద్ధతిలోరోజుకు 8 గంటల సమయంగా కొనసాగించాలని కేంద్ర ప్రభుత్వం డిమాండ్ చేశారు. కేంద్ర ప్రభుత్వం ఆలంబిస్తున్న ధోరణి కార్పొరేట్ సంస్థలకు లాభం చేకూరే విధంగా ఉందని అన్నారు. కేంద్ర ప్రభుత్వం తీసుకొచ్చిన లేబర్ కోర్టులను రద్దు చేయాలి




పాత పద్ధతులను చట్టాలను అమలు చేయకపోతే రానున్న రోజుల్లో మరిన్ని ఉద్యమాలు చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సిఐటియు గ్రామపంచాయతీ జిల్లా కమిటీ సభ్యులు సందె సదయ్య, సిఐటియు కో కన్వీనర్ డి వెంకటేష్, తడి గొప్పల రాజయ్య,హమాలి కార్మికులు మంత్రి రవి, నకిర్త ఓదెలు, యార రమేష్, బండి ఐలయ్య, పోల్ సమ్మయ్య,సామ రాజేందర్, కోలుపుల రాజేష్, గ్రామ పంచాయతీ కార్మికులు సదయ్య ,శంకర్, వెంకటేష్, సది, రాములు, లక్ష్మణ్, మధునయ్య, సదానందం, రాజమ్మ, మల్లయ్య , జంపయ్య, భవనం నిర్మాణ నాయకులు సుధాకర్,సమ్మయ్య, ఆశీర్వాదం, 60 మంది కార్మికులు తదితరులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

తెలంగాణ పత్రిక
TELANGANA PATRIKA TELUGU DAILY
తెలుగు దిన పత్రిక
నిజం మా నినాదం
Epaper.Telanganapatrika.in
గురువారం,
జూలై 10, 2025
కరీంనగర్



# బీడీ కార్మికుల సమస్యలు వెంటనే పరిష్కరించాలి

- తెలంగాణ బహుళ జన బీడీ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షుడు ముద్రకాల ఆంజనేయులు

**ముస్తాబాద్ ప్రతినిధి జూలై 9(తెలంగాణ పత్రిక) :**ముస్తాబాద్ మండల కేంద్రంలోని తెలంగాణ బహుళ జన బీడీ కార్మిక సంఘం బీ ఎల్ టీ యూ యూనియన్ జిల్లా అధ్యక్షులు ముద్రకాల ఆంజనేయులు ఆధ్వర్యంలో బీడీ కార్మికులు ఉద్యోగులు నిరసన కార్యక్రమం చేపట్టారు.అనంతరం ఎమ్మార్వో సురేష్ కి వినతి పత్రం అందజేశారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కేంద్రం లో ఉన్న బిజెపి ప్రభుత్వం తీసుకు వస్తున్న కార్మిక వ్యతిరేక చట్టం కు వ్యతిరేకంగా 9వ తేదీన జాతీయ సమ్మె లో తెలంగాణ రాష్ట్రములోని బీడీ పరిశ్రమలో పనిచేయు బీడీ




కార్మికులు జూలై 9న బీడీ పరిశ్రమ బంద్ పాటిస్తు నిరసన ధర్నాలు చేపడుతున్నామని తెలిపారు, ప్రభుత్వం తక్షణమే బీడీ పరిశ్రమపై ఆంక్షలు ఎత్తి వేయాలని జీఎస్టీ తొలగించాలని, కొప్టా చట్టంను రద్దు చేయాలని తెలిపారు.బీడీ పరిశ్రమలో పనిచేస్తున్న అందరికి కేంద్రప్రభుత్వం 10 వేల జీవన భృతి ఇవ్వాలని అన్నారు, రిటైర్డ్ అయిన బీడి కార్మికులకు 9000,రూ,పెన్షన్ ఇవ్వాలని అన్నారు,నాలుగు కోడ్ లను రద్దు చేయాలని, బీడీ కార్మికులు ఇండ్లు నిర్మించుకొనుటకు 5.లక్షలు ఇవ్వాలని అన్నారు.ఈ సి ఐ సౌకర్యం కార్మికులకు అందిచాలని,తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం గత ఎన్నికల సందర్భంగా బీడీ కార్మికులకు ఇచ్చి హామీ ప్రకారం 2014 ఫిబ్రవరి 28 కటాఫ్ తధిని తొలగించి ఎలాంటి షరతులు లేకుండా ప్రతి ఒక్కరికి 4016 రూ,ల జీవన భృతి ఇవ్వాలని అన్నారు.ఈ కార్యక్రమంలో బహుళ జన బీడీ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షులు ముద్రకాల ఆంజనేయులు, బాల్ రెడ్డి,దేవరాజు, శ్రీనివాస్, ఆంజనేయులు, నాగభూషణం, ప్రకాష్,రమేష్,విజయ,రజిత,యాదమ్మ,సంధ్య,లావణ్య,చంద్రకళ తదితరులు పాల్గొన్నారు.

## ఏపిరాక్ మైనింగ్ ఇండియా ప్రైవేట్ లిమిటెడ్ ఆధ్వర్యంలో విద్యార్థులకు ఉచిత బ్యాగుల పంపిణి

**బోయినిపల్లి(తెలంగాణ పత్రిక, జులై, 09) :**రాజన్న సిరిసిల్ల జిల్లా బోయినిపల్లి మండలం ప్రభుత్వ పాఠశాలల్లోని విద్యార్థులను ప్రోత్సహించేందుకే ఏపిరాక్ మైనింగ్ ఇండియా ప్రైవేట్ లిమిటెడ్ ఆధ్వర్యంలో విద్యార్థులకు ఉచిత బ్యాగులను అందజేస్తుందని ఆ సంస్థ మార్కెటింగ్ మేనేజర్ మునిరాజ్ అన్నారు.అలాగే బోయినిపల్లి మండల కేంద్రంతో పాటు విలాసాగర్,వెంకటరావుపల్లి, లోని ప్రభుత్వ పాఠశాలలో చదువుతున్న విద్యార్థులకు ఏపీ రాక్ మైనింగ్ ఇండియా ప్రైవేట్ లిమిటెడ్ సంస్థ ఆధ్వర్యంలో ఉచితంగా బ్యాగులను పంపిణీ చేశారు. బోయినిపల్లిలో ఏర్పాటు చేసిన సమావేశంలో మండల విద్యాధికారి శ్రవణ్ కుమార్,మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలల్లోని విద్య బోధన ప్రైవేటు పాఠశాల లకు దీటుగా విద్య బోధన




అందిస్తున్నట్లు తెలిపారు . ప్రభుత్వ పాఠశాలలో చదివే విద్యార్థులకు ఉచిత పాఠ్య పుస్తకాలు ,ఉచిత నోటుబుక్కులు, యూనిఫార్మ్ తో పాటు మధ్యాహ్న భోజనం అందిస్తుండగా విద్యార్థులకు ఉన్న బ్యాగుల కొరత ను ఏపీరాక్ మైనింగ్ ఇండియా ప్రైవేట్ లిమిటెడ్ వారు తీర్చడం అభినందనీయమని అన్నారు. అనంతరం మార్కెటింగ్ మేనేజర్ మునీరాజ్ మాట్లాడుతూ విద్యార్థులు కేవలం చదువుపై శ్రద్ధ పెట్టి మంచిగా చదువుకొని ఊరికి, తల్లిదండ్రులకు, విద్య నేర్పిన గురువులకు మంచి పేరు తీసుకొచ్చి ఉన్నత స్థానాలు చేరుకోవాలని కోరారు. అనంతరం పాఠశాల ఆధ్వర్యంలో ఏపిరాక్ ఇండియా ప్రైవేట్ లిమిటెడ్ సంస్థ అధికారులను ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో మండల విద్యాధికారి శ్రావణ్ కుమార్, సేల్స్ మేనేజర్ స్వప్న, తెలంగాణ ఏపీ డీలర్ ఉమాకాంత్, ప్రధానోపాధ్యాయులు బోలగం శ్రీనివాస్ , జలంధర్ ,రామారావు, నారోత్తం రెడ్డి ,బోయినిపల్లి ఇంచార్జ్ ప్రధానోపాధ్యాయులు మధుసూదన్ రావు , గసికంటి శ్రీనివాస్, జగన్ మోహన్ రావు, సత్యనారాయణ,తదితరులు పాల్గొన్నారు

# సార్వత్రిక సమ్మె గ్రాండ్ సక్సెస్

**తల్లాడ, (తెలంగాణ పత్రిక) జూలై 9 :**కేంద్ర ప్రభుత్వ కార్మిక ప్రజావ్యతిరేక విధానాలను నిరసిస్తూ నాలుగు చట్టాలు రద్దు పై సమ్మె.నరేంద్ర మోడీ ప్రభుత్వం తెచ్చిన నాలుగు లేబర్ కోడ్ లను రద్దు చేయాలని పారిశ్రామిక సంబంధాల కోడ్ 2020 ట్రేడ్ యూనియన్స్ చట్టం 1926.ఇండస్ట్రియల్ ఎంప్లాయిమెంట్ చట్టం1946పారిశ్రామిక వివాదాల చట్టం 1947 ఈ మూడు చట్టాలను రద్దు చేశారు వీటి స్థానంలోనే.పారిశ్రామిక సంబంధాల కోడ్ 2020 కోడ్ రూపొందించరూదీని వలన పర్మినెంట్ ఉద్యోగాల వ్యవస్థ రద్దు చేసి , తాత్కాలిక ఉద్యోగుల వ్యవస్థను నెలకొల్పుతారు సామాజిక భద్రత ఉద్యోగుల పరిహార చట్టం 1923.ఉద్యోగుల రాజ్య బీమా చట్టం 1948(ఈ ఎస్ఐ చట్టం).ఎంప్లాయిస్ ప్రావిడెంట్ ఫండ్స్ మరియు మిస్ లేనియస్ ప్రొవిజన్స్ చట్టం 1952 (ఈపీఎఫ్ చట్టం).ఎంప్లాయ్మెంట్ ఎక్స్చేంజ్ చట్టం 1959.మెటర్నిటీ బెనిఫిట్ 1961చట్టం.
గ్రాట్యుటీ చెల్లింపు చట్టం 1972.సినిమా వర్కర్ల సంక్షేమ నిధి చట్టం 1981.బిల్డింగ్ వర్కర్స్ సంక్షేమ సెస్ చట్టం 1996.అసంఘటిత కార్మికుల సాంఘిక భద్రత చట్టం 2008 .
ఈ తొమ్మిది చట్టాలను రద్దు చేసింది మోడీ ప్రభుత్వం.వీటి స్థానంలోని సాంఘిక భద్రత కోడ్ చట్టం తెచ్చింది.పై 9 సౌకర్యాలను తొలగించి, పరిశ్రమాధిపతులకు లాభం చేకూర్చింది. వేతనాల కోడ్ వేతనాలు చెల్లింపు చట్టం 1936.కనీస వేతనాల చట్టం 1948.బోనస్ చెల్లింపుల చట్టం




1965సమాన వేతనం చట్టం 1976ఈ నాలుగు చట్టాల రద్దు చేసి వీటి స్థానంలో వేతనాలకు 2019 ని రూపొందించింది. కనీస వేతన డిమాండ్ ఉండదు,రోజువారిగా ఎనిమిది గంటల పని ఉండదు పని గంటలువృత్తిపరమైన భద్రత, ఆరోగ్యం వర్కింగ్ కండిషన్స్ కోడ్కార్మిక చట్టాల స్థానంలో ఈ కోడ్ తెచ్చారు. ఫ్యాక్టరీల చట్టం 1948 ,ప్లాంటేషన్ (టీ ,కాఫీ, రబ్బరు... మొదలగు) తోటలు కార్మికుల చట్టం 1951.
గనుల చట్టం 1952.వర్కింగ్ జర్నలిస్ట్ మరియు న్యూస్ పేపర్ ఉద్యోగుల సర్వీస్ కండిషన్లు తదితరాల చట్టం 1955.
వర్కింగ్ జర్నలిస్ట్ వేతనాల రేట్ల నిర్ధారణ చట్టం 1958.మోటర్ ట్రాన్స్పోర్ట్ కార్మికుల చట్టం1961.బీడీలు మరీ చుట్టల కార్మికుల ఎంప్లాయిమెంట్స్ కండిషన్స్ చట్టం 1966.కాంట్రాక్టు లేబర్ రెగ్యులేషన్ మరియు అబాలిషన్ చట్టం 1970.
సెల్ఫ్ ప్రమోషన్ ఉద్యోగుల సర్వీస్ కండిషన్స్ చట్టం 1976.అంతరాష్ట్ర వలస కార్మిక రెగ్యులేషన్ మరియు సర్వీస్ కండిషన్ల చట్టం 1979సిని వర్కర్స్ మరియు సినిమా థియేటర్స్ వర్కర్ల ఎంప్లాయ్మెంట్ రెగ్యులేషన్ చట్టం 1981.డాక్ వర్కర్స్ బిల్డింగ్ మరియు ఇతర నిర్మాణ రంగాల కార్మికుల ఎంప్లాయిమెంట్ రెగ్యులేషన్ మరియు సర్వీస్ కండిషన్ల చట్టం 1996.ఈ 13 చట్టాల స్థానంలో వృత్తిపరమైన భద్రత ఆరోగ్యం పని పరిస్థితుల కోడ్ 2020 నీ రూపొందించారు.ఈ కోడు 2020 అమలులోకి వస్తే, కార్మికులకు రక్షణ ఉండదు.10, 20 మంది ఫ్యాక్టరీలో పని చేస్తే రిజిస్ట్రేషన్ అవకాశం ఉండే.దీన్ని రెట్టింపు (20,40 మంది ఉంటెనే. టెక్నాలజీ పెరిగింది కాబట్టి ఒక కంపెనీలో ఇంతకంటే తక్కువ మంది ఉంటారు) చేశారు.దేశంలో పనిచేస్తున్న కార్మికులకు కాంట్రాక్టర్ వేతనాలు చెల్లించకుండా ఎగవేస్తే, కార్మికులకు దిక్కు ఉండదు.
ఇప్పుడు కాంటాక్ట్ లేబర్ చట్టం ప్రకారం రెగ్యులర్ ఉద్యోగితో సమానంగా కాంట్రాక్టు వర్కర్స్ కు వేతనం ఇవ్వాలి, కానీ ఈ కోడ్ లో దీన్ని ప్రస్థానం లేదు.కంపెనీలోని కార్మికులు కోర్టుకువెళ్లడానికి వీళ్లు లేదు.యూనియన్ల ద్వారా రిప్రజెంట్ చేసే ఆకాశం లేదు.ఈ నాలుగు లేబర్ కోడ్లు ఉద్యోగ కార్మికులకు అనుకూలమైనవి కావు.పెట్టుబడిదారులకు, సామ్రాజ్యవాద లకు అనుకూలమైన కోడ్ లు ఇవి.అందుకే వీటిని రద్దు చేయాలి దీనికోసమై కార్మికులు రైతులు కూలీలు సమ్మెలో దాదాపు 300మంది పాల్గొన్నారు.

# మోడీ ప్రభుత్వం ప్రభుత్వ రంగ సంస్థల అమ్మకాన్ని ఆపాలి

- సార్వత్రిక సమ్మె సందర్భంగా తెలంగాణ రైతు సంఘం జిల్లా సహాయ కార్యదర్శి చెల్పూరి రాము

**హుజురాబాద్ జూలై 09 (తెలంగాణ పత్రిక) :**నరేంద్ర మోడీ ప్రభుత్వం ప్రభుత్వ వనరులను పెద్ద మొత్తంలో గుత్తా పెట్టుబడుదారుల చేతిలోకి. ముఖ్యంగా ఆదానీ, అంబానీ వంటి కార్పొరేట్ గ్రూపుల చేతుల్లోకి వెళ్లేందుకు కృషి చేస్తుందని చెల్పూరి రాము, విమర్శించారు. ఇల్లంతకుంట మండల కేంద్రంలో సార్వత్రిక సమ్మె లో భాగంగా నిరసన వ్యక్తం చేసి చెల్పూరీ రాము. మాట్లాడాతు ప్రభుత్వ రంగ సంస్థలను ఒక క్రమ పద్ధతిలో మోడీ ప్రభుత్వం ప్రైవేటీకరిస్తుందని అన్నారు. ఈ విధానాల వల్ల భారత దేశ స్వాలంబన ను బలహీన పరుస్తూ ప్రజలకు అత్యవసర సేవలను అందుబాటులో లేకుండా మోడీ ప్రభుత్వం చేస్తుందని అన్నారు. మోడీ ప్రభుత్వం అనుసరిస్తున్న నయా ఉధరవాద నమూనా వలన రికార్డ స్థాయిలో ఆర్థిక




అసమానతలు పెరుగుతున్నాయని దేశంలో ఉన్న సంపద కొద్దిమంది శతకోటీశ్వరుల చేతిలో పెట్టేందుకు మోడీ ప్రభుత్వం కృషి చేస్తుందని విమర్శించారు. మోడీ ప్రభుత్వం తక్షణమే ప్రభుత్వ రంగాన్ని అభివృద్ధి చేయాలని డిమాండ్ చేశారు. కార్మికులకు ప్రయోజనం చేసే చట్టాలను తొలగించే విధానాలను ఉపసంహరించుకోవాలని డిమాండ్ చేశారు. జాతీయ విద్యా విధానం పేరుతో విద్యారంగంలో కార్పొరేట్ విధానాలను మోడీ ప్రభుత్వం అమలు చేసే విధానాన్ని అనుసరించడాన్ని తీవ్రంగా ఖండిస్తున్నామని అన్నారు. నూతన జాతీయ విద్యా విధానాన్ని తక్షణమే రద్దు చేయాలని డిమాండ్ చేశారు. నాలుగు లేబర్ కోడ్ లను బలవంతంగా రుద్దే ప్రయత్నం చేస్తే భవిష్యత్తులో ప్రజా ఉద్యమాల ద్వారా అడ్డుకుంటామని హెచ్చరించారు. తక్షణమే నాలుగు లేబర్ కోడ్ లను రద్దు చేయాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో గ్రామపంచాయతీ వర్కర్స్ యూనియన్ జిల్లా సహాయ కార్యదర్శి కొత్తూరి మల్లయ్య, గంధసిరి సంపత్, భవన నిర్మాణ కార్మిక సంఘం జిల్లా ఉపాధ్యక్షులు జమకం వెంకన్న, మండల అధ్యక్ష కార్యదర్శులు రావు ఎల్లయ్య, రేణి కుంట్ల సారయ్య, తెలంగాణ ఆల్ పెన్షనర్స్ %d% రిటైర్డ్ ఎంప్లాయిస్ అసోసియేషన జిల్లా సహాయ కార్యదర్శి సదయ్య, అమాలి సంఘం మండల అధ్యక్షులు శ్రీనివాస్, కనకయ్య, ప్రభాకర్, శ్రీనివాస్, నరేష్, కృష్ణమూర్తి, సారయ్య, రాజు, తిరుపతి, వెంకన్న ఇరువురు కార్మికులు పాల్గొన్నారు.

# కార్మికులకు కనీస వేతనం 26000 ఇవ్వాలి. ఏఐటీయుసి

**కల్లూరు జూలై 9(తెలంగాణ పత్రిక) :** కార్మికులకు కనీస వేతనం 26,000 ఇవ్వాలని సుప్రీంకోర్టు తీర్పును అమలు పరచాలని కార్మికుల ఉద్యమాన్ని నీరు కార్చే నాలుగు లేబర్ కోడులను రద్దు చేయాలని కోరుతూ కల్లూరు లోని జాతీయ రహదారిపై సిపిఐ అనుబంధంగా ఉన్న ఏఐటియుసి ప్రజా సంఘాలు జాతీయ రహదారిపై భారీ ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా ఏఐటీయూసీ ఉపాధ్యక్షులు వేము రాంబాబు సిపిఐ మండల కార్యదర్శి దామాల దయాకర్ రావు లు మాట్లాడుతూ పని గంటలు పెంచడం కార్మిక హక్కులను హరించడమేనని సమ్మెను అణచివేయడం యజమానుల ద్వారా కార్మిక చట్టాలను ఉల్లంఘించడం నేరం కాకుండా చూడటం కోసం పోరాడి సాధించుకున్న కార్మిక చట్టాలను మోదీ ప్రభుత్వం నీరు కార్చిందని ప్రజలు రైతులు కార్మికుల ప్రయోజనాలను పణంగా పెట్టి కార్పొరేట్ అనుకూల విధానాలకు అమలు కోసం కసరత్తు చేస్తూ సంక్షేమాన్ని గాలికి వదిలేసిందని మోడీ ప్రభుత్వాన్ని కార్మిక సంఘాలు విమర్శించాయి. ఇటువంటి అన్ని చర్యలను నిలదీసేందుకు కార్మికులు రైతులకు వ్యతిరేకంగా అమలు చేసే విధానాలపై ఒత్తిడి తెచ్చేందుకు ఈ సార్వత్రిక సమ్మె విజయవంతం చేశామని అన్ని రంగాల కార్మికులు రెవెన్యూ డివిజన్ పరిధిలో మున్సిపాలిటీ పరిధిలో ఉన్న కార్మికులు ఈ కార్యక్రమంలో పాల్గొని జయప్రదం చేశాయని పేర్కొన్నారు. ఈ




కార్యక్రమంలో మున్సిపాలిటీ వర్కర్స్ యూనియన్ నాయకులు ఊడల కృష్ణ,చింతపల్లి శ్రీను, ప్రకాష్, గ్రామపంచాయతీ వర్కర్స్ యూనియన్ నాయకులు జానపాటి మల్లేష్, మున్సిపాలిటీ రిసోర్స్ పర్సన్ ల మండల నాయకులు జొన్నలగడ్డ కుమారి, ఐకెపి వివో ఏల సంఘం నాయకులు వేము నాగమణి ,జ్యోతి,మల్లికా, పాఠశాల స్వీపర్ల సంఘం నాయకులు రమ్య, రేవతి, మధ్యాహ్న భోజనం కార్మికుల నాయకులు పాగా సత్యవతి వెంకటలక్ష్మి, అప్సర్ బి రమాదేవి, పద్మ, ఆసుపత్రి కార్మికులు, ప్రమోద్, కోటేశ్వరి, స్వరూప సురేందర్,వంశి, తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొని సమ్మెను విజయవంతం చేశారు.

## సుభాష్ నగర్ మైసమ్మ బోనాల పండుగకు హాజరైన చల్మెడ



**వేములవాడ జులై 9 తెలంగాణ దినపత్రిక :**వేములవాడ పట్టణంలోని సుభాష్ నగర్ గల్లీ మైసమ్మ బోనాల పండుగకు బుధవారం బిఆర్ఎస్ పార్టీ వేములవాడ నియోజకవర్గ ఇన్చార్జి చల్మెడ లక్ష్మీనరసింహారావు, సీనియర్ నాయకులు ఏనుగు మనోహర్ రెడ్డి హాజరై ప్రత్యేక పూజలు చేశారు. ఈ సందర్భంగా చల్మెడ మాట్లాడుతూ ప్రతి సంవత్సరం సుభాష్ నగర్ లో గల్లీ మైసమ్మ అమ్మవారికి వార్డు ప్రజలు అందరూ కలిసి బో నాల పండుగ నిర్వహించడం ఆనవాయితీగా వస్తుందని, వారి కుటుంబాలు ఆయురారోగ్యాలతో సంతోషంగా ఉండాలని అమ్మవారిని వేడుకున్నామన్నారు. ఈ వేడుకలో మాజీ సెస్ డైరెక్టర్ రామతీర్థపు రాజు, మాజీ కౌన్సిలర్లు నిమ్మశెట్టి విజయ్, సిరిగిరి చందు, నరాల శేఖర్, గోలి మహేష్, ముద్రకోల వెంకటేశం, నాయకులు నరాల దేవేందర్, నీలం శేఖర్, కొండ నర్సయ్య, చింతలటానం నవీన్, వాసాల శ్రీనివాస్, వెంకట్ రెడ్డి, మల్లేశం, గోస్కుల రవి, మంతె సందీప్, గోపు మధు, బియ్యాల ప్రమోద్, తదితరులు ఉన్నారు.

# బైక్ ప్రమాదం.. బైక్ పై నుంచి పడి ఇంటలిజెన్స్ ఏఎస్ఐ సతీమణి మృతి




**నిజామాబాద్ జిల్లా ప్రతినిధి ( తెలంగాణ పత్రిక ) జూలై 09 :**కుక్కను తప్పించబోయి బైక్ ప్రమాదానికి గురైంది. ఈఘటన నిజామాబాద్ ఇంటలిజెన్స్ విభాగంలో పనిచేస్తున్న ఏఎస్సై భార్య మృతి చెందింది.ఈ ఘటన బుధవారం చోటుచేసుకుంది.స్థానికుల కథనం ప్రకారం.. నిజామాబాద్ ఇంటలిజెన్స్ విభాగంలో ఇంటెలిజెన్స్ ఏఎస్ఐగా పనిచేస్తున్న భీమారావు రెండో కుమారుడు మరో వారం రోజుల్లో ఆస్ట్రేలియాకు వెళ్లనున్నాడు.ఈ క్రమంలో ఏఎస్సై భార్య భవాని తన కుమారుడితో కలిసి ఆమె నిర్మల్ జిల్లా బాసర అమ్మవారి దర్శనానికి వెళ్లి తిరిగి నిజామాబాద్‌కు వస్తున్నారు.ఈ క్రమంలో నగర శివారులోని కంటేశ్వర్ బైపాస్ రోడ్డు పరిధిలో వీరి ద్విచక్ర వాహనానికి కుక్క అడ్డు వచ్చింది.దీంతో దాన్ని తప్పించబోయే క్రమంలో ప్రమాదానికి గురయ్యారు.ఈ ప్రమాదంలో బైక్ పై వెనకాల కూర్చున్న భవాని కింద పడడంతో తలకు బలమైన గాయమైంది. గమనించిన స్థానికులు ఆమెను హుటాహుటిన జిల్లా ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు.అక్కడ ఆమెను పరీక్షించిన వైద్యులు మరణించినట్లుగా నిర్ధారించారు.అయితే వారం రోజుల్లో కుమారుడు విదేశాలకు వెళుతున్నాడని సంతోషంలో దైవ దర్శనానికి వెళ్లి వస్తుండగా జరిగిన రోడ్డు ప్రమాదంలో తన సతీమణి మృతి చెందిన విషయం తెలియడంతో ఇంటలిజెన్స్ ఏఎస్ఐ భీమారావు కన్నీరు మున్నీరుగా విలపించారు.భవాని మృతదేహాన్ని ప్రభుత్వాసుపత్రి మార్చురీకి తరలించారు. ఏఎస్ఐ సతీమణి మృతి చెందిన విషయం తెలియడంతో ఏఎస్ఐ తోటి సిబ్బంది తో పాటు ఇతర పోలీస్ సిబ్బంది అధికారులు జిల్లా ప్రభుత్వ ఆసుపత్రి మార్చురి వద్దకు చేరుకున్నారు.కాగా ప్రమాద ఘటన పై పోలీసులు కేసు దర్యాప్తు నిర్వహిస్తున్నారు.

## గణితశాస్త్రంలో పి.హెచ్.డి అవార్డు పొందిన అధ్యాపకురాలు

- శాలువ తో సత్కరించిన అధ్యాపక బృందం, విద్యార్థులు



**వీణవంక ప్రతినిధి, జులై 9( తెలంగాణ పత్రిక) :**కాకతీయ యూనివర్సిటీ 23 వ స్నాతకోత్సవం సందర్భంగా తెలంగాణ రాష్ట్ర గవర్నర్ శ్రీ జిష్ణు దేవ్ వర్మ చేతుల మీదుగా ప్రభుత్వ జూనియర్ కళాశాల వీణవంక లో పనిచేస్తున్న అధ్యాపకురాలు డాక్టర్ పులాల సుమలత కి అప్లికేషన్ ఆఫ్ యూనివైలెంట్ ఎనలిటిక్ అండ్ మల్టీ బాలెన్స్ ఫంక్షన్స్ అనే అంశంపై పీ.హెచ్. డి పట్టా ప్రధానం చేశారు.ఈ సందర్భంగా కళాశాలలోని ప్రిన్సిపాల్ కే రాజిరెడ్డి మాట్లాడుతూ.. మా కళాశాలలోని గణిత శాస్త్ర అధ్యాపకురాలికి పి.హెచ్.డి రావడం తాను స్థానిక వీణవంక వాస్తవ్యురాలు కావడం చాలా సంతోషకరమని ముందు ముందు ఉన్నతమైన పదవులు పొందాలని విద్యార్థులు మేడమ్ ని ఆదర్శంగా తీసుకొని మంచి స్థాయిలో ఉండాలని ఆకాంక్షించారు. ప్రిన్సిపాల్ తో పాటు కళాశాల అధ్యాపకులు విద్యార్థులు ఘనంగా సన్మానించనైనది. ఈ కార్యక్రమంలో కళాశాల గ్రంథపాలకుడు ఎన్. రామ్మోహన్ అధ్యాపకులు భాస్కర్, శోభన్ బాబు, రవీందర్,కరుణ, కత్తెర శాల,స్వప్న, జైపాల్ రెడ్డి,శైలజ,కల్పన తో పాటు బోధనేతర సిబ్బంది జమీల్ విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## నేషనల్ లెవెల్ ట్రైనింగ్ అవగాహన సదస్సు

**తల్లాడ, (తెలంగాణ పత్రిక) జూలై 9 :**తల్లాడ లోని రైతు వేదిక నందు ఎలక్షన్ కమిషన్ ఆదేశాల మేరకు నేషనల్ లెవెల్ ట్రైనింగ్ ప్రోగ్రామ్ తల్లాడ రైతు వేదిక నందు ఉదయం 9 గంటల నుండి సాయంత్రం 4 గంటల వరకు నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమం లో ఎలక్షన్ కమిషన్ సిబ్బంది. రెవెన్యూ డివిజనల్ అధికారి మరియు ఏ ఈ ఆర్ ఓ. తాసిల్దార్ మాట్లాడుతూ బి ఎల్ ఓ లకు అవగాహన కల్పించారు మరియు సాయంత్రం పరీక్ష నిర్వహించారు ఈ కార్యక్రమంలో 53 మంది బిఎల్వోలు హాజరయ్యారు ఈ కార్యక్రమం తల్లాడ ఇంచార్జ్ తాసిల్దార్ బాబ్జి ప్రసాద్ ఆధ్వర్యంలో జరిగింది. ట్రైనింగ్ ఇచ్చిన అధికారి ఇమ్రాన్. అశోక్ కుమార్ చెన్నకేశవరెడ్డి . ఎస్ మధుసూదనా చారి ట్రైనింగ్ క్లాస్ నిర్వహించారు.
ఈ కార్యక్రమంలో కల్లూరు ఆర్డిఓ ఎల్. రాజేందర్ గౌడ్ పాల్గొన్నారు.




## ఎంఈఎఫ్ మాదిగ ఉద్యోగుల సంఘం మండల అధ్యక్షుడిగా మల్లేపంగు నాగరాజు ఎన్నిక



**చిలుకూరు : జూలై 09 ( తెలంగాణ పత్రిక ) :**చిలుకూరు గ్రామానికి చెందిన మల్లేపంగు నాగరాజు గ్రామపంచాయతీ కార్యదర్శి, మాదిగ ఉద్యోగుల సంఘం చిలుకూరు మండలం అధ్యక్షుడిగా ఏకగ్రీవంగా ఎన్నికయ్యారని ఎంఈఎఫ్ జాతీయ ప్రధాన కార్యదర్శి కత్తి వెంకటేశ్వర్లు ప్రకటించారు. నాగరాజు మాట్లాడుతూ. మాదిగ ఉద్యోగ సంఘం నాయకులకు ఉద్యోగస్తులకు నన్ను అధ్యక్షుడిగా ఎన్నుకున్న అందరికీ ప్రత్యేకమైన ధన్యవాదాలు తెలిపారు, అదేవిధంగా ఉద్యోగుల సంఘం బలోపేతానికి కృషి చేస్తానని తెలిపారు, ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ ఎంఎస్పి రాష్ట్ర నాయకులు వడ్డేపల్లి కోటేష్ మాదిగ, ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షులు సూరిబాబు మాదిగ, ఎం ఎస్ పి మండల అధ్యక్షుడు మాతంగి వీరస్వామి, మాతంగి మట్టయ్య, మరియు తదితరులు పాల్గొన్నారు.

RNI No. APTEL/2008/23088
తెలంగాణ పత్రిక
TELANGANA PATRIKA TELUGU DAILY
తెలుగు దిన పత్రిక
నిజం మా నిజన్
Epaper.Telanganapatrika.in



## 1 కోటి 37 లక్షల రూపాయల నిధులతో పలు గ్రామాల్లో అభివృద్ధి కార్యక్రమాలకు శ్రీకారం

- ప్రతి నిరుపేదకు ఇందిరమ్మ ఇల్లు అందించడమే కాంగ్రెస్ పార్టీ లక్ష్యం
- గత పాలకులు ఇల్లు రేషన్ కార్డులు ఇచ్చిన పాపాన పోలేదు
- పెద్దపల్లి ప్రభుత్వ ఆసుపత్రిలో నవజాత శిశు కేంద్రం ద్వారా నిరుపేద చిన్నారులకు మెరుగైన వైద్యం
- ఎన్నికల సమయంలో ఇచ్చిన ప్రతి హామీని దశాల వారిగా అమలు చేస్తాం
- పెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయరమణ రావు










**పెద్దపల్లి, ప్రతినిధి జూలై 9 ( తెలంగాణ పత్రిక ) :**పెద్దపల్లి మండలం చీకురాయి, బోజన్నపేట, హనుమంతునిపేట గ్రామాల్లో బుధవారం రోజున స్థానిక ఎమ్మెల్యే కాంగ్రెస్ పార్టీ నాయకులతో కలిసి సీసీ రోడ్లు,డ్రైనేజీలు మహిళా శక్తి టైలరింగ్ సెంటర్ భవనం శంకుస్థాపనలు చేసి ప్రారంభోత్సవాలు చేశారు తదుపరి పలు గ్రామాలకు చెందిన లబ్ధిదారులకు ఇందిరమ్మ ఇండ్ల ప్రొసీడింగ్స్ పట్టాలను అందజేసి ముగ్గులు పోసి భూమి పూజ చేసి పనులు ప్రారంభించారు. అనంతరం హనుమంతునిపేట గ్రామంలో ఏర్పాటు చేసిన వన మహోత్సవ కార్యక్రమంలో పాల్గొని మొక్కలు నాటారు. అనంతరం ఎమ్మెల్యే విజయరమణ రావు మాట్లాడుతూ. ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీ మేరకు ప్రతి గ్రామంలో నిరుపేదలకు ఇందిరమ్మ ఇండ్లు అందించడం కోసం కృషి చేస్తున్నామని అలాగే సంవత్సరం నర కాలంలోనే ఇచ్చిన హామీలను దశల వారీగా నెరవేరుస్తున్నామని ప్రతి గ్రామంలో సీసీ రోడ్లు, డ్రైనేజీ లు నిర్మాణలు చెప్పట్టడం జరుగుతుందాని గ్రామాలను అభివృద్ధి చేయడంతో పాటు మౌళిక వసతులు కలిపించే విధంగా ముందుకు పోవడం జరుగుతుందన్నారు. తొమ్మిది రోజుల్లోనే రైతన్నల ఖాతాల్లో 9 వేల కోట్ల రూపాయలను రైతు భరోసా ద్వారా పెట్టుబడి సాయాన్ని అందించామని తెలిపారు. బీఆర్ఎస్ హయాంలో ప్రజలను నమ్మించి మోసం చేశారని ఆరోపించారు. కాంగ్రెస్ ప్రభుత్వం రైతన్న ఖాతాల్లో రైతు భరోసా కింద పెట్టుబడి సాయాన్ని జమ చేసిందని అన్నారు. ప్రజా ప్రభుత్వం ఏర్పడిన వెంటనే రాష్ట్ర వ్యాప్తంగా 22 వేల 500 కోట్లతో మొదటి విడతలో 4 లక్షల 50 వేల ఇండ్లు మంజూరు చేసిందని, రాబోయే 3 సంవత్సరాలలో మొత్తం 20 లక్షల ఇందిరమ్మ ఇండ్లు నిర్మించాలనేది ప్రభుత్వ లక్ష్యమని తెలిపారు. నిరుపేదలకు పారదర్శకంగా ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేశామని, రాబోయే 3 సంవత్సరాలలో మరో మూడు విడతలుగా ఇండ్లు ఇస్తామని అన్నారు. రైతన్నలకు 21 వేల కోట్ల రుణమాఫీ ఏకకాలంలో చేశామని తెలిపారు. గత పది సంవత్సరాలు రేషన్ కార్డుల కోసం ఎదురుచూశారు కాంగ్రెస్ ప్రభుత్వ అధికారంలోకి వచ్చిన వెంటనే అర్హులైన వారందరికీ రేషన్ కార్డులు మంజూరు చేయడం జరుగుతుందాని అలాగే దేశంలో ఎక్కడా లేనివిధంగా పేదలకు రేషన్ ద్వారా సన్న బియ్యం పంపిణీ చేస్తున్నామని, సన్న వడ్లకు ప్రభుత్వం రూ. 500 బోనస్ అందిస్తుందని, గతం కంటే ఎక్కువగా పెట్టుబడి సహాయం రైతు భరోసా క్రింద రూ. 12000 ఎకరానికి అందిస్తున్నామని తెలిపారు. మహిళలకు ఆర్టీసీ బస్సులలో ఉచిత ప్రయాణం, ఆరోగ్యశ్రీ పరిధి రూ. 10 లక్షలకు పెంపు, 200 యూనిట్ల ఉచిత విద్యుత్, రూ. 500 లకు గ్యాస్ సిలిండర్, సన్న రకం బియ్యం సరఫరా వంటి అనేక సంక్షేమ పథకాలను అమలు చేస్తున్నామని తెలిపారు. అర్హులైన ప్రతీ ఒక్కరికీ ఇందిరమ్మ ఇండ్లు ఇచ్చి తీరుతామని హామీ ఇచ్చారు. పెద్దపల్లి జిల్లాకు రూ.38 కోట్లు సన్న వడ్లకు బోనస్ ఇస్తే, కేవలం పెద్దపల్లి నియోజకవర్గ రైతులకు రూ. 31 కోట్లు బోనస్ చెల్లించామని పేర్కొన్నారు. గ్రామాల్లో మౌళిక సదుపాయాల కల్పనకు పెద్ద ఎత్తున నిధులు కేటాయిస్తున్నామని పేర్కొన్నారు. పెద్దపల్లి ప్రభుత్వ దవాఖానలో నూతనంగా ఏర్పాటు చేసిన నవజాత శిశు కేంద్రం ద్వారా ఇప్పటి వరకు 100 మంది చిన్నారులకు మెరుగైన వైద్య సేవలు అందించడం జరిగిందని కార్పొరేట్ స్థాయి వైద్యం ప్రభుత్వం ఆసుపత్రి లో అందించడం జరుగుతుందని అన్నారు. ప్రభుత్వం సన్న వడ్లకు బోనస్ ప్రకటించడంతో సీడ్ కంపెనీలు వరి విత్తనాలు ఉచితంగా ఇవ్వడంతో పాటు ఆ పంట రైతు చేతికొచ్చే వరకు సీడ్ కంపెనీలే ఖర్చులు భరిస్తున్నాయని అంతేకాకుండా గత సంవత్సరము కంటే రెండు వేల రూపాయలు కంపెనీలు పెంచడంతో రైతులకు ఎకరాకు 50 వేల రూపాయలు లాభం వస్తుందని అన్నారు. సీఎం రేవంత్ రెడ్డి గారు సన్న వడ్లకు బోనస్ పెంచడంతో సీడ్ కంపెనీలు కూడా రైతులకు లాభాలు చేయక తప్పడం లేదన్నారు. ఈ వేసంగిలో గుంట ఎండకుండా సాగునీరు అందించడం జరిగిందని ఎమ్మెల్యే విజయరమణ రావు తెలిపారు.

ఈ కార్యక్రమంలో ఎంపీడీఓ, హౌసింగ్ ఏఈ,మార్కెట్ చైర్మన్ ఈర్ల స్వరూప, మాజీ జడ్పీటీసీ బండారి రామూర్తి, మాజీ ఎంపీపీ సందనవేణి రాజేందర్, మార్కెట్ వైస్ చైర్మన్ కుర్ర మల్ల రెడ్డి,మాజీ కౌన్సిలర్లు నుగ్గిళ్ల మల్లన్న,భూతగడ్డ సంపత్, కదర్ల శ్రీనివాస్, కలవేణి మహేందర్, అర్కూరి సంతోష్,ముత్యాలు నరేష్, కరెంగ్గా రమేష్,అంజన్ రావు, తిరుపతి రావు, గుజ్జుల కుమార్, తిరుపతి గౌడ్, శ్రీనివాస్, కుమార్, సదయ్య, రమేష్, లింగరావు, సుధాకర్ రావు, ఓదెల శ్రీనివాస్, సందీప్, మనోజ్, సంపత్ రావు, సుధాకర్ రావు మరియు మాజీ సర్పంచ్ లు, ఎంపీటీసీ లు మరియు కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు మరియు యూత్ కాంగ్రెస్ నాయకులు లబ్ధిదారులు గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## సార్వత్రిక సమ్మెలో భాగంగా సంగారెడ్డి జిల్లా కలెక్టర్ ముందు కార్మిక సంఘాల ధర్నా





**సంగారెడ్డి జూలై 9 (తెలంగాణ పత్రిక) న్యూస్ ప్రతినిధి టీ మాణిక్యం :**నాలుగు లేబర్ చట్టాలను రద్దు చేయాలని కోరుతూ సార్వత్రిక సమ్మెలో భాగంగా సంగారెడ్డి జిల్లా కలెక్టర్ కార్యాలయం ముందు కార్మిక సంఘాల ఆధ్వర్యంలో బుధవారం మహాధర్నా నిర్వహించారు. కేంద్ర ప్రభుత్వానికి వ్యతిరేకంగా పెద్ద ఎత్తున నినాదాలు చేశారు ఆ నాలుగు లేబర్ చట్టాలను రద్దు చేసే వరకు తమ ఆందోళన కొనసాగుతుందని కార్మిక సంఘాల నాయకులు తెలిపారు. సంగారెడ్డి లోని సిబిఎల్ పరిశ్రమ నుండి సంగారెడ్డి కలెక్టరేట్ వరకు బైక్ ర్యాలీ నిర్వహించారు. బిజెపి ప్రభుత్వ నిరంకుశంగా తెచ్చిన కార్మిక కర్షక ప్రజా వ్యతిరేక విధానాలకు నాలుగు లేబర్ కోర్సు రద్దు చేయాలని దేశవ్యాప్త సార్వత్రిక సమ్మెలో భాగంగా బుధవారం సిబిఐ పరిశ్రమ నుండి సంగారెడ్డి కలెక్టరేట్ వరకు బైక్ ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భాగంగా సిబిఎల్ కార్మికులు తదితరులు అందరూ పాల్గొన్నారు. నూతనంగా తెచ్చినటువంటి జీవో నెంబర్ 28 చిరుతలతో కూడి మరియు 10 దినాలను చేయాలని ఏదో కొత్తరకం నాటకం ఆడుతున్నారని వారు తెలిపారు. కార్మిక చట్టాల కోసం కదిలిన సిఐటియు. దేశంలోకార్మికులను అణచివేయాలని కార్పోరేట్ శక్తులను పెంచాలని చూస్తుంది అందుకోసం కార్మిక చట్టాలను రద్దు చేస్తే ప్రయత్నం జరుగుతుందని దేశంలో ఉన్న ప్రతి కార్మికుడు బిజెపి విధానాలను తరిమికొట్టాలని పిలుపునివ్వడంతో సిఐటియు జిల్లా కమిటీ సభ్యులు అందరు కలిసి సంగారెడ్డి జిల్లా కలెక్టర్ ముందు ధర్నాలో పాల్గొన్నారు. నాలుగు లేబర్ చట్టాలను తప్పకుండా తీయవలసిన బాధ్యత ఆ యొక్క ప్రభుత్వాన్నే ఉంటుందని కార్మికుల పనిగంటలు ఎనిమిది నుంచి పది గంటలకు పెంచడం బిజెపి ఏర్పాటుచేసిన పోరాడుతున్న కాంగ్రెస్ పార్టీకి సంబంధించిన సంఘం ఉండి కూడా పని గంటలు పెంచడం సిద్ధిచేటని తెలిపారు. రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పంచాయతీ ఢిల్లీకి వెళ్లడం కార్మిక శాఖకు తీరని లోటని ఆయన తెలిపారు. నాలుగు లేబర్ చట్టాలను వెనక్కి తీసుకోకపోతే అసెంబ్లీని ముట్టడించే ప్రయత్నం కూడా చేస్తామని వారు తెలిపారు. జిల్లా అధ్యక్షుడు మల్లేశం మాట్లాడుతూ ప్రజా సంఘాలు అందరూ ఏకంగా ఉంటే మనము ఏమైనా ఉంటే మనము ఏదైనా సాధించుకోవచ్చని ఆయన తెలిపారు. ప్రతి ఒక్క పరిశ్రమలో జరుగుతున్నటువంటి దోపిడీ వ్యవస్థను తరిమికొట్టడానికి బిజెపి ప్రభుత్వాన్ని గద్దరించే వరకు పోరాటం ఆగదని ఆయన తెలిపారు. సంగారెడ్డికి వచ్చినటువంటి కార్మికులందరికీ మరియు బైక్ ర్యాలీతో వచ్చినటువంటి తోటి కార్మిక సోదరులకు అందరికీ ధన్యవాదాలు తెలుపుతూ ఆయన ప్రతి ఒక్కరికి ఈ యొక్క సార్వత్రిక సమ్మెలో పాల్గొన్నటువంటి ప్రతి కార్మికునికి అభివందనాలు తెలిపారు. ప్రతి విషయంలోనూ యాజమాన్యం ప్రతిఘటిస్తున్న విషయము అందరికి తెలిసినదే కాబట్టి ఏ దాంట్లోనైనా ఈ యొక్క సార్వత్రిక సమ్మెలో భాగంగా మనము చేయవలసిన పనులన్నీ సరిదిద్దుకొని మోడీ చేసే విధానాలు సరిగ్గా లేవని ఆయన పిలుపునిచ్చారు. ఇలాంటి అప్పుడు ప్రతి మనిషి ఎర్ర జెండాను పట్టుకుని నిలవలిసిన బాధ్యత ఉంటుందని ఆయన తెలిపారు.

## ఐదు గ్రామాలను హుస్నాబాద్ మండలం లో కలుపాలి

- ఐదు గ్రామాల విలీన ప్రక్రియను అడ్డుకు టున్నది అధికార పార్టీ నాయకులే
- ఐదు గ్రామాలను హుస్నాబాద్ మండలం లో విలీనం చేయక పోతే ప్రజల పక్షాన పోరాటం చేస్తాం
- బి ఆర్ యస్ పార్టీ నియోజకవర్గ అధికార ప్రతినిధి అయిలేని మల్లికార్జున రెడ్డి



**అక్కన్నపేట మండలం జులై 9 (తెలంగాణ పత్రిక) :** నూతనంగా ఏర్పడిన అక్కన్న పేట్ మండలం లో కొనసాగుతున్న గౌరవెల్లి గోవర్ధనగిరి రేగొండ చౌటపల్లి జనగామ గ్రామాలను వెంటనే హుస్నాబాద్ మండలం లో కలిపి అక్కడి ప్రజల ఇబ్బందులను తొలగించాలని గౌరవ మంత్రి వర్యులు పొన్నం ప్రభాకర్ ను కోరుతున్నాం ఆ ఐదు గ్రామాల విలీన ప్రక్రియను అధికార పార్టీ నేతలే అడ్డుకోవడం వలనే జాప్యం జరుగుతుంది అని ఆరోపిస్తున్నాం ఆ ఐదు గ్రామాల ప్రజలు అక్కన పేట్ మండలం లోని ప్రభుత్వ కార్యాలయలకు వెళ్ళాలి అంటే ప్రజలు ఇబ్బందులు పడుతున్నారు అయినా ప్రభుత్వం పట్టించుకునే పరిస్థితి లేదు అక్కన్నపేట్ మండలానికి దూరం లో ఉన్న గ్రామాలను హుస్నాబాద్ మండలం లో కలుపుతాం అని గౌరవ మంత్రి వర్యులు పొన్నం ప్రభాకర్ అక్కడి ప్రజలకు మాట ఇచ్చినారు కానీ కాంగ్రెస్ పార్టీ అధికారం లోకి వచ్చి పది ఏడు నెలలు గడిచిన ఇప్పటి వరకు హామీని నెరవేర్చలేదు ఎందుకు అని ప్రశ్నిస్తున్నాం విలీన ప్రక్రియ జాప్యం చేయడం లో ఉన్న ఆంతర్యం ఏమిటి ప్రశ్నిస్తున్నాం మండాలని దూరం లో ఉన్న ప్రజల ఇబ్బందులు ప్రభుత్వనికి పట్టదా అని ప్రశ్నిస్తున్నాం అక్కడికి ప్రజలు ఇప్పటికే గౌరవ మంత్రి వర్యులు పొన్నం ప్రభాకర్ కి మోర పెట్టుకున్న పట్టించుకునే పరిస్థితి లేదు కనీసం ఇప్పటికైన ప్రజల ఇబ్బందులు పట్టించుకోని ఐదు గ్రామాలను హుస్నాబాద్ మండలం లో విలీనం చేసేవిధంగా గౌరవ మంత్రి గారు పట్టించుకొని చొరవ తీసుకోవాలని బి ఆర్ యస్ పార్టీ కోరుతుంది లేకుంటే ప్రజల పక్షాన నిలబడి బి ఆర్ యస్ పార్టీ పోరాటం లోకి దిగుతాం అని హెచ్చరిస్తున్నాం ఈ విలేకరుల సమావేశం లో బి ఆర్ యస్ నియోజకవర్గ అధికార ప్రతినిధి అయిలేని మల్లికార్జున రెడ్డి బి ఆర్ యస్ వి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సూరంపల్లి పర్శరాములు పార్టీ నాయకులు పాకాల శ్యామ్ సుందర్ గౌడ్ గోపగోని అరవింద్ గౌడ్ బైరగోని శ్రీనివాస్ ఎమ్ డి అజీజ్ మంద లింగయ్య పాల్గొన్నారు.

## కాంగ్రెస్ పార్టీలో చేరుతున్న చింతల్ బోరి గ్రామ నాయకులు



**బోథ్, జులై 9,తెలంగాణ పత్రిక :** కండువా కప్పి పార్టీ లోకి ఆహ్వానించినా ఏఐసీసీ తెలంగాణ రాష్ట్ర విచార్ విభాగ్ కో ఆర్డినేటర్ తుల అరుణ్ సోనాల మండల కేంద్రంలోని చింతల్ బోరి గ్రామ నాయకులను ఏఐసిసి తెలంగాణ రాష్ట్ర విచార్ విభాగ్ కోఆర్డినేటర్ తుల అరుణ్ వారిని కండువా కప్పి కాంగ్రెస్ పార్టీలోకి ఆహ్వానించడం జరిగింది. ఈ సందర్భంగా చింతల్ బోరి గ్రామ నాయకులు మాట్లాడుతూ ప్రభుత్వం అనేక పథకాలతో ప్రజల్ని అభివృద్ధి చేస్తుందని అట్టి అభివృద్ధిని చూసి కాంగ్రెస్ పార్టీ లో చేరుతున్నామని అన్నారు.

పదేళ్లుగా రేషన్ కార్డ ఇవ్వకుండా టిఆర్ఎస్ ప్రభుత్వం ప్రజల్ని మోసం చేసిందని, కానీ కాంగ్రెస్ ప్రభుత్వం అర్హులైన పేదవారందరికీ రేషన్ కార్డులు అందిస్తుందని, అదేవిధంగా, సన్న బియ్యం, ఇందిరమ్మ ఇల్లు, రైతు భరోసా, రైతు రుణమాఫీ, వడ్డీ లేని రుణలు, రాజీవ్ యువవికాసం వంటి ఎన్నో పథకాలు ప్రజలకు చేరుతున్నాయని తెలిపారు .ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు, జ్ఞానేశ్వర్ ముండే, గాజుల పోతన్న, సోషల్ మీడియా జిల్లా కన్వీనర్రమేష్ బత్తుల, పిఏసిఎస్ డైరెక్టర్ పోశెట్టి, ఆత్మ డైరెక్టర్, ముండే శ్రీధర్, సోనాల గ్రామ పట్టణ అధ్యక్షులు అనిల్, భోజన్న బీసీ సెల్ చైర్మన్, శ్రీరామ్ గైక్వాడ్, సంతోష్ ధన్వే, దేవిదాస్, గంగారామ్ తన్వే, జాదవ్ సదానంద్, కోరుట్ల వినోద్, ఎండ యత్ మారుతి, జాదా మోహన్, ధన్వే దొండి బా, తదితరులు పాల్గొన్నారు

## బాబు జగ్జీవన్ రామ్ భవన నిర్మాణానికి శంకుస్థాపన చేసిన సుడా చైర్మన్



**కరీంనగర్ టౌన్,జూలై9(తెలంగాణ పత్రిక) :**నగరంలోని వ్యవసాయ మార్కెట్ రోడ్డులో బాబు జగ్జీవన్ రామ్ భవనానికి సుడా చైర్మన్ కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి శంకుస్థాపన చేశారు. సుడా నిధులు 15 లక్షలు కేటాయించామని గత ప్రభుత్వంలో పనులు మొదలు పెట్టినప్పటికీ అసంపూర్తిగా ఉండడం జరిగిందని జగ్జీవన్ రామ్ కమిటి సభ్యుల కోరిక మేరకు టెండర్ ప్రక్రియ జరిపి పనులు చేపట్టామని నరేందర్ రెడ్డి పేర్కొన్నారు. ఈ కార్యక్రమం లో కుమ్మరి శంకరయ్య,వెన్న రాజామల్లయ్య, గొర్రె రాజయ్య, దండు అంజయ్య, బండారి వేణు గోపాల్, సంపతీ అశోక్, గాజుల రాజ్ కోటి, వడ్లురి లక్ష్మణ్, కాంపెల్లి కీర్తి కుమార్,దీకొండ షేకర్, కల్వాలా రాంచంద్రం, జీడీ రమేష్,గాలి అనిల్ కుమార్,మొహమ్మద్ మీరజ్, మసుమ్ ఖాన్,ముల్కాలా కవిత, అస్తపురం తిరుమల, దండు వరలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

## కార్మికులకు నష్టం కలిగించే నాలుగు లేబర్ కోడ్లను రద్దు చేయాలని భారీ ర్యాలీ నిర్వహించారు సిపిఎం నాయకులు దశరథ్



**తెలంగాణ పత్రిక జూలై 09 రాయికోడ్ :**మండల కార్మికులకు నష్టం కలిగించే నాలుగు లేబర్ కోడ్సును రద్దు చేయాలని మండల కేంద్రం నుండి ఎమ్మార్వో కార్యాలయం వరకు సిఐటియు నాయకులు బుధవారం ర్యాలీ నిర్వహించారు. కార్మికులకు నష్టం కలిగించే 282 జీవో ను కార్మికులకు 10 గంటల పనిని రద్దు చేయాలని సిఐటియు పార్టీ నాయకులు డిమాండ్ చేశారు. పెట్టుబడిదారుల ప్రయోజనాల కోసం కార్మిక వర్గాన్ని భరించే నాలుగు లేబర్ కోడ్సును రద్దు చేయాలని సిఐటియు పార్టీ ఆధ్వర్యంలో డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో కింది దొడ్డి నిరంజన్ జిల్లా కార్యదర్శి సత్తన్న కింది దొడ్డి నిరంజన్ మండల కార్మిక సంఘం అధ్యక్షుడు కింది దొడ్డి నిరంజన్ మండల నాయకులు కార్మికులు తదితరులు పాల్గొన్నారు.

## గోవర్ధనగిరి లో ఇందిరా మహిళా శక్తి సంబరాలు



**అక్కన్నపేట మండలం, జూలై 9 (తెలంగాణ పత్రిక) :**అక్కన్నపేట మండలం గోవర్ధనగిరి గ్రామంలో వివో మహిళ గ్రూప్ సంఘం ఆధ్వర్యంలో సభ్యులతో కలిసి గ్రామపంచాయతీ ఆవరణలో రంగవల్లుల వేసి, బతుకమ్మ పాటలు పాడుతూ ఆటలు పాటలతో ఇందిరా మహిళ శక్తి స్కీం వివో లో పలు పథకాలు రాష్ట్ర ప్రభుత్వం అమలుఎ రిచినందుకు సంబరాలు చేసుకున్నారు. ఈ సందర్భంగా వివో సభ్యులు మాట్లాడుతూ వడ్డీ లేని రుణాలు, సభ్యులకు ప్రమాద బీమా రూ. 10 లక్షలు, లోన్ బీమా రూ.2 లక్షలు, గ్రామంలోని 18 సం.ల నుండి 55 సం.ల మహిళలకు గ్రూప్ లో సభ్యత్వ నమోదు, వికలాంగుల సంఘాలు, 15 సం.ల లోపు బాలికల సంఘాలు ఏర్పాటు పట్ల రాష్ట్ర ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలుపుతూ వివో సభ్యులు సంబరాలు చేసుకున్నారు.సిసి రాజు, వివోఎ లు కవిత, సంతోష అధ్యక్షురాలు లత రజిత మహిళా సంఘాల లీడర్లు సభ్యులు పాల్గొన్నారు.

## దేశవాప్త సార్వతిక సమ్మె కామారెడ్డిలో విజయవంతం




**కామారెడ్డి టౌన్ ,జులై 9,( తెలంగాణ పత్రిక) :** పెట్టుబడుదారుల ప్రయోజనాల కోసం కార్మిక వర్గాన్ని బలిచ్చే 4 లేబర్ కోడ్స్ ను రద్దు చేయాలి. లేబర్ కోడ్స్ అమలు వ్యతిరేకంగా 2025 మే 20న జరగాల్సిన సార్వత్రిక సమ్మె పహాల్గం ఉగ్రవాదుల దాడుల కారణంగా మరియు ఇండియా పాకిస్తాన్ ఉద్రిక్తల వల్ల జూలై 9 నిర్వహించాల్సిన వాయిదా పడ్డ విషయం తెలిసిందే. ఇందులో భాగంగా కామారెడ్డి జిల్లాలో జులై 6న. దేశవ్యాప్త సర్వత్రక సమ్మెలో అన్ని యూనియన్లు ఏకధాటి పైకి వచ్చి.. కనీస వేతనాల గురించి. పని భారం గురించి. సేల్స్ ప్రమోషన్స్ యాక్ట్ 1976 ను పునరుద్ధరించాలని దశాబ్దాల పాటు కార్మిక వర్గం పోరాడి సాధించుకున్న కార్మిక చట్టాలను హక్కులను భారత రాజ్యాంగాన్ని కాపాడుకోవాల్సిన బాధ్యత కార్యవర్గ యూనియన్ల పై ఉందని తెలియజేశారు. ఈ సమ్మెలో భాగంగా యూనియన్ లీడర్స్ వాళ్ళ డిమాండ్స్ నిర్వర్తించాల్సిందిగా కోరడం జరిగింది ఇందులో గ్రామపంచాయతీ వర్కర్లు, మున్సిపల్ కార్మికులు,ఆశ వర్కర్స్,మిడ్ డే మీల్స్ వర్కర్స్. అంగన్వాడి వర్కర్స్. ప్రైవేట్ మెడికల్. యూనియన్ బ్యాంక్. మరియు అన్ని ఎంప్లాయిస్. యూనియన్లు. పాల్గొనడం జరిగింది.

## ఆత్మ చైర్మన్,డైరెక్టర్లను సన్మానించిన ఏఐసీసీ తెలంగాణ విచార్ విభాగ్ కోఆర్డినేటర్ తుల అరుణ్



**బోథ్, జులై 9,తెలంగాణ పత్రిక :** నూతనంగా ఆత్మ చైర్మన్ గా డైరెక్టర్లుగా నియమితులైన చైర్మన్ గొల్ల రాజు యాదవ్, డైరెక్టర్లు అబూద్, శ్రీధర్ ముండే, గడ్డల నారాయణ లతో పాటు ఏఎంసీ చైర్మన్ గంగారెడ్డిని శాలువాతో సన్మానించడం జరిగింది. ఈ సందర్భంగా తుల అరుణ్ మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ కష్టపడ్డ ప్రతి కార్యకర్తను గుర్తుంచుకొని వారికి పదవులను ఇస్తుందని కార్యకర్తలే పార్టీకి పట్టుకొమ్మలని కార్యకర్తలతోనే ప్రభుత్వం ఏర్పడ్డదని మునుముందు కూడా కార్యకర్తలు కష్టపడి స్థానిక ఎన్నికల గెలుపే లక్ష్యంగా పనిచేయాలని తెలియజేస్తు వారికి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధికార ప్రతినిధి పసుల చంటి సోషల్ మీడియా జిల్లా కన్వీనర్ రమేష్ బత్తుల, పట్టణ అధ్యక్షులు చెట్ల పెల్లి అనిల్ , పిఎసిఎస్ డైరెక్టర్ పోశెట్టి , బీసీ సెల్ అధ్యక్షులు జుంగాల భోజన్న , జ్ఞానేశ్వర్, రాజేష్, సుధీర్, తదితరులు పాల్గొన్నారు.

# ఆషాడ మాస గోరింటాకు సంబరాలు ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో



గంభీరావుపేట తెలంగాణ పత్రిక జులై 9 :రాజన్న సిరిసిల్ల జిల్లా గంభీరావుపేట మండల కేంద్రంలోని ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ఈరోజు ఆషాడ మాస గోరింటాకు సంబరాలను ఉమెన్ ఎంపవర్మెంట్ సెల్ కన్వీనర్, కెమిస్ట్రీ అసిస్టెంట్ ప్రొఫెసర్,శ్రీమతి వి. వాణి మేడం ఆధ్వర్యంలో, కళాశాల ప్రిన్సిపాల్. ప్రొఫెసర్. శ్రీమతి.విజయలక్ష్మి అధ్యక్షతన గోరింటాకు సంబరాలు విద్యార్థిని విద్యార్థులతో ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి ప్రిన్సిపాల్ మాట్లాడుతూ ఈ గోరింటాకు పెట్టుకోవడం వల్ల మన శరీరంలోని ఉన్న అధిక ఉష్ణోగ్రతను తగ్గించుటలోనూ, చర్మ సంబంధ వ్యాధులను నిర్మూలన చేయటంలోనూ ఎంతో ఉపయోగపడుతుందని అందుకు ప్రతి ఒక్కరు గోరింటాకు పెట్టుకోవడం చాలా మంచిదని సూచించారు. విద్యార్థినులు ఒకరితో ఒకరు గోరింటాకు పెట్టుకోవడం ఎంతో ఆనందాన్ని పొందామని తెలిపారు.ఈ కార్యక్రమానికి వైస్. ప్రిన్సిపాల్ డాక్టర్. ఎం.ప్రభాకర్, ఐ క్యు ఏసీ కోఆర్డినేటర్ డాక్టర్ వై ఆంజనేయులు, టాస్క్ కన్వీనర్ డాక్టర్.జె. శ్రావణ్ కుమార్, డాక్టర్. ఆదివిష్ణు డాక్టర్. కేవీ. బిక్షమయ్య, మనోహర్, శ్రీనివాస్, మహేష్,శైలజ భార్గవి,తదితర అధ్యాపకులు మరియు అధ్యాపకేతర బృందం పాల్గొన్నారు

# మంత్రిని కలిసిన అర్చక కమిటీ సభ్యులు



సంగారెడ్డి జూలై 9(తెలంగాణ పత్రిక) న్యూస్ ప్రతినిధి టీ మాణిక్యం :రాష్ట్ర వైద్య ఆరోగ్యశాఖ మంత్రి దామోదర రాజనర్సింహను సంగారెడ్డి లోని ఆయన నివాసంలో ధూప దీప నైవేద్య అర్చక కమిటీ సభ్యులు బుధవారం కలిశారు. పంచకుటాత్మక చండీ కుబేర పశుపతి హోమ ఆహ్వాన పత్రికను మంత్ర కి అందజేశారు. హోమ కార్యక్రమాన్ని వైభవంగా నిర్వహించనున్నట్లు ప్రతినిధులు తెలిపారు. ఈ కార్యక్రమంలో అర్చక కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

# సదాశివపేటలో సార్వత్రిక సమ్మె విజయవంతం సీఐటీయూ, ఆధ్వర్యంలో నిరసన ర్యాలీ

■ సంఘీభావం తెలిపిన డివైఎఫ్ఐ



సదాశివపేట,జూలై 9, (తెలంగాణ పత్రిక ) :కేంద్ర ప్రభుత్వం తీసుకొచ్చిన కార్మిక వ్యతిరేక నల్ల చట్టాలకు వ్యతిరేకంగా దేశవ్యాప్తంగా కార్మిక సంఘాలు నిర్వహిస్తున్న సార్వత్రిక సమ్మెకు సదాశివపేటలో విశేష స్పందన లభించింది. పట్టణంలో ఈరోజు కార్మిక సంఘాల ఆధ్వర్యంలో భారీ నిరసన ర్యాలీ నిర్వహించబడింది.ఈ ర్యాలీలో పెద్ద సంఖ్యలో కార్మికులు పాల్గొని "మోడీ ప్రభుత్వం తీసుకొస్తున్న కార్మిక వ్యతిరేక చట్టాలను వెంటనే వెనక్కి తీసుకోవాలి" అనే నినాదాలతో ప్రభుత్వ విధానాలను తీవ్రంగా వ్యతిరేకించారు. ఉద్యోగ భద్రత, పని గంటల మార్పు, వేతన భద్రత వంటి అంశాల్లో కేంద్రం తీసుకొస్తున్న మార్పులు కార్మికుల హక్కులను హరించేందుకు గల చర్యలుగా వారు అభివర్ణించారు.నిరసన ర్యాలీలో డివైఎఫ్ఐ యువజన సంఘం కూడా ఉత్సాహంగా పాల్గొని, కార్మికుల పోరాటానికి తమ సంఘీభావాన్ని తెలియజేసింది. యువత కూడా కార్మికుల సమస్యల పట్ల చైతన్యంగా ఉండాలని డివైఎఫ్ఐ నేతలు పిలుపునిచ్చారు.

## లక్ష్మణచందా మండల తాసిల్దార్ కార్యాలయం ఎదుట యువరైతు పురుగుల మందుతో తనకు న్యాయం జరగడం లేదని ఆత్మహత్య యత్నం

■ వెంటనే స్పందించిన తాసిల్దార్,సంబంధిత అధికారులు





నిర్మల్ జిల్లా:- ప్రతినిధి జూలై 9 తెలంగాణ పత్రిక : లక్ష్మణ్ చందా మండలంలో తాసిల్దార్ కార్యాలయం ఎదుట పశువుల గంగాధర్ తండ్రి పేరు వెంకన్న నివాసం లక్ష్మణ్ చందా అను యువరైతు పురుగుల మందు డబ్బా తీసుకొని వచ్చి తాగి ఇక్కడే చనిపోతానని ఆవేదన వ్యక్తం చేశాడు తనకు చాలా రోజుల నుండి పరిష్కారం జరుగుతలేదని తనపై అక్రమ కేసులు పెడుతున్నారని రోధిస్తూ ఎమ్మార్వో గారి ఎదుట కార్యాలయంలో వాపోయారు లక్ష్మణచందా శివారులో సర్వే నంబర్ 1474 /అ విస్తీర్ణం 10 గుంటలు ఉన్నదని కానీ ఆ యొక్క భూమి తన పక్కనే ఉన్న సర్వే నంబర్ 1474/ఆ అతని యొక్క విస్తీర్ణం 18 గుంటలు కలదు సర్వే నంబర్ 1474 /ఆ భూమికి చెందిన మంగళపల్లి గణేష్ తండ్రి పేరు ముత్తన్న లక్ష్మణచంద నివాసి తనను మానసికంగా తీవ్ర మనస్థాపానికి గురి చేస్తున్నాడని తనపై అక్రమ కేసులు పెట్టాడని తన కోర్టుల చుట్టూ, పోలీస్ స్టేషన్ల చుట్టూ, రెవెన్యూ కార్యాలయ చుట్టూ, కలెక్టర్ కార్యాలయ చుట్టూ చెప్పులు అరిగే వరకు తిరిగేలా చేస్తున్నాడని తన యొక్క భూమిని దౌర్జన్యంగా మంగళపల్లి గణేష్ సాగు చేస్తున్నాడని తన తీవ్ర మనస్థాపానికి గురై కనగోడును పోసుకున్నాడు, విషయాన్ని తెలుసుకున్న తహసిల్దార్ వెంటనే తమ యొక్క సిబ్బందికి పసుపుల గంగాధర్ కి జరిగిన అన్యాయం ఏమిటో పూర్తి విచారణ జరిపి మూడు రోజుల్లోగా తమకు విషయం తెలుపుతామని గొడవలు సర్దుమనిగించి అతని ఆవేదన అర్థం చేసుకొని వారిని అక్కడి నుంచి పంపించారు

# లేబర్ కోడ్స్ రద్దు చేయకుంటే, తిరుగుబాటు తప్పదు

■ సిఐటియు జిల్లా కార్యదర్శి ఎరవెల్లి ముత్యం రావు





పెద్దపల్లి, ప్రతినిధి జూలై 9 ( తెలంగాణ పత్రిక ) : జులై 9 దేశవ్యాప్త సమ్మె లో భాగంగా బుధవారం సుల్తానాబాద్ పెట్రోల్ బంక్ నుండి తెలంగాణ చౌరస్తా మీదుగా తహసిల్దార్ కార్యాలయం వరకు సిఐటియు ఆధ్వర్యంలో భారీ ప్రదర్శన, అనంతరం ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా సిఐటియు జిల్లా కార్యదర్శి ఎరవెల్లి ముత్యంరావు మాట్లాడుతూ కార్మికులకు నష్టం చేస్తూ, యజమానులకు లాభం చేసే నాలుగు లేబర్ కోడ్స్ ను రద్దు చేయాలని, ప్రభుత్వ రంగ సంస్థల ప్రైవేటీకరణ ఆపాలని, కార్మికులందరికీ నెలకు కనీస వేతనం 26 వేల రూపాయలు ఇవ్వాలని తదితర డిమాండ్స్ తో జులై 9న దేశవ్యాప్త సార్వత్రిక సమ్మె చేయాలని కార్మిక,ఉద్యోగ సంఘాలు పిలుపునిచ్చాయి, అందులో భాగంగా ఈరోజు సమ్మె నిర్వహిస్తున్నామని అన్నారు. కేంద్ర ప్రభుత్వం తెచ్చే నాలుగు లేబర్ కోడ్స్ అమలులోకి వస్తే ప్రస్తుతం 8 గంటల పని విధానం 12 గంటలుగా మారుతుందని,సమ్మె హక్కు నిర్వీర్యం అవుతుందని, ఇప్పటివరకు కార్మికులకు అందుతున్న పీఎఫ్, ఈఎస్ఐ, బోనస్, సెలవులు లాంటి సంక్షేమ చర్యలన్నీ ఆపివేస్తారని, అసలు కార్మిక సంఘాలు పెట్టుకునే అవకాశాన్ని లేకుండా ఈ లేబర్ కోడ్స్ లో పొందుపరిచారని, అందులో భాగంగానే తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం జూలై 5న జీవో నెంబర్ 282 ద్వారా 8 గంటల పనిని 10 గంటలకు పెంచుతూ ఉత్తర్వులు ఇచ్చిందని, దీని వెంటనే రద్దు చేయాలని డిమాండ్ చేశారు. అందుకే కార్మికులను యజమానులకు బానిసలుగా మార్చే ఈ నాలుగు లేబర్ కోడ్స్ ను రద్దు చేయాలని లేకుంటే కేంద్ర ప్రభుత్వంపై భారత కార్మిక వర్గం తిరుగుబాటు చేస్తుందని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో రైస్ మిల్ ఆపరేటర్స్, గుమస్తాలు, లారీ డ్రైవర్స్, మున్సిపల్ కార్మికులు, అంగన్వాడి టీచర్లు, మహిళా కార్మికులు, తదితర రంగాల వారు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో సుల్తానాబాద్ మండల కన్వీనర్ తాండ్ర అంజయ్య, రైస్ మిల్ గుమస్తాల సంఘం అధ్యక్షులు మాతంగి రాజమల్లు, లారీ డ్రైవర్స్ యూనియన్ అధ్యక్షులు, పోగుల తిరుపతి, మున్సిపల్ సంఘం జిల్లా అధ్యక్షులు పాక మహేష్, అంగన్వాడి సంఘం అధ్యక్షులు భార్గవి మహిళా కార్మిక సంఘం ప్రధాన కార్యదర్శి సలోని, రమ, రైస్ మిల్ ఆపరేటర్ సంఘం ప్రధాన కార్యదర్శి, బ్రహ్మచారి, బండారి స్వామి, కిరణ్, హరికిషన్, బండారి తిరుపతి, మహేష్, మంజూర్, మునీర్ రాజేష్, సురేష్,
మల్లేష్, మాతంగి శంకర్, రాజకుమార్, మజార్ ఈశ్వరమ్మ, లక్ష్మి, చిలుముల లచ్చయ్య, రామ్మూర్తి, తిరుపతి, వేగోళం శంకర్ గౌడ్, అనిల్, మున్సిపల్ సంఘం, రైస్ మిల్ గుమస్తాల సంఘం, రైస్ మిల్ లారీ డ్రైవర్ల సంఘం, రైస్ మిల్ ఆపరేటర్స్ యూనియన్, అంగన్వాడి కార్యకర్తలు, మహిళా కార్మిక సంఘం తదితర సంఘాలు పాల్గొన్నారు

# మోదీ ప్రభుత్వం కార్మికుల శ్రమ దోపిడీ చేసి బడా పెట్టుబడుదారుల బొజ్జలు నింపుతుంది

■ సుంకరి సంపత్, వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా సహాయ కార్యదర్శి




కరీంనగర్ టౌన్,జూలై9(తెలంగాణ పత్రిక):కేంద్రంలో అధికారంలో ఉన్న మోడీ ప్రభుత్వం అనుసరిస్తున్న కార్మిక వ్యతిరేక విధానాల్ని మార్చుకోకుంటే బీజేపీ ప్రభుత్వాన్ని మార్చేస్తామని వ్యవసాయ కార్మిక సంఘం జిల్లాసహాయ కార్యదర్శి సుంకరి సంపత్ హెచ్చరించారు.ఈరోజు దేశవ్యాప్త సార్వత్రిక సమ్మెలో భాగంగా మానకొండూర్ లోని డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ చౌరస్తా నుండి దర్వాజా పల్లె బీ చౌరస్తా నుండి స్థానిక తహసీల్దార్ కార్యాలయం వరకు భారీ ప్రదర్శన నిర్వహించి అనంతరం సభ నిర్వహించడం జరిగింది. ఈ సభను ఉద్దేశించి వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా సహాయ కార్యదర్శి సుంకరి సంపత్ మాట్లాడుతూ గత 11 సంవత్సరాలుగా అధికారంలో ఉన్న బిజెపి ప్రభుత్వం కార్మికుల శ్రమ దోపిడీ చేసి బడా పెట్టుబడుదారుల బొజ్జలు నింపుతుందని అన్నారు. పోరాడి సాధించుకున్న 44 కార్మిక చట్టాలను సవరించి నాలుగు లేబర్ కోడ్ లు గా మార్చి పెట్టుబడుదారులు కార్మికులను మరింత దోచుకునే విధంగా చేసింది.ఎనిమిది గంటల పని విధానాన్ని మార్చి 10 గంటలు పని చేయాలని నిబంధన తీసుకురస్తున్నారు. ప్రభుత్వ రంగ సంస్థలన్నింటినీ ప్రైవేట్ పరం చేసి ప్రజాధనానంత కార్పొరేట్ శక్తులకు ఈ బిజెపి ప్రభుత్వం అప్పజెప్పిందన్నారు. అదాని అంబానీ లాంటి పెట్టుబడుదారులకు వేల కోట్ల రూపాయల అప్పుడు రద్దు చేస్తున్నారు,అసంఘటిత రంగ కార్మికులకు సమగ్ర చట్టం చేయమంటే ప్రభుత్వానికి చేతులు రావడం లేదన్నారు. స్కీం వర్కర్లను కనీస వేతనం ఇవ్వకుండా శ్రమదోపిడి గురి చేస్తున్నారు, ప్రజల కడుతున్న పన్నుల ద్వారా ప్రభుత్వ ఆదాయం సమకూర్చితే ఆ డబ్బునంత బడా కార్పొరేట్ సంస్థల యొక్క బొజ్జల నింపుతున్నారు.రైతులు కు కనీస మద్దతు ధర ఇవ్వకుండా,వ్యవసాయ రంగంలో సంక్షోభం లోకి నెట్టి ,కోర్పొరేట్ ప్రజాధనాన్ని అప్పజెప్పి తున్నారు.ఉపాధి కార్మిక చట్టాలను నీరుగారుస్తూ గత పది సంవత్సరాలుగా నిధులు తగ్గిస్తున్నారు జాబు కార్డులో ఉన్న వారికి కూడా పని చూపడం లేదు. ఈ ప్రజావ్యతిరేక విధానాలను ఈ సమ్మెధరనైన విరమించాలని డిమాండ్ చేశారు లేని పక్షంలో ప్రజలందరినీ ఐక్యం చేసి ఈ ప్రభుత్వాన్ని మారుస్తామని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో సిపిఐ మండల కార్యదర్శి బండ రాజిరెడ్డి, సిఐటియు మండల కార్యదర్శి ముత్యాల శ్రీనివాస్ రెడ్డి, హమాలీ సంఘం అధ్యక్షులు చౌదరి సంపత్,రైస్ మిల్లు ఆపరేటర్స్ యూనియన్ కార్యదర్శి గట్టు సతీష్,ఆశా వర్కర్స్ యూనియన్ అధ్యక్షురాలు శోభ, మండల కార్మిక నాయకులు గంగారం మర్రి పోచయ్య, శ్రీనివాస్, దండు నరసయ్య, జల్లి రాజయ్య,వెంకటేష్, రమేష్,చంద్రమౌళి,ఆరెల్లి లక్ష్మి, కనకం కవిత,రోజా,తదితరులు పాల్గొన్నారు.

# కార్మికులకు నష్టం కలిగించే లేబర్ కోడ్లను రద్దు చేయాలి




వనపర్తి జిల్లా ఆత్మకూరు తెలంగాణ పత్రిక జులై 9 :సమ్మె దేశవ్యాప్త సార్వత్రిక సమ్మెలో భాగంగా ఆత్మకూరు మండల కేంద్రంలో తాసిల్దార్ ఆఫీస్ ముందు ధర్నా నిర్వహించారు అనంతరం ర్యాలీగా గాంధీ చౌరస్తాలో రాస్తారోకో చేసి నిరసన వ్యక్తం చేశారు ఈ సందర్భంగా సిఐటియు ఏఐటీయూసీ టి యు సి ఐ మరియు ఏఐకేఎస్ సంఘాల ఆధ్వర్యంలో సమ్మెలో వక్తలు మాట్లాడుతూ దేశంలో నరేంద్ర మోడీ ఆధ్వర్యంలో బిజెపి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన 11 సంవత్సరాల లో కార్మిక రంగం రైతులు కూలీలు విద్యార్థులు నిరుద్యోగులు తీవ్రమైన ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని రైతు వ్యతిరేక చట్టాలు తీసుకొచ్చి రైతులను తీవ్ర ఇబ్బందులకు గురి చేస్తూ రైతులు ఉత్పత్తి చేసే పంటలకు గిట్టుబాటు ధర మరియు మార్కెట్ సౌకర్యం లేకుండా చేసేటందుకు ఈ చట్టం తీసుకొచ్చారని 29 కార్మిక చట్టాల్ని నాలుగు లేబర్ కోడ్ల కిందికి తీసుకొచ్చి కార్మిక వర్గానికి కనీస హక్కులు లేకుండా చేసేటందుకు బిజెపి ప్రయత్నిస్తుందని ఉపాధి హామీ చట్టంలో ప్రతి సంవత్సరం తక్కువ నిధులు కేటాయిస్తూ కూలీలను పనికి దూరం చేస్తుందని సంవత్సరానికి రెండు కోట్ల ఉద్యోగాలు ఇస్తామని చెప్పి నిరుద్యోగులను మోసం చేసిన నరేంద్ర మోడీ కీ భవిష్యత్తులో తిరుగుబాటు తప్పదని వక్తలు హెచ్చరించారు ఈ కార్యక్రమంలో సిఐటియు జిల్లా నాయకులు కామ్రేడ్ మహమూద్ గారు ఆర్ ఎన్ రమేష్ ఎస్ రాజు భారతీయుడు ఏఐటీయూసీ జిల్లా నాయకులు టి శ్రీహరి లక్ష్మీనారాయణ శెట్టి భరత్ టి యు సి ఐ జిల్లా అధ్యక్షులు ప్రసాద్ ఇస్మాయిల్ వెంకటన్న ఏఐకేఎస్ నాయకులు
రాబర్ట్ మసప్ప మరియు అంగన్వాడి టీచర్లు ఆశ అంగన్వాడి ఆయాలు ఆర్పీలు బుక్కీపర్లు మున్సిపల్ గ్రామపంచాయతీ హమాలీ కార్మికులు ఉపాధి హామీ సిబ్బంది కూలీలు వివిధ రంగాల కార్మికులు ప్రజలు పాల్గొన్నారు

# రేవంత్ పై కెటిఆర్ సవాల్ సిగ్గు చేటు

■ కరీంనగర్ పార్లమెంట్ కో కన్వీనర్ కన్నమనేని చక్రధర్ రెడ్డి



గంభీరావుపేట తెలంగాణ పత్రిక జులై 9 :రాజన్న సిరిసిల్ల జిల్లా గంబీరావుపేట మండల కేంద్రములో కరీంనగర్ పార్లమెంటు కో కన్వీనర్ కన్నమనేని చక్రధర్ రెడ్డి ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో బుధవారం రోజున పత్రిక సమావేశం నిర్వహించారు, ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతు తెలంగాణ రాష్ట్రంలో బిఆర్ఎస్ ప్రతిపక్ష పార్టీ నేతలు ప్రభుత్వంపై విమర్శలు చేయడం తప్ప ఏమైనా సలహాలు ఇచ్చే ఆలోచన లేదన్నారు భారత రాజ్యాంగం సృష్టించిన రాష్ట్ర అసెంబ్లీని ప్రతిపక్ష పార్టీ నేతలు కించపరుస్తున్నారు అంటూ ధ్వజమెత్తారు ప్రతిపక్ష పార్టీ హోదాలో అసెంబ్లీకి రాకుండా ఆయా వేదికలపై మాట్లాడుతూ ప్రభుత్వంపై కేటీఆర్ బురద చల్లడం సిగ్గుచేటన్నారు అసెంబ్లీకి రాకుండా ప్రభుత్వంపై గులాబి నేతలు విషం చిమ్మడం సరి కాదన్నారు రాష్ట్రంలో అధికారం చేపట్టిన కాంగ్రెస్ 18 నెలలో మేనిఫెస్టో లో పెట్టిన పథకాలను దశలవారీగా అమలు చేస్తుంది 10 ఏళ్ల పాటు బిఆర్ఎస్ అధికారంలో ఉండి నేతలు కోట్లు కూడా పెట్టుకుని రాష్ట్రాన్ని ఆర్థిక సంక్షోభంలో నెట్టారు అంటు ఘాటుగా వాక్యానించారు,అలాంటి ఆర్థిక లోటును అధిగమిస్తూ సబ్బండవర్గల సంక్షేమమే లక్ష్యంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సంక్షేమ పథకాలు అందిస్తున్నారని వ్యాఖ్యానించారు. ప్రజా పాలనలో భాగంగా భారతదేశంలో ఏక్కడ లేని విధంగా అర్హులైన వారందరికీ సన్న బియ్యం ను కాంగ్రెస్ ప్రభుత్వం అందిస్తుంది ఎన్నికల మేనిఫెస్టో లో ఇచ్చిన మాట ప్రకారం ఎకరాకు 12000 చొప్పున రైతు భరోసాను పూర్తి స్థాయిలో వానాకాలం సాగు సమయాన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అందించారు రైతుల సంక్షేమమే లక్ష్యంగా రైతుల పక్షపాతిగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సారథ్యంలో కాంగ్రెస్ ప్రభుత్వం అహర్నిశలు కృషి చేస్తుందన్నారు,ముఖ్య మంత్రి పై గౌరవం వుండాలి కెసిఆర్ ముఖ్యమంత్రి వున్నప్పుడు కాంగ్రెస్ నేతలు ఎప్పుడు అల మాట్లాడ లేదు.కార్ రెస్,లిక్కర్ మద్యం కుంభకోణంలు చేసింది మీరు కదా....కవిత జైలుకు వెళ్ళింది. నిజం కదా రానున్న స్థానిక సంస్థల ఎన్నికలలో ప్రజలు కాంగ్రెస్ కు పట్టం కడతారని ధీమా వ్యక్తపరిచారు కేటిఆర్ ను నోరు అదుపులో పెట్టు కొని మాట్లాడాలి అని హితవు పలికారు ప్రతిపక్ష పార్టీ హోదాలో అసెంబ్లీకి వచ్చి నిజ నిజాలు మాట్లాడాలి అంతే గాని చిల్లర రాజకీయాలు ఇకనైనా మానుకొవాలని హితవు పలికారు, ఈ సందర్భంగా చక్రధర్ రెడ్డికి పలువురు శాలువాతో సన్మానించుకున్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షులు కొమిరిశెట్టి తిరుపతి, జిల్లా ప్రధాన కార్యదర్శి మూల రామచంద్రారెడ్డి,ముస్తాబాద్ మండల మాజీ చేర్మన్ అంజన్ రావు సోషల్ మీడియా శంకర్, ఫాక్స్ డైరెక్టర్ అంజిరెడ్డి, ఒరగంటి నర్సింలు ఎయంసి డైరెక్టర్లు రాజనర్సు యుండి అజాం మాజీ సర్పంచులు భూమరాజం రాఘవేంద్ర రెడ్డి పిట్ల వెంకటి పార్టీ సీనియర్ నాయకులు బంగ్లా రాజు గౌడ్ లచ్చయ్య నుశ్రాతుల్లా హుస్సేన్, యుండి యదుల్, లక్ష్మీనారాయణ గౌడ్ రాజశేఖర్ రాజిరెడ్డి లక్ష్మణ్ ప్రవీణ్ ప్రసాద్ నాంపల్లి మరియు తదితరులు పాల్గొన్నారు.

# దేశవ్యాపిత సౌత్వత్రిక సమ్మెను జయప్రదం చేద్దాం

■ ఏఐటీయూసీ.. జిల్లా. సహాయ కార్యదర్శి కల్లేపల్లి గంగయ్య ఆధ్వర్యంలో ఎమ్మార్వో మెమొరొండా. ఇవ్వడం జరిగింది



తెలంగాణ పత్రిక-బోథ్ ఆర్సీ షేక్ షాకీర్ - జులై 09 :-.. ఇచ్చోడ మండల లో కార్యదర్శి జిల్లా. సహాయ కార్యదర్శి కల్లేపల్లి గంగయ్య ఆధ్వర్యంలో బుధవారం రోజు జూలై 9 వ తారీఖున.దేశభక్తి సారాధిక సమ్మెను విజయవంతం చేయడం జరిగింది అదేవిధంగా ఎమ్మార్వో ఆఫీస్ కి మెమొరొండా. ఇవ్వడం జరిగింది. ఈ సమావేశానికి ముఖ్య అతిథులుగా అన్ని కార్మిక సంఘాలు భవనిర్మాణ కార్మిక సంఘం పెయింటర్ సంఘం ఆశా వర్కర్స్ అంగన్వాడి మధ్యాహ్న భోజన కార్మికులు సివిల్ సప్లై కార్మికులు గ్రామపంచాయతీ పారిశుద్ధ కార్మికులు ముఠా కార్మికులు ఆశా కార్మికులు అన్ని కార్మిక సంఘాలు రావడం జరిగింది భవనిర్మాణ కార్మిక సంఘం బోదాస రవి అధ్యక్షులు కార్యదర్శి వజ్జ రాజకుమార్ అధ్యక్షులు ఏఐటీయూసీ మండల అధ్యక్షులు మెడపట్ల వెంకటేష్ మిడపట్ల రాజేందర్ సివిల్ సప్లైసంఘం అధ్యక్షులు దుబ్బాక అశోక్ సిపిఐ ఇచ్చోడ మండల సహాయ కార్యదర్శి. కొత్తూరు సంజీవ్ మధ్యాహ్నం భోజనం కార్మిక సంఘం అధ్యక్షులు. పెయింటర్ సంఘం భగత్ అర్జున్. కార్యదర్శి. కార్మికులు పాల్గొనడం జరిగింది. ఇచ్చోడ. ఏఐటియుసి మండల సమితి

# ఎమర్జెన్సీకి వ్యతిరేకంగా తీవ్రంగా ఉద్యమించిన ఏబివిపి

- దేశంకోసం ప్రాణాలర్పించిన కార్యకర్తలు..
- తెలంగాణా ఉద్యమానికి ఊపిరిలూదిన నాటినేతలు..
- స్టూడెంట్ ఫర్ డెవలప్మెంట్ ప్రాంతప్రముఖ్ స్వామి..



**పెద్దపల్లి ప్రతినిధి, జూలై09(తెలంగాణ పత్రిక):** కాంగ్రెస్ అధినేత్రి ఇందిరాగాంధి హయాములో ఎమర్జెన్సీకి వ్యతిరేకంగా ఏబివిపి చేపట్టిన ఉద్యమం వల్ల ప్రభుత్వంలో కదలిక వచ్చిందని, దీంతో ఇంధిరాగాంధీ తన నిర్ణయాన్ని వెనక్కి తీసుకోవలసి వచ్చిందని స్టూడెంట్ ఫర్ డెవలప్మెంట్ ప్రాంతప్రముఖ్ పోతురాజు స్వామి తెలిపారు. అఖిల భారతీయ విద్యార్థి పరిషత్ (ఏబివిపి) 77వ ఆవిర్భావ దినోత్సవంలో భాగంగా పెద్దపల్లిలో మంగళవారం చేపట్టిన ర్యాలీలో పాల్గొన్న ఆయన మాట్లాడుతూ, 1949 జులై 9న ఢిల్లీ యూనివర్సిటీలో అతికొద్ది మంది విద్యార్థులతో స్థాపించబడ్డ ఏబివిపి అనతికాలంలోనే ప్రపంచంలోనే అతిపెద్ద క్రమశిక్షణ గల సంస్థగా నిలబడిందన్నారు. విద్యారంగ సమస్యల పరిష్కారానికి నిరంతరం ఎన్నో ఉద్యమాలు చేస్తు విద్యార్థులకు అండగా ఉంటోందన్నారు. దేశంకోసం 44మంది కార్యకర్తలు తుపాకీగుండుకు గుండెను అడ్డుపెట్టి జాతీయవాదం కోసం రాడికల్సును ఎదురించారని గుర్తు చేశారు. దొంగచాటుగా దేశంలోకి చొరబడుతున్న బంగ్లదేశ్ చొరబాటుదారులకు వ్యతిరేకంగా ఉద్యమం సాగించిందన్నారు. జాతీయవాదులపై కేరళలో జరుగుతున్న మారణహోమానికి నిరసంగా లక్షమందికి పైగా విద్యార్థి పరిషత్ కార్యకర్తలు కేరళ ముఖ్యమంత్రి నియోజకవర్గంలో ఆందోళన చేసి, ప్రత్యర్థుల గుండెల్లో నిద్రపోయిందని తెలిపారు. ఆర్టికల్ 370రద్దు చేయడంలో ఎన్నో ఏళ్లుగా చేసిన ఉద్యమం ఫలితంగా అక్కడి ప్రజలు స్వేచ్ఛా వాయువులు పిలుస్తున్నారని, విద్య జాతీయకరణ నినాదమే ప్రస్థుతం పార్లమెంటులో చట్టమై నూతన జాతీయ విద్యా విధానం అమలవుతోందన్నారు. నా రక్తం నా తెలంగాణ పేరుతో ఒకేరోజు ఇరవై వేలమంది విద్యార్థులతో రక్తదానం చేసిన ఘణత ఏబివిపికి దక్కిందన్నారు. దేశం కోసం పనిచేసే ఏబివిపిలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని స్వామి పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో కరీంనగర్ విభాగ్ కన్వీనర్ అజయ్, రాష్ట్ర సోషల్ మీడియా కన్వీనర్ శ్రీపతి సాయితేజ, జిల్లా కన్వీనర్ బండి రాజశేఖర్, విభాగ్ హాస్టల్స్ రాసురి ప్రవీణ్, నగర కార్యదర్శి అజయ్, నాయకులు రిషి, అరవింద్, దినేష్, గణేష్, అభిరామ్, హర్ష, కీర్తన, సాత్విక, పెద్ద ఎత్తున విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు

# ప్రభుత్వ పాఠశాలలో పెన్నులు నోట్ బుక్స్ బ్యాగ్ లు అందజేత

- కోనేరు చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో



**కోటగిరి తెలంగాణ పత్రిక జులై 9 :**కోనేరు చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో. బాన్సువాడ నియోజకవర్గ బిజెపి నాయకులు ఎన్నారై కోనేరు శశాంక్ నియోజకవర్గంలోని నిరుపేద కుటుంబంలోని ప్రతి విద్యార్థిని విద్యార్థులు ఉన్నత స్థాయికి ఎదగాలని మంచి సంకల్పంతో సేవాభావంతో విద్యార్థిని విద్యార్థులకు ఉచితంగా కనీస సౌకర్యార్థం కొరకు కావలసిన నోట్ బుక్స్ , పెన్నులు, పెన్సిల్లు, లంచ్ బాక్స్ లు, బ్యాగులు సౌకర్యాలు కల్పిస్తూ ఆదర్శప్రాయంగా నిలుస్తురన్నారు. ఈ కార్యక్రమంలో భాగంగా కోటగిరి మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో తల్లిదండ్రులు లేని నిరుపేద విద్యార్థులు 45 మందికి ఉచితంగా స్కూల్ బ్యాగులను పంపిణీ చేయడం జరిగిందన్నారు. కోనేరు శశాంక్ స్వగ్రామమైన ఎత్తోండ క్యాంప్ మండల ప్రాథమిక పాఠశాలలో 45 మంది విద్యార్థిని విద్యార్థులకు ఉచితంగా స్కూల్ బ్యాగ్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమం సందర్భంగా మండల విద్యాధికారి శ్రీనివాస్ మాట్లాడుతూ.... కోనేరు చారిటబుల్ ట్రస్ట్ తరుపున నా కుటుంబాలకు సేవా కార్యక్రమాలు చేస్తూ నిరుపేద విద్యార్థులకు కొరకు ఆయన వంతు సహాయ సహకారాలు అందించడం చాలా గర్వించదగ్గ విషయమని కొనియాడారు. ఎన్నారై శశాంక్ ట్రస్ట్ బృందానికి ఆయన అభినందించారు. ఈ కార్యక్రమంలో కోటగిరి మండల విద్యాధికారి శ్రీనివాస్ రిటైర్డ్ ఉపాధ్యాయులు రమేష్ ఎత్తోండ పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు సవిత ఉపాధ్యాయుడు రాజు బిజెపి కోటగిరి మండల అధ్యక్షులు వేముల నవీన్ పర్యావరణ కమిటీ జిల్లా కోకన్వీనర్ ప్రకాష్ పటేల్ రుద్రూర్ మండల అధ్యక్షులు హరి కృష్ణ ఉపాధ్యక్షులు కృష్ణంరాజు వెంకటేష్ కార్యక్రమంలో బిజెపి కోటగిరి మండల ప్రధాన కార్యదర్శి విలాస్ యువ మోర్చా మండల అధ్యక్షులు జగదీష్, శ్యామ్,వెంకటేష్ పాఠశాల ఉపాధ్యాయులు విద్యార్థుల తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.

# వర్షం పడితే రోడ్లన్నీ బురదమయం

- రోడ్డుపై నాటు వేసి నిరసన తెలిపిన గ్రామస్తులు
- అధికారుల స్పందించాలి బిజెపి మోర్చా మండల అధ్యక్షులు రైనా నాయక్



**అక్కడ పేట మండలం జులై 9 తెలంగాణ పత్రిక :**సిద్దిపేట జిల్లా హుస్నాబాద్ నియోజకవర్గంలోని అక్కన్నపేట మండల పరిధిలోగల పంతులు తండా గ్రామపంచాయతీ పరిధిలో రోడ్లన్నీ వాన పడితే బురదమయం అవుతున్నాయని రోడ్లపై నాట్లు వేసి గ్రామస్తులు నిరసన వ్యక్తం చేశారు.రోడ్డుపై నాటు వేసి నిరసన తెలిపిన తండా వాసులు చినుకు పడితే ఈ దారిలో నడవడం కష్టమే రోడ్డంతా బురదమయం పంతులు తండా గ్రామ పంచాయతి పరిధిలోని పిక్కుతండా ధరావత్ తండా ప్రజలు ఇక్కట్లు సిద్దిపేట జిల్లా అక్కన్నపేట మండలం పంతులు తండా గ్రామ పంచాయతి పరిధిలోని పిక్కుతండా ధరావత్ తండాలకు రోడ్డు సౌకర్యం కల్పించాలని అక్కన్నపేట బిజేపి గిరిజన మోర్చా అధ్యక్షుడు రైనా నాయక్ వినూత్న రితిలో బుదవారం నాడు నిరసన కార్యక్రమం చేపట్టారు పిక్కుతండా ధరావత్ తండాకి వెళ్లే దారిలో వర్షం పడితే చాలు నిరు నిలవడంతో ప్రజలు ఇక్కట్లు పడుతున్నారు పిక్కుతండా ధరావత్ తండాతో పాటు వ్యవసాయ క్షేత్రాలకు వేళ్లే వారు రోజు వందలాది మంది నిత్యం ఈ రోడ్డు వెంబడి నడూస్తూ ఉంటారు వర్షం పడిన ప్రతిసారి నిళ్లు భారీగా నిలిచి ఉండడంతో ప్రజలు అవస్థలను ఎదుర్కోంటున్నారు గతంలో ఇదే రోడ్డుపై నాట్లు వేసి నిరసన తెలిసినప్పటికి ప్రయోజనం లేదని తండా వాసులు వాపోతున్నారు మంత్రి గారికి ఎన్నో సార్లు వినతి పత్రాలు ఇచ్చిన సరిగా స్పందించడం లేదని రైనా నాయక్ అన్నారు ఇప్పటికైనా మంత్రి గారు స్పందించి రోడ్డు నిర్మాణానికి కృషి చేయాలి అని అక్కన్నపేట మండల బిజేపి గిరిజన మోర్చా అధ్యక్షుడు రైనా నాయక్ కోరారు.

# విష్ణుమ్ జాబ్ హెూటల్ మేనేజ్మెంట్ ను ప్రారంభించిన ఫోక్ డాన్సర్ జాహ్నా



**నిజామాబాద్ జిల్లా ప్రతినిధి ( తెలంగాణ పత్రిక ) జూలై 09 :**నిజామాబాద్ జిల్లా కేంద్రంలో బుధవారం విష్ణుమ్ హెూటల్ మేనేజ్మెంట్ కాలేజ్ ను ప్రముఖ ఫోక్ డాన్సర్ జాహ్నవిరి కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు నరాల రత్నాకర్ లు ఘనంగా ప్రారంభించారు. ముందుగా జ్యోతి ప్రజ్వలన చేసి ప్రారంభించారు. కాలేజ్ విద్యార్థులతో ఆమె ఫోక్ డాన్స్ చేసి అందరిని అలరించింది.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ హెూటల్ మేనేజ్మెంట్ కోర్సుల్లో చేరే విద్యార్థులు మంచి భవిష్యత్తుతో ఉన్నత శిఖరాలకు చేరుకొని తమ తల్లిదండ్రులకు,హెూటల్ మేనేజ్మెంట్ పేరు నిలబెట్టాలని ఆమె ఆకాంక్షించారు.వివిధ విద్య చేరుతూ పై స్థాయికి వస్తున్నప్పటికీ కూడా హెూటల్ మేనేజ్మెంట్ కోర్సును కూడా ఎంచుకొని విజయవంతంగా కోర్సును పూర్తి చేయాలని అలాగే విదేశాలలో హెూటల్ మేనేజ్మెంట్ కోర్సులకు మంచి విద్యార్థులుగా పేరు తెచ్చుకోవాలని సూచించారు.అనంతరం కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు నరాల రత్నాకర్ మాట్లాడుతూ ప్రస్తుతం ఇంటర్,డిగ్రీ ల తో పాటు హెూటల్ మేనేజ్మెంట్ కాలేజ్ పిల్లలు చేరడానికి ఆసక్తి చూపడం కొత్త ఉరవడికి నాంది అని అన్నారు.
ఈ హెూటల్ మేనేజ్మెంట్ ఫౌండర్, చైర్మన్ ఈశ్వర్,ఇంచార్జ్ సిహెచ్ శ్రీకాంత్ లకు హెూటల్ మేనేజ్మెంట్ అనుభవం ఉందని అన్నారు ఇందులో చదివిన వారికి నూటికి నూరు శాతం ఉద్యోగాలతో పాటు ప్లేస్మెంట్స్ ఇంటర్నిప్స్ వసతులు కల్పించడంతోపాటు, యూరప్,అబ్రాడ్,
ఉద్యోగ అవకాశాలు కల్పిస్తారని తమకు చెప్పడం జరిగిందని ఆయన అన్నారు.

# భూభారతి,రెవెన్యూ సదస్సులో వచ్చిన దరఖాస్తులను క్షుణ్ణంగా పరిశీలించాలి : జిల్లా కలెక్టర్





**యాదాద్రి భువనగిరి జిల్లా ప్రతినిధి జులై 09 (తెలంగాణ పత్రిక) :**భూభారతి,రెవెన్యూ సదస్సులో వచ్చిన దరఖాస్తులను పాత రికార్డుల ఆధారంగానే క్షుణ్ణంగా పరిశీలించి దరఖాస్తులు పరిష్కరించాలని యాదాద్రి భువనగిరి జిల్లా కలెక్టర్ హనుమంతరావు అన్నారు.బుధవారం రోజు మోటకొండూర్ మండల తహసిల్దార్ కార్యాలయంలో భూభారతి, రెవెన్యూ సదస్సులో వచ్చిన దరఖాస్తులను జిల్లా కలెక్టర్ పరిశీలించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ సంబంధిత తహసిల్దార్ తో మాట్లాడుతూ....భూభారతి రెవెన్యూ సదస్సులో వచ్చిన దరఖాస్తులను జిల్లా కలెక్టర్ పరిశీలించి సమస్య పరిష్కరించుటకు తగు సూచనలు సలహాలు తెలియజేశారు.వచ్చిన ప్రతి దరఖాస్తు భూభారతిలో తప్పక నమోదు చేయాలన్నారు.దరఖాస్తుదారులకు వెంటనే నోటీసులు జారీ చేయాలన్నారు.భూభారతి,రెవిన్యూ సదస్సు లో వచ్చిన దరఖాస్తుల పరిష్కారానికి చేపడుతున్న చర్యలను క్షేత్రస్థాయిలో పరిశీలించి,సంబంధించిన అన్ని దరఖాస్తులను సాధ్యమనంత త్వరగా పరిష్కరించి పెండింగ్ లేకుండా డిస్పోజ్ చేయాలన్నారు.అన్ని మాడ్యుల్స్ లో దాఖలైన భూ భారతి దరఖాస్తులను పెండింగ్ ఉంచకుండా వెంటనే పరిష్కరించేందుకు చూడాలన్నారు.భూ భారతి దరఖాస్తుల పరిశీలన ప్రక్రియను వేగవంతం చేయాలని కోరారు.ఇప్పటివరకు వచ్చిన దరఖాస్తులను మండల తహసీల్దార్ లాగిన్ లో ఉన్న దరఖాస్తులను వేగవంతంగా పరిష్కరించేందుకు కృషి చేయాలని అధికారులకు సూచించారు.దరఖాస్తులను క్షేత్రస్థాయిలో విచారణ జరిపి పాత రికార్డులను కూడా క్షుణ్ణంగా పరిశీలించి పరిష్కరించాలన్నారు.రెవిన్యూ పరంగా ఎలాంటి తప్పిదాలకు తావు లేకుండా చూడాలని సంబంధిత అధికారులను ఆదేశించారు.కార్యక్రమంలో తహసిల్దార్ నాగ దివ్య,సిబ్బంది ఉన్నారు.

# దోమకొండ మండలంలో ఇందిరా మహిళా శక్తి సంఘాల సంబరాలు



**కామారెడ్డి ,జూలై 9,( తెలంగాణ పత్రిక జిల్లా ప్రతినిధి) :** ఇందిరా మహిళా శక్తి సంఘాల సంబరాలు కామారెడ్డి జిల్లా దోమకొండ మండలంలో అన్ని గ్రామ పంచాయతీల లో బుధవారం నిర్వహించ డం జరిగింది ఇందులో భాగంగా ఎంపీడీవో ప్రవీణ్ కుమార్ చింతమన్ పల్లి, ముత్యంపేట దోమకొండ గ్రామ పంచాయతీ లలో హాజరు కావడం జరిగింది. మహిళలు ఆర్థికంగా అభివృద్ధి చెందాలని అన్ని రంగాల్లో అభివృద్ధి చెందాలని ప్రభుత్వం మహిళల కు పెద్ద పీట వేస్తుందని ప్రతి మహిళ కోటేశ్వర రాలు కావలెనీ సి.యం రాష్ట్ర ప్రభుత్వం ఉద్దేశం అన్నీ వ్యాపార రంగాలలో ముందు ఉండాలని కుటుంబం బాధ్యత కూడా మహిళలలే ముఖ్య పాత్ర పోషిస్తున్నారు . ఇట్టి విషయంలో బాగా పని చేసిన మరియు పొదుపు చేసిన మహిళా లను ప్రోత్స హెూస్ట్ శాలువాతో సన్మానం చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఏపిఎం సీసీలు సిబ్బంది సమాఖ్య ప్రతినిధులు ప్రభుత్వ సంఘాలు సభ్యులు పాల్గొన్నారు హాజరైనారు

## రాష్ట్ర వ్యాప్తంగా గిరిజన తండాల్లో ఒకే రోజు సీత్లా భవాని పండుగ జరుపుకోవాలినీ భారతీయ జనతా పార్టీ గిరిజన మోర్చా మాజీ జిల్లా అధ్యక్షుడు . నునాత్ మోహన్ నాయక్ కోరారు



**అక్కన్నపేట్ మండల్.జూలై 09(తెలంగాణ పత్రిక) :** చాందినీ రాత్ రోజున రాష్ట్ర వ్యాప్తంగా తండాలలో మంగళవారం ఒకే రోజు సీత్ల భవాని( గోర్ల దాటుడు) పండుగ జరుపుకోవాలని పంటలలో గిరిజనులు చేసే వ్యాపారంలో లాభకారంగా ఉండాలని ఈ యొక్క శీతల భవాని పండగను జరుపుకుంటారనీ మోహన్ నాయక్ .కోరారు. లంబాడీలు జరుపుకోనే మొదటి పండుగ,ఏడు గురు అమ్మవార్లను సీత్ల మాత ఆధ్వర్యంలో కొలువు దీర్చి పంట పైరు బాగుండాలని,గోసంపద బాగుండాలని, తండాలో ఎలాంటి అంటూ రోగాలు రాకుండా, రాష్ట్ర వ్యాప్తంగ ఆషాఢ మాసంలో శుక్ల పక్షంలో మొదటి మంగళవారం కానీ రెండవ మంగళ వారం కానీ ప్రపంచ బంజారాలు జరుపుకునే పండగ సీత్ల భవాని పండుగని లంబాడీల ఆరాధ్య దైవాలు అయిన కంకాళీ (కాళిక మాత) యాడీ, తోల్జా (తులజ భవాని) యాడీ, మ్యారామ (జగదాంబ మాత) యాడీ, సీత్ల యాడీ(సీతమ్మ మాత), మంత్రాల్(మంత్రాల్ మాత) యాడీ, హింగ్లాజ్ యాడీ(హింగ్లాజ్ మాత), ద్వాల్ అంగల్ యాడీ ఇలా ఏడు అమ్మ వార్లను కొలిచే పండుగ సీత్ల భవాని పూజ. రాష్ట్రంలో ప్రతి తండా నాయకుల,జాతి పెద్దల, కుల పెద్దల,కుల సంఘాల నాయకులను సంప్రదించి ఈ సారి రాష్ట్రం మొత్తం మీద ఒకే రోజున చేయడానికి రాష్ట్ర లంబాడీ నాయకులు నిశ్చయించడము జరిగిందని,కావున రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న 50 లక్షలపై చిలుకు జనాభా ఉన్న లంబాడీలు ఒకే రోజు జరిపి యూనిటీని నిరూపించాలని,రాష్ట్ర ప్రభుత్వం ఆ రోజు సెలవు ప్రకటించాలని. కోరారు మోహన్ నాయక్

## శ్రీ మహంకాళి బోనాల జాతర కరపత్రాన్ని నీలంమధు ముదిరాజ్ కు అందించిన ఆలయ కమిటీ సభ్యులు



**సదాశివపేట, జూలై 9, (తెలంగాణ పత్రిక) :**పటాన్చెరు మండలం, చిట్కూల్ గ్రామంలోని తన నివాసంలో నీలం మధు ముదిరాజ్ ను శ్రీ మహంకాళి ఆలయ కమిటీ, చాపలకేరి, సదా శివపేట వారు కలిసి శ్రీమహంకాళి బోనాల జాతర కరపత్రాన్ని అందించి వారిని ఆహ్వానించడం జరిగింది. ఇట్టి సందర్భంగా ఆలయ కమిటీ వారు మాట్లాడుతూ తేది 13-07-2025 ఆదివారము రోజున మహంకాళి బోనాల జాతర మహెూత్సవానికి ముఖ్య అతిథిగా నీలం మధు ముదిరాజ్ (మెదక్ ఎంపీ కంటెస్టెడ్ క్యాండిడేట్) గారిని ఆహ్వానించడం జరిగిందని వారు తెలియజేశారు. ఇట్టి కార్యక్రమంలో ఆలయ కమిటీ అధ్యక్షులు నల్ల సుధాకర్, ఉపాధ్యక్షులు చాపల హన్మంతు, సెక్రటరీ నల్ల శంకర్, కార్యవర్గ సభ్యులు జనార్ధన్, ఆర్. కే ప్రవీణ్, మహేష్ మొదలగు వారు పాల్గొన్నారు.

## నూతనంగా బాధ్యతలు చేపట్టిన తాసిల్దార్ కి సన్మానం

- శ్రీ సీతారామచంద్రస్వామి దేవస్థానం చైర్మన్ ఇంగిలే రామారావు



**ఇల్లంతకుంట:** మండలానికి తాసిల్దార్ గా నూతనంగా బాధ్యతలు తీసుకున్నటువంటి దాసరి రాజమౌళి ని మర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో సత్కారం చేసిన,శ్రీ సీతారామచంద్రస్వామి దేవస్థానం చైర్మన్ ఇంగిలే రామారావు మెమెంటోను బహుమతిగా ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమం లో ఆలయ ఫౌండేషన్కో ఆర్డినేటర్ గాదె గుణసాగర్, దేవస్థానం ధర్మకర్త గొడిశాల పరమేష్ వ్యవసాయ మార్కెట్ కమిటీ డైరెక్టర్ ఉప్పల శ్రీనివాస్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## నిమ్జ్ భూసేకరణ వేగవంతం చేయాలి: జిల్లా కలెక్టర్ పి. ప్రావీణ్య జహీరాబాద్లో ఏర్పాటవుతున్న నిమ్జ్ కి సంబంధించి భూ సేకరణ ప్రక్రియను వేగవంతం చేయాలని





**తెలంగాణ పత్రిక ప్రతినిధి బాబు రావు జూలై 09సంగారెడ్డి జిల్లా :** నిమ్జ్ భూసేకరణ వేగవంతం చేయాలి: జిల్లా కలెక్టర్ పి. ప్రావీణ్య జహీరాబాద్లో ఏర్పాటవుతున్న నిమ్జ్ కి సంబంధించి భూ సేకరణ ప్రక్రియను వేగవంతం చేయాలని జిల్లా కలెక్టర్ పి. ప్రావీణ్య అధికారులను ఆదేశించారు. బుధవారం జహీరాబాద్ ఆర్డీవో కార్యాలయంలో నిమ్జ్ ప్రత్యేక అధికారి రాజు, ఆర్డీవో రామిరెడ్డి, రెవెన్యూ అధికారులతో సమీక్ష నిర్వహించారు . ఈ సందర్భముగా కలెక్టర్ మాట్లాడుతూ... నిమ్జ్ ప్రాజెక్టు ఫేస్-1కు అవసరమైన భూమి సేకరించాల్సి ఉందని దాన్ని త్వరితగతిన పూర్తిచేయాలని స్పష్టం చేశారు. ఫేస్ వన్ లో మొత్తం 3,240 ఎకరాల భూమి అవసరం కాగా, ఇప్పటివరకు 2,888 ఎకరాల భూమి మాత్రమే స్వాధీనం చేసుకున్నట్లు తెలిపారు. మిగిలిన భూసేకరణ ఇంకా పూర్తికాలేదని, సంబంధిత గ్రామాల రైతులు, భూమి యజమానులతో సన్నిహితంగా చర్చించి సమస్యలను పరిష్కరించి భూసేకరణను తక్షణమే పూర్తి చేయాలని ఆదేశించారు.నిమ్జ్ ద్వారా పరిశ్రమలు, ఉద్యోగాలు, స్వయం ఉపాధి అవకాశాలు కలుగుతాయని పేర్కొన్నారు . భూముల విషయంలో పారదర్శకంగా వ్యవహరించాలన్నారు.

## సంగారెడ్డి లోని పట్టణ మున్సిపాలిటీ వైకుంఠ ధామాన్ని బాగు చేయండి



**సంగారెడ్డి జూలై 9 (తెలంగాణ పత్రిక) న్యూస్ ప్రతినిధి టీ మాణిక్యం :**సంగారెడ్డి భారతీయ జనతా పార్టీ పట్టణ అధ్యక్షుడు దోమల విజయ్ కుమార్ ఆధ్వర్యంలో మున్సిపల్ కమిషనర్ను కలసి వినతి పత్రం అందజేశారు. సంగారెడ్డి పట్టణంలోని వైకుంటపురం దగ్గరలో గల స్మశాన వాటిక వద్ద చెత్తాచెదారం వేయడం వల్ల దుర్గంధన వాసన వెదజల్లుతుంది. స్మశాన వాటికలో నీటి వసతి లేక ఇబ్బందులు గురి అవుతున్నారు వెంటనే మరమ్మత్తులు చేసి ఉపయోగమునకు తీసుకురావాలని. పిచ్చి మొక్కలను తొలగించి మరియు స్మశాన వాటికలోని స్నానాల గదులను ఉపయోగంలో వచ్చే విధంగా చర్యలు తీసుకోవాలని మున్సిపల్ కమిషనర్ కు వినతి పత్రం ఇవ్వడం జరిగినది. 90 లక్షల రూపాయలు ఇదివరకే మంజూరు అయ్యాయని వాటిని ఏం చేశారు అని ప్రశ్నార్థకంగా మిగిలిందని వారు తెలిపారు. 90 లక్షలు ఖర్చుపెడితే సంగారెడ్డి స్మశాన వాటిక ఎంత వసతులతో అనేక ఉపయోగాలకు పని చేసే విధంగా డబ్బులు ఉన్న ఏమి చేయలేకపోయారని వారు డిమాండ్ చేశారు. ఇకనైనా మున్సిపల్ కమిషనర్ పట్టించుకుని స్మశాన వాటికను సరియైన పద్ధతిలో మార్పు చేయాలని వారు కోరడం జరిగినది. మాజీ కౌన్సిలర్లు మందుల నాగేష్, మరియు కసిని వాసు, నాయి కోటి రమేష్, శివలింగాల నాగరాజ్, ప్రవీణ్ తదితరులు పాల్గొన్నారు

## సంగారెడ్డి జిల్లా సదాశివపేట మండలం సూరారం గ్రామంలో వన మహోత్సవంలో కార్యక్రమం



**సదాశివపేట, జూలై 9,( తెలంగాణ పత్రిక ) :**ఈరోజు వన మాఉత్సవంలో భాగంగా సూరారం గ్రామంలో పచ్చదనాన్ని గ్రామీణ జాతీయ ఉపాధి హామీ పథకం కింద చెట్లు నాటడం పచ్చదనం ఉంటేనే వాతావరణం సమతుల్యం సాధ్యమవుతుంది పెరుగుతున్న జనాభా పెరుగుతున్న అవసరాల నేపథ్యంలో అడవులలో తరిగిపోతున్నాయి. దీనివల్ల వాతావరణంలో ఉష్ణోగ్రతలు పెరుగుతున్నాయి వర్షపాతం తగ్గుతున్నది వాతావరణ సమతుల్యం దెబ్బతింటున్నది మానవ జీవితమే అల్లకల్లోలం అవుతున్నది ఈ పరిస్థితిలో మార్పు తేవడానికి తెలంగాణ ప్రభుత్వం ప్రారంభించింది కార్యక్రమంలో మాజీ ఎంపిటిసి మొగ్ధం పటేల్,స్వప్న టి ఏ, గ్రామపంచాయతీ కార్యదర్శి శిరీష ఫీల్డ్ అసిస్టెంట్ రాజు,మరియు గ్రామస్తులు పెద్దలు పాల్గొన్నారు

## వేములవాడ టాక్సీ ఓనర్స్ అండ్ డ్రైవర్ అసోసియేషన్ బోనాల మహోత్సవానికి హాజరైన చల్మెడ



**వేములవాడ జులై 9 తెలంగాణ దినపత్రిక :**వేములవాడ పట్టణానికి చెందిన టాక్సీ ఓనర్స్ అండ్ డ్రైవర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో బుధవారం పోచమ్మ – మైసమ్మ తల్లి అమ్మవార్లకు ఘనంగా బోనాల పండుగ నిర్వహించారు. ఈ మహోత్సవానికి బిఆర్ఎస్ పార్టీ వేములవాడ నియోజకవర్గ ఇన్చార్జి చల్మెడ లక్ష్మీనరసింహారావు హాజరై ప్రత్యేక పూజలు చేశారు. ఈ సందర్భంగా చల్మెడ మాట్లాడుతూ ప్రతి సంవత్సరం ఓనర్స్ అండ్ డ్రైవర్స్ అసోసియేషన్ వారు బోనాల మహోత్సవం నిర్వహించడం చాలా శుభప్రదం అని పేర్కొన్నారు. వారి వ్యాపారాలు, కుటుంబాలు మంచిగా ఉండాలని అమ్మవారిని వేడుకున్నామని తెలిపారు. ఈ వేడుకలో మాజీ సెస్ డైరెక్టర్లు రామతీర్థపు రాజు, గజానంద రావు, పట్టణ ప్రధాన కార్యదర్శి క్రాంతి కుమార్, మాజీ కౌన్సిలర్లు నిమ్మశెట్టి విజయ్, సిరిగిరి చందు, నరాల శేఖర్, గోలి మహేష్, జోగిని శంకర్, ముద్రకోల వెంకటేశం, నాయకులు నరాల దేవేందర్, నీలం శేఖర్, కొండ కనకయ్య, కొండ నర్సయ్య, వాసాల శ్రీనివాస్, వెంకట్ రెడ్డి, మల్లేశం, సుంకపాక రాజు, రాజేందర్, గోస్కుల రవి, మాడిశెట్టి కృపాల్, మంతె సందీప్, రాకేష్, బియ్యాల ప్రమోద్, డ్రైవర్ అసోసియేషన్ అధ్యక్షులు వాసాల మధుసుదన్, ఉపాధ్యక్షులు వెంకటేష్, సభ్యులు తదితరులు ఉన్నారు.

## పేద ప్రజలకు అండగా ఉండే పార్టీ కాంగ్రెస్ పార్టీ

**కోవూరి సత్యనారాయణ గౌడ్**



**సదాశివపేట,జూలై 9, (తెలంగాణ పత్రిక ) :** సంగారెడ్డి జిల్లా సదాశివపేట పట్టణంలో మున్సిపల్ కార్యాలయం వద్ద ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణ ప్రొసీడింగ్ సర్టిఫికెట్లను పంపిణీ చేస్తున్న కార్యక్రమంలో తెలంగాణ ఇండస్ట్రియల్ చైర్మన్ ముఖ్యఅతిథిగా శ్రీ తూర్పు నిర్మల జయప్రకాష్ రెడ్డి గారు పాల్గొని ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణ ప్రొసీడింగ్ సర్టిఫికెట్లను నిరుపేదలకు అందజేస్తూ పేద ప్రజల సొంత ఇంటి ఇందిరమ్మ ఇండ్ల కలను నెరవేర్చడం తెలంగాణ రాష్ట్రానికి, తెలంగాణ ప్రజానీకానికి ఎంతో ఆనందదాయకంగా ఉందని తెలియజేశారు అదేవిధంగా మాయ మాటలు చెప్పి కుండలు పెట్టి బిందెలు మాయం చేసే బిఆర్ఎస్ (టిఆర్ఎస్) పార్టీ సంగారెడ్డి నియోజకవర్గం ఎమ్మెల్యే చింతా ప్రభాకర్ స్వాతంత్ర సమరయోధుల ఆశయాలను నెరవేర్చడంలో వెనుకడుగు వేసి తెలంగాణ రాష్ట్ర అభివృద్ధి పనులకు అడ్డుపడే ఘనత చింతా ప్రభాకర్ దేనని కొనియాడారు. ఇక ముందు ముందు జరగబోయే ఎన్నికల్లో మొసలి కన్నీరు కార్చే ఎమ్మెల్యే చింత ప్రభాకర్ మాయ మాటలు నమ్మి ప్రజలు మోసపోవద్దని సంగారెడ్డి నియోజకవర్గ ప్రజలకు పేరుపేరునా కొనియాడారు. ఇట్టి తరుణంలో ముందు ముందు జరగబోయే ఎన్నికల్లో ప్రజలందరూ కాంగ్రెస్ పార్టీకి ఓటు వేసి అధిక మెజార్టీతో కాంగ్రెస్ పార్టీ నాయకులను గెలిపించాలని తెలియజేశారు. ఈ యొక్క కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ సి డి సి చైర్మన్ రామి రెడ్డి , మార్కెట్ కమిటీ చైర్మన్ సాడాకుల కుమార్ , సదాశివపేట పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మునిపల్లి సత్యనారాయణ , కాంగ్రెస్ పార్టీ నాయకులు చిరు (చిరంజీవి), కంది కృష్ణ , మాజీ కౌన్సిలర్ అడ్వకేట్ అరుణ్ కుమార్ , మాజీ కౌన్సిలర్లు పిల్లోడి విశ్వనాథం , కోవూరి శంకర్ గౌడ్ , గుండ్ల రవి, నాగరాజుగౌడ్ గ, కాంగ్రెస్ పార్టీ నాయకులు జి టి ఆర్ , పట్నం సుభాష్ , మరియు ప్రముఖ నాయకులు , సదాశిపేట పట్టణ ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## సర్వే నెంబర్:798 ప్రభుత్వ భూమిలో యధావిధిగా ఐకేపీ సెంటర్ కొనసాగించాలి

- ఐకేపీ స్థలాన్ని ఎవరు కబ్జా చేసిన పెద్ద యెత్తున ఆందోళన కార్యక్రమాలు చేపడుతాం
- ముస్తాబాద్ మండల బీజేపీ అధ్యక్షుడు సౌల్ల క్రాంతికుమార్



**ముస్తాబాద్ ప్రతినిధి జూలై 9(తెలంగాణ పత్రిక) :**ముస్తాబాద్ మండలం బందనకల్ రెవెన్యూ పరిధిలోని వెంకట్రావుపల్లెకి సంబంధించిన ఐకేపీ వరి కొనుగోలు కేంద్రం యొక్క భూమిని బ్రతుకుదేరువు కోసం వచ్చిన తుర్కాషి వాల్లు అట్టి ఐకేపీ భూమిని అదే సర్వే నంబర్ లో మాకు ప్రభుత్వం ఇచ్చిందని కబ్జా చేయడం మొదలు పెట్టారని అన్నారు. దీన్ని భారతీయ జనతా పార్టీ వెంకట్రావు పల్లె గ్రామ రైతుల తరపున మద్దతు తెలుపుతూ సర్వే నంబర్ 798 లో గల ప్రభుత్వ భూమిని యధావిధిగా ఐకేపీ సెంటర్ కే కొనసాగించాలని ఎవరూ కబ్జా చేసిన పెద్ద యెత్తున ఆందోళన కార్యక్రమాలు చేస్తామని భారతీయ జనతా పార్టీ మండల అధ్యక్షులు సౌల్ల క్రాంతి కుమార్ హెచ్చరించారు.అనంతరం కలెక్టర్ కి వినతి పత్రం అందజేశారు. వారీ వెంట బీజేపీ జిల్లా కౌన్సిల్ మెంబర్ మెరుగు అంజగౌడ్,బూత్ అధ్యక్షులు అగ్రహారం శేఖర్, కస్తూరీ కార్తీక్ రెడ్డి,కోల కృష్ణ,వెంకట్రావు పల్లె గ్రామ రైతులు,కుల సంఘాల అధ్యక్షులు ఎల్కపెల్లి మహేందర్ యాదవ్,బాపి రెడ్డి, బరిగే బాబు ముదిరాజ్,దుర్గయ్య మాదిగ, కనకరాజు సకలి, పల్లాటి సత్తయ్య మాల,గదగొని శంకర్ గౌడ, పుల్లురి రాజు,జెల్ల ఏల్లం, పెంజర్ల పద్మరెడ్డి, మాడికంటి వినోద్ ,నీరటి రాజు, రవి, శంకరయ్య, ఎల్లయ్య పర్శరాములు,తిరుపతి, రాజి రెడ్డి, బాల్ రెడ్డి, సంజీవ రెడ్డి, దేవయ్య, ప్రతాపరెడ్డి, తిరుపతి రెడ్డి, మెంట మోహన్, మడికంటి శరబయ్య తదితరులు గ్రామ ప్రజలు రైతులు పాల్గొన్నారు.

## కార్మిక హక్కుల కోసం- గర్జించిన కార్మిక లోకం

- కేంద్ర ప్రభుత్వం దిగిరాక తప్పదు
- సదాశివపేట ప్రాంతంలో సమ్మె విజయవంతం
- సిఐటియు ఆధ్వర్యంలో సదాశివపేట పట్టణంలో భారీ ర్యాలీ

**సదాశివపేట, జూలై 9,( తెలంగాణ పత్రిక ) :**కార్మిక హక్కుల కోసం వారి సౌకర్యాల కోసం కార్మిక వ్యతిరేక నాలుగు లేబర్ కోడులు రద్దు చేయాలని. ప్రైవేటీకరణ విధానాలను ఆపాలని సిపిఎం సంగారెడ్డి జిల్లా కార్యదర్శి జి జయరాజ్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారుఈరోజు దేశవ్యాప్త సార్వత్రిక సమ్మెలో భాగంగా సదాశివపేట పారిశ్రామిక ప్రాంతంలో సదాశివపేట పట్టణంలో కార్మికులు స్వచ్ఛందంగా పని బంధు పెట్టి సమ్మెలో పాల్గొన్నారు. ఎంఆర్ఎఫ్ పరిశ్రమ ముందు భారీ ర్యాలీ నిర్వహించడం జరిగింది. సదాశివపేట పట్టణంలో సిఐటియు ఆఫీస్ నుండి బస్టాండ్ సుభాష్ రోడ్డు సాక్షి రోడ్డు మీదుగా ర్యాలీ నిర్వహించి బస్టాండ్ వద్ద రాస్తారోకో చేయడం జరిగిందిఈ సందర్భంగా సిపిఎం జిల్లా కార్యదర్శి జి జయరాజు మాట్లాడుతూ కేంద్ర బిజెపి ప్రభుత్వం మతోన్మాద చర్యలను ప్రోత్సహిస్తూ కార్మికులను ఐక్యం కానేయకుండా చేస్తూ వారి హక్కులను కాలరాస్తుంది అన్నారు కార్మికులకు అనుకూలంగా ఉన్న చట్టాలను మార్చి






పెట్టుబరదాలకు అనుకూలంగా తయారు చేస్తుంది అన్నారు కేంద్ర ప్రభుత్వం కార్మిక ప్రజా రైతు వ్యతిరేక విధానాలను అవలంబిస్తుంది అన్నారుసిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు వి ప్రవీణ్ కుమార్ మాట్లాడుతూ ప్రైవేటీకరణ సరళీకరణ విధానాలను అవలంబించి దేశ సంపద మొత్తం గుత్త పెట్టుబడుదారులకు బడా కార్పొరేషన్ సంస్థలకు అప్పన్నంగా అప్పజెప్పితుంది అన్నారు. సంపద సృష్టించే కార్మికులు వారి హక్కులు మొత్తం కాలరాస్తుంది అన్నారు. స్కీం వర్కర్లైన అంగన్వాడి ఆశ వివో ఏ వారికి పని భారం ఎక్కువై ఇబ్బందులు పడుతున్నారు పనికి తగ్గ ప్రతిఫలం లేదన్నారు వారిని ప్రభుత్వ ఉద్యోగుల గుర్తించాలని డిమాండ్ చేశారు మున్సిపల్ గ్రామపంచాయతీ కార్మికుల కనీస వేతనాలు పెంచాలి అని అన్నారు. కేంద్ర ప్రభుత్వం ఇప్పటికైనా శ్రమజీవుల తరపున కార్మికుల తరపున ఆలోచించాలని ఆయన ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు

ఈ సమ్మె కేంద్ర ప్రభుత్వానికి ఒక చెంప పెట్టు లాంటిదని అని అన్నారుఈ నిరసన ర్యాలీలో అంగన్వాడి ,ఆశ గ్రామపంచాయతీ ,మున్సిపల్, ఐకెపి వివోఏ ,పరిశ్రమ ,

బ్లూ క్రాఫ్ట్ ఆగ్రో ప్రైవేట్ లిమిటెడ్. పే నార్ పరిశ్రమ కార్మికులు పాల్గొన్నారుఈ కార్యక్రమంలో

సిఐటియు నాయకులు రాజు రాములు మనోహర్ మల్లేశం శ్రీనివాస్. రుక్కమ్మ మొగులమ్మ ,సంగీత, మంజుల తదితరులు పాల్గొన్నారు

## 29వ వార్షికోత్సవ మరియు శ్రీ మహంకాళి బోనాల జాతర కరపత్రాన్ని ఆవిష్కరించిన రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు పులిమామిడి రాజు

**సదాశివపేట, జూలై 9, ( తెలంగాణ పత్రిక ) :** సదాశివపేట పట్టణంలోని చాపలకేరి యందు స్వయంభుగా వెలసిన శ్రీ మహంకాళి మాత 29వ వార్షికోత్సవము మరియు బోనాల జాతర కరపత్రికను రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు పులిమామిడి రాజు తన చేతుల మీదుగా ఆవిష్కరించి ఆలయ కమిటీ సభ్యులకు అందజేశారు. ఇట్టి సందర్భంగా పులిమామిడి రాజు మాట్లాడుతూ శ్రీ మహంకాళి మాత ఆలయానికి సంబంధించినటువంటి అన్ని కార్యక్రమాలను చక్కగా నిర్వహించాలని, బోనాలను సూచించిన సమయానికి ఏర్పాటు చేయాలని, బోనాలను మోసేటటువంటి మహిళలకు అన్ని సౌకర్యాలు కల్పించాలని, అమ్మవారిని సంతోషపరిచేలా కళాకారుల నృత్య ప్రదర్శనలు, జోగిణి బృందం వారిచే బోనాలకార్యక్రమం, పోతురాజుల విన్యాసాలు, ఒగ్గు డప్పు కళాకారులను ఏర్పాటు చేయాలని, తెలంగాణ సంస్కృతి ఉట్టిపడేలా అంగరంగ వైభవంగా శ్రీ మహంకాళి బోనాల జాతర



కార్యక్రమాన్ని నిర్వహించాలని ఆలయ కమిటీ వారికి సూచించడం జరిగింది. తేది 13-07 2025 ఆదివారము రోజున అమ్మవారికి తెల్లవారు జామున మేలుకొలుపు, ప్రతేక అభిషేకము, అలంకరణ నిర్వహించబడును. తదుపరి శ్రీ మహంకాళి మందిరం నుండి దుర్గాభవాని మందిరం వరకు బోనాల ఊరేగింపు కార్యక్రమం అంగరంగవైభవంగా నిర్వహించబడుతుందని పులిమామిడి రాజు పత్రిక ముఖంగా తెలియపరిచారు. బోనాల అనంతరం భక్తులందరికి అమ్మవారి తీర్థ ప్రసాదాలు మరియు అన్న ప్రసాద వితరణ జరుగుతుందన్నారు. అదేవిధంగా తేది15-07-2025 గురువారము రోజున శ్రీ మహంకాళి మాతా 29 వ వార్షికోత్సవము ఘనంగా నిర్వహిస్తారని ఇట్టి సందర్భంగా వారు తెలియపరిచారు. ఇట్టి దైవ కార్యక్రమానికి పట్టణ పుర ప్రముఖులు, సేవకులు, భక్తులు, ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొనాలని పులిమామిడి రాజు పిలుపునివ్వడం జరిగింది. ఇట్టి కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు నల్ల సుధాకర్, చాపల హనుమంతు, నల్ల శంకర్, జనార్ధన్, వైద్యం మల్లేశం, బంటు మహేష్ మరియు పి.ఎం.ఆర్ యువసేన నాయకులు పాల్గొన్నారు.

## కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం తీసుకువచ్చిన కార్మిక వ్యతిరేక లేబర్ కోడులను రద్దు చేయాలి

**నర్సంపేట జులై 09 తెలంగాణ పత్రిక :**అన్ని కార్మిక సంఘాల ఆధ్వర్యంలో కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం తీసుకువచ్చిన కార్మిక వ్యతిరేక లేబర్ కోడులను రద్దు చేయాలని ఎనిమిది గంటల పని దినాన్ని అమలు చేయాలని, దేశంలోని యువతకు ఉద్యోగ, ఉపాధి అవకాశాలు కల్పించాలని, నెలకు 26 వేల కనీస వేతనాన్ని అమలు చేయాలని, రైతు పండించిన పంటలకు గిట్టుబాటు ధర కల్పించాలని, అందరికీ విద్య వైద్యాన్ని అందించాలని, సంవత్సరానికి ?200 రోజులు ఉపాధి హామీ కూలికి పనులు కల్పించాలని రోజువారి కూలీ 600 రూపాయలు ఇవ్వాలని, పబ్లిక్ రంగ సంస్థల ప్రైవేటీకాలను ఆపివేయాలని తదితర డిమాండ్ల తో బుధవారం రోజు దేశవ్యాప్త సార్వత్రిక సమ్మెకు పిలుపు ఇవ్వగా ఆ పిలుపులో భాగంగా ఐఎఫ్టియు, అఖిల భారత రైతుకుల సంఘం, ఆధ్వర్యంలో ఇతర కార్మిక సంఘాలను కలుపుకొని వరంగల్ జిల్లాలోని వివిధ ప్రాంతాలలో సమ్మె విజయవంతం కోసం కృషి చేయడం జరిగినది.

ఈ సమ్మె సందర్భంగా అన్ని వర్గాల కార్మికులను కలుపుకొని దుగ్గొండి మండలంలోని గుర్నిబావి సెంటర్లో జరిగిన ప్రదర్శనలో అఖిల భారత రైతుకుల సంఘం ఏఐకేఎంఎస్ వరంగల్ జిల్లా




అధ్యక్షులు కామ్రేడ్ జక్కుల తిరుపతి మాట్లాడుతూ కార్మికులు సుమారుగా 100 మంది ఐ ఎఫ్ టి యు తరఫున పాల్గొన్నారు. దుగ్గొండి మండలంలోని గిన్నిబావి సెంటర్లో ఉండబడిన న్యూ ముబారక్, వెంకటేశ్వర రైస్ మిల్స్ మరియు ఐరన్ షాప్ హమాలి



వర్కర్స్, ఆటో యూనియన్ కార్మికులు రైతుకూలీ సంఘం నాయకులు భూమా అశోకు, మోడం శ్రీలత, గాదం రవి,రవికుమార్, చిరంజీవి రాజేష్, కుమార్ స్వామి, సురేష్, సుమారు 60 మంది కార్మికులు తమ తమ ఇండస్ట్రీల గేటు ముందు నిరసన తెలియజేసి పనులు బంద్ చేసి గిన్నిబావి సెంటర్లో జరిగిన ర్యాలీలో పాల్గొన్నారు. సమ్మె నిర్వహించినారు...విప్లవాభివందనాలతో....గుర్రం అజయ్ పిడిఎస్ యు వరంగల్ జిల్లా అధ్యక్షులు.

## ఊపిరితిత్తుల మార్పిడి కోసం సకాలంలో ఓ నెగిటివ్ రక్తం అందజేత

- 26 వ సారి రక్తదానం చేసి ఆదర్శంగా నిలిచిన బద్దం నిశాంత్ రెడ్డి

**కామారెడ్డి ,జూలై 9,(తెలంగాణ పత్రిక జిల్లా ప్రతినిధి) :**హైదరాబాదులోని సికింద్రాబాద్ యశోద వైద్యశాలలో వేలంపాటి త్రివేణి (43) ఊపిరితిత్తుల మార్పిడి ఆపరేషన్ కావలసిన ఓ నెగిటివ్ రక్తం అందుబాటులో లేకపోవడంతో వారి కుటుంబ సభ్యులు ఐవిఎఫ్ సేవాదళ్ రాష్ట్ర చైర్మన్ రెడ్ క్రాస్ జిల్లా సమన్వయకర్త డాక్టర్ బాలుడు సంప్రదించడంతో భిక్కనూరు మండలం లక్ష్మీదేవి పల్లి గ్రామానికి చెందిన బద్దం నిశాంత్ రెడ్డికి తెలియజేయడంతో వెంటనే కామారెడ్డి నుండి



హైదరాబాద్ వెళ్లి సకాలంలో ఓ నెగిటివ్ రక్తాన్ని అందజేయడం జరిగిందని డాక్టర్ బాలు తెలియజేశారు.

ఈ సందర్భంగా డాక్టర్ బాలు మాట్లాడుతూ మానవతా దృక్పథంతో 26వ సారి రక్తదానం చేసి ఆదర్శంగా నిలిచిన గడ్డం నిశాంత్ రెడ్డికి ఉప్పల శ్రీనివాస్ గుప్త తరఫున అభినందనలు తెలియజేశారు.సమాజంలో ఎవరికో ఇబ్బంది వస్తే నాకేమిటి అనే భావనను వదిలి పెట్టాల్సిన అవసరం ఉందని,తోటి వారికి సాధ్యమైనంత వరకు సహాయం

చేయాల్సిన అవసరం సమాజంలోని ప్రతి ఒక్క వ్యక్తి పైన ఉందని అలాంటి గొప్ప ఆదర్శవంతమైన వ్యక్తులలో నిశాంత్ రెడ్డి ఒకరిని వీరిని స్ఫూర్తిగా

తీసుకొని ప్రతి ఒక్కరూ రక్తదానం చేయడానికి ముందుకు రావాలని అన్నారు.

## శ్రీ స్వామివారికి అష్టోత్తర శతనామాలతో అష్టదళ పాదపద్మార్చన

- అంగరంగ వైభవంగా శ్రీ స్వర్ణగిరీశుడి నిత్య కళ్యాణం మహోత్సవం

**యాదాద్రి భువనగిరి జిల్లా ప్రతినిధి జులై 09 (తెలంగాణ పత్రిక) :**కలియుగ ప్రత్యక్ష దైవమైన స్వర్ణగిరి శ్రీ వేంకటేశ్వర స్వామి వారికి ప్రాతః కాలంలో అర్చక స్వాములు సుప్రభాత సేవను విశేషంగా నిర్వహించడం జరిగింది.సుప్రభాతసేవ అనంతరం శ్రీ మహాలక్ష్మి అమ్మవారు,ముప్పది మూడు కోట్ల దేవతలు కొలువుతీరినట్టి గోపృష్ట దర్శనాన్ని చేయించడం జరిగింది.5:45 నిమిషాలకు శ్రీ వేంకటేశ్వర స్వామివారికి నిత్యారాధన నిమిత్తం అర్చక స్వాములు వేదమంత్రోచ్చారణలతో సువర్ణ బిందె తీర్థమును బంగారుబావి నుండి తీసుకువచ్చారు.ఉదయం 7 గంటలకు అనంతనామధేయుడైన శ్రీ వేంకటేశ్వర స్వామి వారిని మని మయ శోభిత స్వర్ణాభరణాలతో పరిమళభరిత పుష్పమాలలతో శోభాయమానంగా అలంకరించి సహస్ర నామార్చన సేవను నిర్వహించారు.స్వర్ణగిరి దివ్య క్షేత్రంలో అమావాస్య ని పురస్కరించుకొని శ్రీ సుదర్శన నరసింహ ఇష్టి హవనం అర్చక స్వాములు నిర్వహించారు.బుధవారం సందర్భంగా స్వర్ణగిరి శ్రీ వేంకటేశ్వర స్వామి వారి దివ్య పాదారవిందములకు ఒక వంద ఎనిమిది బంగారు అష్టదళ పద్మ పుష్పాలతో,శ్రీ స్వామివారికి అష్టోత్తర శతనామాలతో అష్టదళ



పాదపద్మార్చన సేవ చేయడం జరిగింది. భక్తులు శ్రీ వేంకటేశ్వర స్వామి వారిని దర్శించుకుని ఆనంద పరవశులైనారు.ఉదయం 10:30 లకు జగదేక చక్రవర్తి అయిన శ్రీ పద్మావతి గోదాదేవి సమేత శ్రీ వేంకటేశ్వర స్వామి వారికి పట్టు పీతాంబరాలు ధరింపజేసి మరియు సువర్ణభరిత వజ్రాభరణాలతో,సుగంధ భరిత పుష్పమాలలతో అలంకరించి అర్చక స్వాములు స్వామివారి విశిష్ట కళ్యాణ మహోత్సవాన్ని శ్రీవారి వైభవోత్సవ మండపంలో వేదమంత్రాలతో మంగళ ధ్వనుల మధ్య అంగరంగ వైభవంగా నిర్వహించారు.భక్తులు శ్రీ స్వామివారి కల్యాణమహోత్సవాన్ని తిలకిస్తూ దివ్యానుభూతిని పొందారు.ప్రతిరోజు స్వర్ణగిరి దివ్య క్షేత్రంలో అఖిలాండకోటి బ్రహ్మాండ నాయకుడి అన్న ప్రసాద వితరణలో భాగంగా బుధవారం రోజు సుమారు 3000 మందికి పైగా భక్తులు



నిత్యాన్న ప్రసాదాన్ని స్వీకరించారు.సాయంత్రం 6:30 కు ఆదిమధ్యాంతరహితుడైన స్వర్ణగిరి శ్రీ వేంకటేశ్వర స్వామి వారిని మాడవీధులలో శోభాయ మానంగా ఊరేగిస్తూ భక్తుల గోవింద నామస్మరణలతో మేళతాళ మృదంగ మంగళ ధ్వనుల మధ్య శ్రీ స్వామివారికి తిరువీధి ఉత్సవ సేవను ఘనంగా నిర్వహించారు.తిరువీధి ఉత్సవ సేవ అనంతరం శ్రీ వేంకటేశ్వర స్వామి వారు దేదీప్యమానంగా వెలుగుతున్న సహస్రదీప కాంతుల మధ్య ఊయలలో ఆసీనులై భక్తులకు దర్శనమిచ్చారు.అర్చక స్వాములు వేదమంత్రోచ్చారణలతో శ్రీ స్వామివారిని అర్చించి కర్పూర మంగళహారతులు సమర్పించారు.భక్తులు నయనానందకరంగా శ్రీవారినీ దర్శించుకున్నారు.ఈరోజు స్వర్ణగిరి శ్రీ వేంకటేశ్వర స్వామి వారిని పలువురు ప్రముఖులు దర్శించుకున్నరు.

తెలంగాణ పత్రిక
RNI No. APTEL/2008/23088
TELANGANA PATRIKA TELUGU DAILY తెలుగు దిన పత్రిక
నిజం మా విజన్
Epaper.Telanganapatrika.in


# కేంద్ర రాష్ట్ర ప్రభుత్వ కార్మిక కర్షక వ్యతిరేక విధానాలను ఉపసరించుకోవాలి

- ఏఐటీయూసీ డిమాండ్

**కోటగిరి తెలంగాణ పత్రిక జులై 9 :**కేంద్రంలో కోటగిరి మండల కేంద్రంలో ఏఐటీయూసీ ఆధ్వర్యంలో కోటగిరి తాహసిల్దార్ ఆఫీస్ ముందు సమ్మె నిర్వహించారు. అనంతరం ర్యాలీగా కోటగిరి బస్టాండ్ చేరుకొని రాస్తారోకో నిర్వహించడం జరిగింది. కోటగిరి డిప్యూటీ తాహసిల్దార్ డిమాండ్లతో కూడిన వినతి పత్రాన్ని ఇవ్వడం జరిగింది కార్యక్రమాన్ని విదేశిస్తూ ఏఐటీయూసీ జిల్లా నాయకులు ఏ విట్టల్ గౌడ్ మాట్లాడుతూ......కార్మిక ప్రజా సంఘాలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు కార్మిక వ్యతిరేక విధానాలు అవలంబిస్తున్నాయని నాలుగు లేబర్ కోడ్ చట్టాలను తీసుకువచ్చి




కార్మికులను రోడ్డున పడేస్తుందని వాటిని వెంటనే ఉపసరించుకోవాలని సమానమైన పనికి సమానమైన వేతనం ఇవ్వాలని కార్మికులకు ఉద్యోగ భద్రత కల్పించాలని మోడీ ప్రభుత్వం 11 సంవత్సరాలు గడిచిన కార్మికులకు సంక్షేమ బోర్డు ఇప్పటివరకు పెట్టలేకపోవడం సూచనియమని మోడీ ప్రభుత్వం కార్మిక వ్యతిరేక చట్టాలను తీసుకొచ్చి ఎనిమిది గంటల పని విధానాన్ని 12 గంటలు కొనసాగి కొనసాగించాలని కార్మికులపై రుద్దుతున్నారని ఇప్పటికైనా కార్మిక వ్యతిరేక విధానాలను ఉపసరించుకోవాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఏఐటియూసి జిల్లా నాయకులు నల్ల గంగాధర్ రాజు దత్తు సివిల్ సప్లై నాయకుడు ఎస్కే ఫారుక్ మధ్యాహ్న భోజన నాయకులు వీరేశం గ్రామపంచాయతీ వర్కర్స్ యూనియన్ అధ్యక్షులు రాజేశ్వరి కార్యదర్శి లింగం ఆశా వర్కర్స్ యూనియన్ నాయకులు పర్జన లింగామని స్వప్న తదితరులు పాల్గొన్నారు..

# కేజీబీవీ బాలికల పాఠశాల ను( మైనారిటీ) ఆకస్మిక తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్ పి ప్రావీణ్య

- ఉపాధ్యాయుల హాజరు పట్టికను పరిశీలించారు

**తెలంగాణ పత్రిక ప్రతినిధి బాబు రావు జూలై09 సంగారెడ్డి జిల్లా:** ప్రభుత్వ పాఠశాలల్లో చదువుతున్న విద్యార్థులకు సమగ్ర విద్య , శ్రేయస్సు కల్పించడమే ప్రభుత్వ లక్ష్యం కేజీబీవీ బాలికల పాఠశాల ను( మైనారిటీ) ఆకస్మిక తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్ పి ప్రావీణ్య .జహీరాబాద్ మండల , హోతి గ్రామంలో ఉన్న కస్తూర్బా గాంధీ బాలికల పాఠశాలను ( మైనారిటీ ) , జిల్లా కలెక్టర్ పి. ప్రావీణ్య బుధవారం ఆకస్మికంగా తనిఖీ నిర్వహించారు .ఉపాధ్యాయుల హాజరు పట్టికను పరిశీలించారు . అనంతరం క్లాస్ రూములను పరిశీలించిన కల్లెక్టర్ , విద్యార్థులతో మాట్లాడారు ,పాఠ్య పుస్తకాలు , ఏకరూప దుస్తులు అందరికి అందాయా అని అడిగి తెలుసు కున్నారు . విద్యార్థుల్లో ఆసక్తి పెంచేందుకు నూతన శైలి బోధనా పద్ధతులు పాటించాలంటూ ఉపాధ్యాయులకు సూచనలు ఇచ్చారు. ముఖ్యంగా గణిత శాస్త్రం, సైన్స్, ఇంగ్లీష్ వంటి ముఖ్యమైన సబ్జెక్టుల్లో పిల్లలకు ఆత్మవిశ్వాసం పెంపొందించేలా బోధన జరగాలనిఅన్నారు , పాఠశాలలో విద్యార్థులకు అందుతున్న వసతులు, భోజన సదుపాయాలపై కలెక్టర్ పరిశీలించారు. వంటగదిని తనిఖీ చేసి, అక్కడ శుభ్రత పరిస్థితులు, భోజన పదార్థాల నాణ్యతను పరిశీలించారు . ప్రత్యేకంగా మధ్యాహ్న







భోజన సమయంలో విద్యార్థులతో కలసి భోజనం చేశారు. భోజన రుచి, నాణ్యత, వంటి అంశాలను ప్రత్యక్షంగా పరిశీలించారు . కలెక్టర్, విద్యార్థులతో ఆత్మీయంగా మాట్లాడారు. రాష్ట్ర ప్రభుత్వం మార్గదర్శకాలకు అనుగుణంగా మెనూప్రకారం భోజనం అందించాలని ఆదేశించారు . ఆపై స్టోర్ రూమ్‌ను పరిశీలించిన కలెక్టర్ , నిత్యవసర సామాగ్రి నిల్వలు, నిల్వ విధానాలపై అధికారుల పలు సూచనలు చేశారు .అన్నివస్తువులు సక్రమంగా నిల్వ చేయాలనీ, ఉపయోగించిన పదార్థాలపై స్పష్టమైన రికార్డులు ఉండాలన్నారు. ఉపాధ్యాయులు మరింత బాధ్యతగా వ్యవహరించాలని ఆదేశించారు . ఈకార్యక్రమంలో ఆర్ డి ఓ రాంరెడ్డి , తహసీల్దార్ దశరథ్ , పాఠశాల ఉపాధ్యాయులు ,సిబ్బంది పాల్గొన్నారు .

# మొక్కలు నాటుదాం.. పర్యావరణాన్ని కాపాడుకుందాం

- ఇంటికో చెట్టు ఊరంతా వనం అనే నినాదంతో ముందుకు పోదాం
- జిల్లా క్రీడా యువజన అధికారి జంగపల్లి వెంకటనర్సయ్య

**హుస్నాబాద్, జూలై 9 (తెలంగాణ పత్రిక) :**సమాజంలో ప్రతి ఒక్కరూ విధిగా ఒక మొక్క నాటుదాం పర్యావరణాన్ని పరిరక్షించుకుందాం ఊరంతా ఒక వనంలా తయారు చేసుకుందాం అనే నినాదంతో ముందుకు పోవాలని జిల్లా క్రీడా యువజన అధికారి జంగాపల్లి వెంకట నరసయ్య అన్నారు బుధవారం హుస్నాబాద్ పట్టణంలోనికస్తూర్బా గాంధీ విద్యాలయంలో నెహ్రూ యువ కేంద్ర మరియు సంకల్ప స్వచ్ఛంద సేవా సంస్థ ఆధ్వర్యంలో అమ్మ చెట్టును కాపాడుదాం అని విద్యార్థుల పాత్ర అనే అంశంపై వ్యాసరచన చిత్రలేఖనం పోటీలు నిర్వహించడం జరిగింది ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా జిల్లా క్రీడ యువజన అధికారి మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా వనమోత్సవ కార్యక్రమం నిర్వహిస్తుందని అందరూ భాగస్వామ్యం కావాలని ఆయన పిలుపునిచ్చారు విద్యార్థులకు అమ్మ చెట్టును పెంచుదాం ఆరోగ్యమైన వాతావరణాన్ని కల్పిద్దామని ఆయన అన్నారు విద్యార్థులు క్రీడల



పట్ల ఆసక్తి చూపాలని అన్నారు క్రీడలు ఆడితే ఆరోగ్యమే మహాభాగ్యము సూక్తిని వివరించారు ప్రజలకు పర్యావరణ పరిరక్షణ కోసం సంకల్ప స్వచ్ఛంద సేవా సంస్థ విద్యార్థులకు చైతన్యం చేయడం సంతోషకరమని ఆయన అన్నారు ఇంటికో చెట్టు ఊరంతా వనం అనే నినాదంతో ముందుకు పోదామని ఇంటి వద్ద మొక్కలను పెంచాలని పచ్చదనం దిశగా ప్రయాణం చేద్దాం అని విద్యార్థులకు ప్రజలకు పిలిపించారు ప్రకృతిని ప్రేమించండి పర్యావరణ రక్షించండి పర్యావరణహితం మన అభిమతం కావాలని, ఆయన కోరారు. ప్రతి ఒక్కరూ పర్యావరణ పరిరక్షణ కోసం కృషి చేయాలని ఆయన వేడుకున్నారు సమాజమంతా పర్యావరణం కోసం ఆలోచించాలని కోరారు సంకల్ప స్వచ్ఛంద సేవా సంస్థ వ్యవస్థాపక అధ్యక్షులు వలస




సుభాష్ మాట్లాడుతూ నెహ్రూ యువ కేంద్ర ద్వారా సిద్దిపేట జిల్లావ్యాప్తంగా విద్యార్థులకు చిత్రలేఖనం ఉపన్యాస పోటీలు వ్యాసరచన పోటీలు వారి సహకారంతో నిర్వహిస్తున్నట్టు ఆయన తెలిపారు అమ్మ చెట్టు ఎంతో అందమైనదని మొక్కలు పెంచడంలో విద్యార్థులు పాత్ర ముఖ్యమని ఆయన పేర్కొన్నారు మన ఇంటి వద్ద ఎన్ని మొక్కలు పెట్టాం నీటిని పోస్తున్నామా! అని ఆలోచన చేయాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో ప్రత్యేక అధికారిని రాగుల మమత పాల్గొని వ్యాసరచన పోటీలో ప్రథమ బహుమతి ఎం సాన్విత, ద్వితీయ బహుమతి ఎం సహస్ర ,చిత్రలేఖనంలో ప్రథమ బహుమతి ఈ స్పందన ద్వితీయ బహుమతి ఎం స్వాతిక, ముఖ్య అతిథి వెంకట నరసయ్య చేతులు మీదుగా అందించడం జరిగిందని ఆమె తెలిపారు.

# కార్మికుల హక్కులను కాలరాస్తున్న కేంద్ర ప్రభుత్వం

- బీఎస్పీ హుస్నాబాద్ నియోజకవర్గ ఇన్చార్జ్, పచ్చిమట్ల రవీందర్ గౌడ్
- మోడీ ప్రభుత్వం వైఖరికి నిరసనగా కార్మిక సంఘాల భారీ ర్యాలీ

**హుస్నాబాద్, జులై 9 (తెలంగాణ పత్రిక) :**కేంద్ర ప్రభుత్వ వైఖరికి నిరసనగా దేశవ్యాప్త కార్మిక సంఘాల సమ్మె పిలుపులో భాగంగాహుస్నాబాద్ పట్టణంలో సార్వత్రిక సమ్మె కార్యక్రమం, ర్యాలీ కార్యక్రమం నిర్వహించారు. హమాలి సంఘాలు, మున్సిపల్ కార్మికులు, కల్లుగీత కార్మికులు రైతులతో పెద్ద ఎత్తున అంబేద్కర్ చౌరస్తా నుండి మల్లె చెట్టు వరకు ర్యాలీ కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా బిఎస్పిపార్టీ నియోజకవర్గ ఇన్చార్జి పచ్చిమట్ల రవీందర్ గౌడ్ మాట్లాడుతూ




గతంలో ఉన్న 29 లేబర్ చట్టాలను తీసివేసి నాలుగు లేబర్ కోడ్ చట్టాలు తీసుకురావాలని గడిచిన ఏప్రిల్ నెలలో ప్రయత్నం చేయడం జరిగిందని, గత 15 సంవత్సరాలలో ఇండియన్ లేబర్ అసోసియేషన్ తో మోదీ ప్రభుత్వం కార్మికులతో తమ సమస్యలపై చర్చలు జరపకపోవడం గతంలో ఏ ప్రధాని కార్మికుల పట్ల ఇంత వ్యతిరేకత ఏర్పాటు చేసిన సందర్భాలు లేవని ఆయన అన్నారు. భారత న్యాయ సంహిత చట్టం ప్రకారం లేబర్ కోడ్ చట్టాలు చేస్తే సంఘాలు పై కూడా కఠిన శిక్షలు అమలు చేసే అవకాశం ఉన్నదని అన్నారు. సిఐటియు జిల్లా నాయకులు శశిధర్ మాట్లాడుతూ ఔట్సోర్సింగ్ కాంటాక్ట్ కార్మికులను పర్మినెంట్ చేయాలని, సుప్రీంకోర్టు చెప్పిన విధంగా సమాన పనికి సమాన వేతనం చెల్లించాలని కార్మికుల పక్షాన డిమాండ్ చేయడం జరిగింది. సిపిఎం నాయకులు శివరాజ్ మాట్లాడుతూ కార్మికులకు ఆరోగ్య భీమా, 50 సంవత్సరాల పెన్షన్, 26వేల జీతం, చెల్లించాలని, న్యాయమైన డిమాండ్లు అమలు చేయాలని కోరడం జరిగింది. ఈ కార్యక్రమంలో బిఎస్పీ పార్టీ నియోజకవర్గ ఇన్చార్జ్ పచ్చిమట్ల రవీందర్ గౌడ్, ఆశ వర్కర్లు,మున్సిపల్ కార్మిక సంఘ నాయకులు గడిపేసారయ్య, సతీష్, ప్రశాంత్, హమాలి సంఘం నాయకులు చెన్నబోయిన దేవేందర్, వేముగంటి దేవేందర్, మౌటము సారయ్య,బీఎస్పీ నాయకులు వేల్పుల రాజు, చెంచుల విక్రమ్, గట్టు మల్లేశం గౌడ్,పర్సయ్య గౌడ్, తదితరులు పాల్గొన్నారు.

# జిల్లాలోని ప్రభుత్వ పాఠశాలలకు తక్షణ మరమ్మతులకోసం నివేదికలు సిద్ధం చేయాలి

- తక్షణమే స్పందించిన నిర్మల్ జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్



**నిర్మల్ జిల్లా:- ప్రతినిధి జులై 9 తెలంగాణ పత్రిక :**జిల్లాలోని ప్రభుత్వ పాఠశాలల్లో తక్షణ మరమ్మత్తుల కోసం అవసరమైన నివేదికలను సిద్ధం చేయాలని జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ అధికారులను ఆదేశించారు. ఆకస్మిక తనిఖీలు జారిపోయిన తర్వాత నిర్మల్ జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ మంగళవారం సాయంత్రం కలెక్టరేట్ సమావేశ మందిరంలో ప్రభుత్వ పాఠశాలలలో వివిధ మరమ్మత్తుల పనుల నిర్వహణ పై కలెక్టర్ సమీక్షా సమావేశం నిర్వహించారుపాఠశాలల్లో మరుగుదొడ్లు, పైకప్పులు (స్లాబ్), ప్రహరీ గోడలు తదితర మౌలిక సదుపాయాలకు సంబంధించిన మరమ్మత్తులపై స్పష్టమైన అంచనాల నివేదికలను తక్షణం రూపొందించాలని కలెక్టర్ ఆదేశించారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) ఫైజాన్ అహ్మద్, కేజీబీవీ సమన్వయకర్త సలోమి కరుణ, అధికారులు ప్రవీణ్, రాజేశ్వర్, తదితరులు పాల్గొన్నారు.

## రేగా కు మాతృవియోగం - మాజీ ఎంపీ నామ సంతాపం




**తెలంగాణ పత్రిక జూలై 9 ( ఉమ్మడి ఖమ్మం జిల్లా బ్యూరో) :**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు, పినపాక మాజీ ఎమ్మెల్యే, ప్రభుత్వ మాజీ విప్ రేగా కాంతారావు మాతృమూర్తి నర్సమ్మ బుధవారం తెల్లవారుజామున మృతి చెందారు. ఆమె మృతి పట్ల బీఆర్ఎస్ మాజీ లోక్ సభ పక్ష నేత, ఖమ్మం మాజీ ఎంపీ నామ నాగేశ్వరరావు సంతాపం తెలిపారు. రేగా మాతృమూర్తి మృతి విషయం తెలిసి దిగ్భ్రాంతి చెందానన్నారు. రేగా కుటుంబానికి భగవంతుడు ధైర్యాన్ని ప్రసాదించాలని ఆకాంక్షించారు. నర్సమ్మ ఆత్మకు శాంతి కలగాలని ప్రార్థిస్తూ రేగా కుటుంబ సభ్యులకు నామ తన ప్రగాఢ సానుభూతి తెలిపారు.

# తెలంగాణ బహుళ జన బీడీ కార్మిక సంఘం బిఎల్ టీయూ, ఆద్వర్యంలో జాతీయ సమ్మె జయప్రదం

- సమ్మె మూలంగా, తెలంగాణ రాష్ట్రములోని, బీడీ పరిశ్రమ లో 100,కోట్ల బీడీ ఉత్పత్తి నిలిచింది

**కామారెడ్డి ,జూలై 9,(తెలంగాణ పత్రిక జిల్లా ప్రతినిధి) :**బహుజన వామపక్ష కార్మిక సంఘాల జేఏసీ,ఇచ్చిన పిలుపు లో భాగంగా తెలంగాణ రాష్ట్రములోని బీడీ పరిశ్రమ లో జాతీయ సమ్మె జయప్రదంకై తెలంగాణ బహుళ జన బీడీ కార్మిక



సంఘం బిఎల్ టీయూ, గత నేల రోజు క్రిందట బీడీ యాజమాన్యం సంఘం కు సమ్మె నోటీసు ఇవ్వడం, తెలంగాణ లో అన్ని జిల్లాల్లోని అన్ని బీడీ సెంటర్ ల్లో గృపు మీటింగ్ లు ప్రచారం చేసి సెంటర్ ల్లో సమ్మె నోటీసు ఇవ్వడం ద్వారా ఈరోజు జాతీయ సమ్మె మూలంగా తెలంగాణ రాష్ట్రములోని బీడీ పరిశ్రమ పూర్తి బంద్ చేసి కార్మికుల లు సమ్మెలో పాల్గొన్నారు దిని మూలంగా బీడీ పరిశ్రమ లో దాదాపు 100,కోట్ల బీడీ ఉత్పత్తి నిచిపోయింది,ఇప్పటికీ కైన కేంద్ర ప్రభుత్వం, ,బీడీ పరిశ్రమ పై, జిఎస్టి ని రద్దు చేయాలని, కొప్టా చట్టం, బీడీ పరిశ్రమ పై ఆంక్షలు ఎత్తి వేయాలని, ప్రత్యామ్నాయ ఉపా ఇచ్చే వారకు కేంద్రం ప్రభుత్వం 10,000,రాష్ట్ర ప్రభుత్వం 6000/-ల జీవనభృతి బీడీ పరిశ్రమ లో పనిచేయు ప్రతి ఒక్క రికి ఇవ్వాలి,

# ఇంద్ర మహిళ శక్తి సంబరాలు



**నర్సంపేట జులై 09 తెలంగాణ పత్రిక :**దుగ్గొండి మండలం తిమ్మంపేట గ్రామంలో ఇందిరా మహిళా శక్తి సంబరాలు ఘనంగా నిర్వహించడం జరిగింది తెలంగాణ సంస్కృతిక సారథి వారి ఆధ్వర్యంలో పాటల రూపంలో మహిళలకు ప్రభుత్వ సంక్షేమ పథకాల గురించి వివరించడం జరిగింది. ఈ కార్యక్రమంలో మహిళా సంఘాల సభ్యులు,గ్రామ సంఘాల ఓబి సభ్యులు, వివోఏ లు, డిఆర్డిఏ నుండి డిపిఎం ఎస్ఎస్ రేవతి , ఏపీఎం రాజ్ కుమార్ , సిసి పద్మ వివో ఏ లు కవిత ,రజిత లావణ్య తదితరులు పాల్గొన్నారు

## బడికి బస్సు వసతి కల్పించిన నాయకునికి అధికారులకు సన్మానం



**ఎల్లారెడ్డి ,జూలై 9 ,(తెలంగాణ పత్రిక) :** కామారెడ్డి జిల్లా సదాశివనగర్ లో ఉన్న మోడల్ స్కూలుకు విద్యార్థులను పంపడానికి తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నామని వెంటనే బస్ సౌకర్యం కల్పించే విధంగా అధికారులతో మాట్లాడాలని మాజీ జెడ్పిటిసి పడిగెల రాజేశ్వరరావు రామారెడ్డి మండలం గొల్లపల్లి విద్యార్థులు తల్లిదండ్రులు కోరారు వారి కోరిక మేరకు ఆర్టీసీ అధికారులతో మాట్లాడి గ్రామానికి మంగళవారం బస్సును పంపడంతో విద్యార్థులు వారి తల్లిదండ్రులు ఆనందం వ్యక్తం చేశారు అందరితో ఆగకుండా విద్యార్థుల తల్లిదండ్రులు బుధవారం ఉమ్మడి సదాశివ నగర్ మండల మాజీ జెడ్పిటిసి పడిగెల రాజేశ్వరరావు ఆయన ఇంటికి వెళ్లి శాలువాతో సన్మానించారు అనంతరం ఆర్టీసీ డిపో మేనేజర్ అసిస్టెంట్ మేనేజర్ సన్మానిస్తామని ఆయనను వెంటబెట్టుకొని ఆర్టీసీ డిపో కి వెళ్లి వారికి కూడా శాలువతో సన్మానించారు ఏది ఏమైనా తమ పిల్లలను ఆ రుగులు రోడ్డు వద్దకు రోజు పాఠశాల సమయానికి మోటార్ సైకిల్ పై తోలుకొచ్చి మోడల్ స్కూల్ బస్సు ఎక్కించే వాళ్ళమని వారు ఆవేదన వ్యక్తం చేశారు ఎలాగైనా తమ సమస్యను అధికారుల దృష్టికి తీసుకెళ్లి పరిష్కరించినందుకు మాజీ జెడ్పిటిసి కి రుణపడి ఉంటామన్నారు విద్యార్థుల తల్లిదండ్రులు రెడ్డి మల్లేష్ కందురీ నరేష్ జె రాజేశ్వర్ జె సాయిలు గంగ మల్లయ్య మహేష్ బాలరాజు కె మహేష్ తదితరులున్నారు

# శాంతి భద్రతలకు పెద్దపీట వేయాలి ప్రజలకు ఎప్పుడూ అందుబాటులో ఉండాలి

- హుస్నాబాద్ నూతన ఎస్సైని అభినందించిన జిల్లాపోలీస్ కమిషనర్ అనురాధ
- ఎస్సైగా బాధ్యతలు స్వీకరించిన పి.లక్ష్మారెడ్డి

**హుస్నాబాద్, జులై 9 (తెలంగాణ పత్రిక) :**హుస్నాబాద్ పోలీస్ స్టేషన్ నూతన ఎస్సైగా పి లక్ష్మారెడ్డి బుధవారం బాధ్యతలను స్వీకరించారు.అనంతరం సిద్దిపేట పోలీస్ కమిషనర్ డాక్టర్ పి. అనురాధను మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అందించారు. ఈ సందర్భంగా పోలీస్ కమిషనర్ నూతన ఎస్సైని ఆభినందించి శాంతి భద్రతలకు పెద్దపీట వేయాలని సైబర్ నేరాల పట్ల ప్రజలకు అవగాహన కల్పించాలని, ప్రజలకు ఎల్లవేళలా అందుబాటులో ఉండి విధులు సక్రమంగా నిర్వహించాలని, గంజాయి డ్రగ్స్ ఇతర మత్తు పదార్థాలపై ప్రత్యేక నిఘాఏర్పాటు చేయాలని ఆమె సూచించారు. నూతన చట్టాల గురించి ప్రజలకు అవగాహన కల్పించాలని పోలీస్ స్టేషన్లకు వచ్చే ప్రతి దరఖాస్తుదారుడి పిర్యాదుపై విచారణ జరిపి వెంటనే చర్యలు తీసుకోవాలని సూచించారు. ప్రజల రక్షణకు పెద్దపీట వేయాలని ఆమె తెలిపారు నేను సైతం కార్యక్రమం ద్వారా గ్రామాలలో పనిచేయని సీసీ కెమెరాలను గ్రామస్తులు మరియు వ్యాపారస్తులతో కలిసి వెంటనే రిపేర్ చేయించాలని సూచించారు. మరియు గంజాయి, డ్రగ్స్ రహిత జిల్లాగా పేరు తేవడానికి కృషి చేయాలని ఆమె కోరారు.రోడ్డు ప్రమాదాల గురించి




ప్రజలకు అవగాహన కల్పించాలని, మద్యం తాగి వాహనాలు నడిపే వారిౕ




పై చర్యలు తీసుకోవాలని మరియు రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల నేపథ్యంలో ముందస్తు ప్రణాళికలు సిద్ధం చేసుకుని తరచూ గ్రామాలను సిబ్బందితో సందర్శిస్తూ ప్రజలకు అవగాహన కల్పించాలని సూచించారు.

Editor, Printer, Publisher and Owned by B.VENKATESHAM, Printed at RAMANI WEB OFFSET PRINTERS, H.No. 8-82/11/1, Auto Nagar, Village: Bommakal, Mdl and District: Karimnagar-500001, Telangana State. Published at H No.9-10/7A, Krishna Nagar, Bommakal Vill, Mdl and Dist: Karimnagar-505001, Telangana State. Editor: B.VENKATESHAM, Cell: 8341110 143

తెలంగాణ పత్రిక
TELANGANA PATRIKA TELUGU DAILY
తెలుగు దిన పత్రిక
epaper.Telanganapatrika.in



# కామారెడ్డి జిల్లాకు మూడు కొత్త సబ్ స్టేషనులు మంజూరు

- విద్యుత్ శాఖ ఎస్ ఈ శ్రావణ్ కుమార్





**కామారెడ్డి ,జూలై 9,( తెలంగాణ పత్రిక జిల్లా ప్రతినిధి) :** కామారెడ్డి జిల్లాకు మూడు సబ్?స్టేషన్లు మంజూరయ్యాయని విద్యుత్ శాఖ ఎస్ఈ శ్రవణ్ కుమార్ తెలిపారు. ఇందుకు సంబంధించిన వివరాలను బుధవారం విలేకరులకు వెల్లడించారు. జిల్లావ్యాప్తంగా మెరుగైన విద్యుత్? సరఫరాకు చేసేందుకు అహర్నిశలు కృషి చేస్తున్నామని ఆయన పేర్కొన్నారు. తాడ్వాయి మండలం చిట్యాల నిజాంసాగర్ మండలం మహమ్మద్ నగర్ బాన్సు వాడ మండల బోర్లం గ్రామాల్లో నూతన సబ్ స్టేషన్లు మంజూరైనట్లు తెలిపారు. మహమ్మద్ నగర్ సబ్ స్టేషన్ల పనులు ముమ్మరంగా జరుగుతున్నాయని తెలిపారు. బోర్లం సబ్ స్టేషన్ టెండర్ ప్రాసెస్?లో ఉందన్నారుడిమాండ్?కు అనుగుణంగా అవసరం మేరకు కొత్తగా సబ్ స్టేషన్లు నిర్మిస్తున్నామని, భవిష్యత్తులో ఎటువంటి లోవోల్టేజ్ సమస్య ఉండదని ఎస్?ఈ పేర్కొన్నారు. మౌలిక వసతుల అభివృద్ధికి అనుగుణంగా కొత్తసబ్ స్టేషన్ల రాకతో రైతులకు, వినియోగదారులకు అంతరాయాలు తగ్గుతాయని స్పష్టం చేశారు. పొడవా వాటి ఫీడర్ నష్టాలు తగ్గుతాయని తెలిపారు. ఉన్న సబ్ స్టేషన్లపై లోడ్ భారం తగ్గుతుందని, తద్వారా మెరుగైన, నిరంతరాయ సరఫరా అందించగలుగుతామని చెప్పారు లింగంపేట ఎస్పైగా దీపక్ కుమార్ బాధ్యతల త్వరితగతిన వ్యవసాయ కనెక్షన్లు.నిరంతరం పెరుగుతున్న విద్యుత్ డిమాండ్?ను తీర్చడానికి, ఈ నూతన సబ్ స్టేషన్లు భవిష్యత్తులో కీలక పాత్ర పోషిస్తాయని ఎస్?ఈ తెలిపారు. నూతన సబ్ స్టేషన్ల వల్ల నూతన వ్యవసాయ కనెక్షన్లు త్వరితగతిన మంజూరయ్యే అవకాశం ఉంటుందని పేర్కొన్నారు. సాగు, గృహ, వాణిజ్య అవసరాల కోసం, వినియోగదారులకు విద్యుత్ అంతరాయాలు తగ్గుతాయని స్పష్టం చేశారు పొడవాటి లీడర్లు ఉండవని లీడర్ నష్టాలు తగ్గుతాయని తెలిపారు ఉన్న సబ్ స్టేషన్లపై లోడ్ భారం తగ్గుతుందని తద్వారా మెరుగైన రేవంత్రాయ స్వరపర అందించగలుగుతామని చెప్పారు

# ఆలయాల అభివృద్ధికి నిధులు మంజూరు

- దేవాలయాలకు మహర్దశ
- పొన్నం ప్రభాకర్, రాష్ట్ర రవాణా, బీసీ సంక్షేమ శాఖ మంత్రి



**హుస్నాబాద్, జూలై 9 (తెలంగాణ పత్రిక) :**హుస్నాబాద్ నియోజకవర్గంలో ఆలయ అభివృద్ధికి నిధులు విడుదల చేయాలని రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ చేసిన అభ్యర్థన ఫలించింది. ఆయన విజ్ఞప్తి మేరకు దేవాదాయ శాఖ మంత్రి కొండా సురేఖ రూ.85 లక్షల ఆర్థిక సహాయాన్ని మంజూరు చేశారని బుధవారం రాష్ట్ర రావాణా మరియు బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ కార్యాలయం ఒక ప్రకటనలో తెలిపారు.ఈ మేరకు విడుదలైన ఉత్తర్వులను దేవాదాయ శాఖ మంత్రి, మంత్రి పొన్నంకు పంపించారు. వివిధ ఆలయాలలో అభివృద్ధి పనుల కోసం ఈ నిధులు కేటాయించబడ్డాయని. వీటిలో కొన్ని పనులు దశలవారీగా చేపట్టనున్నట్లు పేర్కొన్నారు. పనుల ప్రాధాన్యత, నిధుల లభ్యత ఆధారంగా టెండర్లు త్వరలో ఆహ్వానించనున్నామని మంజూరైన ప్రధాన నిధులుశ్రీ మహాచండీ దేవాలయం, మహ్మదాపూర్ గ్రామం, హుస్నాబాద్ మండలం రూ.38 లక్షలు,శ్రీ పెద్దమ్మ దేవాలయం, గోవర్ధనగిరి గ్రామం, అక్కన్నపేట్ మండలం రూ.47 లక్షల రూపాయలు
ఈ రెండు ఆలయాల అభివృద్ధికి కలిపి మొత్తం రూ.85 లక్షల నిధులు విడుదలయ్యాయని. ఇందులో శ్రీ పెద్దమ్మ ఆలయానికి సంబంధించిన నిధులు ఇప్పటికే డిపాజిట్ రూపంలో చెల్లించబడ్డాయని. శ్రీ మహాచండీ ఆలయానికి సంబంధించిన నిధులు విడుదలకు సిద్ధంగా ఉన్నాయని తెలిపారు.
ప్రాంత ప్రజల విశ్వాస కేంద్రాలుగా ఉన్న ఈ ఆలయాల్లో అభివృద్ధి పనులు వేగవంతంగా పూర్తయ్యేందుకు అవసరమైన సహకారం అందించాలని, సంబంధిత అధికారులు మరియు స్థానిక ప్రజాప్రతినిధులు కలిసి ముందుకు రావాలని దేవాదాయ శాఖ విజ్ఞప్తి చేసింది.పొన్నం ప్రభాకర్ వ్యక్తిగతంగా ఈ ఆలయాలను సందర్శించి, అక్కడి స్థితిగతులపై అవగాహనకు వచ్చిన అనంతరం ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లారు. ఆయన చొరవతోనే ఆలయ అభివృద్ధికి ప్రభుత్వం నిధులు విడుదల చేయడం గమనార్హం.మంత్రి చొరవతో దేవాలయ అభివృద్ధికి నిధులు మంజూరు చేసినందుకు పార్టీ శ్రేణులు మంత్రికి కృతజ్ఞతలు తెలిపారు.

# చూపు కలిగించి వెలుగు నింపిన ఉచిత కంటి వైద్య శిబిరం

- సుంకిరెడ్డి రాఘవేందర్ రెడ్డి ఆధ్వర్యంలో ఐక్యత ఫౌండేషన్ శిబిరం ఐదవ రోజు విజయవంతం
- ఇప్పటివరకు 52 మందికి ఉచిత శస్త్రచికిత్సలు పూర్తి
- మిగిలిన రోజుల్లోనూ కొనసాగనున్న వైద్య సహాయం








**తెలంగాణ పత్రిక:, కల్వకుర్తి:**పట్టణంలోని సీకేఆర్ ఫంక్షన్ హాల్‌లో ఐక్యత ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఉచిత కంటి వైద్య శిబిరం ఐదవ రోజు సుసంపన్నంగా కొనసాగింది. ఈ శిబిరాన్ని సుంకిరెడ్డి రాఘవేందర్ రెడ్డి,పర్యవేక్షిస్తున్నారు. ఇప్పటి వరకు నాలుగు వేల మందికిపైగా శిబిరాన్ని సందర్శించారు. ఐదవ రోజు ఒక్క రోజులోనే వెయ్యి మందికిపైగా ప్రజలు హాజరయ్యారు.వారి కంటికి వైద్య పరీక్షలు నిర్వహించగా, ఎడు వందల మందికి పరీక్షలు పూర్తయ్యాయి.ఇందులో ముప్పై ఐదుగురికి కంటి శుక్లం (కాటరాక్ట్) సమస్య ఉన్నట్లు గుర్తించి శస్త్రచికిత్సకు ఎంపిక చేశారు.ఇప్పటికే రెండవ రోజు నుండి 52 మందికి శస్త్రచికిత్సలు విజయవంతంగా పూర్తయ్యాయి.ఇతర సేవల కింద నాలుగు రోజుల్లోనే 1,500 మందికి ఉచితంగా కంటి అద్దాలు పంపిణీ చేశారు.సుంకిరెడ్డి రాఘవేందర్ రెడ్డి మాట్లాడుతూ"చూపు లేనివాడి బాధ చెప్పలేం. ప్రస్తుతం కంటి పరీక్షలు, శస్త్రచికిత్సలు సామాన్యులకైతే అందుబాటులో లేవు. అందుకే ప్రతి మండలంలో ఇలాంటి శిబిరాలు నిర్వహిస్తున్నాం. ఇప్పటివరకు 2,900 మందికి పరీక్షలు చేశాం. శిబిరం ఇంకా రెండు రోజులు కొనసాగుతుంది. ప్రతి ఒక్కరూ ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలి."వైద్యుడు డాక్టర్ అలెక్స్ అభిప్రాయం ఇలా ఉంది:"ఇప్పటి జీవనశైలిలో అన్ని వయస్సులవారికీ కంటి సమస్యలు పెరుగుతున్నాయి. చాలా మందిలో శుక్లం ఉన్నా గుర్తించలేకపోతున్నారు. ఇలాంటి శిబిరాలు గ్రామీణ ప్రాంతాల్లో ఎక్కువగా అవసరం."ప్రజల,కేశవమ్మ (ఇందిరానగర్):"నాలుగు సంవత్సరాలుగా చూపు తగ్గింది. ఇక్కడ పరీక్షల్లో శుక్లం ఉందని చెప్పారు. ఇప్పుడు ఉచితంగా శస్త్రచికిత్స చేస్తామన్నారు. చాలా సంతోషంగా ఉంది."నర్సయ్య (బండలగూడ):
"ఇల్లు దగ్గరే పరీక్షలు, మందులు, గ్లాసులు అన్నీ ఉచితంగా అందించారు. ఇలాంటి శిబిరాలు పేదవాళ్లకు వరం."కార్యక్రమంలో పాల్గొన్నవారు:రచ్చ శ్రీరాములు, నరేందర్, యూసుఫ్ బాబా, గణేష్, రఘు, శ్రీపతి, శేఖర్, రాఘవేందర్, శ్రీను, నాగిళ్ల శివ, కళ్యాణ్ తదితరులు పాల్గొన్నారు.

# "బుద్ధునితో నా ప్రయాణం నాటకం" ను జయప్రదం చేయండి



**వాంకిడి జూలై 9 (తెలంగాణ పత్రిక) :** వాంకిడి మండల కేంద్రంలోని ముండే ప్రహ్లాద్ ఫంక్షన్ హాల్ లో జూలై 10 న గురువారం నిర్వహించే "బుద్ధునితో నా ప్రయాణం" అనే తెలుగు నాటకంను మండల ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని దళిత సంఘాల నాయకులు కోరారు. భగవాన్ బుద్ధుడు ప్రపంచానికి అందించిన శాంతి మార్గాన్ని మరింత స్పష్టముగా ,వివరంగా తెలుసుకోవడానికి ఈ నాటకంను ప్రతి ఒక్కరు చూడాలని, ప్రపంచానికి యుద్ధం వద్దు, శాంతి ముద్దు అని గౌతమ బుద్ధుడు సర్వ మానవాళికి చెప్పిన మార్గాన్ని కొత్త కోణంలో ఈ నాటకాన్ని కళ్ళకు కట్టినట్లు ప్రదర్శించ బడుతుందని భారతీయ బౌద్ధ మహాసభ జిల్లా అధ్యక్షులు అశోక్ మహుల్కర్, సమత సైనిక్ దళ్ జిల్లా బాధ్యులు దుర్గం సందీప్,అంబేద్కర్ సంఘం అధ్యక్షులు దుర్గం దుర్గాజి లు తెలిపారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిలుగా హైదరాబాద్ నుండి మాజీ డిజిపి ఆంజనేయ రెడ్డి, లతారాజ ఫౌండేషన్ , అభ్యుదయ ఆర్ట్స్ అకాడమీ హైదరాబాద్ చైర్మన్ కే.కే రాజా,భారతీయ బౌద్ధ మహాసభ రాష్ట్ర అధ్యక్షులు ప్రొఫెసర్ పరంధాములు, తో పాటు మరికొంత మంది ప్రముఖులు హాజరు అవుతున్నారు.ఈ కార్యక్రమంలో బౌద్ధ సంఘం అధ్యక్షులు శ్యామ్ రావు లహుజి దుర్గే, రాజేశ్వర్ ఉప్రే, వర్షవాస్ కమిటీ అధ్యక్షులు పాండుజి జాడే ,సంఘం నాయకులు దుర్గం శ్యామ్ రావు ,చునర్కార్ విఠల్, డొంగ్రే రమేష్, జయంత్ కుమార్ ,రోషన్ ఉప్రే, ప్రతాప్, మనోజ్, జయరాం,దుర్గం దీపక్, స్వాగత్ ,మారుతి,ఇంద్రజిత్, చునార్కర్ లడ్డు,సుదర్శన్ తదితరులు పాల్గొన్నారు.

# కడ్తాల్ లో ఘనంగా ఏబీవీపీ 77వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు



**ఆమనగల్లు జూలై 9 తెలంగాణ పత్రిక :** అఖిల భారతీయ విద్యార్థి పరిషత్ కడ్తాల్ శాఖ ఆధ్వర్యంలో కడ్తాల్ లో ఏబీవీపీ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. కడ్తాల్ నగర కార్యదర్శి నేనావత్ పవన్ ఏబీవీపీ జెండాను ఆవిష్కరించారు . రంగారెడ్డి జిల్లా కర్తాల్ మండలంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ 1949 జులై 9 న ఏబీవీపీ ప్రారంభం అయ్యిందన్నారు. నాటి నుంచి నేటి వరకు అంచెలంచెలుగా ఎదుగుతూ నేడు ప్రపంచపు అతి పెద్ద విద్యార్థి సంస్థగా ఎదిగిందన్నారు. విద్యార్థుల్లో దేశీయత భావాన్ని పెంపొందిస్తూ, భారత్ మాతకి జై అంటూ దేశ భక్తిని ముందుకు తీసుకెళ్లడం లో ముందు వరుసలో ఉందన్నారు. విద్యారంగ సమస్యల పైన నిరంతరం పోరాటం చేస్తూ విద్యాభివృద్ధికి పాటుపడుతుందన్నారు. విద్యార్థులలో సేవ భావాన్ని పెంపొందించడానికి స్టూడెంట్ ఫర్ సేవ, విద్యార్థుల అభివృద్ధికి స్టూడెంట్ ఫర్ డెవలప్మెంట్, విద్యార్థుల్లో కళ ను బయటికి తీసుకురావడానికి రాష్ట్రీయ కాలామంచ్ ఇలా వివిధ ఆయామాలను (%ఘఅస్త్రం% )ఏర్పాటు చేసుకొని దిగ్విజయంగా విద్యాభివృద్ధికి ఏబీవీపీ పాటుపడుతుందన్నారు. ఈ కార్యక్రమం లో ఏబీవీపీ నాయకులు నేనవత్ శ్రీకాంత్, అర్జున్, సాయి కుమార్, సందీప్, శివ తదితరులు పాల్గొన్నారు.

# ఇందిరమ్మ ఇళ్ల కట్టడాలను వేగవంతం చేయాలి

- ఇందిరమ్మ కమిటీ మెంబర్ అంకన్న గారి శ్రీనివాస్ గౌడ్



**కామారెడ్డి ప్రతినిధి :** ఇందిరమ్మ ఇండ్ల కట్టడాలను వేగవంతం చేయాలని బిబిపేట మండలం మాందాపూర్ గ్రామానికి చెందిన ఇందిరమ్మ కమిటీ సభ్యుడు అంకన్న గారి శ్రీనివాస్ గౌడ్ కోరారు. ప్రభుత్వ సలహాదారు మహమ్మద్ షబ్బీర్ అలీ ఆదేశాల మేరకు గ్రామ కాంగ్రెస్ కమిటీ అధ్యక్షుడు రాకేష్ రెడ్డితో కలిసి నూతనంగా నిర్మిస్తున్న ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారులను కలిశారు. ప్రతి సోమవారం బిల్లులను చెల్లిస్తుందని కావున ఇండ్ల నిర్మాణాన్ని తొందరగా పూర్తి చేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో గ్రామ కాంగ్రెస్ నాయకులు రోడ్డ రాజు, లక్ష్మణ్, శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు

# గని పై కార్మిక సంఘాల జేఏసీ పిలుపు మేరకు

- దేశ వ్యాప్త సార్వత్రిక సమ్మెను విజయవంతం చేసిన సింగరేణికార్మికులకు ఉద్యమవందనాలు



**మందమర్రి టౌన్ జూలై0 9 (తెలంగాణ పత్రిక) :**కేంద్ర ప్రభుత్వం తీసుకొచ్చిన కార్మిక వ్యతిరేఖ లేబర్ కోడ్ లను తక్షణమే రద్దు చేయాలని డిమాండ్ చేశారు. కార్మికులు సాధించుకున్న 44 కార్మిక చట్టాలను కుదించి నాలుగు లేబర్ కోడ్స్ ను అమలు చేయాలని చూస్తున్న వాటిని ఉపసంహరించాలని జేఏసీ.నాయకులు తీవ్రంగా ఖండించారు. ఈ నల్ల చట్టాలు కార్మికుల హక్కులను హరించేలా కార్పొరేట్ సంస్థలకు అనుకూలంగా ఉన్నట్లు తెలిపారు.ఈ సమ్మెతో కేంద్రానికి కనువిప్పు కలగాలని జేఏసీ నాయకులు ఆశాభావం వ్యక్తం చేస్తున్నారు.చికాగో అమరవీరుల త్యాగ ఫలితమే కార్మికుల 8 గంటల పని దినం. దీనిని కూడా మార్చాలని మోదీ ప్రభుత్వం భావిస్తుంది.కాంగ్రెస్ ప్రభుత్వం వాణిజ్య వ్యాపార రంగంలో 10 గంటల పని దినాన్ని జీవో ఇవ్వడాన్ని కార్మికులు వ్యతిరేకించాలని తెలంగాణ బొగ్గు గని కార్మిక సంఘం డిమాండ్ చేయడం జరిగినది.ఈ కార్యక్రమంలో టీబీజీకే స్ యూనియన్ సెంట్రల్ వైస్ ప్రెసిడెంట్ బిఆర్ఎస్ పార్టీ మందమర్రి పట్టణ అధ్యక్షుడు జె.రవీందర్, గని ఫిట్ కార్యదర్శి వీరారెడ్డి, శివ నాయక్, బాబా పాల్గొన్నారు

# విద్యార్థిని,విద్యార్థులకు జాతీయ విద్యార్థి దినోత్సవ శుభాకాంక్షలు

- పూర్వ ఏబీవీపీ నాయకులు మంద రాజేందర్



**వేములవాడ, జూలై,09, తెలంగాణ పత్రిక :**వేములవాడ పట్టణంలోని వివేకానంద జూనియర్ కళాశాల ప్రాంగణంలో జాతీయ విద్యార్థి దినోత్సవం (ఏబీవీపీ ఆవిర్భావ దినోత్సవం) వేడుకలు ఘనంగా నిర్వహించడం జరిగింది .ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా పాల్గొన్న పూర్వ ఏబీవీపీ నాయకులు మంద రాజేందర్ మాట్లాడుతూ 1949 జూలై 9న ప్రారంభమైన ఏబీవీపీ, ఎంతోమంది విద్యార్థి నాయకులు, సంఘ విద్రోహ శక్తుల చేతిలో బలైనప్పటికీ, 77 సంవత్సరాలుగా గుండెల నిండా దేశభక్తిని నింపుకొని, కాగడ జెండాను భుజాన ఎత్తుకొని, జాతీయ భావాలతో అవిశ్రాంతంగా విద్యార్థుల సమస్యలపై దేశ వ్యతిరేక శక్తులపై నిరంతరాయంగా పోరాడుతుందని,రానున్న రోజుల్లో విద్యార్థి పరిషత్ లో అధిక సంఖ్యలో విద్యార్థులు సభ్యత్వాలు తీసుకొని దేశ సేవలో ముందుకు కదలాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో గంగిపల్లి స్వామి, ఏబీవీపీ నాయకులు చింతలకోటి వికాస్ గౌడ్, అరవింద్, వంశీ, శ్రీనివాస్, కరుణాకర్, శశిధర్,100 మంది విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

# వన మహోత్సవం 2025 కార్యక్రమంలో పాల్గొన్న

- ఫారెస్ట్ డెవలప్మెంట్ కార్పొరేషన్ చైర్మన్ జిల్లా అధ్యక్షులు పోదాం వీరయ్య

నూకల రంగారావు



**కొత్తగూడెం ఆర్ సి జూలై 9 (తెలంగాణ పత్రిక ) :**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా. లక్ష్మీదేవి పల్లి లోని ఫారెస్ట్ డెవలప్ మెంట్ కార్పొరేషన్ కార్యాలయ ఆవరణలో మొక్కలు నాటిన తెలంగాణ ఫారెస్ట్ డెవలప్ మెంట్ కార్పొరేషన్ చైర్మన్, జిల్లా కాంగ్రెస్ అధ్యక్షులు పోదెం వీరయ్య. పాల్గొన్న ఫారెస్ట్ అధికారులు మరియు మహిళా కాంగ్రెస్ జిల్లా అధ్యక్షురాలు తోట దేవీ ప్రసన్న, పాల్వంచ టౌన్ కాంగ్రెస్ ప్రెసిడెంట్,నూకల రంగారావు,మాజీ జిల్లా పరిషత్ చైర్మన్ గడిపల్లి కవిత, పట్టణ కాంగ్రెస్ నాయకులు రాము నాయక్, కొమరాజు విజయ్, షేక్ చాంద్,బాలు, జల్లారపు నాగేశ్వరరావు,లింగ్యా నాయక్,అబ్దుల్లా,పాల్వంచ యూత్ కాంగ్రెస్ టౌన్ వైస్ ప్రెసిడెంట్ సోమిశెట్టి భార్గవ్ సాయి, పాల్వంచ మండల కాంగ్రెస్ నాయకులు జమ్ముల రాజశేఖర్ తదితరులు.

# ప్రభుత్వానికి జర్నలిస్టులు వారధులు జిల్లా కలెక్టర్ వెంకటేష్ దోత్రే



**తెలంగాణ పత్రిక/ఆసిఫాబాద్ జిల్లా ప్రతినిధి:** ప్రభుత్వానికి ప్రజలకు మధ్య జర్నలిస్టులు వారదులుగా నిలుస్తారని జిల్లా కలెక్టర్ వెంకటేష్ దోత్రే అన్నారు. నూతనంగా ఎన్నికైన ఆసిఫాబాద్ డివిజన్ ఎలక్ట్రానిక్ మీడియా కార్యవర్గ సభ్యులు బుధవారం కలెక్టర్ ను మర్యాదపూర్వకంగా కలిశారు. సందర్భంగా జర్నలిస్టుల సమస్యలను కలెక్టర్ దృష్టికి తీసుకువెళ్లగా ఆయన సానుకూలంగా స్పందించారు. జిల్లాలో సమస్యలు ఉంటే తన దృష్టికి తీసుకురావాలని కలెక్టర్ కోరారు. ఈ కార్యక్రమంలో ఆసిఫాబాద్ డివిజన్ ఎలక్ట్రానిక్ మీడియా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు సాయికుమార్, సదాశివ్, ఉపాధ్యక్షుడు వీ.సంతోష్, కోశాధికారి చరణ్ , ప్రచార కార్యదర్శి విజయ్ తో పాటు జర్నలిస్టులు పాల్గొన్నారు.

# ప్రజలకు అందుబాటులో ఉండి సేవలు అందించాలి

- సూర్యాపేట జిల్లా పోలీస్ కార్యాలయాన్ని సందర్శించిన మల్టీ జోన్
- ఇన్చార్జి ఐజిపి శ్రీ తఫ్సీర్ ఇక్బాల్ ఐపిఎస్ గౌరవ వందనంతో స్వాగతం తెలిపిన జిల్లా ఎస్పీ నరసింహ ఐపీఎస్
- సూర్యాపేట జిల్లా పోలీస్ పని తీరు భేష్
- సూర్యాపేట పోలీస్ ముందస్తు ప్రణాళికతో పనిచేస్తున్నారు
- పోలీస్ ప్రజా భరోసా కార్యక్రమం మంచి ఆలోచన
- ప్రజలకు అందుబాటులో ఉంటూ సేవలు అందించాలి
- రాబోవు స్థానిక సంస్థల ఎన్నికలను జిల్లాలో ప్రశాంతంగా నిర్విస్తాం
- బాగా పని చేసి గుర్తింపు తెచ్చుకోవాలి, పోలీసు శాఖ కు మంచి పేరు తేవాలి
- పిల్లల అక్రమ రవాణా, మహిళా వేదింపులు, ర్యాగింగ్ నిరోధించాలి
- అక్రమ కార్యకలాపాలు, గంజాయి సరఫరా సమూలంగా నిర్మూలించాలి








**సూర్యాపేట :జూలై 09 :**సూర్యాపేట జిల్లా ఎస్పీ కార్యాలయం వద్ద సమావేశంలో పోలీసు అధికారులకు సూచనలు చేసిన తఫ్సీర్ ఇక్బాల్ ఐపిఎస్, డీఐజీ జోన్ చార్మినార్ జోన్, ఇంచార్జీ ఐ జి పి మల్టీ జోన్-2 జిల్లాల సందర్శనలో భాగంగా బుధవారం మల్టీజోన్ టు ఇన్చార్జి ఐజిపి తఫ్సీర్ ఇక్బాల్ ఐపిఎస్ సూర్యాపేట జిల్లా పోలీస్ కార్యాలయాన్ని సందర్శించారు. ముందుగా జిల్లా ఎస్పీ నరసింహ ఐపీఎస్ పోలీసు గౌరవ వందనంతో స్వాగతం తెలిపి పోలీస్ కార్యాలయం ప్రాంగణంలో పోలీసు అధికారులతో కలిసి మొక్కలు నాటడం జరిగినది. అనంతరం సమావేశ మందిరం నందు ఎస్పీ తో కలిసి సిఐలు డీఎస్పీల తో సమావేశం నిర్వహించారు. ముందుగా జిల్లా భౌగోళిక పరిస్థితులు, జిల్లాలో ఉన్న ప్రముఖ ప్రాంతాలు, ప్రముఖ వృత్తులు, జనాభా, రాజకీయ పరిస్థితులు, ఈ సంవత్సరంలో నమోదైన నేరాలు వాటి తీరుతెన్నులు, నేరాల నివారణలో జిల్లా పోలీసు ప్రణాళిక, రాబోవు స్థానిక సంస్థల ఎన్నికలు ప్రశాంత వాతావరణంలో జరపటానికి తీసుకోబోతున్న చర్యలు, పోలీసు ప్రజా భరోసా, ప్రజా అవగాహన చైతన్య కార్యక్రమాలు, కళాబృందం, షీ టీమ్స్, భరోసా టీమ్స్ మొదలగు అంశాల గురించి పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా జిల్లా ఎస్పీ నరసింహ ఐపీఎస్ ఇన్చార్జ్ ఐజిపి కి వివరించడం జరిగినది. కేసుల నమోదు ఫిర్యాదుల నిర్వహణ పోలీస్ ప్రజా భరోసా, పబ్లిక్ ఫీడ్ బ్యాక్, కోర్టు మానిటరింగ్, డయల్ 100 స్పందన, ఎన్ఫోర్స్మెంట్, ప్రజా అవగాహన కార్యక్రమాలు, పోలీసు పని తీరు, కేసు దర్యాప్తు, నైపుణ్యాల ను ఇన్చార్జి ఐజిపీ పరిశీలించారు. పోలీసు అధికారులకు పలు సూచనలు సలహాలు అందించారు. ఈ సందర్భంగా తఫ్సీర్ ఇక్బాల్ ఐపీఎస్ మాట్లాడుతూ నేరాల నివారణలో ముందస్తు ప్రణాళికతో పని చేయాలని, కేసుల దర్యాప్తులో నైపుణ్యం చూపాలని ఆదేశించారు. నేరాల నివారణకు ముందస్తుగా పని చేయాలి, క్షేత్ర స్థాయిలో సంచారం సేకరించాలి. స్థానిక సంస్థల ఎన్నికలు ప్రశాంత వాతవరణంలో నిర్వహించడానికి సిద్దంగా ఉండాలి అని అన్నారు, సమస్యాత్మక విషయాలపై దృష్టి పెట్టాలి, గ్రామ పోలీసు అధికారిని యాక్టీవ్ చేసి గ్రామాల్లో సమస్యలపై దృష్టి పెట్టాలి. చిన్న సమస్యలు కొన్ని సందర్భాల్లో తీవ్ర సమస్యగా మారుతాయి ఇలాంటి వాటిని ఆదిలోనే పరిష్కరించాలి అన్నారు. ఎన్నికల సమయంలో గతంలో ఎలాంటి సమస్యలు వచ్చాయి అనేది పరిశీలించుకుని పని చేయాలి. ప్రతి అంశంపై నిశిత పరిశీలన పెట్టాలి అని ఆదేశించారు. భౌతిక దాడుల జరగకుండా చూడాలి. పాత నేరస్తులు సమస్యలు సృష్టించే అవకాశం ఉన్న వ్యక్తులు రౌడీలు కేడీలను ముందస్తుగా బైండోవర్ చేయాలి, పాత నేరస్తులను, ట్రబుల్ మాంగర్స్ ను చెచ్చరించాలి అన్నారు. దొంగతనం ద్వారా పోయే డబ్బు కన్న సైబర్ మోసం ద్వారా పోయే డబ్బు ఎక్కువగా ఉంటుంది కొత్త తరహాలో నేరాలు జారుతున్నాయి, పోలీసులు కూడా కొత్త తరహాలో అలోసుచి నేరాలు జరగకుండా ప్రజలకు, విద్యార్థులకు సైబర్ మోసాలపై అవగాహన కల్పించాలి, ప్రజలతో మర్యాదగా మసులుకోవలి. సూర్యాపేట చాలా ప్రశాంతత కలిగిన జిల్లా, అక్రమ కార్యకలాపాల పై కటినంగా పని చేయాలి అన్నారు. పాఠశాలలు, కళాశాలల్లో విద్యార్థుల ను చైతన్య పరిచి రక్షణ కల్పించాలి. డ్రగ్స్ లాంటి వ్యసనాలకు లోనూ కాకుండా నిఘా ఉంచాలి, ఈవ్ టీజింగ్, ర్యాగింగ్ జరగకుండా విద్యాసంస్థల్లో కమిటీలు ఏర్పాటు చేయాలి. పిల్లల అక్రమ రవాణా జరగకుండా చూడాలి, బాలకార్మిక వ్యవస్థ ను సమూలంగా నిర్మూలించాలి, జిల్లా యంత్రాంగం వారితో సమన్వయంగా పని చేయాలి అనికోరారు.అనంతరం ఎస్పీ మాట్లాడుతూ ఆదేశాలను జిల్లాలో అమలు చేస్తామని ప్రోయాక్టివ్ గా పని చేస్తూ నేరాలను నివారించడంలో బాగా కృషి చేస్తామని తెలిపారు. రాబోవు స్థానిక సంస్థల ఎన్నికల్లో పటిష్టంగా పనిచేసే ప్రశాంత వాతావరణంలో ఎన్నికలు నిర్వహిస్తామని అన్నారు. ఈ కార్యక్రమం అదనపు ఎస్పి రవీందర్ రెడ్డి, ఏఆర్ అధనపు ఎస్పీ జనార్దన్ రెడ్డి, సూర్యాపేట డివిజన్ డిఎస్పీ ప్రసన్న కుమార్, కోదాడ డివిజన్ డిఎస్పీ శ్రీధర్ రెడ్డి, ఏ ఆర్ డి ఎస్పీ నరసింహ చారి, ఏఓ మంజు భార్గవి, డిసిఆర్బి ఇన్స్పెక్టర్ హరిబాబు, సిసిఎస్ ఇన్స్పెక్టర్ శివకుమార్, ఎస్బి ఇన్స్పెక్టర్ రంజిత్ రెడ్డి, సర్కిల్ ఇన్స్పెక్టర్లు రాజశేఖర్, వెంకటయ్య, నరసింహారావు, నాగేశ్వరరావు, చరమందరాజు, రామకృష్ణారెడ్డి, రజిత రెడ్డి, ఐటీ కోర్ ఆర్ఎస్ఐ రాజశేఖర్, సిబ్బంది ఉన్నారు.

# జులై 9 దేశవ్యాప్త సమ్మెను జయప్రదం చేసిన

- జేఏసీ కార్మిక సంఘాల ఐక్యవేదిక. నాయకులు
- ఐఎఫ్టియు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి,కందగట్ల సురేందర్





**కొత్తగూడెం ఆర్ సి జూలై 9 (తెలంగాణ పత్రిక) :**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కేంద్రంలో జేఏసీ.ఆధ్వర్యంలోభారీ ర్యాలీ, ధర్నా లో పాల్గొని మాట్లాడుతున్న సిపిఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా సహాయ కార్యదర్శి కొమరం సత్యనారాయణ, గ్లాబకు ( ఐ ఎఫ్ టి యు ) రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కందగట్ల సురేందర్,జేఏసీ ఆధ్వర్యంలో భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కేంద్రం లో దేశ వ్యాప్త సమ్మెను సంఘటిత. సంఘటిత అసంఘటిత 40 కోట్ల కార్మికులు. సమ్మెలో పాల్గొని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కార్మికులను 44 కార్మిక చట్టాలను4 లేబర్ కోడ్ లుగా మార్చి కార్మికులకు మోడీ తీరని ద్రోహం చేశారని ప్రసంగించారు.కార్మికులు సాధించుకున్న హక్కులను కేంద్ర ప్రభుత్వం హరించి వేస్తుందని. అన్నారు. హక్కులను కాలం రాయకుండా. ఉండాలంటే కేంద్ర ప్రభుత్వానికి చెంప పెట్టులాగా ఈ సమ్మెలో కార్మికులు పెద్ద ఎత్తున పాల్గొని విజయవంతం చేయాలని కోరారు.

ఈ కార్యక్రమంలో మహిళా సంఘం( పి ఓ డబ్ల్యు ) జిల్లా నాయకులు వీరమల్ల ఉమ మలుగురి సుగుణ, పి వై ఎల్, జిల్లా నాయకులు బానోత్ రాజేష్ తదితరులు పాల్గొన్నారు.

# ఉచిత గుండె, లివర్ వైద్య శిబిరానికి విశేష స్పందన





**వేములవాడ, జూలై, 09, తెలంగాణ పత్రిక :**వేములవాడ పట్టణంలోని ప్రముఖ ఎస్ ఆర్ ఆర్ హాస్పిటల్ యాజమాన్యం ఆధ్వర్యంలో మెడికవర్ హాస్పిటల్ కరీంనగర్ ,జైడస్ మెడికల్ కంపెనీ నిర్వహించిన ఉచిత గుండె మరియు లివర్ వైద్య శిబిరానికి పెద్ద సంఖ్యలో పట్టణ మరియు వివిధ గ్రామాల నుండి తరలివచ్చిన ప్రజలు.దాదాపు 200 కి పైగా మంది వారివారి ఆరోగ్య సమస్యలు తెలుసుకోవడం జరిగింది అని తెలిపారు.

ముఖ్యంగా గుండె మరియు లివర్ కి సంబంధించిన సమస్యలు అధునాతన పరికరాలతో పరీక్షించి, డాక్టర్ పర్యవేక్షంలో వారి సూచనలు తీసుకున్నారు.గుండె మరియు లివర్ సమస్యలు అధికంగా ఉన్నవారిని సంబంధించిన డాక్టర్ కి సంప్రదిం చవలసిందిగా తగు సూచన చేశారు. మందులతో తగ్గిపోయే సమస్యలకు సంబంధించిన ఔషధాలు మరియు తినవలసిన ఆహార పదార్థాలు హాస్పిటల్ సిబ్బంది వివరించారు.

ఈ సందర్భంగా హాస్పిటల్ యాజమాన్యం మాట్లాడుతూ. గత కొన్ని సంవత్సరాల నుండి ఎస్ ఆర్ ఆర్ హాస్పిటల్ ఆధ్వర్యంలో మెడికవర్ హాస్పిటల్ కరీంనగర్ మరియు జైడస్ మెడికల్ కంపెనీ సంయుక్తంగా పట్టణ మరియు పరిసరాలు ప్రాంత ప్రజల ఆరోగ్యం కోసం. సుదూర ప్రాంతాలకు వెళ్లాల్సిన అవసరం లేకుండా వేములవాడ పట్టణంలోని ఎస్ ఆర్ ఆర్ హాస్పిటల్ లోనే అధునాతన పరికరాలతో గుండె మరియు లివర్ పరీక్షలతోపాటు.కొన్ని సందర్భాలలో పేసెంట్ పరిస్థితిలను బట్టి వివిధ రకాల రక్త పరీక్షలు మరియు మూత్ర పరీక్షలు చేస్తూ ప్రజల కోసం ఆరోగ్య సేవలు అందిస్తున్నామని తెలిపారు.మా ఎస్ ఆర్ ఆర్ హాస్పిటల్ యాజమాన్యం ఇలాంటి కార్యక్రమాలు ఎప్పుడు చేసినా పెద్ద సంఖ్యలో ప్రజల నుండి మంచి స్పందన రావడం మరియు ప్రజలు వారి వారి ఆరోగ్య సమస్యలు తెలుసుకోవడం చాలా సంతోషంగా ఉంది అని తెలిపారు.

ముఖ్యంగా మెడికవర్ హాస్పిటల్ కరీంనగర్,జైడస్ మెడికల్ కంపెనీ యాజమాన్యానికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

# ఆధార్ తప్పుల సవరణకు గడువు పెంచి మండలాల వారీగా కేంద్రాలు ఏర్పాటు చేయాలి

- రాష్ట్ర మార్క్ ఫెడ్ మాజీ డైరెక్టర్ కొత్వాల




**కొత్తగూడెం ఆర్ సి జూలై 9 (తెలంగాణ పత్రిక ) :**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా.కలెక్టరేట్ లో ఆధార్ శిబిరాన్ని సందర్శించి అడిషనల్ కలెక్టర్ వేణుగోపాల్ ను కలిసి సమస్యలు వివరించిన కొత్వాల, ఆధార్ కార్డు లో ఉన్న తప్పుల సవరణకు గడువు పెంచాలని దరఖాస్తుదారులకు రవాణా ఇబ్బందులు కలగకుండా మండలాల వారీగా కేంద్రాలు ఏర్పాటు చేయాలని,పాల్వంచ కో-ఆపరేటివ్ సొసైటీ అధ్యక్షులు, రాష్ట్ర మార్క్ ఫెడ్ తాజా మాజీ డైరెక్టర్, డీసీఎంఎస్ తాజా మాజీ చైర్మన్ కొత్వాల శ్రీనివాసరావు, ఉన్నతాధికారులను కోరారు. ఈ మేరకు,బుధవారం, పాల్వంచలోని కలెక్టర్ కార్యాలయంలో జరుగుతున్న,ఆధార్ మెగా శిబిరాన్ని,కొత్వాల, సందర్శించారు. వందలాది మందిగా తరలివచ్చిన దరఖాస్తుదారులు పడుతున్న ఇబ్బందులను తెలుసుకున్నారు. అడిషనల్ కలెక్టర్ రెవిన్యూ డి వేణుగోపాల్, ను కలిసి సమస్యలను వివరించారు. ఈ సందర్భంగా,కొత్వాల, మాట్లాడుతూ కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు అమలు చేస్తున్న సంక్షేమ పథకాల అమలు కొరకు, విద్యాభ్యాసానికి, బ్యాంకులో ఖాతాలు తెరిచేందుకు ఆధార్ తప్పనిసరి అని అన్నారు. శిబిరంలో దరఖాస్తుదారులు ఆధార్ కార్డు లోని తప్పుల సవరణ, అడ్రస్ పేరు మార్పిడి, తల్లిదండ్రుల పేర్లు జోడించడం, వంటి సదుపాయాలను శిబిరంలో ఏర్పాటు చేశారని,కొత్వాల, అన్నారు. కొత్వాల వినతికి స్పందించిన అడిషనల్ కలెక్టర్(రెవిన్యూ) ఊహించని విధంగా వందలాదిమంది ఆధార్ కార్డుల సవరణకు వచ్చేస్తున్నారని సుదూర ప్రాంతాల నుండి వ్యయ ప్రయాసలతో శిబిరానికి వచ్చారని వారికి ఎవరి మండలాలలో వారు దరఖాస్తు చేసుకునేందుకు అవకాశం కల్పించాలని,కొత్వాల,,అడిషనల్ కలెక్టర్‌లి ను కోరారు, స్పందించిన అడిషనల్,కలెక్టర్ డి వేణుగోపాల్, మండలాల వారీగా శిబిరాలను ఏర్పాటు చేయనున్నట్లు ప్రకటించారు. ఈ కార్యక్రమంలో కొత్వాల తో పాటు పాల్వంచ మండల కాంగ్రెస్ అధ్యక్షులు కొండం వెంకన్న గౌడ్, కందుకూరి రాము, బిసి సంక్షేమ సంఘం నాయకులు కోదుమూరు సత్యనారాయణ, తదితరులు పాల్గొన్నారు.



# ఆర్ కృష్ణయ్య ను మర్యాదపూర్వకంగా కలిసిన

- జాతీయ బీసీ సంక్షేమ సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి కార్యదర్శి, భూపతి శ్రీనివాసరావు



**కొత్తగూడెం ఆర్ సి జూలై 9 (తెలంగాణ పత్రిక) :**కొత్తగూడెం:-హైదరాబాద్ నగరంలోని విద్యానగర్ జాతీయ బిసి సంక్షేమ సంఘం కార్యాలయంలో జాతీయ అధ్యక్షులు రాజ్యసభ సభ్యులు ఆర్ కృష్ణయ్య ను భూపతి శ్రీనివాసరావు భద్రాద్రి కొత్తగూడెం జాతీయ బీసీ సంక్షేమ సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి మర్యాదపూర్వకంగా కలిసి ఒక మొక్కను అందించడం జరిగింది ఈ సందర్భంగా ఆరు కృష్ణయ్య,మాట్లాడుతూ భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో బీసీ ఉద్యమాన్ని బలోపేతం చేయాలని బీసీలకు విద్యా ఉద్యోగ రాజకీయ రంగాలలో 42 శాతం రిజర్వేషన్ సాధించేవరకు పోరాటం చేయాలని తెలంగాణ రాష్ట్రంలో చదువుచున్న బీసీ విద్యార్థులకు ఫీజు రియంబర్స్మెంట్ బకాయిలు ప్రభుత్వం వెంటనే విడుదల చేసే విధంగా ఒత్తిడి పెంచాలని బీసీల హక్కుల కోసం ఉద్యమాన్ని ఉధృతం చేయాలని పిలుపునిచ్చారు అదేవిధంగా బీసీల హక్కుల కోసం చేసిన ఉద్యమం తీరుని భూపతి శ్రీనివాసరావు ఆర్ కృష్ణయ్య కి వివరించడం జరిగింది ఈ కార్యక్రమంలో మిగతా బీసీ సోదరులు పాల్గొన్నారు.

# సార్వత్రిక సమ్మెలో పాల్గొన్న గ్రామపంచాయతీ సిబ్బంది



**పరకాల నియోజకవర్గం జులై 09 తెలంగాణ పత్రిక :**కార్మికుల హక్కుల సాధన కోసమే నేడు దేశవ్యాప్తంగా సార్వత్రిక సమ్మె బందును పాటిస్తున్నారు. ఈ సందర్భంగా సమ్మెలో పాల్గొన్న ఎలుకుర్తి హవేలీ పంచాయతీ సిబ్బంది కేంద్ర ప్రభుత్వం వెంటనే నాలుగు లేబర్ కోడ్స్‌ను రద్దు చేయాలని డిమాండ్ చేశారు. కార్మికులందరికీ కనీస వేతనం రూ.26,000, పెన్షన్ రూ.9000గా నిర్ణయించాలన్నారు. కార్యక్రమంలో కారోబార్ శంకర్ సాంబయ్య సారయ్య రమేష్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# గాంధీభవన్ లో ఉమ్మడి ఖమ్మం జిల్లా ఇంచార్జ్ లతో వంశీ చంద్ రెడ్డి సమావేశం

- హాజరైన టీపీసీసీ ప్రధాన కార్యదర్శి నాగా సీతారాములు



**కొత్తగూడెం ఆర్ సి జూలై 9 (తెలంగాణ పత్రిక ) :** కొత్తగూడెం:-హైదరాబాద్ ( ) ఇటీవల ఉమ్మడి ఖమ్మం జిల్లా కాంగ్రెస్ పార్టీ ఇంచార్జిగా నియమితులైన సీడబ్ల్యూసీ సభ్యుడు వంశీ చంద్ రెడ్డి గాంధీభవన్ లో ఉమ్మడి ఖమ్మం జిల్లా ఇంచార్జ్ లతో సమావేశమాయ్యారు. ఈ సందర్భంగా రాబోయే రోజుల్లో జరగనున్న ,పార్టీ కార్యక్రమాలు, స్థానిక ఎన్నికల వ్యూహాలను చర్చించారు. ఈ సందర్భంగా వంశీచంద్ రెడ్డి ని మర్యాద పూర్వకంగా శాలువాతో సన్మానం చేశారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి, మాజీ ఎమ్మెల్సీ పోట్ల నాగేశ్వరావు, డాక్టర్ పి.శ్రావణ్ కుమార్ రెడ్డి, ప్రమోద్ కుమార్, శ్రీనివాసరావు, నాగాసీతారాములు, చకిలం రాజేశ్వరరావు, దాదా రవీందర్, పీసరి మైపాల్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# ఇసుక లారీల రాకపోకలతో రెడ్డిపల్లి లో ధ్వంసం అవుతున్న ప్రధాన రహదారి

- మూలమలుపు వద్ద ఓ(ౖెను తలపిస్తున్న రోడ్డు మార్గం



**వీణవంక ప్రతినిధి,జులై 9( తెలంగాణ పత్రిక) :** వీణవంక మండలం రెడ్డిపల్లి గ్రామం వద్ద హిమ్మత్ నగర్, కొండపాక, పోతిరెడ్డిపల్లి గ్రామాలకు వెళ్లే మార్గం మూలమలుపు వద్ద, జమ్మికుంటబి కరీంనగర్ కు వెళ్లే ప్రధాన రహదారిపై రోడ్డు ధ్వంసమై, ఓ(ౖెను తలపిస్తుంది. మండలంలోని కొండపాక, పోతిరెడ్డిపల్లి గ్రామాలలో ప్రభుత్వ ఇసుకరీచులు ఏర్పాటు చేయగా, ఇసుక రీచ్ లో నుండి ప్రభుత్వ నిబంధనలను బేకాతరు చేస్తూ, ఇసుక క్వారీ యజమానులు, అధికారులతో కుమ్మక్కై, అధిక బరువుతో ఇసుక లారీలు రోడ్డు వెంట వెళ్లడం వల్లే, అధిక బరువును తట్టుకోలేక ప్రధాన రహదారి ధ్వంసమై, ఓ(ౖెను తలపిస్తుందని గ్రామస్తులు వాపోతున్నారు. జమ్మికుంట- కరీంనగర్ ప్రధాన రహదారిపై రెడ్డిపల్లి ఎల్లమ్మ గుడి వద్ద చెక్ పోస్ట్ ఏర్పాటు చేసిన ప్రయోజనం లేదని, వర్షం పడినప్పుడల్లా భారీ గుంత లో వర్షపు నీరు చేరి,ఓ(ౖెను తలపిస్తుందని, వరద నీరు చేరడంతో గుంత లోతు తెలియక, వాహనాలు అదుపుతప్పి, ప్రమాదాల బారిన పడుతున్నారని, ప్రభుత్వ అధికారులు, రోడ్డు భద్రతాధికారులు వెంటనే మేల్కొని, తాత్కాలిక మరమ్మతులు చేపట్టాలని, హెచ్చరికల బోర్డులను ఏర్పాటు చేయాలని, ఇసుక లారీల బరువుపై నియంత్రణలు చేపట్టాలని, వాహనదారులు, ప్రయాణికులు, గ్రామస్తులు కోరుతున్నారు.

# ఇందిరా మహిళ స్వశక్తి సంఘాల సంబరాలు



**తెలంగాణ పత్రిక జూలై 9 దండేపల్లి :**దండేపల్లి మండలంలో నంబాల గ్రామపంచాయతీ కార్యాలయంలో ఇందిరమ్మ మహిళ స్వశక్తి సంఘం సంబరాలు నిర్వహించారు. మహిళా సంఘాల సీసీ కొమురవెల్లి బుధవారం మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం ఇందిరమ్మ స్వశక్తి బస్సు సబ్సిడీ ,వడ్డీ లేని రుణం ,శ్రీనిధి ఇన్సూరెన్స్, ఎంటర్ప్రైజెస్ ,పర్టికుల పెంపకం ,పాల కేంద్రం, బేకరీలు అందజేసినందుకు ప్రభుత్వానికి ధన్యవాదాలు తెలిపారు . ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు సీసీ కొమురవెల్లి హెల్త్ డిపార్ట్మెంట్ కృష్ణవేణి, మాజీ సర్పంచ్ గోపతి పుష్పలత వివో అంజలి పెట్టం కళ్యాణి రాయ మల్లమ్మ గ్రామ సంఘ సభ్యురాలు తదితరులు పాల్గొన్నారు.

# అక్రమంగా ఇసుక తరలిస్తున్న లారీ పట్టివేత




**బోథ్, జులై 9,తెలంగాణ పత్రిక :**బోథ్ మండల కేంద్రంలో అక్రమంగా ఇసుకను తరలిస్తున్న లారీ 3115 అనే నెంబర్ గల వాహనంను బుధవారం పట్టుకున్నట్లు ఎస్సై ప్రవీణ్ తెలిపారు.ఈ సందర్బంగా అక్రంగా ఇసుక దందా చేస్తున్న వ్యాపారులకు హెచ్చరించారు. ఎవరైనా అక్రమంగా ఇసుకను అమ్మడంవంటి పనులు చేస్తే వారి పై కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు.

RNI No. APTEL/2008/23088
TELANGANA PATRIKA TELUGU DAILY
తెలుగు దిన పత్రిక
నిజం మా విజన్
Epaper.Telanganapatrika.in

## అంబేద్కర్ సెంటర్ లోమంత్రి సీతక్క జన్మదిన వేడుకలు



**నర్సంపేట జులై 09 తెలంగాణ పత్రిక** :నర్సంపేట పట్టణం యందు బుధవారం రోజు 9 జులై 2025 బుధవారం రోజున అంబేద్కర్ సెంటర్ కూడలియందు జనగాం లక్ష్మణ్ ఆధ్వర్యంలో మంత్రి ధనసరి సీతక్క జన్మదిన వేడుకలు నిర్వహించగా మన ప్రియతమ నాయకురాలు బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి మన్యంపులి అడవి తల్లి ముద్దుబిడ్డ ఆదివాసుల ఆడబిడ్డ మన అందరి అక్క సీతక్క.. జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు కేక్ కట్ చేసి సీతక్క ఆరోగ్యంగా సుఖ సంతోషంగా ఉండాలని ప్రజాసేవకు అంకితమై కలకాలాలు సేవ చేయాలని మేము ప్రత్యేకంగా కోరడం జరిగింది. ఈ కార్యక్రమంలో భారీ కేకలు కట్ చేసి సీతక్క కు శుభాకాంక్షలు తెలిపారు. ఇట్టి కార్యక్రమంలో పాల్గొన్న వారు జనగాం లక్ష్మణ్, వాసం కుమాం॑స్వామి ఈసం మధుసూదన్ మెరుగు శ్రీనివాస్ లక్ష్మీనారాయణ చుంచా లక్ష్మీనారాయణ హైమ ఇర్ప పుల్లమ్మ పోడెం రాణి మల్లెల రజిత చాట్ల నాగమణి తదితరులు పాల్గొన్నారు

## పోలీస్ షీ టీమ్ డ్రగ్స్ మరియు ఈవ్ టీజింగ్ పైన అవగాహన కార్యక్రమం




**తెలంగాణ పత్రిక /ఆసిఫాబాద్ జిల్లా ప్రతినిధి** :ఆసిఫాబాద్ మండల కేంద్రం లోని ఆశ్రమ బాలుర ఉన్నత పాఠశాలలో ఈరోజు ఆసిఫాబాద్ షీ టీమ్ అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా షీ టీం సభ్యులు మాట్లాడుతూ.విద్యార్థినులు కు ఈవ్ టీజింగ్,సోషల్ మీడియా వేధింపులు, మహిళల అక్రమ రవాణా, బాల్యవివాహాలు, బాల కార్మికులు , గుడ్ టచ్, బ్యాడ్ టచ్, సైబర్ క్రైమ్స్, వంటి వాటిపై షీ టీం సభ్యులు స్వప్న,రజని,దినేష్ లు వివరించారు. ముఖ్యఅతిథిగా ఎస్సై సతీష్ గారు పాల్గొని మహిళలు విద్యార్థులు సామాజిక మాధ్యమాలైన ఫేస్బుక్,వాట్సప్,ఇంస్టాగ్రామ్ వినియోగంలో జాగ్రత్తలు వహించాలని ఫోటోలు, వీడియోలు పోస్ట్ చేసే సమయంలో వ్యక్తిగత భద్రతకు సంబంధించిన చర్యలు తీసుకోవాలని సూచించారు. గంజాయి పండించిన, సేవించిన,వివరాలు తెలిసినా వెంటనే పోలీసులను సంప్రదించాలని అట్టి వివరాలు తెలిపిన వారి వివరాలు గోప్యంగా ఉంచబడతాయని తెలిపారు. ఎవరైనా మహిళలు విద్యార్థులు పిల్లలు వేధింపులకు గురి అయినట్లయితే, లేదా ఇతర ఎవరైనా వేధింపులకు గురి అయినట్లు తెలిస్తే, గమనిస్తే పోలీసుల సంప్రదించాలని, ఆసిఫాబాద్ షీ టీమ్ నెంబర్ 8712670564, లేదా డయల్ 100 కు సమాచారం అందించాలని తెలిపారుఈ కార్యక్రమంలో సతీష్ ఆసిఫాబాద్ టౌన్, పాఠశాల హెడ్మాస్టర్ . కర్నూ , పాఠశాల అధ్యాపకులు షీ టీం సిబ్బంది స్వప్న రజిని దినేష్ పాల్గొన్నారు.

## కొత్తగూడెం ముత్తుట్ మిని ఫైనాన్సర్స్ గోల్డ్ లోన్ ఆధ్వర్యంలో విద్యార్థులకు స్కూల్ బ్యాగులు పంపిణి



**భద్రాద్రి కొత్తగూడెం ప్రతినిధి జూలై 9 (తెలంగాణ పత్రిక) :** లక్ష్మీదేవిపల్లి : కొత్తగూడెం ముత్తుట్ మిని ఫైనాన్సర్స్ గోల్డ్ లోన్ ఆధ్వర్యంలో ముత్తుట్ మిని ఫైనాన్సర్స్ గోల్డ్ లోన్ తెలంగాణ స్టేట్ హెడ్ ఎన్. మదన్ రాజ్, జోనల్ మేనేజర్ ఎస్. నవీన్ కుమార్ సహకారతో బుధవారం లక్ష్మీదే విపల్లి మండల పరిధి మోకాళ్ళగుంపు గ్రామం లోని పాఠశాల విద్యార్థులకు స్కూల్ బ్యాగులు, నోట్ పుస్తకాలు, గొడు గులు పంపిణీ చేసిన అనంతరం విద్యార్థులకు భోజనం ఏర్పాటు చేసారు. ఈ సందర్భంగా ముత్తుట్ మినీ ఫైనాన్స్ కొత్తగూడెం మేనేజర్ ఏనుముల సత్యనారాయణ మాట్లాడుతూ..నేటి బాలలే రేపటి పౌరులని అన్నారు. విద్యార్థులు బాగా చదివి ఉన్నత శిఖరాలకు చేరుకోవాలని, పాఠశాలకు, గ్రామానికి మంచి పేరు తీసుకు రావాలని కోరారు. ఈ కార్యక్రమంలో పాల్వంచ ముత్తుట్ మిని ఫైనాన్స్ గోల్డ్ లోన్ మేనేజర్ రమేష్, సిబ్బంది నజీమ్, ఉదయభాస్కర్, సౌమ్య, స్వరూప రాణి, రజిని, పాఠశాల ప్రధానోపాధ్యాయులు జి. భీమారావు, ఉపాధ్యాయులు హీరాలాల్, మోహన్ రావు తదితరులు పాల్గొన్నారు

## జర్నలిస్టు ప్రసాద్ కు ఘన నివాళి




**రాజన్న సిరిసిల్ల జిల్లా తెలంగాణ పత్రిక జులై 09 :**సిరిసిల్ల నియోజకవర్గ టీవీ9 రిపోర్టర్ గర్దాస్ ప్రసాద్ కు తెలంగాణ యూనియన్ ఆఫ్ వర్కింగ్ జర్నలిస్టుల సంఘం రాజన్న సిరిసిల్ల జిల్లా కమిటీ, టెంజు ఆధ్వర్యంలో సిరిసిల్ల పట్టణంలో బుధవారం ఘనంగా నివాళులర్పించారు. మృతుడు గర్దాస్ ప్రసాద్ చిత్రపటానికి పూలమాలలు వేసి రెండు నిమిషాలు మౌనం పాటించి శ్రద్ధాంజలి ఘటించారు. ఈ సందర్భంగా మృతుడి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి సంతాపాన్ని వ్యక్తం చేశారు. అనంతరం టియుడబ్ల్యూజే 143 జిల్లా అధ్యక్షులు లాయక్ పాషా, టెమ్జు అధ్యక్షులు ఇరుకుల ప్రవీణ్ మాట్లాడుతూ...గర్దాస్ ప్రసాద్ మరణం జర్నలిస్టు సమాజానికి తీరని లోటు అన్నారు. కడు పేదరికంతో కొట్టుమిట్టాడుతున్న ప్రసాద్ కుటుంబ సభ్యులకు తెలంగాణ యూనియన్ ఆఫ్ వర్కింగ్ జర్నలిస్టుల సంఘం అండగా ఉంటుందని భరోసా కల్పించారు. రాష్ట్ర ప్రభుత్వం తరఫున మృతుని కుటుంబానికి ఆర్థిక సహాయం అందజేసి డబుల్ బెడ్ రూమ్ ను మంజూరు చేయాలని వారు కోరారు. మీడియా అకాడమీ నుండి మృతుని కుటుంబ సభ్యులకు సహాయ సహకార అందేలా యూనియన్ ప్రతినిధులు కృషి చేస్తారన్నారు.ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శులు సామల గట్టు మహమ్మద్ అజీమ్ లతోపాటు, సీనియర్ పాత్రికేయులు రాపల్లి సంతోష్ , సుకుమార్, పర్కల ప్రవీణ్, ప్రసాద్ రెడ్డి, తంగల్లపల్లి ప్రెస్ క్లబ్ అధ్యక్షుడు వెంగల శ్రీనివాస్, మోర శ్రీకాంత్ , రెడ్డి రాజశేఖర్, గద గోని సాగర్, మధు, పెద్ద సంఖ్యలో జర్నలిస్టులు పాల్గొన్నారు

## లక్ష్మణ చందా మండలంలో కలెక్టర్ ఆకస్మిక తనిఖీలు

- తనిఖీలో బయటపడ్డ శిథిల వ్యవస్థలో ఉన్న లక్ష్మణ చందా ప్రాథమిక పాఠశాల భవనాలు

సంబంధిత అధికారులకు వెంటనే ఆదేశాలు ఇచ్చిన కలెక్టర్ అభిలాష అభినవ్


Lr No. 22/2025 Dt: 06/07/2025

To
Sri. Sayanna, HM
MPPS Laxmanachanda
Mdl: Laxmanachanda

From:
MEO (FAC),
Laxmanachanda.

Mandal Educational Officer
Laxmanchanda (Mdl.)
Dist: Nirmal

**నిర్మల్ జిల్లా:- ప్రతినిధి జులై 9 తెలంగాణ పత్రిక :** లక్ష్మణ చందా మండల కేంద్రంలోని ప్రాథమిక పాఠశాల భవనాలను పరిశీలించిన జిల్లా కలెక్టర్ పిల్లలకు ఉన్న అపాయలను గుర్తించి వెంటనే స్పందించి డిఈఓ, ఎంఈఓ, ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయులకు, కాంప్లెక్స్ అధికారి, తదితర విద్యా సిబ్బందికి, విద్యార్థులకు అవసరమైన వసతులను సత్వరమే సమకూర్చితామని ప్రాథమిక పాఠశాలకు అవసరమైనటువంటి తరగతి గదులు నేడు నిర్మించి ఉన్న షటిల్ కోర్టును తరగతి గదులుగా వాడుకోమని ఎంఈఓ,కాంప్లెక్స్ హెచ్ఎం, డీఈవో, లకు నోటీసు జారీ చేసినారు ఇకమీదట పాఠశాల సమయం అయిపోయినాక ఉదయం లేదా సాయంత్రం ఆ యొక్క ఆవరణలోకి గోడ దూకి వచ్చి అక్కడ ఎవరైనా ఆటలు లేదా అసాంఘిక కార్యకలాపాలు చేసిన తాళాలు పగలగొట్టిన వారిపై చట్టరీత్యా తగు చర్యలు తీసుకుంటామని మండల సంబంధిత విద్యాధికారులు వెల్లడించారు

## రాష్ట్ర రోడ్లు, భవనాల శాఖ మంత్రి తో భేటీ అయిన ఎల్లారెడ్డి ఎమ్మెల్యే మదన్ మోహన్

**కామారెడ్డి ,జూలై 9,(తెలంగాణ పత్రిక జిల్లా ప్రతినిధి) :**

కామారెడ్డి జిల్లా ఎల్లారెడ్డి నియోజకవర్గం తెలంగాణ సెక్రటేరియట్లో తెలంగాణ రాష్ట్ర రోడ్లు భవనాల శాఖ మంత్రివర్యులు శ్రీ కోమటిరెడ్డి వెంకటరెడ్డి తో స్థానిక ఎమ్మెల్యే మదన్ మోహన్ ప్రత్యేకంగా భేటీ అయ్యారు.ఈ సమావేశంలో ఎల్లారెడ్డి నియోజకవర్గానికి సంబంధించి పెండింగ్లో ఉన్న నూతన రోడ్ల నిర్మాణానికి అవసరమైన నిధులు వెంటనే మంజూరు చేయాలని ఎమ్మెల్యే గారు మంత్రి ని వినతి చేశారు. ఎమ్మెల్యే అభ్యర్థనకు మంత్రి సానుకూలంగా స్పందిస్తూ 250 కోట్ల నిధులను మంజూరు చేయడానికి అంగీకరించారు అవసరమైన ఫైల్ రిపోర్టులను వెంటనే సిద్ధం చేసి ప్రతిపాదనలు పంపించాలని ఉన్నతాధికారులను ఆదేశించారు.అంతేకాకుండా, తెలంగాణ ప్రభుత్వం కొత్తగా హ్యామ్ (హైబ్రిడ్ యన్యుటీ మోడల్)లో నిర్మించబోయే 12వేల కిలోమీటర్ల రోడ్ల అభివృద్ధి ప్రాజెక్టులో ఎల్లారెడ్డి నియోజకవర్గంలోని రోడ్లను చేర్చాలని అలాగే కరీంనగర్ కామారెడ్డి ఎల్లారెడ్డి రోడ్డును నేషనల్ హైవే గా గుర్తించాలనిఎమ్మెల్యే విజ్ఞప్తి చేశారు.ఎమ్మెల్యే మదన్ మోహన్ మంత్రి ని కోరిన బ్రిడ్జి నిర్మాణ వివరాలు: గాంధారి



నిజాంసాగర్ రోడ్ లింగంపల్లి లింగంపేట గాంధారి రోడ్ మోతే, గుర్జాల్ గాంధారి తిప్పారంలింగంపేట గాంధారి రోడ్ మోతే, గుర్జాల లింగంపేట గాంధారి రోడ్ మోతే, గుర్జాల్ లింగంపేట గాంధారి రోడ్ మోతే, గుర్జాల ఎల్లారెడ్డి గండివేట్ వెల్లుట్లకరీంనగర్ కామారెడ్డి ఎల్లారెడ్డి రోడ్కరీంనగర్ కామారెడ్డి ఎల్లారెడ్డి రోడ్తాడ్వాయి టేక్రియాల్ తాడ్వాయి టేక్రియాల్లింగంపేట పోల్కంపేట్ రోడ్ ఎమ్మెల్యే కోరిన రోడ్ల విస్తరణ (సింగిల్ నుంచి డబుల్ రోడ్)గాంధారి నిజాంసాగర్ సింగిల్ రోడ్ నుండి డబుల్ రోడతాడ్వాయి టేక్రియాల్ సింగిల్ రోడ్ నుండి డబుల్ రోడ్మాల్తుమేద గాంధారి మెంగారం సింగిల్ రోడ్ నుండి డబుల్ రోడ ఎల్లారెడ్డి గండివేట్ వెల్లుట్ల సింగిల్ రోడ్ నుండి డబుల్ రోడలింగంపేట గాంధారి నల్లమడుగు, రామలక్ష్మణ్ పల్లి సింగిల్ రోడ్ నుండి డబుల్ రోడ్హ్యామ్ మోడల్లో పరిగణించవలసిన రోడ్ల వివరాలు కరీంనగర్ కామారెడ్డి ఎల్లారెడ్డి హైవే క్రింద అనుసంధానం చేయవలసిన రోడ్లు: కృష్ణాజివాడి, తాడ్వాయి, ఎర్రపహడ్, లింగంపల్లి, లింగంపేట, మెంగారం, కొట్టాల్, లక్ష్మాపూర్, హాజీపూర్, అడివి లింగాల, ఎల్లారెడ్డి. బాన్స్వాడ ఉప్పల్వాయి రోడ్. కామారెడ్డి తుంపల్లి రోడ్ రామారెడ్డి. బురురుగుపల్లి రాజం పెట్ క్రింద అనుసంధానం చేయవలసిన రోడ్లు: బస్వన్న పల్లి, అరగొండ, కొండాపూర్, ఎల్లారెడ్డి పల్లి, గుండారం, నడిమితండా, సిద్ధాపూర్.ఎమ్మెల్యే మదన్ మోహన్ నిరంతర ప్రయత్నాల వల్ల రాబోయే రోజుల్లో ఎల్లారెడ్డి నియోజకవర్గం రవాణా వ్యవస్థ మరింత అభివృద్ధి చెందనున్నది ప్రజల అవస రాలను దృష్టిలో ఉంచుకుని ఈ ప్రాజెక్టులు త్వరితగతిన పూర్తి చేయాలని మంత్రి గారు అధికారులకు స్పష్టమైన ఆదేశాలు ఇచ్చారు.

## రాష్ట్ర ఎస్సీ కార్పొరేషన్ చైర్మన్ కు వినతి పత్రం అందజేసిన

- ప్రభుత్వం క్యాబినెట్ సమావేశంలో ఏజెన్సీ ప్రాంత ఎస్సీ కులాల స్థానిక రిజర్వేషన్ పై ప్రస్తావించాలి
- ఏజెన్సీ ప్రాంతంలో తరతరాలుగా నివసిస్తున్న ఎస్సి కులాల తొలగించిన స్థానిక రిజర్వేషన్ అమలు చేయాలని
- షెడ్యూల్ కులాల హక్కుల పోరాట సమితి వ్యవస్థాపక అధ్యక్షులు బొమ్మరి శ్రీనివాస్ మాదిగ

**కొత్తగూడెం ఆర్ సి జూలై 9 (తెలంగాణ పత్రిక ) :**. భద్రాద్రి కొత్తగూడెం జిల్లా.షెడ్యూల్డ్ కులాల హక్కుల పోరాట సమితి వ్యవస్థాపక అధ్యక్షులు బొమ్మెర శ్రీనివాస్ ఆధ్వర్యంలో మంగళవారం ఎస్సీ కార్పొరేషన్ చైర్మన్ నగరి ప్రీతంను



హైదరాబాదులో కలిసి వినతి పత్రం అందజేసిమాట్లాడారు. తెలంగాణ రాష్ట్రం ఏర్పడ్డాక ఏజెన్సీ ప్రాంతం ఎస్సీ కులాల స్థానిక రిజర్వేషన్ జెడ్పిటిసి, ఎంపీటీసీ రిజర్వేషన్లు గత బిఆర్ఎస్ ప్రభుత్వంలో జనరల్ లో కలపడం వల్ల ఎస్సీ కులాలకు అన్యాయం జరిగిందని కాంగ్రెస్ ప్రభుత్వం 2025 స్థానిక ఎన్నికల్లో ఏజెన్సీ ప్రాంత ఎస్సి కులాల స్థానిక రిజర్వేషన్ అమలు చేసే విధంగా రేపు జరగబోయే క్యాబినెట్ సమావేశంలో ప్రభుత్వం నిర్ణయం తీసుకోవాలని తెలియజేశారు. 2023 న జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడితే ఏజెన్సీ ప్రాంత ఎస్సి కులాల సమస్య పరిష్కరిస్తామని తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి హామీ ఇచ్చారని ఆ హామీని అమలు చేయాలని డిమాండ్ చేశారు.ఈ సందర్భంగా షెడ్యూల్డ్ కులాలు హక్కుల పోరాట సమితి రాష్ట్ర నాయకులు రజిని అంబేద్కర్, లీగల్ అడ్వైజర్ మల్లన్న,నంద్రు నరసింహారావు,మైసయ్య,కే శంకర్రావు,బలవంతపు సంపత్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## మున్నూరు కాపు ఆధ్వర్యంలో ఘనంగా మహంకాళి అమ్మ బోనాలు

- పిల్లా జెల్లా పాడిపంటను సల్లంగా చూడాలని మొక్కులు

**గంభీరావుపేట తెలంగాణ పత్రిక జులై 9 :**రాజన్న సిరిసిల్ల జిల్లా గంభీరావుపేట మండల కేంద్రంలో బుధవారం రోజున మున్నూరు కాపు కుల బాంధవులు శ్రీ మహంకాళి దేవికి బోనాలు సమర్పించారు ప్రతి సంవత్సరం మున్నూరు కాపు కుల బాంధవులు సమృద్ధిగా కులవాలని పిల్లా జెల్లా,,,, పాడిపంటను,,సల్లంగా చూడాలని కోరుతూ మొక్కులు చెల్లించుకుంటారు ఈరోజు కూడా ప్రతి ఇంటి నుండి బోనాన్ని ఎత్తి మండల కేంద్రంలోని ప్రధాన వీధుల గుండా డప్పు చప్పులతో పోతురాజుల విన్యాసాలతో శివసత్తుల పూనకాలాతో ఊరేగింపుగా మహంకాళి దేవాలయం వరకు చేరుకొని మొక్కులు చెల్లించుకున్నారు ఈ బోనాల ఊరేగింపు కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన మున్నూరు కాపు సంఘం జిల్లా



అధ్యక్షులు బొప్ప దేవయ్య, జిల్లా ప్రచార కార్యదర్శి బండారి బాల్



రెడ్డి, ఎల్లారెడ్డిపేట మండల అధ్యక్షులు నంది కిషన్ లను మున్నూరు కాపు మండల అధ్యక్షులు కూర సురేష్ శాలువా కప్పి సన్మానించారు ఈ కార్యక్రమంలో ఆలయ అర్చకులు శ్రీనివాస్, రాజు, మాజీ జడ్పీటీసీ మల్లుగారి నర్సాగౌడ్ తోపాటు మున్నూరు కాపు కుల బాంధవులు తదితరులు పాల్గొన్నారు

## ఆయిల్ పామ్ సాగుకు ప్రభుత్వం 90 శాతం రాయితీ కలెక్టర్ పి ప్రావీణ్య, పంట మార్పిడిని ప్రోత్సహిస్తూ, మూడు రెట్లు అధిక దిగుబడి కలిగించే బహువార్షిక



**తెలంగాణ పత్రిక ప్రతినిధి బాబు రావు జూలై 09సంగారెడ్డి జిల్లా** :ఆయిల్ పామ్ సాగుకు ప్రభుత్వం 90 శాతం రాయితీ కలెక్టర్ పి ప్రావీణ్య, పంట మార్పిడిని ప్రోత్సహిస్తూ, మూడు రెట్లు అధిక దిగుబడి కలిగించే బహువార్షిక వాణిజ్య పంట అయిన ఆయిల్



పామ్ సాగుకు రాష్ట్ర ప్రభుత్వం 90 శాతం రాయితీ కల్పిస్తోందని జిల్లా కలెక్టర్ పి ప్రావీణ్య తెలిపారు . బుధవారం సంగారెడ్డి జిల్లా , జహీరాబాద్ మండలం, గోవిందపూర్ గ్రామంలోని రైతు నాగిశెట్టి రాథోడ్ పొలంలో జిల్లా ఉద్యానశాఖ మరియు పట్టు పరిశ్రమ శాఖ ఆధ్వర్యంలో మెగా ఆయిల్ పామ్ ప్లాంటేషన్ కార్యక్రమం నిర్వహించారు . ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా జిల్లా కలెక్టర్ పి. ప్రావీణ్య హాజరై మొక్కలను నాటారు ఈ సందర్భముగా జిల్లా కలెక్టర్ పి. ప్రావీణ్య మాట్లాడుతూ … ఆయిల్ పామ్ సాగుకు ప్రభుత్వం 90 శాతం రాయితీతో మొక్కలు, డ్రిప్ ఇరిగేషన్ పరికరాలు అందిస్తోందని తెలిపారు .అంతేగాక, మొదటి నాలుగు సంవత్సరాల పాటు అంతర పంటల సాగుకు గాను ప్రభుత్వం ప్రతి ఎకరానికి రూ.4200 ప్రోత్సాహకంగా అందిస్తోందని తెలిపారు . రైతులకు ఆర్థిక



భరోసా కల్పించడంతోపాటు, మొక్కలు పెరిగే కాలంలో ఖర్చులను తక్కువ చేస్తుందని అన్నారు . ఈ సంవత్సరం సంగారెడ్డి జిల్లాలో ఆయిల్ పామ్ విస్తరణకు 3750 ఎకరాల లక్ష్యం ప్రభుత్వం నిర్దేశించిందని, ఇప్పటికే జూన్ నెలలో 200 ఎకరాల్లో మొక్కల నాటుదల పూర్తి అయిందని జిల్లా అధికారులు తెలిపారు. ఆయిల్ పామ్ సాగుకు తగిన వాతావరణం, రైతులు పంట మార్పిడికి స్పందించి ఆయిల్ పామ్ పంటను స్వీకరిస్తే, దీర్ఘకాలికంగా స్థిరమైన ఆదాయాన్ని అందుకోవచ్చని కలెక్టర్ పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఉద్యాన మరియు పట్టు పరిశ్రమ అధికారి పి. సోమేశ్వరరావు, ఆర్డీవో రామిరెడ్డి, ఉద్యాన అధికారి పండరి, తహసీల్దార్ దశరథ్ , గోద్రెజ్ ఆగ్రోవేట్ సంస్థ ప్రతినిధులు కొండలరావు, వెంకటేశ్వర్లు, డ్రిప్ కంపెనీల ప్రతినిధులు, రైతులు పాల్గొన్నారు.

## కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు బడ కార్పొరేట్ సంస్థలకు కొమ్ముకాస్తున్నాయి

- పి ఓ డబ్ల్యు శ్రీ సంఘటన మహిళ అధ్యక్షురాలు మోడం శ్రీలత




**వరంగల్ జిల్లా జులై 09 తెలంగాణ పత్రిక :**అన్ని కార్మిక సంఘాల సార్వత్రిక సమ్మె పిలుపులో భాగంగా దుగ్గొండి మండలం గిర్నిబావి సెంటర్ లో కార్మిక సంఘాలు ఉమ్మడిగా పాల్గొని నిరసన కార్యక్రమాన్ని చేపట్టడం జరిగింది. ఈ యొక్క కార్యక్రమంలో వివో డబ్ల్యూ శ్రీ సంఘటన మహిళా




అధ్యక్షురాలు మోడమ్ శ్రీలత పాల్గొని క్రింది విధంగా మాట్లాడడం జరిగింది. కేంద్రంలో మోడీ, అమిత్ షా బీజేపీ ప్రభుత్వం కానీ, రాష్ట్రంలో రేవంత్ రెడ్డి కాంగ్రెస్ ప్రభుత్వం కానీ బడా కార్పొరేట్ సంస్థలకు కొమ్ముకాస్తూ, కార్మికుల యొక్క హక్కులను కాలరాస్తున్న మొండి వైఖరిని వ్యతిరేకిస్తూ, నాలుగు లేబర్ కోడలను వెంటనే రద్దు చేయాలని, నెలసరి వారి జీతం కనీసం 26,000 చెల్లించాలని, అందరికీ 9000 రూపాయలు కేటాయించాలని,282 జీవో ను రద్దు చేయాలని, 8 గంటల పని దినాలను కల్పించాలని,దున్నేవాడికే భూమి దక్కాలని, పంట కోల్పోయిన సందర్భంలో రుణాలను రద్దు చేయాలని,కోరుతూ ప్రభుత్వ సంస్థలను ప్రైవేటీకరణ చేయడం ఆపాలని, విద్య వైద్యం సామాన్య పేద ప్రజలకు అందుబాటులో ఉంచాలని. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల మండివైఖరిని మానుకోవాలని పలు విధాలుగా డిమాండ్స్ చేయడం జరిగింది. ఈ యొక్క కార్యక్రమంలో భూమా అశోక్, కడారి సురేష్, చిరంజీవి, కుమారస్వామి ,హమలి కార్మికుల నాయకులు గాదం రవి పోశాలు, అజయ్, రవికుమార్, చిరంజీవి, రాజేష్, రైతు కూలీ సంఘం జిల్లా నాయకుడు జక్కుల తిరుపతి తదితరులు పాల్గొన్నారు..

RNI No. APTEL/2008/23088
తెలంగాణ పత్రిక
TELANGANA PATRIKA TELUGU DAILY
తెలుగు దిన పత్రిక
నిజం మా విజన్
Epaper.Telanganapatrika.in



# ఘనంగా ఇంద్ర మహిళా శక్తి సంబరాలు

**బోథ్, జులై 09,తెలంగాణ పత్రిక :**ప్రతి నిరుపేద మహిళలను సంఘాలలో చేర్పించి వారి ఆర్థిక తోడ్పాటుకు కృషి చేయాలి. బోథ్ ఏపీఎం మాధవ్. ఇంద్ర మహిళా శక్తి సంబరాలలో భాగంగా రాష్ట్ర పేదరిక నిర్మూలన సంస్థ ముఖ్య కార్యనిర్వహణాధికారి దివ్య దేవరాజన్ జిల్లా గ్రామీణ అభివృద్ధి అధికారి రాథోడ్ రవీందర్ ఆదేశానుసారంగా బోథ్ మండల మహిళా సమాఖ్య కార్యాలయంలో ఇంద్ర మహిళ శక్తి సంబరాలలో భాగంగా ప్రత్యక్ష మండల సమాఖ్య సమావేశం ఏర్పాటు చేసి గత 2024 నుంచి 25 వరకు ఇంద్ర మహిళా శక్తి కార్యక్రమాల్లో అమలు చేసిన పథకాలపై చర్చించి ఈ ఏడాది 2025 26 సంవత్సరంలో ఇంద్రా మహిళా శక్తి కార్యక్రమంలో అమలు చేసి పథకాలపై విభజించడం జరిగిందని ఏపీఎం మాధవ్ అన్నారు . ఈ సందర్భంగా మాట్లాడుతూ 18 నుంచి 60 సంవత్సరాలు వయసు లోపల ఉన్న ప్రతి మహిళను సంఘాల్లో చేర్పించాలి. 65 సంవత్సరాలు దాటినా వృద్ధులకు 15 నుంచి 18 సంవత్సరాలలోపు ఉన్న కిషోర్ బాలికల నూతన సంఘాలు వికలాంగుల సంఘాలు ఏర్పాటు చేసి వారికి ఆర్థిక తోడ్పాటు అందించాలని అన్నారు. స్వయం సహాయక సంఘంలో ఉన్న ప్రతి మహిళలకు వయసుని బట్టి పి ఎం జె జి బి వై పి ఎం ఎస్ బి వై సంఘం సభ్యులు కుటుంబంలో అర్హత ఉన్న ప్రతి ఒక్కరికి ఈ ఇన్సూరెన్స్ పథకంలో చేర్పించి వారికి ఆర్థిక భద్రత కల్పించాలని అన్నారు. మహిళా సంఘాల కుటుంబంలో వారి పిల్లలు చదువుకొని నిరుద్యోగులుగా ఉంటే వారిని గుర్తించి ఆరిశెట్టి ద్వారా శిక్షణ ఇప్పించి వారికి ఉపాధి



కల్పించాలని అని అన్నారు. సంఘంలో ప్రతి సంఘానికి పుస్తక నిర్మాణ కోసం ఒక బుక్ కీపర్ని ఏర్పాటు చేసి వారి ద్వారా పుస్తక నిర్వహణ నిర్వహించుకోవాలని అన్నారు. బ్యాంకు రుణాలు సిఐఎఫ్ రుణాలు స్త్రీనిది రుణాలు తీసుకొని తిరిగి చెల్లించని మొండి సంఘాలను గుర్తించి మొండి బకాయిలను కట్టించి తిరిగి వారికి రుణాలు ఇప్పించాలని అన్నారు. ప్రతి గ్రామ సంఘంలో ప్రతి గ్రామ సంఘంలో ప్రతి గ్రామ సంఘంలో ఉన్న స్వయం సహాయక సంఘాలకు బ్యాంకు స్త్రీనిది నుంచి రుణాలు అందించి ఆర్థిక అభివృద్ధికి తోడ్పాటు అందించాలని అన్నారు. ప్రతి సంఘంలోని సభ్యురాలకు ఆదనపు ఆదాయం వచ్చే విధంగా ప్రణాళిక తయారు చేసుకొని ఆర్థికంగా అభివృద్ధి చెందాలని అన్నారు. ప్రతి సంఘం నెలకు రెండు సార్లు సమావేశాలు నిర్వహించి మొదటి సమావేశంలో లావాదేవీలకు రెండవ సమావేశంలో సామాజిక కార్యక్రమాలు పైన సమావేశం నిర్వహించుకోవాలని అన్నారు. ప్రతి సమావేశంలో మహిళా సంఘాల కోసం ప్రభుత్వం అమలు చేస్తున్న రుణబీమా ప్రమాద బీమా లపై చర్చించుకోవాలని అన్నారు ప్రతి సంఘ సభ్యురాలకు ఎంటర్ప్రైజ్ పైన ఇంద్ర మహిళా శక్తి కార్యక్రమం లో భాగంగా రాష్ట్ర పేదరిక నిర్మూలన సంస్థ అమలు చేస్తున్న ప్రతి పథకంపై మహిళా సంఘాలకు అవగాహన కల్పించాలని అన్నారు. ప్రతి ఒక్క వివో ఏ పి ఎమ్ ఎఫ్ కింద 40000 సీట్ క్యాపిటల్ పొందే విధంగా ప్రణాళిక తయారు చేయాలన్నారు. ప్రతి గ్రామంలో ప్రతి గ్రామంలో చదువురాని నిరక్షరాస్య మహిళలను గుర్తించి ఉల్లాస్ యాప్ లో అప్లోడ్ చేసి చదువు నేర్పి వారిని అక్షరాస్యులుగా తీర్చిదిద్దాలని అన్నారు. టాస్ లో భాగంగా తెలంగాణ ఓపెన్ స్కూల్ సొసైటీ ద్వారా ఎస్ఎస్సి ఇంటర్మీడియట్ కోర్సులకు 2025 26 సంవత్సరంలో రిజిస్ట్రేషన్ చేయించాలి ఆడిట్ అయిన గ్రామ సంఘాలకు రిటర్న్ సమర్పించి సిద్ధం చేయాలి పాఠశాల పిల్లలకు రెండు జతలు బట్టలు కుట్టి త్వరగా అందించాలి అని అన్నారు.

ఫుడ్ ప్రాసెసింగ్ ఇన్ఫ్రాస్ట్రక్చర్ వ్యాపారాలు చేసుకునే మహిళలకు పీఎం ఎఫ్ఎంఈ పిఎం ఈజీపి కింద రుణాల అందిస్తే 35% సబ్సిడీ అమౌంట్ లభిస్తుందని అన్నారు. ఈనెల తొమ్మిది నుంచి అన్ని గ్రామ సంఘాలలో సమావేశాలు నిర్వహించి ఇంద్రా మహిళా శక్తి కార్యక్రమాలు అమలుపై చర్చించి రాబోయే రోజులలో చేపట్టివే కార్యక్రమాలపై చర్చించాలని అన్నారు. ఇంద్ర మహిళా శక్తి కార్యక్రమాలు ఈ నెల 10 నుంచి 16 వరకు ఒక పండగ వాతావరణం లో నిర్వహించాలని గ్రామ సంఘాల ఓబీలకు వివోఏలకు కోరారు. ఈ కార్యక్రమంలో మండల సమైక్య ఓబీలు గ్రామ సంఘాల ఓబీలు సీసీలు వివో ఏలు కార్యాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు

# కేంద్ర ప్రభుత్వ పథకాలను సమర్థవంతంగా అమలు చేయాలి

■ పథకాల అమలులో పారదర్శకత అవసరం

ఎంపీ గోడం నగేష్









**నిర్మల్ జిల్లా:-ప్రతినిధి జూలై 9 తెలంగాణ పత్రిక :** కేంద్ర ప్రభుత్వ పథకాలను గ్రామీణ ప్రజలకు సమర్థవంతంగా అందించేలా అన్ని శాఖల అధికారులు సమన్వయంతో పని చేయాలనీ పార్లమెంట్ సభ్యులు గోడం నగేష్ అన్నారు. బుధవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో నిర్వహించిన ఆదిలాబాద్ పార్లమెంటరీ నియోజకవర్గానికి సంబంధించిన డిస్ట్రిక్ట్ డెవలప్మెంట్ కోఆర్డినేషన్ అండ్ మానిటరింగ్ కమిటీ (దిశా) సమావేశానికి ఎంపీ అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా ఎంపీ మాట్లాడుతూ, గ్రామీణాభివృద్ధికి, పేద ప్రజల అభ్యున్నతికి కేంద్ర ప్రభుత్వం అనేక అభివృద్ధి, సంక్షేమ పథకాలు అమలు చేస్తోందని, అవి పూర్తిస్థాయిలో పారదర్శకంగా అమలు చేయాలనీ స్పష్టం చేశారు. ఆర్టికల్ 275(1), కంప్రహెన్సివ్ కన్జర్వేషన్ అండ్ డెవలప్మెంట్ ప్రోగ్రామ్,మిషన్ ఫర్ ప్రొటీన్ చెయిన్,వంటి పథకాల కింద జిల్లాకు వచ్చిన నిధులను సద్వినియోగం చేయాలని ఆదేశించారు. జాతీయ ఉపాధి హామీ పథకం కింద అర్హులైన ప్రతి ఒక్కరికి జాబ్ కార్డులు జారీ చేయాలన్నారు. ప్రతి కూలికి వంద రోజుల పనిదినాలు కల్పించాలని అన్నారు. ఉపాధి హామీ పథకానికి అనుసంధానంగా జిల్లాలో చేపట్టిన రోడ్లు, గ్రామపంచాయతీ కార్యాలయాలు, అంగన్వాడీ కేంద్రాలు, డ్రైనేజీ కాలువల నిర్మాణాలు, అనుమతులు లభించిన వెంటనే పనులు ప్రారంభించాలనీ, నిధులను సమర్థవంతంగా వినియోగించి పనులు వేగంగా పూర్తిచేయాలనీ స్పష్టం చేశారు. అన్ని ఇంజినీరింగ్ శాఖలు, ఇతర సంబంధిత శాఖలతో సమన్వయంతో అభివృద్ధి పనులను ముందుకు తీసుకెళ్లాలని సూచించారు. అధికారులంతా ప్రతి పనిని స్వయంగా తనిఖీ చేసి, పనులన్నింటినీ పారదర్శకంగా, నాణ్యతతో పూర్తిచేయాలని, అభివృద్ధి కార్యక్రమాల అమలుకు ప్రణాళికాబద్ధంగా, సమగ్రంగా కృషి చేయాలని ఆయన పేర్కొన్నారు. ప్రధానమంత్రి అమృత్ 2.0, పీఎం కిసాన్ సమ్మాన్ యోజన, పీఎం శ్రీ పథకాలకు గుణాత్మకంగా అమలు చేయాలన్నారు. పట్టణ ప్రాంతాలకు త్రాగునీటి సరఫరా కోసం చేపట్టిన నీటి ట్యాంకుల నిర్మాణాన్ని వేగవంతం చేయాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. ప్రధానమంత్రి కిసాన్ సమ్మాన్ యోజన పథకానికి జిల్లాలో అర్హత కలిగిన రైతులందరికీ తప్పనిసరిగా నమోదు ప్రక్రియను పూర్తి చేయాలని, పథకానికి అర్హత కలిగిన ప్రతి రైతుకు లబ్ధి అందేలా వ్యవస్థను పటిష్టంగా అమలు చేయాలని ఆదేశించారు. అలాగే రైతులకు అవసరమైన ఎరువులు సమయానికి అందుబాటులో ఉండేలా చర్యలు తీసుకోవాలని, ఎట్టి పరిస్థితుల్లోనూ ఎరువుల కొరత తలెత్తకూడదని, వ్యవసాయ శాఖ సమన్వయంతో ముందస్తు చర్యలు తీసుకోవాలని సూచించారు. విద్యాశాఖలో పీఎం శ్రీ పథకం కింద ఎంపికైన పాఠశాలల్లో సైన్స్ ల్యాబ్‌లు, అదనపు తరగతి గదుల నిర్మాణం చేపట్టాలని, విద్యారంగ అభివృద్ధికి అధిక ప్రాధాన్యత ఇవ్వాలని ఎంపీ పేర్కొన్నారు. కేంద్ర ప్రభుత్వం అందించే అన్ని రకాల రుణాలు అర్హులైన ప్రతి ఒక్కరికి సమర్థవంతంగా అందేలా చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. వ్యవసాయ, విద్య, వైద్య, గిరిజన, పంచాయ తీరాజ్, గృహ నిర్మాణ, మున్సిపల్, సంక్షేమ తదితర శాఖల పరిధిలో కొనసాగుతున్న అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలు, అలాగే ప్రస్తుతం అమలులో ఉన్న ప్రభుత్వ పథకాల పురోగతిపై శాఖల వారీగా పథకాలు ఎలా అమలవుతున్నాయో సమీక్షించి, అధికారులకు ఎంపీ అవసరమైన సూచనలు చేశారు. పలువురు శాసనసభ్యులు మాట్లాడుతూ, కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అమలు చేస్తున్న పథకాలు ప్రజల వరకు సమర్థవంతంగా చేరేందుకు అమలు బాధ్యత అధికారులపై ఉన్నదని స్పష్టం చేశారు. అన్ని పథకాలు, అభివృద్ధి కార్యక్రమాలు పారదర్శకంగా, నిబంధనలకు అనుగుణంగా అమలయ్యేలా అధికారులు తగిన చర్యలు తీసుకోవాలని సూచించారు

అనంతరం జిల్లా అభిలాష అభినవ్ మాట్లాడుతూ, జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం కింద అర్హులైన ప్రతి ఒక్కరికి వంద రోజుల పని కల్పించేందుకు చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. జిల్లాలో మొత్తం 926 అంగన్వాడీ కేంద్రాలు ఉన్నాయని, ఇందులో 201 కేంద్రాలు ప్రభుత్వ భవనాల్లో, 367 ప్రైవేట్ భవనాల్లో, 358 పాఠశాల భవనాల్లో అనుబంధంగా నిర్వహించబడుతున్నాయని తెలిపారు. నూతనంగా 36 అంగన్వాడీ భవనాలు (ప్రతి మండలానికి 2 చొప్పున) నిర్మాణానికి అనుమతులు లభించాయని, ఇప్పటివరకు 20 భవన నిర్మాణాలు పూర్తి అయినాయని, మిగితా పనులు పురోగతిలో ఉన్నాయని తెలిపారు. మెప్మా ఆధ్వర్యంలో పట్టణ ప్రాంతాల్లో 600 మహిళా సంఘాలకు రూ.58 కోట్ల రుణాలు అందించామని తెలిపారు. గ్రామీణ ప్రాంతాల్లో 130 గ్రామపంచాయతీ భవనాల నిర్మాణానికి చర్యలు తీసుకుంటున్నామని, వాటిలో 36 భవనాలకు అనుమతులు మంజూరు అయినాయని తెలిపారు. ఇప్పటివరకు 10 భవనాల నిర్మాణం పూర్తయినట్లు చెప్పారు. ఈ భవనాల నిర్మాణానికి 1 కోటి 13 లక్షల నిధులను ఖర్చుచేయడం జరిగిందని వివరించారు. అలాగే జిల్లాలో రూ.47 కోట్ల వ్యయంతో సిసి రోడ్ల నిర్మాణం చేపట్టినట్టు చెప్పారు. అమృత్ 2.0 పథకం కింద 3 నీటి ట్యాంకుల నిర్మాణానికి అనుమతులు లభించాయని తెలిపారు. పీఎం శ్రీ పాఠశాలల్లో బోధన నైపుణ్యాలు మెరుగుపరచడం కోసం 11 పాఠశాలల్లో సైన్స్ ల్యాబ్‌లు, 29 పాఠశాలల్లో అదనపు తరగతి గదుల నిర్మాణానికి అనుమతులు లభించినట్లు తెలిపారు. అభివృద్ధిని కార్యక్రమాలను మరింత వేగవంతం చేసి ప్రజలకు మెరుగైన సేవలు అందించేందుకు చర్యలు తీసుకుంటున్నామని కలెక్టర్ వెల్లడించారు.

ఈ సమావేశంలో శాసనసభ్యులు ఏలేటి మహేశ్వర్ రెడ్డి (నిర్మల్), పవార్ రామారావు పటేల్ (ముధోల్), వెడ్మా బొజ్జు పటేల్ (ఖానాపూర్), అదనపు కలెక్టర్లు ఫైజాన్ అహ్మద్, కిషోర్ కుమార్, వివిధ శాఖల జిల్లా అధికారులు, ఆర్డీవోలు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

# ప్రతిఒక్క మహిళా స్వయం సహాయక సంఘాలలో చేరాలి

■ కార్పొరేటర్ రాగం నాగేందర్ యాదవ్





**శేర్లింగంపల్లి నియోజకవర్గం తెలంగాణ పత్రిక జూలై 9 :**శేరిలింగంపల్లి డివిజన్ లోగల కార్పొరేటర్ వార్డ్ కార్యాలయంలో వార్డ్ లెవెల్ స్వయం సహాయక సంఘాల వారి ప్రత్యేక సమావేశంలో శేరిలింగంపల్లి కార్పొరేటర్ రాగం నాగేందర్ యాదవ్ ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు. కార్పొరేటర్ మాట్లాడుతూ. ముఖ్యంగా స్వయం సహాయక సంఘాలకు రావాల్సిన వడ్డీ లేని రుణాలను 2023-2024 మరియు 2024-2025 సంవత్సరానికి గాను ప్రభుత్వం త్వరలో జమ చేయనున్నందున మహిళా సమైక్య సమావేశాలు ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. సర్కిల్ పరిధిలో మంజూరైనటువంటి వడ్డీ లేని రుణాల చెక్కులను త్వరలోనే నియోజకవర్గం వారీగా పంపిణీ కార్యక్రమం చేపడతామని అన్నారు. ప్రతిఒక్క మహిళా స్వయం సహాయక సంఘాలలో చేరి ప్రభుత్వం అందిస్తున్నటువంటి సంక్షేమ పథకాలతో పాటు ఆర్థికంగా ఎదగడానికి బ్యాంకుల ద్వారా రుణాల సదుపాయం పొంది అభివృద్ధి చెందాలని సూచించారు. ప్రతి నెల బ్యాంకు వారు నిర్ధారించిన సమయంలోపే రుణాలు చెల్లుంచుకోవాలని లేదంటే రుణాలకు అర్హత కోల్పోతారని సూచించారు. అనంతరం దోమల వలన కలిగే ఆరోగ్య సమస్యలపై తీసుకోవాల్సిన జాగ్రత్తలపై అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో డివిజన్ అధ్యక్షులు వీరేశం గౌడ్, ప్రాజెక్ట్ ఆఫీసర్ నాగమల్లేశ్వరి, కమ్యూనిటీ ఆర్గనైజర్ శ్రీకాంత్, శేరిలింగంపల్లి వార్డ్ లెవెల్ సమైక్య అధ్యక్షురాళ్లు, ఆర్ పి లు తదితరులు పాల్గొన్నారు.

# సైబర్ నేరాలపై అవగాహన కల్పించిన ఎస్ఐ వెంకటకృష్ణ

**తల్లాడ, (తెలంగాణ పత్రిక)జూలై9 :**తల్లాడ సైబర్ నేరాలపై తల్లాడ మండల ప్రజలకు అవగాహన కలిగి ఉండాలని ఎస్సై వెంకటకృష్ణ అన్నారు స్థానిక తల్లాడ లోని కార్మికులు. రైతుల తో పలు విషయాలపై అవగాహన కార్యక్రమం నిర్వహించి ఎస్ఐ మాట్లాడుతూ మొబైల్ ద్వారానే 80 శాతం సైబర్ నేరాలు జరుగుతున్నాయన్నారు పెరుగుతున్న
సాంకేతికతను ఆసరాగా చేసుకుని సైబర్ నేరాలకు కొందరు అక్రమాలకు పాల్పడుతున్నారని రైతులు తల్లాడ ప్రజలు విద్యార్థులు సైబర్ నేరాలపై అవగాహన పెంచుకొని
ఇటువంటి మోసాలకు మోసపోకూడదని తెలిపారు అనుమానితులు కాల్ చేస్తే బ్యాంకు వివరాలు తదితర విషయాలు తెలియజేయవద్దని అన్నారు ఫోన్లలో ఓటీపీ. పేటీఎం. ఫోన్ పే ఈ కేవైసీ పేరిట
అప్డేట్ వివరాలు అడిగితే
చెప్పకూడదన్నారు సైబర్ నేరాలకు గురైనప్పుడు 1930 టోల్ ఫ్రీ నెంబర్ కు వెంటనే డయల్ చేసి ఫిర్యాదు చేయాలని వివరించారు..







# మారుముల ప్రాంతమైన వెంకట చెరువు గ్రామంలో ఆరోగ్య శిబిరం



**చర్ల జులై 9 (తెలంగాణ పత్రిక) :**చర్ల మండలం పరిధిలో గల మారుమూల ప్రాంతమైన వెంకట చెరువు గ్రామంలో ఆరోగ్య శిబిరంను బుధవారం నిర్వహించారు. ఈ ఆరోగ్య శిబిరంలో 34 మందికి వైద్య సేవలు అందించారు. అనంతరం డాక్టర్ శ్రీధర్ గ్రామంలో ఉన్న గర్భిణీ స్త్రీలను, బాలింతలను సందర్శించి తగు జాగ్రత్తలు తెలియజేశారు. మారుమూల ప్రాంతాల్లో గల గ్రామాలల్లో మలేరియా వంటి వ్యాధులు విజృంభించే అవకాశం అధికంగా ఉన్నదని, ఆశాకార్యకర్తలు ఆరోగ్య సిబ్బంది గ్రామాన్ని తరచూ సందర్శించి, ప్రజలకు అవగాహన కల్పించాలని అన్నారు. అనారోగ్యంతో ఎవరైనా బాధపడుతుంటే వెంటనే ప్రభుత్వ హాస్పిటల్ కి వచ్చే విధంగా ప్రజలను ప్రోత్సహించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో మొబైల్ మెడికల్ ఆఫీసర్ డాక్టర్ సచిన్, హెల్త్ సూపర్వైజర్ రాంప్రసాద్, హెల్త్ అసిస్టెంట్ కొంద్రు నరసింహ, మొబైల్ స్టాప్ నర్స్ దీక్షిత పాల్గొన్నారు.

# సింగూరు గురుకులంలోన్యాయ అవగాహన సదస్సు

■ సంగారెడ్డి జిల్లా సివిల్ కోర్టు న్యాయ మూర్తి సౌజన్య



**పుల్కల్ జూలై10(తెలంగాణ పత్రిక) ప్రతినిధి.సింగూరు:** విద్యార్థుల్లో చట్టాలపై కనీస అవగాహన ఉండాలనీ, చట్టాలకు అనుగుణంగా భవిష్యత్తును నిర్మించు కోవాలని సంగారెడ్డి జిల్లా సివిల్ కోర్టు న్యాయ మూర్తి, మెజిస్ట్రేట్ సౌజన్య తెలిపారు. బుధవారం సింగూరు సాంఘీక సంక్షేమ గురుకుల పాఠశాలలో జరిగిన న్యాయ అవగాహన సదస్సులో సౌజన్య ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు. ప్రభుత్వ ఆధ్వర్యంలోని ఉచిత నిర్బంధ విద్యను బడి వయస్సు పిల్లలందరూ వినియోగించుకోవాలని, బాల కార్మికులుగా పని చేస్తే నేరమని అన్నారు. జువైనల్ చట్టం, బాల్య వివా హాల చట్టం, బి.యన్.యస్. చట్టం, పోక్సో చట్టం గురించి విద్యార్థులకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా జరిగిన కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్ గౌతమ్ ఆగమయ్య, సూపరిండెంట్ ఎం గంగాధర్, వైస్ ప్రిన్సిపాల్ శ్రీనివాసులు, న్యాయవాదులు సుధీర్ కుమార్, ఆర్ బాబు, ఏఎస్ఐ టీ వెంకటేశం, ఉపాధ్యాయ, ఉపాధ్యాయేతర సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# రేగా కాంతారావు మాతృమూర్తి మృతి పట్ల సంతాపం తెలిపిన కొత్తగూడెం మున్సిపల్ మాజీ చైర్ పర్సన్,కాపు సీతాలక్ష్మి



**కొత్తగూడెం ఆర్ సి జూలై 9 (తెలంగాణ పత్రిక) :** భద్రాద్రి కొత్తగూడెం జిల్లా.రేగా లక్ష్మీ నరసమ్మ అంత్యక్రియల్లో పాల్గొని సంతాపం వ్యక్తం చేసిన టీబీజీకేఎస్ రాష్ట్ర చీఫ్ జనరల్ సెక్రటరీ కాపుకృష్ణ, బీఆర్ఎస్ పార్టీ నాయకులు,బీఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు, పినపాక మాజీ ఎమ్మెల్యే రేగా కాంతారావు, మాతృమూర్తి రేగా లక్ష్మీ నరసమ్మ(90) బుధవారం మరణించారు. ఈ విషయం తెలుసుకున్న కొత్తగూడెం మున్సిపల్ మాజీ చైర్ పర్సన్ కాపు సీతాలక్ష్మి, టీబీజీకేఎస్ రాష్ట్ర చీఫ్ జనరల్ సెక్రటరీ కాపుకృష్ణ,తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. కరకగూడెం మండలం కుర్నపల్లి గ్రామానికి వెళ్లి రేగా లక్ష్మీ నరసమ్మ పార్థివదేహానికి పూలమాల సమర్పించి ఘన నివాళులు అర్పించారు. వారి అంత్యక్రియలో పాల్గొన్నారు. అనంతరం వారి కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రగాఢ సానుభూతిని సంతాపాన్ని తెలిపారు.ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ నాయకులు హుస్సేన్, ఖాజా భక్ష్, రామిళ్ళ మధు, పూర్ణచందర్, షణ్ముక్, నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

# అమ్మవారిని భక్తిశ్రద్ధలతో కొలిస్తే కోరిన కోర్కెలు నెరవేరుస్తుంద :జంపన ప్రతాప్



**సికింద్రాబాద్/కంటోన్మెంట్ జూలై 09 తెలంగాణ పత్రిక :**న్యూ బోయినపల్లి బాపూజీనగర్ బస్తిలోని శ్రీ దేవి నల్ల పోచమ్మ ఆలయం 15 వ వార్షి కోత్సవం బుధవారం ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా ఆలయంలో జరిగిన వివిధ పూజ కార్యక్రమంలో
ఆలయ ఛైర్మెన్, కంటో న్మెంట్ బోర్డు మాజీ ఉపాధ్యక్షులు జంపన ప్రతాప్ ముఖ్య అతిథిగా పాల్గొన్నారు.. ఆషాఢ మా సంలో అమ్మవారిని భక్తిశ్రద్ధలతో కొలిస్తే కోరిన కోర్కెలు నెరవేరుస్తుందని జంపన ప్రతాప్ తెలిపారు.

# ఇటుక బట్టీలకు అక్రమంగా మట్టి తోలకాలు



**(తెలంగాణ పత్రిక) జూన్9 :**కూసుమంచికూసుమంచి మండల కేంద్రంలో నాలుగు ఇటుక బట్టీల వ్యాపారస్తులు ఉండగా ఎటువంటి అనుమతులు లేకుండా గంగాదేవి చెరువు నుండి రాత్రి, పగలు తేడా లేకుండా నాలుగు జెసిపిలు, 40 ట్రాక్టర్లతో మట్టిని అక్రమంగా తోలుతున్నారు. దీంతో భూగర్భ జలాలు అడుగంటి పోవడంతో పాటు పర్యావరణానికి దెబ్బ లాంటి సంఘటనలో జరుగుతున్నాయి. వ్యాపారస్తులు, ఆఫీసర్ల అండదండలతో మూడు పువ్వులు ఆరు కాయలుగా వ్యాపారం కొనసాగిస్తు న్నారు. కూసుమంచి గ్రామస్తులు అడ్డుకున్న గాని సంబంధిత ఆఫీసర్లకు ముడుపులు ముట్టజెప్పి తమ మట్టితోలకాలను కొనసాగిస్తున్నారు. ఇప్పటికైనా సంబంధిత జల వనరుల శాఖ అధికారులు చర్యలు తీసుకోవాలని కూసుమంచి గ్రామస్తులు కోరుతున్నారు. ఇట్టి విషయంపై జల వనరుల శాఖ డిఈ రత్నకుమారిని వివరణ కోరగా ఇటుక బట్టి వ్యాపారులకు ఎటువంటి అనుమతులు ఇవ్వలేదని ఆమె తెలిపారు.

# మేడిపల్లి నూతన ఎస్ఐ గా మాడ శ్రీధర్ రెడ్డి బాధ్యతలు స్వీకరణ



**మేడిపల్లి తెలంగాణ పత్రిక జూలై 9 :**జగిత్యాల జిల్లా మేడిపల్లి మండల పోలీస్ స్టేషన్ సబ్ ఇన్స్పెక్టర్ గా మాడ శ్రీధర్ రెడ్డి బుధవారం బాధ్యతలు స్వీకరించారు. ఎస్ఐ గా పదవి బాధ్యతలు స్వీకరించిన సందర్భంగా స్టేషన్ సిబ్బంది శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా నూతన ఎస్ఐ మాట్లాడుతూ ప్రజలకు నిరంతరం అందుబాటులో ఉంటూ, శాంతి భద్రతలను మెరుగుపరిచేందుకు కృషి చేస్తానని, అందుకు సహకరించాలని ప్రజలను కోరారు. అలాగే అసాంఘిక, చట్టవ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడేవారిపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

తెలంగాణ పత్రిక
TELANGANA PATRIKA TELUGU DAILY
తెలుగు దిన పత్రిక
నిజం మా నిజం



## సీతారామచంద్ర స్వామి దేవస్థానం ఈవో రమాదేవి పై దాడిచేసిన వారిపై చర్యలు తీసుకోవాలి



**చర్ల జులై 9 ( తెలంగాణ పత్రిక) :**భారతీయ జనతా పార్టీ జిల్లా కౌన్సిలర్ నెంబర్ బాబా పాహిమ్ అధ్యక్షతన చర్ల మండల కార్యాలయంలో సమావేశం ఏర్పాటు చేసారు. ఈ మండల అధ్యక్షులు నూప రమేష్ మాట్లాడుతూ భద్రాచలం సీతారామచంద్ర స్వామి దేవాలయం కార్యనిర్వహణాధికారి రమాదేవి పై పురుషోత్త పట్టణంలో దేవస్థానం భూమిలో కొంతమంది ఆక్రమణదారులు, అరాచకవాదులు కలిసి చేసిన భౌతిక దాడి హేయమైన చర్యఅని ఆయన అన్నారు. ఈ దాడిని ఖండిస్తూ ఎవరైతే ఈ దాడికి పాల్పడ్డారో వారిని కఠినంగా శిక్షించాలని ప్రభుత్వాన్ని ఓ ప్రకటనతో కోరారు. గతంలో కూడా ఈవో రమాదేవి, ఆలయ సిబ్బందిపై దాడికి పాల్పడ్డారని ఇలాంటి దాడిని తీవ్రంగా ఖండిస్తున్నామని కావున వెంటనే ఈ చర్యలు పాల్పడిన అరాచకవాదులను శిక్షించాలని అన్నారు. రమాదేవి ఆరోగ్యంపై తక్షణమే మెరుగైన వైద్యం అందించా లని ప్రభుత్వాన్ని కోరుతున్నామన్నారు. ఈ కార్యక్రమంలో ప్రధాన కార్యదర్శి ఇర్పా సుబ్బారావు, కార్యదర్శిలు ముత్తవరపు శ్రీనివాసు, చారి విశ్వనాథం తదితరులు పాల్గొన్నారు.

## ఉత్సాహంగా ఇందిరా మహిళ శక్తి సంబరాలు



**ఎల్లారెడ్డి, జులై9(తెలంగాణ పత్రిక):** మహిళా సంఘాల సభ్యులకు ఆర్థికంగా బలోపేతం చేయడానికి ప్రభుత్వం అనేక సంక్షేమ పథకాలు అమలు చేస్తుందని సదాశివనగర్ మండల ఐకెపి ఎపిఎం రాజారెడ్డి అన్నారు.బుధవారం మండలం లోని అడ్లూర్ ఎల్లారెడ్డి గ్రామంలో ఇందిరా మహిళా శక్తి సంబరాల కార్యక్రమాన్ని నిర్వహించారు.ఈ సందర్భంగా మాట్లాడుతూ...ప్రభుత్వం మహిళా సంఘాలకు వడ్డీ లేని రుణాలు,సంఘంలో ఉన్న సభ్యురాలు ప్రమాదవశాత్తు చనిపోతే ప్రమాద బీమా,రుణ బీమా వర్తింపజేస్తోందన్నారు.ఇందిరా మహిళా శక్తి క్యాంటీన్లు,సోలార్ పవర్ ప్లాంట్‌లు ఏర్పాటు,పెట్రోల్ పంపులు నిర్వాహణ,చేపల పెంపకం,పెరిటి కోళ్ల పెంపకం,పాల డైరీ ఏర్పాటుకు ప్రోత్సహిస్తూ మహిళల ఆర్థికాభివృద్ధికి చర్యలు తీసుకుంటామని తెలిపారు.సంఘాల్లో నమోదు కాని మహిళలను గుర్తించి వారిని సంఘాలలో చేర్పించడం జరిగిందని అన్నారు.మండలంలో అవకాశం ఉన్నచోట్ల క్యాంటీన్లు,
పాఠశాల మరమ్మత్తులు, విద్యార్థులకు పాఠశాల స్కూల్ డ్రెస్ కుట్టడం వంటి పనులు మహిళా సంఘాలకు ఇచ్చి వారిని ఆర్థికంగా ప్రోత్సహిస్తున్నమన్నారు.ఈ కార్యక్రమంలో సిసి లింగం,గ్రామ మహిళా సమైక్య సభ్యులు పాల్గొన్నారు.

## ప్రతి వ్యక్తి తప్పకుండ ఒక మొక్క నాటాలి

### నర్సరీ లో పెంచిన మొక్కలను పరిశీలించిన ఎమ్మెల్యే మట్టా దంపతులు

**సత్తుపల్లి, జులై 09, (తెలంగాణ పత్రిక) :**పెనుబల్లి మండలం, మండలపాడు గ్రామం లో వన మహోత్సవ కార్యక్రమం కోసం అటవీ శాఖ ఆధ్వర్యంలో నర్సరీ లో పెంచిన అన్ని రకాల మొక్కలను బుధవారం సత్తుపల్లి నియోజకవర్గ శాసనసభ్యులు డాక్టర్ మట్టా రాగమయి దయానంద్, రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు డాక్టర్ మట్టా దయానంద్ విజయ్ కుమార్ పరిశీలించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రతి వ్యక్తి తప్పకుండ ఒక మొక్క నాటాలి అని, మీ కుటుంబం లో ఏదైనా శుభ కార్యక్రమం రోజు తీపి గుర్తుగా లేదా చనిపోయిన వారిని గుర్తు చేసుకుంటూ వారి జ్ఞాపకార్థంగా మీ ఇంట్లో గాని పరిసర ప్రాంతాల్లో గాని అందరూ ఒక మొక్క నాటడం అలవాటు చేసుకోవాలని, ప్రకృతిని మనం కాపాడుకోవాలని అన్నారు. వన మహోత్సవ కార్యక్రమంలో ఈ సత్తుపల్లి నియోజకవర్గం లో అన్ని మండలాల్లో మీ గ్రామాల్లో, పట్టణాల్లో మొక్కలు నాటే కార్యక్రమం జరుగుతుందని తెలిపారు.



ఈ కార్యక్రమం లో ఏఫ్డివో, అటవీ శాఖ అధికారులు, పెనుబల్లి మండలం, మండల పాడు కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## రైతు సోదరులకు విత్తనాలు పంపిణి



**సత్తుపల్లి, జులై 09, (తెలంగాణ పత్రిక) :**వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలోసత్తుపల్లి పట్టణ ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో బుధవారం నిర్వహించిన జాతీయ ఆహార భద్రత పథకం కార్యక్రమంలో సత్తుపల్లి నియోజకవర్గ శాసనసభ్యులు డాక్టర్ మట్టా రాగమయి దయానంద్, రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు డాక్టర్ మట్టా దయానంద్ విజయ్ కుమార్ పాల్గొని రైతు సోదరులకు విత్తనాలు పంపిణి చేశారు. ఈ కార్యక్రమం లో సత్తుపల్లి ఎఎంసి చైర్మన్ దోమ ఆనంద్, సత్తుపల్లి పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు గాదె చెన్నారావు, ఏవో, ఏఈవో, సత్తుపల్లి కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## లబ్ధిదారులకు ఇందిరమ్మ ఇల్లు మంజూరు పట్టాలు పంపిణి



**సత్తుపల్లి, జులై 09, (తెలంగాణ పత్రిక) :**సత్తుపల్లి పట్టణంలో గల ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయం లో సత్తుపల్లి పట్టణం 17 వ వార్డుకు చెందిన లబ్ధిదారులకు సత్తుపల్లి నియోజకవర్గ శాసనసభ్యులు డాక్టర్ మట్టా రాగమయి దయానంద్, రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు డాక్టర్ మట్టా దయానంద్ విజయ్ కుమార్ బుధవారం ఇందిరమ్మ ఇల్లు మంజూరు పత్రాలు పంపిణి చేశారు. ఈ కార్యక్రమం లో సత్తుపల్లి ఎఎంసి చైర్మన్ దోమ ఆనంద్, సత్తుపల్లి పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు గాదె చెన్నారావు, సత్తుపల్లి కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## దోమకొండ తహసీల్దారు ఆఫీసు ముందు బిఎల్ టీయూ దర్న




**కామారెడ్డి , జులై 9 ,(తెలంగాణ పత్రిక జిల్లా ప్రతినిధి) :** జాతీయ సమ్మె లో భాగంగా ఈ రోజు బహుజన వామపక్ష కార్మిక సంఘాల జె,ఎ,సీ,ఇచ్చిన పిలుపు మేరకు బుధవారం తెలంగాణ బహుళ జన బీడీ కార్మిక సంఘం బిఎల్ టీయూ ఆధ్వర్యంలో కామారెడ్డి జిల్లా దోమకొండ తహసీల్దారు ఆఫీసు ముందు దర్నా చేసి వినతిపత్రం ఇవ్వడం జరిగింది,అనంతరం బిఎల్ టీయూ రాష్ట్ర నాయకులు, తెలంగాణ బహుళ జన బీడీ కార్మిక సంఘం బిఎల్ టీయూ రాష్ట్ర ఉపాధ్యక్షులు, నగరపు యెల్లయ్య మాట్లాడుతూ... కేంద్రం లో మోది ప్రభుత్వం నాలుగు లేబర్ కోడ్స్ తిసుకరవడం మూలంగా కార్మిక చట్టాలు యాజమాన్యం కు అనుకూలంగా ఉంటాయి, వీటిని తక్షణమే రద్దు చేయాలని, బీడీ పరిశ్రమ పై పెట్టి ఆంక్షలు ఎత్తి వేయాలని, జి,యస్,టీ,ని కోఫ్టా చట్టం ను రద్దు చేయాలని, కనీసవేతనం 26000/-ఇవ్వాలని,డిమాండ్ చేశారుఈ కార్యక్రమం లో బిఎల్ టీయూ నాయకులు, రాజశేఖర్, శంకర్,తదితరులు పాల్గొంటారు

# గంజాయి స్థావరాలపై పోలీసుల ఉక్కు పాదం

■ ముగ్గురు వ్యక్తులను అదుపులో తీసుకున్న పోలీస్ లు

**కల్లూరు, జులై 09, (తెలంగాణ పత్రిక) :**గంజాయి స్థావరాలపై కల్లూరు పోలీసులు ఉక్కు పాదం మోపారు. ఏసిపి రఘు తెలిపిన వివరాల ప్రకారం ఈ నెల 8వ తేదీన మధ్యాహ్నం సమయంలో కల్లూరు ఎస్సై హరిత ఆధ్వర్యంలో పెట్రోలింగ్ చేయగా లక్ష్మీపురం రోడ్ లో గల సొసైటీ బిల్డింగ్ వెనకాల చెరువు కట్ట వద్ద ముగ్గురు వ్యక్తులు అనుమాన స్పందనంగా ఉండి పోలీసు వారి సైరన్ విని ఒక్కసారిగా కంగారుపడి రెండు ద్విచక్ర వాహనాలపై పారిపోతుండగా పోలీసు వారు చౌకచక్యంగా వారిని వెంబడించి అదుపులో తీసుకున్నారు. ఈ ముగ్గురు వ్యక్తులు కల్లూరు మండలానికి చెందిన వ్యక్తులుగా గుర్తించారు. వీరు గత కొంతకాలం నుంచి గంజాయి సేవించుటతోపాటు ఒరిస్సా రాష్ట్రం నుంచి గంజాయిని కొనుగోలు చేసి కొంత మొత్తం వారు త్రాగటానికి ఉంచుకొని మిగతా దానిని గంజాయి కు అలవాటు పడి తోటి స్నేహితులకు పరిచయమైన వారికి చిన్న చిన్న ప్యాకెట్ల రూపంలో రూ 200 - 300 రూపాయలకు అమ్మేవారని వారు తెలిపారు. పట్టుబడిన వారిలో షేక్ హమీద్ కల్లూరు కి చెందిన వ్యక్తిగా,షేక్ అభిబ్ పాషా మణుగూరు చెందిన వ్యక్తి, మీడియం గోవింద్ మణుగూరు కి చెందిన వ్యక్తి వీరిని పోలీసులు అదుపులో తీసుకొని విచారించగా ఒరిస్సా రాష్ట్రం నుంచి మల్కనగిరి జిల్లా చెందిన కందుకూరు గ్రామంలో ఓ వ్యక్తి దగ్గర సుమారు కేజీ గంజాయి రూ 3500 రూపాయలకు కొనుగోలు చేసి వాటిని గంజాయి అలవాటు ఉన్న యువకులు విక్రయించడం జరుగుతుందని, గంజాయిని పెద్ద మొత్తంలో తెచ్చి అమ్మితే మంచి లాభాలు వస్తాయని గ్రహించి



10 రోజుల క్రితం ముగ్గురు వ్యక్తులు రెండు ద్విచక్ర వాహనాలపై ఒడిశా రాష్ట్రం వెళ్లి సుమారు నాలుగు కిలోల గంజాయి తెచ్చి దీనిలో షేక్ హమీద్ రెండు కిలోలు తీసుకోగా మిగిలిన ఇద్దరు వ్యక్తులు చెరో రెండు కిలోలు తీసుకునేవారు. దీనిలో హమీద్ వాటాగా వచ్చిన దానిని అతని వద్ద తరచుగా గంజాయి 19 మంది వ్యక్తులు తీసుకునేవారని తెలిపారు. వారిలో గడ్డం ప్రశాంత్ -వి. ఎం బంజార, శివ, రామకృష్ణ - టేకులపల్లి, బ్రహ్మ తేజ - వి.ఎం.బంజర, శ్రీకాంత్ - గంగాదేవి పాడు, హరి - వి. ఎం.బంజర, డి ఏ సాయి - వి. ఎం.బంజర, గుండ్ల శివ, బొట్టు చందు - గోపాలకుంట కల్లూరు, సుభాష్ అంబేద్కర్ నగర్ - కల్లూరు, విష్ణు ఎన్టీఆర్ నగర్ - తల్లాడ, కార్తీక్ హరి - తల్లాడ, వంగాల మణికంఠ - పుల్లయ్య బంజార, రఘు - అంజనాపురం - తల్లాడ, చింటూ, గోపి - వేంసూర్, ఆసిఫ్ - కల్లూరు వీరు 19 మంది వ్యక్తులు చిన్నచిన్న పేపర్లో పొట్లాలుగా చేసి రూ 300 ఒక్కొక్క ప్యాకెట్ చొప్పున అమ్మేవారిని. ఇంకా అమిత్ వద్ద కొంత గంజాయి మాత్రమే ఉంది అని, కల్లూరు పట్టణంలో డిమాండ్ ఎక్కువగా ఉందని హమీద్ ఈ విషయాన్ని మణుగూరు పట్టణానికి చెందిన హబీబ్ కు, గోవింద కు తెలపగా. వారు ఇంకా అరకిలో పైనే గంజాయి ఉందని హమీద్ తెలిపారు. ఆ వ్యక్తి దానిని కల్లూరు తెస్తే ఇక్కడ వెంటనే అమ్మి వచ్చిన డబ్బులతో మరల ఒరిస్సా వెళ్లి కొనుగోలు చేయొచ్చు అని వారు ముగ్గురు మాట్లాడుకున్నారు. దీనికి ఒప్పుకున్న మణుగూరు పట్టణానికి చెందిన ఇద్దరు వ్యక్తులు వద్ద మిగిలి ఉన్న గంజాయిని తీసుకొని ద్విచక్ర వాహనంపై ఉదయం కల్లూరు కి రాగా హమీద్ ద్విచక్ర వాహనంపై కల్లూరు గ్రామ శివారు యందు వారు ఎప్పుడు కలిసే ప్రాథమిక వ్యవసాయ సహకార పరిమితి సంఘ కార్యాలయం వెనక వేపు గల చెరువు కట్ట లక్ష్మీపురం రోడ్డు వద్దకు వచ్చి వారిని కలిసి వారి వద్ద నుండి గంజాయి తీసుకుందామని లోపే పోలీసు వారు పట్టుకున్నారని వారు తెలిపారు. దానితో పోలీసు వారు మధ్యవర్తులను పిలిచి పంచనామ ద్వారా ముగ్గురుని విచారించి వారి వద్ద నుండి 822 గ్రాముల గంజాయి సుమారు రూ 24600 వేల విలువైన గంజాయి మరియు రెండు ద్విచక్ర వాహనాలు మూడు సెల్ ఫోన్లు సీజ్ చేసాము అని వారు తెలిపారు. అలాగే ముద్దాయి హమీద్ నుంచి ఎవరైతే కొనుగోలు చేస్తున్నారు వారి కోసం సిఐ ముత్తు లింగయ్య, ఎస్ఐ హరిత ఆధ్వర్యంలో గాలింపు చేస్తామని తదుపరి ఏసిపి రఘు తెలిపారు.చెడు వ్యసనాలు బారిన పడ్డ మంచి భవిష్యత్తు పాడు చేసుకోవద్దని నిషేధిత గంజాయి డ్రగ్స్ అమ్మేవారి పట్ల చైతన్యముతో ఉండి పోలీసు వారికి సహకారం ఇవ్వాలని వారు తెలిపారు...

## నర్సంపేట పట్టణంలోనీ ప్రైవేటు పాఠశాలలో అధిక ఫీజులు తగ్గించాలి

■ ప్రైవేట్ పాఠశాలలో పుస్తకాల అమ్మకాలును నియంత్రించాలి

**నర్సంపేట జులై 09 తెలంగాణ పత్రిక :**నర్సంపేట ఎంఈఓ కి వినతి పత్రం అందజేసిన నర్సంపేట నియోజకవర్గం బిఆర్ఎస్వి కన్వీనర్ సదరం వినయ్,నర్సంపేట పట్టణ బిఆర్ఎస్వి అధ్యక్షులు దేవోజు హేమంత్..ఈ సందర్భంగా నర్సంపేట బిఆర్ఎస్వి కన్వీనర్ సదరం వినయ్ మాట్లాడుతూ...ప్రైవేటు పాఠశాలల్లో అధిక ఫీజులు వసూలు పుస్తకాల అమ్మకాలు చేస్తున్న పాఠశాలలను గుర్తించి వాటిని అరికట్టాలిని. నర్సంపేటలో పుట్టగొడుగుల్లా పుట్టుకొచ్చిన ప్రైవేట్ స్కూల్స్



వాటి నుండి కో బ్రాంచ్ గా ఇతర స్కూల్స్ నియమించుకొని పేద విద్యార్థుల నుండి అధిక మొత్తంలో ఫీజులను వసూలు చేస్తూ ఆర్జెస్ట్ విద్యార్థుల భవిష్యత్తుతో చెలగాటం ఆడుతూ..ప్రైవేట్ స్కూల్లో కనీస వసతులు లేక కనీస సౌకర్యాలు లేక సరైన ఫ్యాకల్టీ లేక సరైన ఆట గ్రౌండ్ లేక ఫైర్ సేఫ్టీ లేక ..ఫిట్నెస్ లేని బస్సులను నడుపుతూ.. విద్యార్థులు పాఠ్య పుస్తకాలు,య ూనిఫామ్ లు పాఠశాలలోనే కొనాలని అధిక మొత్తంలో డబ్బులు వసూలు చేస్తూ.. విద్యను వ్యాపారంగా చేస్తూ సామాన్య ప్రజలను మోసగిస్తున్న పరిస్థితి నర్సంపేటలో నెలకొంది అని అన్నారు..కాబట్టి ఇలాంటి విషయాలను ఎంఈఓ గుర్తించి విద్యార్థులకు న్యాయం చేయాల్సిందిగా డిమాండ్ చేశారు..ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్వి నాయకులు కొలిపాక రవితేజ ,శ్యామ్ సుందర్ తదితరులు పాల్గొన్నారు..

# పెండింగ్ బిల్లులను మంజూరు చేయాలి

**రాయికల్ జూలై 9(తెలంగాణ ప్రతిక):** ఉపాధ్యాయులకు సంబంధించి ఏడాదిగా పెండింగ్లో ఉన్న అన్ని బిల్లులను ప్రభుత్వం విడుదల చేయాలని తెలంగాణ ప్రాంత ఉపాధ్యాయ సంఘం రాష్ట్ర బాధ్యులు ఎలిగేటి రాజేంద్ర ప్రసాద్ డిమాండ్ చేశారు. రాయికల్ పట్టణం తోపాటు మండలం లోని కిష్టంపేట అల్లీపూర్ ఆలూరు తాట్లవాయి భూపతి పూర్ తదితర గ్రామాల్లోని పాఠశాలల్లో బుధవారం తపస్ సభ్యత్వ అభియాన్ కార్యక్రమం నిర్వహించారు ఈ సందర్భంగా తపస్ జిల్లా ప్రధానకార్యదర్శి బోయినపల్లి ప్రసాద్ రావు మాట్లాడుతూ , మెడికల్ రీయింబర్స్మెంట్ బిల్లులు, ఉద్యోగం ఉపాధ్యాయులకు ఆరోగ్య భద్రత కార్డులు అందించాలని కోరారు. తపస్ నాయకులు మాట్లాడుతూ జీపీఎఫ్ పార్ట్ ఫైనల్, లోన్లు, సరెండర్ లీవ్ బిల్లు టీజీఐఎల్సీ లోన్లు, రిటైర్మెంట్ బెనిఫిట్లతో పాటు




పెండింగ్లో ఉన్న నాలుగు డీఏలను వెంటనే మంజూరు చేయాలని కోరారు. ప్రస్తుతం జరుగనున్న పదోన్నతుల ప్రక్రియ లో మొదట గెజి టెడ్ ప్రధానోపాధ్యాయులను బదిలీ చేసిన, తరువాత ప్రమోషన్లు ఇవ్వాలన్నారు. పీఎస్ హెచ్ఎం ప్రమోషన్లలో బీఈడీ, డీఈడీలలో కామన్ సీనియార్టీ ఆధారంగా ప్రమోషన్లు ఇవ్వాలన్నారు. ఈ కార్యక్రమంలో తపస్ జిల్లా ఉపాధ్యక్షులు చెరుకు మహేశ్వర శర్మ మండల శాఖ అధ్యక్షులు కొండూరి రజనీకాంత్ ప్రధాన కార్యదర్శి రాచర్ల శ్రీనివాస్, జిల్లా కార్యదర్శి మాదాసు ప్రదీప్ కుమార్ తదితరులు పాల్గొన్నారు

# విద్యార్థులను సొంత పిల్లల్లాగా భావించాలి

■ మెనూ ప్రకారం మధ్యాహ్న భోజనం అందించాలని ఉపాధ్యాయులను ఆదేశించిన కలెక్టర్

**సిద్దిపేట జిల్లా ప్రతినిధి, జూలై 09 (తెలంగాణ పత్రిక):** నేను ఒకప్పుడు టీచరునే... విద్యార్థులను సొంత పిల్లల్లాగా భావించి విద్యాబుద్ధులు నేర్పాలని, మెనూ ప్రకారం మధ్యాహ్న భోజనం అందించి ఆరోగ్యంగా ఎదిగేలా చూడాలని జిల్లా కలెక్టర్ కే. హేమావతి ఉపాధ్యాయులకు సూచించారు. బుధవారం జిల్లా కలెక్టర్ తొగుట జడ్పీ హైస్కూల్ ను కలెక్టర్ సందర్శించారు మధ్యాహ్న భోజనం పరిశీలించారు. మెనూ ప్రకారం కాకుండా ఒక కూర మరియు గుడ్డు మాత్రమే ఉండడంతో ఆగ్రహం



వ్యక్తం చేసి వివరాలను డీఈఓ కు పంపించాలని ఎంపీడీవో శ్రీనివాస్ రెడ్డిని ఆదేశించారు. మధ్యాహ్నం భోజనం చేస్తున్న విద్యార్థులతో మాట్లాడి భోజనం రుచికరంగా ఉందా అని తెలుసుకున్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ పిల్లలు ఆరోగ్యంగా ఎదిగేందుకు ప్రభుత్వం రోజువారి మెనూను మధ్యాహ్న భోజనం కోసం రూపొందించిందని, నేను మళ్ళీ వస్తానని మెనూ ప్రకారం భోజనం లేకుంటే తీవ్ర పరిణామాలుంటాయని హెచ్చరించారు. అనంతరం తొగుట మండల కేంద్రంలో పర్యటించి ఇందిరమ్మ ఇళ్లకు మార్కింగ్ ను మరియు నిర్మాణ ప్రగతిని పరిశీలించారు.
ఈ సందర్భంగా కంకర, ఇసుక, సిమెంట్ అన్ని సమపాళ్లలో కలిపి పది కాలాలపాటు మన్నికగా ఉండేలా ఇళ్ల నిర్మాణాలను దగ్గర ఉండి కట్టించుకోవాలని లబ్ధిదారులకు సూచించారు. ఈ పర్యటనలో తొగుట తహసిల్దార్ శ్రీకాంత్, ఎంఈఓ నర్సయ్య, పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఉపేందర్ తదితరులు ఉన్నారు.

## వనమహోత్సవం కార్యక్రమాన్ని ప్రారంభించిన, మంత్రి తుమ్మల, ఎమ్మెల్యే కూనంనేని

■ పాల్గొన్న టీపీసీసీ జనరల్ సెక్రటరీ నాగా సీతారాములు

**కొత్తగూడెం ఆర్సి జూలై 9 (తెలంగాణ పత్రిక ) :** భద్రాద్రి కొత్తగూడెం జిల్లా.కొత్తగూడెం( )వనమహోత్సవం" కార్యక్రమ ప్రారంభోత్సవం సందర్భంగ రాష్ట్ర వ్యవసాయ, సహకార, మార్కెటింగ్ చేనేత శాఖ మంత్రి మంత్రి నాగేశ్వర రావు, కొత్తగూడెం శాసనసభ్యులు కూనంనేని సాంబశివరావు, టీపీసీసీ జనరల్ సెక్రటరీ నాగా సీతారాములు, జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్, జిల్లా ఎస్పీ రోహిత్ రాజు, ట్రైనీ కలెక్టర్ సౌరబ్ శర్మ, జిల్లా అటవీ శాఖ అధికారి కృష్ణ గౌడ్ ఆధ్వర్యంలో జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్ లక్ష్మిదేవిపల్లి మండలం అనిశెట్టిపల్లి ప్రాంతం జిల్లా పరిధిలోగల 110 ఎకరాలలో మొక్కలు నాటడం జరిగినది. ఈ సందర్భంగా వారు వారు మాట్లాడుతూ తెలంగాణ ప్రభుత్వం చేపట్టిన పచ్చదనం కోసం ప్రతిష్టాత్మకంగా మొదలుపెట్టిన



"వనమహోత్సవం" కార్యక్రమంలో పాల్గొన్న వ్యక్తి కాంగ్రెస్ పార్టీ నాయకులు. లాల్ సింగ్ నాయక్. భాగంగా అటవీ అధికారులు పచ్చదనం పెంపొందించడంలో ఎంతో కృషి చేస్తున్నారని, ప్రజలందరూ పెద్ద ఎత్తున మొక్కలు నాటే కార్యక్రమంలో పాల్గొనాలని పిలుపునిచ్చారు.

## సిఐటియు ఆధ్వర్యంలో సార్వత్రిక సమ్మె విజయవంతం

**కామారెడ్డి, జులై 9,( తెలంగాణ పత్రిక జిల్లా ప్రతినిధి) :**కార్మిక సంఘాల ఆధ్వర్యంలో చేపట్టిన దేశవ్యాప్త సార్వత్రిక సమ్మెలో భాగంగా కామారెడ్డి జిల్లా కేంద్రంలో సిఐటియు ఆధ్వర్యంలో మున్సిపల్ కార్యాలయం నుండి కొత్త బస్టాండ్ మీదుగా ర్యాలీ నిర్వహించి అనంతరం బహిరంగ సభ నిర్వహించారు. ఈ సభకి ముఖ్యఅతిథిగా సిఐటియు రాష్ట్ర నాయకులు పాలడుగు సుధాకర్ హాజరై మాట్లాడుతూకేంద్ర బిజెపి ప్రభుత్వం కార్మిక వ్యతిరేక విధానాలను అవలంబిస్తుందని దాన్లో భాగంగానే నాలుగు లేబర్ కోడ్ లను తెచ్చిందని అన్నారు రానున్న రోజుల్లో కార్మికులను ఉద్యోగులను ప్రభుత్వానికి యాజమాన్యానికి బానిసలుగా మార్చేందుకు ఈ కోడ్ లను తెచ్చారని వెంటనే రద్దు చేయాలని డిమాండ్ చేశారు. అదేవిధంగా కార్మికులకు రోజువారి పని దినం 12 గంటలకు పెంచాలని కేంద్ర ప్రభుత్వం చూస్తోందని అదే పద్ధతిలో రాష్ట్ర ప్రభుత్వం జీవో నెంబర్ 282 ను తీసుకువచ్చి రోజు పది గంటలు కార్మికులతో పని చేయించాలని చూస్తున్నారని పూర్తిగా కార్మికుల హక్కులు కాలరాయటమే అని అన్నారు. వెంటనే 8 గంటల పని దినాన్ని కార్మికులకు కొనసాగించాలని అదేవిధంగా కనీస వేతనం 26,000 ఇవ్వాలని డిమాండ్ చేశారు. కార్మిక సంక్షేమ బోర్డును ఏర్పాటు చేయాలని అన్నారు. బ్యాంకింగ్ రైల్వేస్ ఎల్ఐసి లను కార్పొరేట్ శక్తులకు నిర్ణయాన్ని వెంటనే వెనక్కి తీసుకోవాలని అన్నారు ఈ కార్యక్రమంలో సిఐటియు జిల్లా కన్వీనర్ కె చంద్రశేఖర్ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి కొత్త నరసింహులు, మున్సిపల్ యూనియన్ జిల్లా నాయకులు రాజనర్సు, దీవెన, ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి ముదాం అరుణ్, అంగన్వాడి వర్కర్స్ యూనియన్ జిల్లా అధ్యక్షులు బాబాయ్, ఆశా వర్కర్స్ జిల్లా కార్యదర్శి రాజశ్రీ, గ్రామపంచాయతీ యూనియన్ జిల్లా అధ్యక్షులు బాల నర్సు, మధ్యాహ్న భోజన కార్మిక సంఘం జిల్లా అధ్యక్షులు కిష్ట గౌడ్,
బీడీ వర్కర్స్ యూనియన్ నాయకులు సత్యం చంద్రమౌళి మెడికల్ రిప్స్ నాయకులు రవీంద్రాచారి ప్రేమ్ పెన్షనర్స్ అసోసియేషన్ విజయరామరాజు రవీందర్ తదితరులు పాల్గొన్నారు.

# రైతులకు నాణ్యమైన ఆయిల్ పామ్ మొక్కలు అందించాలి : ఉద్యాన శాఖ జెడి బాబు



**మునగాల - ప్రతినిధి, జూలై 9 (తెలంగాణ పత్రిక) :** జిల్లాలో ఆయిల్ పామ్ సాగు చేసే రైతులకు నాణ్యమైన మొక్కలను అందించాలని ఉద్యాన శాఖ రాష్ట్ర జాయింట్ డైరెక్టర్ బి బాబు అన్నారు. మునగాల మండలం మాధవరం గ్రామం ఉన్న పతంజలి ఆయిల్ పామ్ కంపెనీ వారి ఆధ్వర్యంలో పెంచుతున్న ఆయిల్ పామ్ నర్సిరి ని సందర్శించారు. ఆయిల్ పామ్ నర్సరికీ ఎక్కడి నుండి మొలకలు తెచ్చారాని వివరాలు అడిగి తెలుసుకున్నారు. మొక్కల పెంపకంలో తీసుకుంటున్న జాగ్రత్తలను, మెలుకువలు తదితర అంశాల పైన క్షుణం గా పరశీలించారు. నాణ్యత లేని మొక్కలను గుర్తించి నర్సరీ లోనే కాల్చి వేయాలని చెప్పారు. రైతులకు ఆరోగ్యా కరమైన, నాణ్యమైన, మొక్కలను సరఫరా చేసినట్టు అయితే మంచి దిగుబడులు సాధిస్తారని అన్నారు. మొక్కల పెంపకంలో అలసత్వం వహించకూడదని హెచ్చరించారు. ఈ కార్యక్రమం లో జిల్లా ఉద్యాన అధికారి తీగల నాగయ్య, సాంకేతిక ఉద్యాన అధికారి మహేష్, పతంజలి డిజిఎం యాదగిరి, మేనేజర్ జె హరీష్, నర్సరీ ఆఫీసర్ స్రవంతి, తదితరులు పాల్గొన్నారు.

## రాజాపేటలో బస్సు కోసం రాస్తారోకో, రోడ్డుపై బైఠాయింపు

- యాదగిరిగుట్ట డిఎం పై తీవ్రంగా మండిపడ్డ పుట్టగూడెం విద్యార్థులు



**యాదాద్రి భువనగిరి జిల్లా ప్రతినిధి జూలై 09 (తెలంగాణ పత్రిక) :** రాజాపేట మండల కేంద్రంలోని జాతిపిత మహాత్మా గాంధీ విగ్రహం కూడలి వద్ద బుధవారం సాయంత్రం పుట్టగూడెం గ్రామ విద్యార్థులు రోడ్డుపై బైఠాయించి రాస్తారోకో చేశారు.యాదగిరిగుట్ట డిఎం పూర్తిగా నిర్లక్ష్యం చేస్తూ చదువులకు ఆటంకం కలిగించే విధంగా బస్సులను కొనసాగించకపోవడంతో విద్యార్థులు తీవ్రంగా ఆగ్రహం వ్యక్తం చేశారు.కొద్దిసేపు రోడ్డుపై బైఠాయించి తమ నిరసన వ్యక్తం చేస్తూ యాదగిరిగుట్ట డిఎం కు వ్యతిరేకంగా నినాదాలు చేశారు. " డిఎం డౌన్ డౌన్"అంటూ ఆందోళన కొనసాగించారు. ఫోన్లో మాట్లాడుతూ సకాలంలో బస్సులు నడపకపోతే ఆందోళన తీవ్రతరం చేసున్నట్లు విద్యార్థులు డిఎం ను హెచ్చరించారు. మాజీ పుట్టగూడెం సర్పంచ్ మాలోతు దేవి రాములు నాయక్ డీఎమ్ తో ఫోన్లో మాట్లాడి బస్సులు సకాలంలో కొనసాగించాలని విద్యార్థులకు ఇబ్బందులు కలగకుండా చూడాలని విద్యాభ్యాసం సక్రమంగా సాగేలా చర్యలు తీసుకోవాలని కోరారు. ఫోన్లో హామీ ఇవ్వడంతో విద్యార్థులు ఆందోళన విరమించారు.

## నాణ్యమైన ఆహార పదార్థాలు వాడాలి

- జిల్లా అదనపు కలెక్టర్ గరిమా అగ్రవాల్





**సిద్దిపేట జిల్లా ప్రతినిధి , జూలై 09 (తెలంగాణ పత్రిక):** సిద్ధిపేట పట్టణంలోని పాత ఇస్లామియా కాలేజీలో కొనసాగుతున్న తెలంగాణ అల్పసంఖ్యాకుల బాలికల గురుకుల పాఠశాల మరియు జూనియర్ కళాశాలలను బుధవారం జిల్లా అదనపు కలెక్టర్ గరిమ అగ్రవాల్ బుధవారం ఆకస్మికంగ పరిశీలించారు. వంట గదిని స్టోర్ గదిని పరిశీలిస్తూ నాణ్యమైన ఆహార పదార్థాలు మాత్రమే వాడాలని, కాలం చెల్లిన పదార్థాలు వాడకూడదని హెచ్చరించారు. వంట సిబ్బందికి రుచికరంగా వండాలని ఆదేశించారు. తరగతి గదిలో విద్యార్థులతో మాట్లాడుతూ మీకు ఎలాంటి సమస్యలు ఉన్న అన్ని పరిష్కరిస్తానని మంచి వాతావరణంలో స్వేచ్ఛగా చదువుకుని ఉన్నత శిఖరాలు చేరుకోవాలని సూచించారు.అదనపు కలెక్టర్ వెంట మున్సిపల్ కమిషనర్ అశ్రిత్ కుమార్, ప్రిన్సిపల్ తదితరులు పాల్గొన్నారు.

## అసాంఘిక కార్యకలాపాలపై ప్రత్యేక నిఘా

- గంజాయి ఇతర మత్తుపదార్థాల నివారణ గురించి కోహెడ మండలంలో నార్కటిక్స్ డాగ్స్ తనిఖీలు
- కోహెడ ఎస్సై అభిలాష్



**హుస్నాబాద్, జులై 9 (తెలంగాణ పత్రిక) :** గంజాయి ఇతర మత్తుపదార్థాల పై పటిష్టమైన నిఘా ఏర్పాటు చేయడం జరిగిందని గంజాయి రహిత జిల్లా గురించి ప్రతి ఒక్కరూ సహకరించాలని కోహెడ ఎస్సై అభిలాష్ అన్నారు.యువత తాత్కాలిక ఆనందం కొరకు జీవితాలు నాశనం చేసుకోవద్దని ఆయన అన్నారు.కోహెడ మండల కేంద్రంలో కిరాణా షాపులలో టీ షాపులలో,పాన్ డబ్బాలు మరియు తదితర అనుమానాస్పద ప్రదేశాలలో డ్రగ్స్ ఇతర మత్తు పదార్థాల గురించి నార్కోటిక్ డాగ్స్ తో తనిఖీలు నిర్వహించడం జరిగిందని తెలిపారు. గంజాయి ఇతర మత్తు పదార్థాలు మరియు మత్తు పదార్థాలు కలిపిన చాక్లెట్స్ ఎవరైనా కలిగి ఉన్నా లేక అక్రమంగా రవాణా చేసిన పాన్ షాపులలో కానీ ఇతర షాపులలో అమ్మిన చట్ట ప్రకారం కేసులు నమోదు చేస్తామని హెచ్చరించారు. గంజాయి ఇతర మత్తుపదార్థాలు ఎవరైనా కలిగి ఉంటే అమ్మిన విక్రయించిన వెంటనే డయల్ 100 లేదా తెలంగాణ యాంటీ నార్కటిక్స్ బ్యూరో టోల్ ఫ్రీ నెంబర్,1908 లేదా హుస్నాబాద్ పోలీసులకు సమాచారం అందించాలని ఆయన సూచించారు.ఈ కార్యక్రమంలో హుస్నాబాద్ ఏఎస్ఐ బాలగంగాధర్ తిలక్, డాగ్ స్క్వాడ్ సిబ్బంది పోలీస్ స్టేషన్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## కోటగిరిలో గ్రామ సంఘంలో ఘనంగా ఇందిరా మహిళా శక్తి సంబరాలు



**కోటగిరి తెలంగాణ పత్రిక జులై 9 :** కోటగిరి మండల కేంద్రంలో వివిధ గ్రామ సంఘాలలో మహిళా శక్తి సంబరాలను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిదిగా ఏపీఎం బసవంతరావు హాజరై సంబరాలలో పాల్గొని మహిళలతో మాట్లాడుతూ.... జిల్లాస్థాయి అధికారుల ఆదేశానుసారం ఉమ్మడి మండలంలోని అన్ని గ్రామ సంఘాలలో గత ఏడాది సాధించిన ప్రగతిని ఈ ఏడాది సాధించవలసిన ప్రగతిపై పలు విషయాలను చర్చించి సంఘాల పై మహిళ సభ్యులకు అవగాహన కల్పించారు. అనంతరం గ్రామీణ అభివృద్ధి శాఖ మంత్రి ధనసరి సీతక్క జన్మదిన వేడుకలను సంఘంలో ఘనంగా నిర్వహించి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. సీనియర్ మహిళా సంఘ సభ్యురాలు రమణమ్మని మహిళలందరూ కలిసి ఘనంగా సన్మానించారు.ఈ కార్యక్రమంలో ఏపిఎం బస్వంతరావు గ్రామ మహిళా సంఘ అధ్యక్షురాలు సంఘ సభ్యులు డాక్రా మహిళలు తదితరులు పాల్గొన్నారు.

# నాలుగు లేబర్ కోడ్లను రద్దు చేయాలి

- కనీస వేతన చట్టాన్ని అమలు చేయాలి
- అసంఘటిత కార్మికులకు సమగ్ర చట్టం చేయాలి
- కార్మిక సంఘాల ఆధ్వర్యంలో భారీ ర్యాలీ

**నర్సంపేట జులై 09 తెలంగాణ పత్రిక :** దేశవ్యాప్త సార్వత్రిక సమ్మెలో భాగంగా ఈరోజు నర్సంపేట పట్టణంలో ఆల్ ట్రేడ్ యూనియన్ , సిఐటియు,బి ఆర్ టి యు ,ఏ ఐ టి యు సి,ఐఫ్ టి యు న్యూ, ,సంఘాల ఆధ్వర్యంలో వరంగల్ రోడ్డు కూడలి నుండి జయలక్ష్మి సెంటర్ వరకు భారీ ర్యాలీ నిర్వహించి అనంతరం ఐఎఫ్టియు జిల్లా కార్యదర్శి ఎలకంటి రాజేందర్ అధ్యక్షతన సభ జరిగింది. ఈ సందర్భంగా ఏ ఐ ఎఫ్ టి యు న్యూ రాష్ట్ర అధ్యక్షుడు మోడం మల్లేశం, బి ఆర్ టి యు జిల్లా అధ్యక్షుడు గోనె యువరాజు, రైతు సంఘం జిల్లా కార్యదర్శి ఇసంపెల్లి బాబు, ఐ టి యు సి జిల్లా డిప్యూటీ కార్యదర్శి గుంపెల్లి మునీశ్వర్, సిపిఐ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు పంజాల రమేష్ హమాలి యూనియన్ రాష్ట్ర కార్యదర్శి కొల్లూరి లక్ష్మీనారాయణ మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం ఎన్నో త్యాగాల ఫలితంగా



సాధించుకున్న కార్మిక చట్టాలను కార్పొరేట్ శక్తులకు బడా పెట్టుబడిదారులకు ఉపయోగపడే విధంగా కార్మిక చట్టాల సవరణ చేయడం సరికాదని రోజుకు ఎనిమిది గంటల పని విధానానికి స్వస్తి పలికి 10 గంటలు పని చేయాలని చెప్పడం కార్మిక వర్గాన్ని శ్రమదోపిడి కి గురి చేయడమని ఆవేదన వ్యక్తం చేశారు సుప్రీంకోర్టు తీర్పు ప్రకారం సమాన పనికి సమాన వేతనం ఇవ్వాలని అసంఘటిత కార్మికులకు సమగ్ర చట్టం చేయాలని రైతులపై బలవంతంగా రుద్దుతున్న నల్ల చట్టాలను రద్దు చేయాలని డిమాండ్ చేశారు. సమ్మెకు మద్దతుగా సిపిఎం, సిపిఐ పార్టీలు మద్దతు తెలిపి ప్రదర్శనలో పాల్గొన్నారు.

ఈ కార్యక్రమంలో భవన నిర్మాణ కార్మిక సంఘం రాష్ట్ర కార్యదర్శి పాలడుగుల రమేష్ ,ఆశా యూనియన్ జిల్లా అధ్యక్షురాలు లలిత, మున్సిపల్ యూనియన్ రాష్ట్ర కమిటీ సభ్యుడు గడ్డం సమ్మయ్య, రైతు సంఘం రాష్ట్ర కమిటీ సిఐటియు జిల్లా కమిటీ సభ్యుడు హనుమకొండ శ్రీధర్, వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి భూక్య సమ్మయ్య, డివైఎఫ్ఐ పట్టణ కార్యదర్శి బాలకృష్ణ,సిఐటియు పట్టణ కార్యదర్శి రాజు, మున్సిపల్ యూనియన్ యశోద, ఆశా యూనియన్ సుజాత, ఏ ఎఫ్ టు యు నాయకులు జనార్ధన్ రమేష్, ఏఐటీయూసీ నాయకులు గోవర్ధన చారి, ఎడ్ల నాగులు, కొత్తగట్టు నరసింహం, కిషోర్, కనకమల్లు, సిపిఐ కార్యవర్గ సభ్యుడు అక్క పెల్లి రమేష్, ఐ ఎఫ్ టి యు నాయకులు సుమన్ మొగిలి బాలు కృష్ణ మల్లయ్య స్వరూప పి వై ఎల్ జిల్లా అధ్యక్షుడు వెంకటస్వామి,టి యు సి ఐ జిల్లా కార్యదర్శి అడ్డురి రాజు,జిల్లా నాయకులు కట్టన్న తదితరులు పాల్గొన్నారు

# కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న చట్టాల సవరణను నిలిపివేయాలి

**హుజురాబాద్ జూలై 09 (తెలంగాణ పత్రిక) :** దేశవ్యాప్త సార్వత్రిక సమ్మె లో భాగంగా మోత్కులగూడెం అంబేద్కర్ చౌరస్తా నుండి గాంధీ చౌక్ వరకు సిఐటియు ఆధ్వర్యంలో కేంద్ర ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు చేస్తూ జమ్మికుంట పట్టణంలో కార్మికుల మహా ప్రదర్శన నిర్వహించడం జరిగింది.నాలుగు లేబర్ కోడ్ల రద్దు చేయాలని, కార్మికులకు కనీస వేతనం 26,000 నిర్వహించాలని,అన్ని రకాల కార్మికులకు కనీస పెన్షన్ 10000 రూపాయలు,పీఎఫ్,ఈఎస్ఐ ,సౌకర్యాలు కల్పించాలని నినాదాలు చేశారు.ఈ సందర్భంగా కార్మికుల లను ఉద్దేశించి గాంధీ చౌరస్తా కూడలి వద్ద, తెలంగాణ రైతు సంఘం రైతు సంఘం జిల్లా సహాయ కార్యదర్శి శీలం అశోక్, సిఐటియు జిల్లా సహాయ కార్యదర్శి కొప్పుల శంకర్ లు మాట్లాడుతూ, కార్మిక సంఘాల దేశవ్యాప్త సమ్మె పిలుపులో భాగంగా, జమ్మికుంట లోని కార్మిక వర్గం, కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న చట్టాలు కార్మికులను కట్టు బానిసలుగా చేసేందుకు తీసుకొస్తున్న కార్మిక చట్టాల సవరణను నిలిపివేయాలని,మూడోసారి అధికారంలోకి వచ్చిన కేంద్ర ప్రభుత్వం, కొత్తగా కార్మిక వర్గానికి ఉపయోగపడే చట్టాలను తీసుకురాకపోగా, గతంలో ఉన్న చట్టాలను పెట్టుబడుదారులకు పారిశ్రామికవేత్తలకు బడా వ్యాపార వర్గాలకు అనుకూల విధంగా మార్చేందుకు ప్రయత్నిస్తుందని, గతంలో రైతు వ్యతిరేక నల్ల చట్టాలను తీసుకువచ్చిందని, ఇప్పుడు కార్మికులకు నష్టం చేసే విధంగా చట్టాలు సవరణ చేస్తుందని, ఒకపక్క కనీస వేతనాలు లేక పని భద్రత లేక సామాజిక భద్రత లేక కార్మికులు ఇబ్బంది



పడుతుంటే, కార్మికులపై భారం మోపేందుకు ఎనిమిది గంటల పని విధానాన్ని 10 గంటలకు పెంచుతూ సవరణ చేయడం ఎవరి ప్రయోజనం కోసం అని ఆయన ప్రశ్నించారు.దేశంలో నిరుద్యోగం, పెరిగి పోతూ, ఆర్థిక అసమానతలు పెరిగిపోతున్నాయని, కొద్దిమంది చేతిలోనే ఆర్థిక సంపద పోగ పడుతుందని, ఇది దేశ పురోగతికి తోడ్పడదని, ఉన్నవాడు మరింత ధనవంతునిగా, లేనివాడు మరింత పేదరికంలోకి నెట్టబడుతున్నాడని, ఇప్పటికైనా కార్మికులకు ప్రజలకు ఉపయోగపడే విధానాలను తీసుకురావాలని లేనట్లయితే ఈ పోరాటం ఒక్కరోజు సమ్మెతో ఆగిపోదని, లేదంటే ప్రజలను ఐక్యం చేసి అన్ని కార్మిక సంఘాలతో కలుపుకొని నిరంతర పోరాటంగా మారుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో,సిఐటియు అనుబంధ సంఘాల నాయకులు తదితర నాయకులు కార్మికులు పాల్గొన్నారు.వందలాది కార్మికులు ర్యాలీ నిర్వహించడం జరిగింది . గాంధీ చౌరస్తా వద్ద కేంద్ర ప్రభుత్వం అనుసరిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలకు నిరసనగా తెలంగాణ రైతు సంఘం జిల్లా సహాయ కార్యదర్శి శీలం అశోక్ మాట్లాడుతూ బస్టాండ్ నుండి బ్యాంక్ కార్యాలయం వరకు ర్యాలీ కేంద్ర ప్రభుత్వం కార్మికులకు వ్యతిరేకంగా తీసుకువచ్చిన నాలుగు లేబర్ కోడ్ రద్దు చేయాలి. 29 చట్టాలను పాత పద్ధతిలో యధావిధిగా కొనసాగించాలని అలాగే రోజుకు 12 గంటల సమయం పని దినంగా కాకుండా పాత పద్ధతిలోరోజుకు 8 గంటల సమయంగా కొనసాగించాలని కేంద్ర ప్రభుత్వం డిమాండ్ చేశారు. కేంద్ర ప్రభుత్వం ఆలంబిస్తున్న ధోరణి కార్పొరేట్ సంస్థలకు లాభం చేకూరే విధంగా ఉందని అన్నారు. కేంద్ర ప్రభుత్వం తీసుకొచ్చిన లేబర్ కోర్టులను రద్దు చేయాలి పాత పద్ధతులను చట్టాలను అమలు చేయకపోతే రానున్న రోజుల్లో మరిన్ని ఉద్యమాలు చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సిఐటియు మండల కార్యదర్శి జక్కుల రమేష్ యాదవ్ మున్సిపల్ యూనియన్ అధ్యక్ష కార్యదర్శులు దొడ్డ సంజీవ్, రవిలు రైతు సంఘం నాయకులు భాస్కర, సంపత్ రావు, ఖైత లింగారెడ్డి, కెవిపిఎస్ జిల్లా నాయకులు వడ్లూరి కిషోర్, రావుల ఓదెలు, బుద్ధ మల్ల కుమార్, భవన నిర్మాణ కార్మికులు గేర్ రాజకుమారి, ఆశా కార్యకర్తలు టీ జయలక్ష్మి, సుజాత, రైస్ మిల్ ఆపరేటర్ గడ్డం శోభన్ తో పాటు 500 మంది కార్మికులు పాల్గొన్నారు.

# కేంద్ర ప్రభుత్వం విధానాలకు వ్యతిరేకంగా ఉద్యమించాలి

- కేంద్రం ఇచ్చిన విద్యార్థి, నిరుద్యోగ, కార్మిక, ప్రజా వ్యతిరేక విధానం తిప్పికొట్టాలి
- దేశవ్యాప్త సార్వత్రిక సమ్మెకు మద్దతు తెలిపిన లెఫ్ట్ విద్యార్థి సంఘాలు

**సిద్దిపేట జిల్లా ప్రతినిధి, జూలై 09 (తెలంగాణ పత్రిక):** కేంద్రంలో పరిపాలన చేస్తున్న బిజెపి ప్రభుత్వం అనుసరిస్తున్న విద్యార్థి, నిరుద్యోగ, కార్మిక, ప్రజా వ్యతిరేక విధానాలకు వ్యతిరేకంగా పోరాడటానికి సంయుక్త కిసాన్ మోర్చా మరియు కేంద్ర కార్మిక సంఘాల పిలుపుమేరకు బుధవారం సిద్దిపేటలో జరిగిన సమ్మెలో పీ.డీ.ఎస్.యు, ఏఐఎస్ఎఫ్, ఏఐవైఎఫ్ , పీవైఎల్ సంఘాల నాయకులు మద్దతు తెలిపారు. ఈ సందర్భంగా పీ.డీ.ఎస్.యు రాష్ట్ర అధ్యక్షులు



ఎస్.వి. శ్రీకాంత్, ఏఐఎస్ఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి జేరిపోతుల జనార్ధన్, ఏఐవైఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి కనుకుంట్ల శంకర్, పీవైఎల్ జిల్లా ఉపాధ్యక్షుడు విజయ్ మాట్లాడుతూ దేశంలోని కార్మిక వర్గాన్ని, ప్రభుత్వరంగ సంస్థలను పెట్టుబడిదారులకు తాకట్టుపెట్టి , కార్మికుల హక్కులను హరించివేసే విధంగా వ్యవహరిస్తున్నదని మండిపడ్డారు. కేంద్ర ప్రభుత్వం ఏకపక్షంగా తీసుకొచ్చిన నాలుగు లేబర్ కోడ్స్ ను మరియు మూడు నల్లసాగు చట్టాలను తక్షణమే వెనక్కి తీసుకోవాలని డిమాండ్ చేశారు. రైతులు పండించే పంటకు గిట్టుబాటు ధర అమలు చేయాలని కోరారు. అదే విధంగా నూతన జాతీయ విద్యావిధానం- 2020 మరియు యూజీసీ నూతన నిబంధనలను తీసుకొచ్చి విద్యా వ్యవస్థ పై ఆధిపత్యం చెలాయిస్తున్నదనీ ఆగ్రహం వ్యక్తం చేశారు. విశ్వ విద్యాలయాల్లో కేంద్ర ప్రభుత్వ జోక్యం సరికాదన్నారు. ఇది ఫెడరల్ స్ఫూర్తికి వ్యతిరేకమన్నారు. నిరుద్యోగులకు ఉపాధి అవకాశాలు కల్పించేలా చూడాలన్నారు. ఇకనైనా నరేంద్ర మోడీ ప్రభుత్వం కార్మిక,విద్యార్థి,నిరుద్యోగ, ప్రజా వ్యతిరేక విధానాలను విడనాడాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో మిట్టపల్లి సుధాకర్, ప్రసన్న కుమార్ , కొండం సంజీవ్ , ప్రభు కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# కేంద్ర ప్రభుత్వం అనుసరిస్తున్న కార్మిక, కర్షక , ప్రజావ్యతిరేక విధానాలు విడనాడాలి

**మునగాల - ప్రతినిధి, జూలై 9, (తెలంగాణ పత్రిక) :** మండల కేంద్రంలో కార్మిక, కర్షక, వ్యవసాయ కార్మికుల విధానాలను వ్యతిరేకిస్తూ బుధవారం దేశవ్యాప్త సమ్మె పిలుపులో భాగంగా మునగాల మండల కేంద్రంలో సీఐటీయూ, రైతు వ్యవసాయ కార్మిక సంఘాల ఆధ్వర్యంలో భారీ ప్రదర్శన నిర్వహించిన ఆశ వర్కర్స్, మధ్యాహ్న భోజనం కార్మికులు, ఆల్ హమాలి వర్కర్స్ ఫెడరేషన్, భవన నిర్మాణ కార్మిక సంఘం, గ్రామపంచాయతీ ఎంప్లాయిస్ అండ్ వర్కర్స్ యూనియన్, ట్రాన్స్పోర్ట్ వర్కర్స్ యూనియన్, పెయింటర్స్ వర్కర్స్ యూనియన్, కార్మికులు సమ్మె నిర్వహించడం జరిగినది. బుధవారం కార్మిక సంఘాల ఆధ్వర్యంలో నిర్వహించిన ప్రదర్శన అనంతరం జరిగిన సభ సిపిఎం పార్టీ మండల కార్యదర్శి బుర్రి శ్రీరాములు అధ్యక్షతన జరిగినది పలువురు రాజకీయ పార్టీల నాయకులు, కార్మిక



సంఘాల నాయకులు మాట్లాడుతూ బిజెపి ప్రభుత్వం మూడవసారి అధికారులకు వచ్చి కార్మిక, కర్షక, ప్రజా వ్యతిరేక విధానాలను అవలంబిస్తూ కార్మికులు 100 సంవత్సరాలు పోరాడి త్యాగాలతో సాధించుకున్న 29 కార్మిక చట్టాలను రద్దు పరుస్తూ నాలుగు లేబర్ కోడ్ లను తిసుక వచ్చిందన్నారు. వాటిని కార్మిక వర్గాల హక్కులను హరించినట్లేనని అన్నారు. కార్మికులందరూ సంగటితమై బిజెపి ప్రభుత్వం తీసుకువచ్చిన కార్మిక వ్యతిరేక చట్టాలను రద్దు పరిచేంతవరకు పోరాడాలని అన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఎం పార్టీ మండల కార్యదర్శి బుర్రి శ్రీరాములు, కాంగ్రెస్ పార్టీ నాయకులు పందిరి నాగిరెడ్డి, సిపిఐ చిల్లంచర్ల ప్రభాకర్, సీఐటీయూ జిల్లా కమిటీ సభ్యులు బచ్చలకూర స్వరాజ్యం, ఏఐటీయూసీ నాయకులు రాఘవరెడ్డి, ఐ ఎన్ టి యు సి నాయకులు అబ్బాస్, రైతు సంఘం నాయకులు మేదరమెట్ల వెంకటేశ్వరరావు, చందా చంద్రయ్య, స్టాలిన్ రెడ్డి షేక్ సైదా, దేవర వెంకటరెడ్డి, వివిధ కార్మిక సంఘాల నాయకులు మైసయ్య గౌడ్, షేక్ దస్తగిరి, సరికొండ నాగరాజు, వాణి, భాగ్యలత, మంగమ్మ, ఖాజాబీ, గురమ్మ, నాగార్జున, వెంకన్న, రవి, తదితరులు పాల్గొన్నారు.

# కళాశాలలో త్వరితంగా మౌలిక వసతుల కల్పించాలి

- కలెక్టర్ డాక్టర్ సత్య శారద
- గీసుకొండ ప్రభుత్వ జూనియర్ కళాశాలను సందర్శించిన కలెక్టర్

**వరంగల్ జిల్లా జులై 09 తెలంగాణ పత్రిక :** ప్రభుత్వ జూనియర్ కళాశాలలో మరమ్మతులు, మౌలిక సదుపాయాల కల్పన పనులు చేపట్టి త్వరితగతిన పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద ఆదేశించారు.బుధవారం గీసుకొండ మండల కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలను కలెక్టర్ డాక్టర్ సత్య శారద సందర్శించి కళాశాలలో విద్యార్థుల సౌకర్యార్థం కావలసిన మౌలిక సదుపాయాలు, చేపట్టుటకుప్రతిపాదించిన మరమత్తులను పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ సత్య శారద మాట్లాడుతూ విద్యార్థులకు ఏలాంటి ఇబ్బందులు కలగకుండా మంచి వాతావరణంలో విద్య బోధించాలనే ఉద్దేశంతో రాష్ట్ర ప్రభుత్వం జిల్లాలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలల మరమ్మతులకు రూ.1.36 కోట్ల నిధులు మంజూరు కాగా, అందులో గీసుగొండ ప్రభుత్వ జూనియర్ కళాశాలకు




8.2 లక్షల రూపాయలు మంజూరు చేయడం జరిగిందని అన్నారు, ఆయా పనులను చేపట్టి వేగవంతంగా పూర్తి చేయాలని ఇంజనీరింగ్ అధికారులను ఆదేశించారు.అనంతరం కలెక్టర్ కళాశాలలో విద్యార్థులకు గణితం సైన్స్, తెలుగు సబ్జెక్టులపై ప్రశ్నలు అడిగారు. విద్యార్థులను చదువులో రాణించటానికి



ప్రోత్సహిస్తూ పలు సూచనలు చేశారు. ఏమైనా సమస్యలు ఉన్నాయని విద్యార్థులకు ఈ సందర్భంగా కలెక్టర్ అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఇంటర్మీడియట్ అధికారి శ్రీధర్ సుమన్, టిజీ ఈడబ్ల్యూఐడిసి అసిస్టెంట్ ఇంజనీర్ మురళీకృష్ణ, తహసిల్దార్ రియాజోద్దీన్ ప్రిన్సిపల్ శోభా దేవి తదితరులు పాల్గొన్నారు.

# రెడ్ క్రాస్ మురళీకి గవర్నర్ పురస్కారం

■ విశాఖలో సేవలకు గుర్తింపు







**వీణవంక ప్రతినిధి, జూల్కై 9( తెలంగాణ పత్రిక) :**వీణవంక మండలం లోని కొండపాక గ్రామానికి చెందిన ఆవాల మురళి గత కొంతకాలం క్రితం విశాఖపట్నం కు వెళ్లిన మురళి అక్కడ రెడ్ క్రాస్ సంస్థ లో సేవలు చేస్తూ రోడ్డుపక్కన అనాథగా ఉన్న వారిని అక్కున చేర్చడం అనాథ మృతదేహాల్ని అక్కున చేర్చుకునే మురళీకి మరో అవార్డు దక్కింది. మానసికంగా అనారోగ్యానికి గురైన వ్యక్తుల్ని హెూంలెస్ షెల్టర్లకు తరలించి ప్రాథమిక చికిత్స జరిపించే వ్యక్తికి అత్యున్నత గౌరవం దక్కింది. మానసిక దివ్యాంగుల్ని ఆస్పత్రులకు చేర్చే మురళీకి ఏపీ రెడ్ క్రాస్ తరఫున అరుదైన పురస్కారం దక్కింది. పెదవాల్తేరులోని జీవీఎంసీ ఆధ్వర్యంలో నడుస్తున్న రెడ్ క్రాస్ హెూంలెస్ షెల్టర్‌కు మురళీ మేనేజర్‌గా వ్యవహరిస్తున్నారు. విజయవాడ తుమ్మలపల్లి కళాక్షేత్రంలో బుధవారం నిర్వహించిన ఏపీ రెడ్ క్రాస్ సొసైటీ 6వ వార్షిక సర్వ సభ్య సమావేశానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన గవర్నర్ అబ్దుల్ నజీర్ చేతుల మీదుగా మురళీ ఈ జ్ఞాపికను అందుకున్నారు. ఏపీ వ్యాప్తంగా ఈ విధంగా మురళీ మాత్రమే అవార్డు అందుకున్నారు. ఆయన సేవల్ని గుర్తించి గవర్నర్ అవార్డు అందజేయడంపై మురళీ కి స్నేహితులు కుటుంబ సభ్యులు, విశాఖ రెడ్ క్రాస్ సిబ్బంది అభినందనలు తెలిపారు.

గతంలోనూ పురస్కారాలు..మురళీకి అవార్డులు, సత్కారాలేవీ కొత్తకాదు. గతంలోనూ జిల్లా స్థాయిలో ఆయన అనేక పురస్కారాలు అందుకున్నారు. మురళీ సేవల్ని గుర్తించిన ఏపీ రెడ్ క్రాస్ కోశాధికారి పి.రామచంద్రరాజు సత్కారాన్ని ప్రతిపాదించారు. సామాన్య కార్యకర్తగా మురళీ చేస్తున్న సేవల్ని ఈ సందర్భంగా అక్కడివారంతా ప్రశంసించారు. శాలువాతో సత్కరించారు. కార్యక్రమంలో గవర్నర్ కార్యదర్శి హరి జవహర్‌లాల్, ఏపీ రెడ్ క్రాస్ చైర్మన్ డాక్టర్ వైడీ రామారావు రెడ్ క్రాస్ బ్లడ్ బ్యాంకులు, ప్రాజెక్టుల కోఆర్డినేటర్ బీవీఎస్ ప్రసాద్, అన్ని జిల్లాల నుంచి వచ్చిన డెలిగేట్స్, రాజు, మోహన్ రావు, పరిణ (మాజీ ఐపీఎస్) ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ ఎక్స్ చైర్మన్.డాక్టర్ శివ నాగేందర్ రెడ్డి సెక్రెటరీ రవికుమార్ సంతోష్ . జిల్లా. కోఆర్డినేటర్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ కళాశాలకు పుస్తకాల బహుకరణ

**నేరేడుచర్ల: -జులై 9 తెలంగాణ పత్రిక :**పట్టణంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాల విద్యార్థులకు ఆ పాఠశాల అధ్యాపక బృందం గ్రంథాలయాన్ని ఏర్పాటు చేయగా బుధవారం క్రాంతిని కేతన స్వచ్ఛంద సంస్థ అధ్యక్షులు న్యాయవాది సుంకర క్రాంతికుమార్ దివంగత మాజీ ఎమ్మెల్యే ఆరిబండి లక్ష్మీనారాయణ జ్ఞపీక గా పదివేల రూపాయల విలువ గల కాంపిటేటివ్ ఎగ్జామ్స్ పుస్తకాలను అందజేశారు.ఈ సందర్భంగా మాట్లాడుతూ ప్రభుత్వ కళాశాలలో మెరుగైన విద్య అందించేందుకు అధ్యాపకులు విశేష కృషి చేస్తున్నప్పటికీ వారు భవిష్యత్తులో స్థిరపడేందుకు కావలసిన కాంపిటేటివ్ పుస్తకాలు కూడా అవసరమని తెలిసి అందజేశామన్నారు. చదువుకోవడానికి ఏ ఒక్కరికి ఇబ్బంది కలగకూడదని విద్యార్థులకు గత 20 సంవత్సరాలుగా వివిధ రకాలుగా స్వచ్ఛంద సంస్థల ద్వారా సహకారం అందిస్తూ వస్తున్నామని



ముందు భవిష్యత్తులో కూడా కళాశాల అభివృద్ధిలో తమ వంతు సహకారం అందిస్తామని హామీ ఇచ్చారు.



కళాశాల ఇన్చార్జి ప్రిన్సిపల్ వెంకటరమణ అధ్యక్షత వహించగా మత్స్య సహకార సంఘం జిల్లా కోఆర్డినేటర్ పేరబోయిన వీరయ్య, రిటైర్డ్ హెచ్ఎం నందిగామ రత్నకుమార్, జింకల భాస్కర్, జంపాల శ్రవణ్, కాసాని నాగరాజు, అధ్యాపకులు సైదులు, ప్రణతి, జానకి రాములు అధ్యాపకులు విద్యార్థినీ విద్యార్థులు పాల్గొన్నారు.

# విద్యార్థుల కోసం జాతీయ వాదంతో పనిచేసే సంస్థ ఏబీవీపీ

**నంగునూరు, జులై 09 (తెలంగాణ పత్రిక):**ప్రపంచంలోనే విద్యార్థుల కోసం జాతీయ వాదంతో పనిచేస్తున్న ఏకైక అతిపెద్ద విద్యార్థి సంఘం ఏబీవీపీ మాత్రమేనని అఖిల భారతీయ విద్యార్థి పరిషత్ నాయకులు అన్నారు. అఖిల భారతీయ విద్యార్థి పరిషత్ ఆవిర్భావ దినోత్సవ సందర్భంగా బుధవారం సిద్దిపేట జిల్లా నంగునూరు మండల కేంద్రంలోని జూనియర్ కళాశాల వద్ద జెండా ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఏబీవీపీ నాయకులు మాట్లాడుతూ దేశంలోని విద్యార్థుల్లో జాతీయ భావాలు నింపాలని, కాశ్మీర్ నుండి కన్యాకుమారి వరకు దేశంలో ఉన్న విద్యారంగ సమస్యల పరిష్కారం కోసం అలుపెరుగని పోరాటం చేస్తూ విద్యార్థుల శ్రేయస్సు కోసం పనిచేస్తున్న ఏబీవీపీ పనిచేస్తోందని అన్నారు. 1949 జులై 9వ తేదీన ఢిల్లీ యూనివర్సిటీలో నలుగురు విద్యార్థులు, ఒక ప్రొఫెసర్ తో ప్రారంభమైన విద్యార్థి సంఘం ఈరోజుతో 56 లక్షల సభ్యులతో ప్రపంచంలోనే అతిపెద్ద విద్యార్థి సంఘంగా



కొనసాగుతోందన్నారు. ఎంతో మంది ఏబీవీపీ కార్యకర్తలు ప్రాణ త్యాగాలకు వెనకాడకుండా దేశం కోసం ధర్మం కోసం ఎన్నో ఉద్యమాలు చేశారని అన్నారు. జాతీయస్థాయి నుండి గ్రామీణ స్థాయి వరకు ఎక్కడ ఏ సమస్య ఉన్న అఖిల భారతీయ విద్యార్థి పరిషత్ ముందు వరుసలో ఉండి పోరాడుతుందని అన్నారు. తెలంగాణ ఉద్యమంలో నా రక్తం నా తెలంగాణ అనే పేరుతో 20వేల యూనిట్ల రక్తదానం చేసి ఉద్యమానికి ఊపిరి పోసిందని తెలిపారు. తెలంగాణ రణభేరి పేరు మీద విద్యార్థులందరినీ తెలంగాణ రాష్ట్రం కోసం ఏకం చేసిందని చెప్పారు. వివేకానందుని మాట ఏబీవీపీ బాట అన్నారు. విద్యార్థులను సత్ప్రవర్తన దేశభక్తి వైపు మలుపుతున్న విద్యార్థి సంఘం ఏబీవీపీ అని అన్నారు. స్వామి వివేకానంద, అంబేద్కర్, భగత్ సింగ్ కలలుగన్న ఆశయాల కోసం ఏబీవీపీ పని చేస్తుందన్నారు. ఈ దేశం కోసం పోరాడిన భరతమాత బిడ్డలని ఎల్లప్పుడు స్మరించుకొని వారి స్ఫూర్తితో విద్యార్థుల్లో దేశభక్తి జాతీయ భావన నింపడానికి ఏబీవీపీ పనిచేస్తుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏబీవీపీ నాయకులు పెద్ది లవకుమార్, తుపాకుల మధుకర్, దోమల సూర్యం, సాత్విక్ రెడ్డి, యోగేందర్, లక్కపల్లి సాయినాథ్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

# ఇందిరా మహిళా శక్తి సంబరాలు

**తెలంగాణ పత్రిక జులై 9 (ఉమ్మడి ఖమ్మం జిల్లా బ్యూరో)** :ఇందిరా మహిళా శక్తి పథకం విజయవంతంగా ముందుకు సాగడం అభినందనీయమని వివో ఏ వేల్పుల సుశీల పేర్కొన్నారు మహిళా శక్తి సంబరాల్లో భాగంగా బుధవారం మండలంలోని అజ్మీర తండాలో లో వివో ఏ వేల్పుల సుశీల ఆధ్వర్యంలో మహిళ సమైక్య అధికారుల ఆదేశాల మేరకు ప్రత్యేక సమావేశం నిర్వహించారు. పథకాల ద్వారా లబ్ధి పొంది విజయవంతంగా వ్యాపారం చేస్తున్న సీనియర్ మహిళా సంఘాల వికలాంగుల సభ్యురాలు ను శాలువాతో సన్మానించారు. అనంతరం వేల్పుల సుశీల మాట్లాడుతూ గ్రామ మహిళ సంఘాల సభ్యులు వ్యాపారాలు చేసి ఆర్థికంగా ఎదగడం హర్షనీయమన్నారు.



తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం మహిళల కోసం వివిధ పథకాలను ప్రవేశ పెడుతుందని వివరించారు. మహిళల అభివృద్ధికి రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన పథకాలను ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలని ఆమె అన్నారు. మహిళలను ఆర్థికంగా అభివృద్ధి చెయ్యాలనే లక్ష్యంతో వడ్డీ లేని రుణాలను అందిస్తుందన్నారు. గ్రామంలో ప్రతి మహిళ పొదుపు సంఘంలో సభ్యురాలుగా ఉండాలని కోరారు. 2024- 25 ఆర్థిక ప్రగతి నివేదిక భవిష్యత్తు ప్రణాళికను వివరించారు వృద్ధులు బాలిక దివ్యాంగ సంఘాలను ఏర్పాటు చేసుకోవాలని చెప్పారు. ఈ కార్యక్రమంలో గ్రామ పంచాయతీ కార్యదర్శి అబ్దుల్ కలాం అధ్యక్షురాలు బర్మావత్ జ్యోతి కార్యదర్శి అజ్మీర కవిత కోశాధికారి బర్మావత్ నీలిమ మహిళా సంఘాల సభ్యులు తదితరులు పాల్గొన్నారు

## నీటి ఎద్దడి సమస్య తీర్చాలని కమిషనర్ కు వినతి పత్రం



**సదాశివపేట, జూలై 9, (తెలంగాణ పత్రిక):** సదాశివపేట పట్టణంలోని 16వ వార్డు గొల్ల కేరి లో దాదాపు రెండు నెలల నుండి నాలుగు బోర్లు పనిచేయడం లేదని గతంలో మున్సిపల్ అధికారులకు వినతి పత్రం అదేవిధంగా 10 రోజుల క్రితం ఏఈ గారికి నీటి సమస్య ఉందని ఫోటో తీసి మరి చూపించిన అధికారులు పట్టించుకోవడంలేదని కాంగ్రెస్ పార్టీ 16 వార్డ్ ఇంచార్జ్ గుజ్జరి శంకర్ మున్సిపల్ కమిషనర్ కు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ త్వరలో బోనాల పండుగ అదేవిధంగా శ్రావణమాసం పండుగలు వస్తున్న సందర్భంగా నల్ల నీళ్లు రాక ప్రజలు తీవ్ర ఇబ్బంది ఎదుర్కొంటున్నారని, వీలైనంత త్వరలో నాలుగు బోర్లు రిపేర్ చేయించి ప్రజల నీటి అవసరాలను తీర్చాలని కోరారు. అదేవిధంగా గొల్లకేరిలో దాదాపు 15 వీధి దీపాలు కూడా వెలగడం లేదని, వెంటనే వీధి దీపాలు వెలిగేలా మరమ్మతులు చేయించాలని కోరారు. ముఖ్యంగా ఎంఆర్ఎఫ్ నర్సింలు, మరియు గుజ్జరి మాణిక్ రావు ఇంటి దగ్గర ఉన్న ప్రభుత్వ బోర్డు నుండి అక్రమంగా రోడ్ కింద నుండి పైపు వేసుకొని తన ఇంట్లో నీటిని వాడుకుంటున్న చింతా గోపాల్ గారి మీద చట్టపరమైన చర్యలు తీసుకోవాలని మున్సిపల్ కమిషనర్ కు వినతి పత్రం అందజేశారు.

## నర్సంపేట అసెంబ్లీ టైగర్ ఎమ్మెల్యే బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి నిత్యం ప్రజాసేవలో నిమగ్నమైన ప్రజా నాయకుడు ఎమ్మెల్యే దొంతి మాధవ రెడ్డి

■ 1 వా డివిజన్లో కార్లు మార్క్స్ కాలనీలో జెండా ఆవిష్కరించిన

■ టిపిసిసి సభ్యులు పెండెం రామానంద్






**నర్సంపేట జులై 09 తెలంగాణ పత్రిక :**ఓబీసీ జిల్లా చైర్మన్ ఓర్స్ తిరుపతి మాజీ మున్సిపల్ కౌన్సిలర్ ఎలకంటి విజయ్ కుమార్ టిపిసిసి సభ్యులు పెండెం రామానంద్ ఒక టవ డివిజన్ కార్లు మార్క్స్ కాలనీని డెవలప్మెంట్ చేయిస్తారని పలు అంశాలుగా మాట్లాడారు.ఒకటవ డివిజన్ ఇన్చార్జి లక్కర్స్ రమేష్ సీనియర్ నాయకుడు గొల్లపెల్లి కిష్టయ్య పట్టణ ప్రచార కార్యదర్శి బిట్ల మనోహర్ శ్రీరామ్ శెట్టి రాజు కందికట్ల వీరేష్ (అడ్వకేట్) చిలువేరు కమలాకర్ ఎరుకల రమేష్ బత్తుల శివకృష్ణ నల్లెడ సతీష్ మేక వెంకన్న శ్రీరామ్ శెట్టి భరత్ మహమ్మద్ హరీష్ పులిపాక రాజేష్ ముప్పారపు రాజేందర్ పెండ్యాల మల్లేష్ పులిపాక రాజు మహమ్మద్ బాబా చింతకింది ఉపేందర్ ఈసంపల్లి మల్లేష్ గెల రాజు పులిపాక నాగరాజు కల్లేపల్లి రాకేష్ కందిక కిషన్ ఎస్.కె రసూల్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు నాయకురాలు తదితరులు పాల్గొనారు.గొల్లపెల్లి శివయ్య కాంగ్రెస్ పార్టీ ఒకటో డివిజన్ సోషల్ మీడియా వారియర్

## ప్రవేటు పాఠశాల వద్దు ప్రభుత్వ పాఠశాల ముద్దు

■ జిల్లా విద్యాధికారి:రాజు

■ పండుగ వాతావరణంలో దగ్గి పాఠశాల పున: ప్రారంభం






**ఎల్లారెడ్డి, జులై9(తెలంగాణ పత్రిక):**సర్కారు పాఠశాలల్లో కార్పొరేట్ స్థాయిలో నాణ్యమైన విద్య అందుతుందని జిల్లా విద్యాధికారి రాజు తెలిపారు.బుధవారం సదాశివనగర్ మండలం కల్వరాల్ కాంప్లెక్స్ పరిధిలో దగ్గి గ్రామంలో గత 15 సంవత్సరాల క్రితం మూతపడిన ప్రభుత్వ ఉన్నత పాఠశాలను పున ప్రారంభించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో మాట్లాడుతూ....రాష్ట్ర ప్రభుత్వం ప్రభుత్వ పాఠశాలల బలోపేతానికి పటిష్ట చర్యలు చేపట్టిందన్నారు.అందులో భాగంగానే మూతపడిన పాఠశాలలను పున ప్రారంభించడం జరుగుతుందని అన్నారు.గతంలో ఎన్నడూ లేని విధంగా ప్రభుత్వ పాఠశాలలో చదువుతున్న విద్యార్థులు మంచి మార్పులు సాధిస్తున్నారని తెలిపారు.భవిష్యత్తులోనూ ప్రభుత్వ పాఠశాలలో చదివిన విద్యార్థులకు ఉన్నత విద్యలో వెయిటేజ్ ఇవ్వనున్నట్లు తెలిపారు.తల్లిదండ్రులు తమ పిల్లలను ప్రైవేట్ పాఠశాలలకు పంపి అప్పుల పాలు కావద్దని సూచించారు.దగ్గి పాఠశాల పూల ప్రారంభానికి కృషిచేసిన కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయుడు విష్ణువర్ధన్ ను జిల్లా విద్యాధికారి అభినందించడం జరిగింది.ఈ కార్యక్రమంలో ఆయా పాఠశాలల ఉపాధ్యాయులు,గ్రామస్తులు పాల్గొన్నారు.

## లక్ష్మణ్ చందా మండలంలోని వడ్యాల్ గ్రామపంచాయతీలో ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారులతో స్థానిక మండల ఎంపీడీవో రాధా రాథోడ్ అవగాహన సదస్సు



**నిర్మల్ జిల్లా:- ప్రతినిధి జులై 9 తెలంగాణ పత్రిక :** లక్ష్మణ్ చాందా మండలంలోని వడ్యాల్ గ్రామపంచాయతీలో ఇందిరమ్మ ఇల్లు మంజూరైన లబ్ధిదారులతో మాట్లాడి అవగాహన కల్పిస్తున్న రాధా రాథోడ్ లక్ష్మణ చందా ఎంపీడీవో. బేస్మెంట్ లెవెల్ పూర్తయిన వారికి కొలతలు తీసుకుని నిధుల కొరకు ఉన్నతాధికారులకు పంపించాలని ఏఈ హౌసింగ్ గారిని సూచించడం జరిగింది. ఇట్టి కార్యక్రమంలో ఏఈ హౌసింగ్ పంచాయతీ కార్యదర్శి లబ్ధిదారులు పాల్గొన్నారు.

## సాయి మందిరంలో గురు పౌర్ణమి ఉత్సవాల పూజలు



**కోదాడ : జూలై 09 :**కోదాడ మండల పరిధిలోని నల్లబండగూడెం శ్రీ సాయి మందిరంలో గురుపౌర్ణమి ఉత్సవాలు బుధవారం నాడు ప్రారంభమైనాయి అని దేవాలయ చైర్మన్ నలపాటి నరసింహారావు అన్నారు. ఈ సందర్భంగా చైర్మన్ నలపాటి నరసింహారావు మాట్లాడుతూ దేవాలయంలో గణపతి హెూమం, లక్ష్మీ గణపతి హెూమం, షిరిడి సాయి మూలమంత్ర హెూమం తో పాటు ప్రత్యేక పూజలు అర్చకులు సాయి శర్మ నిర్వహించారు. అనంతరం అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా పెద్ద ఎత్తున భక్తులు హాజరై తీర్థప్రసాదాలు స్వీకరించారు. ఈ కార్యక్రమంలో రంగారావు, ఏదులపురం శ్రీనివాసరావు, శరబయ్య, పూర్ణయ్య, సుందర్ రావు, ముంద్రా రమేష్, నలపాటి ఆదినారాయణ, విశ్వేశ్వరరావు, సుధాకర్, రామారావు, ఈదర వెంకటేశ్వరరావు, భాస్కర్ రావు తదితరులు పాల్గొన్నారు.

## ఉపాధి కోసం నిరాహార దీక్ష చేపడుతున్నామని తహసిల్దార్, ఎస్సై ల కు వినతి పత్రం అందజేత



**వీణవంక ప్రతినిధి, జులై 9( తెలంగాణ పత్రిక) :** వీణవంక మండలం హిమ్మత్ నగర్ గ్రామస్తులు ఉపాధి కోసం ఇటీవలే రెండుసార్లు ధర్నా నిరసన కార్యక్రమాన్ని చేపట్టారు. అధికారులు సర్ది చెప్పడంతో ధర్నాలు విరమించారు. సోమవారం ప్రజావాణిలో ఉపాధి కోసం మా గ్రామానికి కూడా అవకాశం ఇవ్వాలని జిల్లా కలెక్టర్ కు వినతి పత్రాన్ని అందజేశారు. కొండపాక గ్రామ శివారులోని ఇసుక క్వారీ నుండి ఇసుకను తరలించే లారీలపై పరదాలు కప్పేందుకు, కొండపాక గ్రామస్తులతో పాటుగా, మాకు కూడా ఉపాధి అవకాశం కల్పించాలని హిమ్మత్ నగర్ గ్రామస్తులు బుధవారం మండల తహసీల్దార్ కు వినతిపత్రం అందజేశారు. హిమ్మత్ నగర్ గ్రామంలో ఉపాధి కోసం గురువారం నుండి రిలే నిరాహార చేపట్టడం జరుగుతుందని, ముందస్తుగా తెలుపుతూ.. ఎస్సై ఆవుల తిరుపతికి వినతి పత్రాన్ని అందజేశారు. ఈ కార్యక్రమంలో మాజీ ప్రజా ప్రతినిధులు, అన్ని పార్టీల నాయకులు, యువ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## తిప్పాయిపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలకు గౌరవం

■ చిర్ర శృతి ఐఐఐటీ బాసరకు ఎంపిక



**కొడిమ్యాల జూలై 09.తెలంగాణ పత్రిక :**జగిత్యాల జిల్లా కొడిమ్యాల మండలంలోని తిప్పాయిపల్లి గ్రామంలో ఉన్న జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థిని చిర్ర శృతి,ప్రతిష్టాత్మకమైన రాజీవ్ గాంధీ యూనివర్శిటీ ఆఫ్ నాలెడ్జ్ టెక్నాలజీస్ (ఐఐఐటీ),బాసరకు ఎంపికై పాఠశాల ఖ్యాతిని మరింతగా పెంచింది.ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయులు శ్రీనివాస్, పాఠశాల కమిటీ చైర్మన్ బొక్కెన పుష్పలత,ఉపాధ్యాయ బృందం శృతిని అభినందిస్తూ,ఆమె సాధనపై ప్రశంసలు కురిపించారు.ఆమె మరింత ఉన్నత శిఖరాలు అధిరోహించాలని ఆశిస్తూ శుభాకాంక్షలు తెలిపారు.శృతిని ఆదర్శంగా తీసుకుని మరిన్ని విద్యార్థులు ప్రేరణ పొందాలని పాఠశాల అధికారులు ఆకాంక్షిస్తున్నారు.

## మరోసారి సీపీఐ కార్యదర్శిగా యామాల గోపాలరావు




**తెలంగాణ పత్రిక: జులై 9 ఖమ్మం స్టాపర్ /వైరా:** వైరా మండల సిపిఐ కార్యదర్శి గా యామాల గోపాలరావు మరోమారు ఎన్నికయ్యారు. ఈ సందర్భంగా గోపాలరావు మాట్లాడుతూ వైరా మండలంలో పార్టీ విస్తృతి కోసం పని చేయనున్నామన్నారు. పార్టీ కార్యాచరణను అమలు చేస్తామని త్యాగాల బాటలో ,నడిచి పేదల పక్షాన పని చేస్తామని అని అన్నారు. తెలంగాణలో భూమి, భూక్తి, విముక్తి కోసం మహత్తర తెలంగాణ సాయుధ పోరాటాన్ని నిర్వహించిందని ఈ పోరాటంలో నాలుగు వేల మంది అమరులు బలయ్యారని ఆయన తెలిపారు. గతంలో బ్యాంకుల జాతీయకరణ, భూ పంపిణీ లాంటి వాటిని సాధించామని ఇటీవల కాలంలో జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం, సమాచార హక్కు చట్టం. పింఛన్ల పెంపుదల సాధించడం ఆయన అన్నారు సహాయ కార్యదర్శిగా వెంకట నర్సింహారావు (ముతా కొండ) ఎన్నికయ్యారు. అమరుల ఆశయ సాధనకు అన్నారు ఈ కార్యక్రమంలో మిట్టపల్లి రాఘవరావు, ముతా కొండ, గారపాటి అశోక్, యాకూబ్ అలీ, అమరనేని పరశురాములు, రాజేష్ రెడ్డి, శ్రీనివాసరెడ్డి కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

తెలంగాణ పత్రిక
TELANGANA PATRIKA TELUGU DAILY తెలుగు దిన పత్రిక
నిజం మా విజన్ Epaper.Telanganapatrika.in



## కొడిమ్యాల శ్రీ రేణుక ఎల్లమ్మ గుడి నిర్మాణానికి విరాళం



**కొడిమ్యాల జూలై 09.తెలంగాణ పత్రిక :**కొడిమ్యాల గ్రామంలోని నూతన శ్రీ రేణుక ఎల్లమ్మ గుడి రేకుల షెడ్డు నిర్మాణం కొరకు, ఈ గ్రామానికి చెందిన మాజీ ఎంపీటీసీ సామల లక్ష్మణ్ రూ. 2016 మరియు ఇత్తడి దీపంతరం (దీపస్తంభం)ను విరాళంగా అందించారు.వారి సేవా మనోభావానికి కృతజ్ఞతలు తెలియజేస్తూ, రేణుక ఎల్లమ్మ తల్లిదీవెనలు సామల లక్ష్మణ్ మరియు వారి కుటుంబ సభ్యులపై ఎల్లప్పుడూ ఉండాలని ఆకాంక్షిస్తున్నాం.ఈ గుడి అభివృద్ధి కోసం ఇతర దాతలు కూడా ముందుకు వచ్చి సహకరించాలని ప్రార్థిస్తున్నాం.

## ఘనంగా మాజీ సీఎం వైఎస్ రాజశేఖర్ రెడ్డి జన్మదిన వేడుకలు



**కోటగిరి తెలంగాణ పత్రిక జులై 9 :**కోటగిరి మండల కేంద్రంలో మాజీ ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖర్ రెడ్డి జన్మదిన వేడుకలను కాంగ్రెస్ పార్టీ నాయకులు ఘనంగా నిర్వహించారు. ఆయన జన్మదిన సందర్భంగా కేక్ కట్ చేసి పలువురికి పంచి పెట్టారు. ఆయన ముఖ్యమంత్రి ఉన్నప్పుడు చేసిన పనులు మరువలేమని గుర్తు చేశారు. విద్య వైద్య మెరుగుపరచడంలో ఆయన కీలకపాత్ర పోషించారని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యదర్శి ఎం ఏ వహీద్ హుస్సేన్ గ్రామ కాంగ్రెస్ అధ్యక్షుడు ఆనంద్ సీనియర్ నాయకులు బర్ల భూమన్న యహియా ఖాన్ అమన్ యూత్ నాయకుడు జమీర్ అయూబ్ అహ్మద్ జుబేర్ ఖాన్ ఫిరోజ్ ఖాన్ మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ అబ్దుల్ హమీద్ జుబేర్ అహ్మద్ లాయక్ పటేల్ అజార్ హుస్సేన్ సాయిబాబా కాంగ్రెస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## ఆర్యవైశ్య సామాజిక సేవా అభినందనీయం




**తెలంగాణ పత్రికబీజులై 9 ఖమ్మం స్టాఫర్/వైరా :**వైరా మండలం ఆర్యవైశ్య మహాసభ అధ్యక్షులు మిట్టపల్లి కిరణ్ కుమార్ అధ్యక్షతన వెంకట సుబ్బారావు కోటేశ్వరి ప్రధమ కుమారుడు కొణతాలపల్లి వెంకట దినేష్ పుట్టినరోజు అలాగే మల్ల సైదేశ్వరి సహకారంతో దాతల సహకారంతో....బుస్సా రాంబాబు కుటుంబానికి 24000 రూపాయలు ఆర్థిక సహాయం అందజేశారు.స్కూల్ విద్యార్థినీ విద్యార్థులకు యూనిఫామ్స్ అందజేశారు.. నరహరి తేజస్విని కుటుంబానికి కుట్టు మిషను అందజేశారు ఈ కార్యక్రమంలో ఆర్యవైశ్య సంఘం రాష్ట్ర నాయకులు వైరా వర్తక సంఘం అధ్యక్షులు వనమా విశ్వేశ్వరరావు, డాక్టర్ పెరుమాళ్ల కృష్ణమూర్తి , కొప్పురావూరి వెంకటేశ్వరరావు , నూకల శ్రీనివాసరావు , నూకల ప్రసాద్ రావు , మిట్టపల్లి సత్యం బాబు , గజ్జల కృష్ణమూర్తి, కొదుమూరి రవి, రంగా సింహాద్రి, పెనుగొండ రామారావు, కాటేపల్లి రామకృష్ణ, రంగా జనార్ధన్, కొత్తూరి రమణ, మిట్టపల్లి నాగేశ్వరరావు, మిట్టపల్లి శివ, రాయల జగదీష్, గజ్జల నాగేశ్వరరావు, నాళ్ల గంగాధర్, గ్రంధి విశ్వేశ్వరరావు, భువనగిరి సతీష్, కృష్ణ,గోండేలా శరణ్ తదితరులు పాల్గొన్నారు

## బ్యాంకు రుణాలతో మహిళలు ఆర్థికంగా ఎదగాలి



**నర్సంపేట జులై 09 తెలంగాణ పత్రిక :**కుటీర పరిశ్రమలు ఏర్పాటు చేసుకొని ప్రతి మహిళ వ్యాపారవేత్తగా ఎదిగి అదనపు ఆదాయం సమకూర్చుకోవాలని బ్యాంకు ద్వారా తీసుకున్న రుణాలు సక్రమంగా వినియోగించుకొని ఆర్థిక స్వాలంబన దిశగా పయనించాలని, తీసుకున్న రుణాలు సక్రమంగా చెల్లించాలని మహిళా సభ్యులను కోరారు. సంఘంలో ఇంకా చేరని వారిని గుర్తించి వారిని స్వయం సహాయక సంఘాల్లో చేర్పించాలని, 60 సంవత్సరాలు దాటిన వృద్ధులను సంఘంలో చేర్పించాలని గ్రామాల్లో దివ్యాంగులు ఎవరైతే ఉంటారో వారిని కూడా సంఘాల్లో చేర్పించాలని తెలిపారు. స్నేహ బాలిక సంఘాలను కూడా ఏర్పాటు చేసుకోవాలని సభ్యులకు సూచించారు

## మాజీ ఎమ్మెల్యే కూన శ్రీశైలం గౌడ్ సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరిన 132 జీడిమెట్ల డివిజన్ బిజెపి పార్టీ నాయకురాలు



**కుత్బుల్లాపూర్/ 09/జూలై (తెలంగాణ పత్రిక ప్రతినిధి):**కుత్బుల్లాపూర్ నియోజకవర్గం పరిధిలోని 132 జీడిమెట్ల డివిజన్ బిజెపి పార్టీ మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా కార్యదర్శి అలివేలు ఆధ్వర్యంలో ఈరోజు మాజీ ఎమ్మెల్యే,కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు కూన శ్రీశైలం గౌడ్ సమక్షంలో కాంగ్రెస్ పార్టీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించడం జరిగిందిఅనంతరం కూన శ్రీశైలం గౌడ్ సమక్షంలో కాంగ్రెస్ పార్టీలోకి మరిన్ని చేరికలు ఉండబోతున్నాయని తెలిపారు

ఈ సందర్భంగా కూన శ్రీశైలం గౌడ్ మాట్లాడుతూతెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి నాయకత్వంలో నడుస్తున్న ప్రజాపాలన, సంక్షేమా అభివృద్ధి, సుపరిపాలన మన దేశానికే ఆదర్శంగా నిలుస్తుందన్నారుటీపీసీసీ అధ్యక్షులు శ్రీ బొమ్మ మహేష్ కుమార్ గౌడ్ సారథ్యంలో కాంగ్రెస్ పార్టీ గ్రామ స్థాయి కార్యకర్తల నుండి రాష్ట్ర స్థాయి నాయకుల వరకు పార్టీ బలోపేతం అయిందాన్నారురాహుల్ గాంధీ పిలుపు మేరకే కాంగ్రెస్ పార్టీ సంస్థాగత నిర్మాణంలో భాగంగానే కాంగ్రెస్ పార్టీలోకి భారీ చేరికలు జరుగుతున్నాయని హర్షం వ్యక్తం చేశారుఈ కార్యక్రమంలో అలివేలు, సంగీత, శోభా, సుమిత, పార్వతీ, వరలక్ష్మీ, శిరీష, స్వప్న, కళ్యాణి, విజయ, 132 డివిజన్ కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులతో పాటు తదితరులు పాల్గొన్నారు

## మృతుడి కుటుంబానికి ఆర్థిక సహాయం



**మంగపేట,జూలై,09(తెలంగాణ పత్రిక) :**మంగపేట మండలంలోని సంగ పల్లి గ్రామానికి చెందిన పిల్లలమర్రి సత్యం ఇటీవల అనారోగ్యంతో మరణించగా వారి కుటుంబ పరిస్థితి నిరుపేదరికం ఉందని తెలుసుకున్న ప్రజాసేవ చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ గుడివాడ శ్రీహరి 2000 రూ ఆర్థిక సహాయం ట్రస్ట్ ముఖ్య సలహాదారులు జై భీమ్ రామ్మోహన్ చే అందచేశారు.మృతుడి కుటుంబ సభ్యులు ప్రజా సేవ చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ శ్రీహరికి ధన్యవాదాలు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో పాల్గొన్నవారు ట్రస్ట్ సభ్యులు.కనుకుంట్ల.నాగరాజు, పిల్లలమర్రి.వీరయ్య

## మొక్కలు పెంచండి ఆరోగ్యాన్ని కాపాడుకోండి



**కూసుమంచి, జూలై 9 ( న్యూస్ తెలంగాణ పత్రిక ) :**వికసిత్ భారత్ అమృతకాల నరేంద్ర మోదీ, 11 సంవత్సరాల సేవ, సుపరిపాలన, ప్రజా సంక్షేమం, పర్యావరణం , ప్రతిష్టాత్మకంగా భవిష్యత్తు తరాల ఆరోగ్యానికి ఆధారమైన మొక్కల పెంపకాన్ని అమ్మ పేరుతో మొక్క నాటడం కార్యక్రమానికి కూసుమంచి గ్రామానికి విచ్చేసిన రాష్ట్ర నాయకులు దేవకి వాసుదేవరావు చే మొక్కలు నాటడం జరిగినది. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కౌన్సిల్ నెంబర్ గడ్డం వెంకటేశ్వర్లు. బూత్ అధ్యక్షులు ఆడెపు మధు. గంజి ఉదయ్, మండల నాయకులు సోమనపల్లి వెంకన్న, మంద రాజశేఖర్ తదితరులు పాల్గొనడం జరిగింది.

## ఆనవాయితీగా..పీర్ల పండుగ



**తెలంగాణ పత్రికబీ జులై 9 ఉమ్మడి (ఖమ్మం జిల్లా బ్యూరో) :**ఖమ్మం పంపింగ్ వెల్ రోడ్ (రావిచెట్టు) చాంద్ మౌలాలి నాగుల్ మీరా షరీఫ్ మహబూబ్ సుభాని దర్గా నందు పీర్ల(మొహరం) పండుగ సందర్భంగా

పిర్లను చవిడ్లో పండుగ ధూంధాంగా జరుపుకునే అతి పెద్ద పండుగ పీర్ల పండుగ, మత సామరస్యానికి ప్రతీకగా నిలిచే పీర్ల పండుగను హిందూ, ముస్లింలు సోదర భావంతో అత్యంత వైభవంగా జరుపుకు ంటారు. ఇంత ఘనంగా జరుపుకునే మోహర్రం పండుగ రావి చెట్టు వద్ద ప్రత్యేక ఆకర్షణీయంగా నిలుస్తుందని అన్నారు , అలాగే ప్రతి సంవత్సరం ఘనంగా నిర్వహిస్తామని కమిటీ సభ్యులు తెలిపారు ఈ కార్యక్రమంలో కమిటీ సభ్యులు భీమన బోయిన సురేష్ దేశబోయిన అన్వేష్ ఆకిటి నాగరాజు షేక్ కాజా జానీ షేక్ హుస్సేన్ గడ్డం రాము ఫాతిమా, ఏదుల వినయ్ పాల్వాయి రాజు దుంపటి సాయి సతీష్ పసునూటి రాములు చంద్రశేఖర్ సంజయ్ ఉదయ్ తదితరులు పాల్గొన్నారు

## మా ఉద్యోగాలు పర్మినెంట్ చేయాలి




**ఏన్కూర్ ( తెలంగాణ పత్రిక) జూలై 09 :**ఏన్కూరు మండలం గ్రామపంచాయతీ సిబ్బంది ఈ రోజున సార్వత్రిక సమ్మెలో భాగంగా ధర్నా కార్యక్రమంలో పాల్గొనడం జరిగింది అధ్యక్షులు బూదురు గాంధీ. ఇల్లూరు బిక్షమయ్య. అద్దంకి ముత్యాలరావు కోటి కాటయ్య రవి సుక్కు రాములు కిరణ్ రాంసింగ్ సైదులు ఈ దేశవ్యాప్తసమ్మెలో భాగంగా పాల్గొనడం జరిగింది వారు కొన్ని లేబర్ కోళ్లు రద్దు చేయాలని ప్రధాన ప్రధాన రహదారిపై ర్యాలీ తీయడం జరిగింది. తెలంగాణ గ్రామ పంచాయతీ వర్కర్స్ యూనియన్, తెలంగాణ మధ్యాహ్నం భోజన వర్కర్స్ యూనియన్, సెంటర్ ఆఫ్ ఇండియన్ ట్రేడ్ యూనియన్ సంస్థలు సమ్మెలో పాల్గొనడం జరిగింది.

## ప్రజల గొంతుక...మా సీతక్క





**ఖానాపూర్ ఎమ్మెల్యే వెడ్మ బొజ్జు పటేల్ :** జన్నారం : మండలంలోని వ్యవసాయ మార్కెట్ కమిటీ కార్యాలయంలో రాష్ట్ర పంచాయతీ రాజ్, శిశు సంక్షేమ శాఖ మంత్రి వర్యులు ధనసరి సీతక్క, జన్మదిన వేడుకలను కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్య ంలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఖానాపూర్ ఎమ్మెల్యే వెడ్మ బొజ్జు పటేల్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. జన్మదినం సందర్భంగా కేక్ కట్ చేసి ఇరువురికి తినిపించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ. మంత్రి సీతక్క నిత్యం ప్రజల కోసం కృషి చేసే మహిళ అని అన్నారు. నాడు ప్రజా పోరాటాలు చేసి నేడు ప్రజా ప్రభుత్వంలో మంత్రి హోదాలో పేద బడుగు బలహీవర్గాల అభ్యున్నతికి పాటు పడుతున్నారన్నారు. పేదల కోసం నిత్యం పరితపించే మంత్రి సీతక్క, ఎల్లప్పుడూ సుఖ సంతోషాలతో ఉండాలని... రాయితాడ్ జంగు బాయిని, వేడుకున్నారు. నియోజకవర్గ ప్రజల తరుపున మంత్రి కి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రజా ప్రతినిధులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా ఏబీవీపీ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు




**ఇబ్రహీంపట్నం జూలై 9 (తెలంగాణ పత్రిక):-**అఖిల భారతీయ విద్యార్థి పరిషత్ 77వ ఆవిర్భావ దినోత్సవం,జాతీయ విద్యార్థి దినోత్సవాన్ని బుధవారం ఘనంగా నిర్వహించడం జరిగింది.అనంతరం వీరపట్నం శాఖ ఆధ్వర్యంలో మహా ర్యాలీ నిర్వహించడం జరిగింది.ఈ యొక్క కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఏబీవీపీ శంషాబాద్ విభాగ్ కన్వీనర్ కళ్లెం సూర్య ప్రకాష్ పాల్గొనడం జరిగింది.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఏబీవీపీ 1949 జూలై 9 నాడు కేవలం ఐదుగురుతో మొదలై ఈ రోజు

ప్రపంచం లోనే అతి పెద్ద విద్యార్థి సంస్థ గా నిలిచింది అన్నారు.ఏబీవీపీ కోసం ఎంతో మంది ప్రాణ త్యాగం చేసారు అని వారి ఆశయాలను మరువొద్దని వాళ్ళ ఆశయ సాధనకు ప్రతి ఒక్కరు కృషి చేయాలి అన్నారు.ఏబీవీపీ విద్యార్థుల కోసం ఏ కాదు సమాజం కోసం కూడా పని చేస్తుంది అని గుర్తు చేశారు.ఈ యొక్క కార్యక్రమంలో వీరపట్నం జిల్లా కన్వీనర్ శివ కృష్ణ,రాష్ట్ర కార్యవర్గ సభ్యులు పయ్యంశెట్టి జగదీష్ పటేల్,గుణవంత్ రెడ్డి,రాష్ట్ర సోషల్ మీడియా కో కన్వీనర్ మైలారం పవన్,నగర కార్యదర్శి రుద్రపల్లి మహేందర్,హైదరాబాద్ ఎస్ ఎఫ్ డి కన్వీనర్ నవీన్,హైదరాబాద్ ఎగ్జిక్యూటివ్ నెంబర్ పుప్పాల ఆదర్శ్,అ జయ్ జస్వంత్, నవదీప్,కార్తీక్,వంశీతదితరులు పాల్గొన్నారు.

## పీఆర్సీని వెంటనే ప్రకటించాలి

### తెలంగాణ ప్రాంత ఉపాధ్యాయ సంఘం డిమాండ్



**కొడిమ్యాల, జూలై 09. (తెలంగాణ పత్రిక) :**జగిత్యాల జిల్లా కొడిమ్యాల మండలంలోని వివిధ ప్రభుత్వ ఉన్నత ,ప్రాథమిక ,ప్రాథమికోన్నత పాఠశాలల ఉపాధ్యాయుల సభ్యత్వ నమోదు కార్యక్రమం తెలంగాణ ప్రాంత ఉపాధ్యాయ సంఘం ఆధ్వర్యంలో జరిగింది.ఈ సందర్భంగా ఉపాధ్యాయులు ప్రభుత్వాన్ని పలు డిమాండ్లు చేయడం గమనార్హం.సంఘం ప్రతినిధులు మాట్లాడుతూ,బదిలీల తర్వాతే ప్రమోషన్లు ఇవ్వాలని,బిఈడ్ అర్హత కలిగిన ఉపాధ్యాయులకు ఎల్ఎఫ్ఎల్,హెచ్ఎమ్ ప్రమోషన్లు కల్పించాలని,జీవో 317ను రద్దు చేయాలని,మోడల్ స్కూల్ ఉపాధ్యాయులకు జీరో-10 పద్దతిలో జీతాలు ఇవ్వాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.అలాగే,తెలుగు,హిందీ పండితులకు మిగిలిన ప్రమోషన్లు ఇవ్వాలని,బాకీగా ఉన్న డీఏలను విడుదల చేయాలని,సిపిఎస్ విధానాన్ని రద్దు చేసి జిపిఎఫ్‌ను అమలు చేయాలని,ముఖ్యంగా పీఆర్సీని తక్షణమే ప్రకటించాలి అంటూ స్పష్టం చేశారు.ఈ కార్యక్రమంలో మండలాధ్యక్షులు ఏనుగు ఆదిరెడ్డి,ప్రధాన కార్యదర్శి రాజ గంగయ్య,జిల్లా కార్యవర్గ సభ్యులు గోనే శ్రీనివాస్,కళ్యాణ్,మన్మధ రెడ్డి,పలు పాఠశాలల ప్రధానోపా ధ్యాయులు,ఉపాధ్యాయులు,ఇతర సభ్యులు పాల్గొన్నారు.

## మానవత్వం చాటుకున్న మహానుభావులు



**నేరేడుచర్ల:-జులై 9 తెలంగాణ పత్రిక :**ఇటీవల ప్రమాదవశాత్తు మరణించిన నేరేడుచర్ల మండలం పీర్ సాబ్ గూడెం గ్రామానికి చెందిన షేక్ ఉస్మాన్ కుటుంబానికి అండగా నిలిచి 51,000/-రూపాయలు ఆర్థిక సహాయం అందించి న ఆగ్రో ఎంప్లాయిస్ డీలర్స్. ఈ కార్యక్రమంలో నేరేడుచర్ల ఏవో జావిద్ జయలక్ష్మి ఫెర్టిలైజర్స్ పోల సతీష్ గడ్డిపల్లి "పూర్ణిమా ఫెర్టిలైజర్స్ కందిబండ వెంకన్న యడవెల్లి శ్రీనివాస్ రెడ్డి కోరమండల్ రాంరెడ్డి సుభాన్, నరేష్, జేతురామ్, నరసింహారెడ్డి, గౌతమ్, వెంకన్న రాంప్రసాద్, పి. వెంకన్న, కుంటి గొర్ల సైదులు, అన్వర్ తదితరులు పాల్గొన్నారు.

## సార్వత్రిక సమ్మె గ్రాండ్ సక్సెస్



**తెలంగాణ పత్రిక: జులై 9 (ఉమ్మడి ఖమ్మం జిల్లా బ్యూరో) :**కార్మిక చట్టాలను రద్దు చేసి కార్మికులను అణచివేసేందుకు నరేంద్ర మోదీ ప్రభుత్వం నాలుగు లేబర్ కోడ్ లను తీసుకువచ్చిందని వాటిన తక్షణం రద్దు చేయాలని తెలంగాణ అసంఘటిత కార్మిక సంఘాల సమైక్య టాక్స్ ఖమ్మం జిల్లా అధ్యక్షులు దాసరి శ్రీనివాస్ కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.సార్వత్రిక సమ్మెలో పాల్గొన్న జాతీయ కార్మిక సంఘాలు , సిఐటియు ఐ ఎన్ టి ఏ సి ఏఐటియుసి టి యు సి ఐ ఐఎఫ్టియు బ్యాంకు ఎంప్లాయిస్ యూనియన్ తెలంగాణ అసంఘటిత కార్మిక సంఘాల సమైక్య టాక్స్ జిల్లా కమిటీ నాయకత్వం వహించాయి .జాతీయ సమ్మెలో పాల్గొన్న టాక్స్ జిల్లా నాయకులు, పెయింటర్ వర్కర్స్ యూనియన్ జిల్లా నేత పంది వీరన్న అలాగే ఆటో వర్కర్స్ యూనియన్ జిల్లా నేత రాజు జిల్లా గౌరవ అధ్యక్షులు నరేందర్ జిల్లా నాయకులు గాదరి బాబు చింతమల్ల ఎంకన్న లోకమళ్ళ శ్రీను నరేష్ వెంకటేశ్వర్లు నాగేశ్వరరావు పాల్గొన్నారు ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షులు దాసరి శ్రీనివాస్ మాట్లాడుతూ బ్రిటిష్ కాలం నుండి ఉన్నటువంటి 44 కార్మిక చట్టాలను తుంగలోకి తొక్కి కార్మికుల మెడపై కత్తి పెట్టేందుకు నాలుగు లేబర్ కోడ్ లను తీసుకువచ్చారని అదేవిధంగా రైతు వ్యతిరేక చట్టాలను నరేంద్ర మోడీ ప్రభుత్వం ప్రవేశ పెట్టిందని ఆగ్రహం వ్యక్తం చేశారు.ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలను విస్మరించి నేడు మోడీ ప్రభుత్వం అనేక ప్రజా వ్యతిరేక చట్టాలను తీసుకొస్తుందని వాటిని తక్షణం ఉపసంహరించుకోవాలని డిమాండ్ చేశారు.

## నూతన వస్త్రా ఫల పుష్పాలంకరణ కార్యక్రమంలో పాల్గొని చిన్నారిని ఆశీర్వదించిన రాణా ప్రతాప్ రెడ్డి



**నల్లబెల్లి జులై 09 తెలంగాణ పత్రిక :**నల్లబెల్లి మండలం ముచ్చింపుల గ్రామానికి చెందిన దొమ్మడి లక్ష్మీ - విజేందర్ దంపతుల కుమార్తెలు శ్రీమయ్ , అశ్రిత లకు నూతన వస్త్ర ఫల పుష్పాలంకరణ కార్యక్రమంలో పాల్గొని చిన్నారిని ఆశీర్వదించిన భారతీయ జనతా పార్టీ వరంగల్ జిల్లా ప్రధాన కార్యదర్శి డాక్టర్ గోగుల రాణా ప్రతాప్ రెడ్డి..ఈ కార్యక్రమంలో బీజేపీ మండల అధ్యక్షులు తడుక వినయ్ గౌడ్ ,జిల్లా కౌన్సిల్ మెంబెర్ బొద్దిరెడ్డి ప్రతాప్ రెడ్డి ,మండల ఉపాధ్యక్షులు బత్తిని కుమారస్వామి గౌడ్ , మండల ప్రధానకార్యదర్శులు ఈర్ల నాగరాజు ,గుగులోతు తిరుపతి ,ముచ్చింపుల గ్రామ పార్టీ అధ్యక్షులు ఊటుకూరి చిరంజీవి గౌడ్ ,జిల్లా పార్టీ నాయకులు బచ్చు వెంకటేశ్వర్ రావు , వల్లే పార్వతలు , ముచ్చింపుల గ్రామ పార్టీ నాయకులు మాజీ వార్డు మెంబెర్ దొమ్మటి శ్రీను,కక్కెర్ల సమ్మయ్య ,ధర్మారం క్రాంతికుమార్ ,బత్తిని మల్లికార్జున్ ,దొమ్మటి బచ్చులు ,ఈరగోని లింగయ్య మండల యువ మోర్చా నాయకులు తిమ్మాపురం శివ తదితరులు పాల్గొన్నారు.

## మున్నూరు కాపు ఆధ్వర్యంలో ఘనంగా మహంకాళి అమ్మ బోనాలు

### పిల్లా జెల్లా పాడిపంటను సల్లంగా చూడాలని మొక్కులు





**గంభీరావుపేట తెలంగాణ పత్రిక జులై 9 :**రాజన్న సిరిసిల్ల జిల్లా గంభీరావుపేట మండల కేంద్రంలో బుధవారం రోజున మున్నూరు కాపు కుల బాంధవులు శ్రీ మహంకాళి దేవికి బోనాలు సమర్పించారు ప్రతి సంవత్సరం మున్నూరు కాపు కుల బాంధవులు వర్షాలు సమృద్ధిగా కులవాలని పిల్లా జెల్లా,,,, పాడిపంటను,,సల్లంగా చూడాలని కోరుతూ మొక్కులు చెల్లించుకుంటారు ఈరోజు కూడా ప్రతి ఇంటి నుండి బోనాన్ని ఎత్తి మండల కేంద్రంలోని ప్రధాన వీధుల గుండా డప్పు చప్పులతో పోతురాజుల విన్యాసాలతో శివసత్తుల పూనకాలాతో ఊరేగింపుగా మహంకాళి దేవాలయం వరకు చేరుకొని మొక్కులు చెల్లించుకున్నారు ఈ బోనాల ఊరేగింపు కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన మున్నూరు కాపు సంఘం జిల్లా అధ్యక్షులు బొప్ప దేవయ్య, జిల్లా ప్రచార కార్యదర్శి బండారి బాల్ రెడ్డి, ఎల్లారెడ్డిపేట మండల అధ్యక్షులు నంది కిషన్ లను మున్నూరు కాపు మండల అధ్యక్షులు కూర సురేష్ శాలువా కప్పి సన్మానించారు ఈ కార్యక్రమంలో ఆలయ అర్చకులు శ్రీనివాస్, రాజు, మాజీ జడ్పీటీసీ మల్లుగారి నర్సాగౌడ్ తోపాటు మున్నూరు కాపు కుల బాంధవులు తదితరులు పాల్గొన్నారు

RNI No. APTEL/2008/23088
తెలంగాణ పత్రిక
TELANGANA PATRIKA TELUGU DAILY
తెలుగు దిన పత్రిక
నిజం మా విజన్
గురువారం, జూలై 10, 2025
కరీంనగర్



# పెబ్బేరు మండల కేంద్రంలో దేశవ్యాప్త సార్వత్రిక సమ్మె

■ సిఐటియు వనపర్తి జిల్లా అధ్యక్షులు మండ్ల రాజు

**తెలంగాణ పత్రిక జిల్లా జులై 09:** పెబ్బేరు మండల కేంద్రంలో దేశవ్యాప్త సార్వత్రిక సమ్మె సందర్భంగా సిఐటియు వనపర్తి జిల్లా అధ్యక్షులు మండ్ల రాజు మాట్లాడుతూ కేంద్ర బిజెపి ప్రభుత్వం కార్మిక వ్యతిరేక విధానాలను ప్రజా వ్యతిరేక విధానాలను నిరసిస్తూ దేశవ్యాప్త సార్వత్రిక సమ్మెకు ట్రేడ్ యూనియన్స్ పిలుపునిచ్చాయి. ఈ సమ్మెను పెబ్బేరు మండల కేంద్రంలో ఘనంగా నిర్వహించడం జరిగిందనికేంద్ర బిజెపి ప్రభుత్వం కార్మికుల ను బానిసత్వంలోకి నెట్టే విధంగా నాలుగు లేబర్ కోడ్ లను తీసుకొచ్చి కార్మికుల మెడకు ఉరితాలుగా బిగించారన్నారు. పెట్టుబడుదారులకు అనుకూలంగా ఉన్న నాలుగు లేబర్ కోడ్ లను తక్షణమే రద్దు చేయాలని డిమాండ్ చేశారు. కార్మికులకు రోజుకు 12 గంటల పని దినాన్ని అమలు చేసే విధానాన్ని ఉపసంహరించుకోవాలని డిమాండ్ చేశారు. కార్మికులకు కనీస




వేతనం 26 వేల రూపాయలు ఇవ్వాలని అర్హులైన కార్మికులందరికీ పిఎఫ్ ఈఎస్ఐ సౌకర్యం కల్పించి. కాంట్రాక్ట్ ఔట్సోర్సింగ్ ఉద్యోగులందరినీ పర్మినెంట్ చేయాలన్నారు. ధరలను అదుపు చేయడంలో మోడీ ప్రభుత్వం విఫలమైందని ప్రభుత్వ రంగ సంస్థలను అప్పనంగా ప్రైవేట్ సంస్థలకు అప్పజెప్పే విధంగా నేషనల్ మానిటర్ పైపులైజేషన్ ఎన్ఎంపీ పేరుతో ప్రభుత్వ రంగ సంస్థలను ప్రైవేటీకరణ చేయడం దుర్మార్గమైన చర్య అన్నారు. యువతకు ఉపాధి చూపడంలో మోడీ ప్రభుత్వం విఫలం అవడంతో పాటు ఉన్న ఉద్యోగాలకు కూడా మోడీ ప్రభుత్వం ఊడగొడుతుందని ఎద్దేవా చేశారు. రైతాంగం పండించిన పంటలకు గిట్టుబాటు ధర కల్పించడం లేదన్నారు. ఉపాధి హామీ పథకాన్ని పట్టణ ప్రాంతాలకు విస్తరింప చేసి. సంవత్సరానికి 200 రోజులు పనులు కల్పించి రోజుకి 600 కూలీ ఇవ్వాలని డిమాండ్ చేశారు. కార్మికుల హక్కుల కోసం రైతాంగ హక్కుల కోసం ఉపాధి హామీ కూలీల డిమాండ్ల సాధన కోసం యువతకు ఉపాధి ఉద్యోగాల సదనకై సాగుతున్న దేశవ్యాప్త సార్వత్రిక సమ్మెలో కార్మికులు కార్మికులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు. ఈటియుసిఐ జిల్లా నాయకులు శీను ఆవాజ్ జిల్లా కార్యదర్శి ఎండి పెద్దకాజా సిఐటియు నాయకులు ఊసన్న అనీఫ్ అంగన్వాడి యూనియన్ జిల్లా కోశాధికారి రాధా నాయకులు రాజేశ్వరి రాములు మన్నెం చెన్నమ్మ ఈశ్వరమ్మ నరసమ్మ నారాయణ రాములు తదితరులు పాల్గొన్నారు.

# కార్మిక. కర్షక సమస్యలు పరిష్కరించాలి : కార్మిక రైతు సంఘాల డిమాండ్

**కూసుమంచి, జూలై 9 ( తెలంగాణ పత్రిక న్యూస్ ) :**నరేంద్ర మోడీ ప్రభుత్వం అనుసరించే కార్మిక. కర్షక ప్రజా వ్యతిరేక విధానాలకు వ్యతిరేకంగా దేశవ్యాప్తంగా జరిగినటువంటి సార్వత్రిక సమ్మెలో భాగంగా కూసుమంచి మండల కేంద్రంలో భారత కార్మిక సంఘాల సమాఖ్య ఐ.ఎఫ్.టి.యు. అఖిలభారత రైతుకూలీ సంఘం ఏఐకేఎంఎస్. సిపిఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ. సిఐటియు. తెలంగాణ రైతు సంఘం. సిపిఐఎం ఆధ్వర్యంలో నిరసన ప్రదర్శన చేయడం జరిగింది అనంతరం సిపిఐఎం మండల కార్యదర్శి తోటకూరి రాజు . అధ్యక్షతన జరిగిన సభలో న్యూ డెమోక్రసీ జిల్లా కార్యదర్శి మందుల రాజేంద్రప్రసాద్, సిపిఐఎం జిల్లా నాయకులు మల్లెల సన్మానంతరావు, రైతు సంఘాల జిల్లా నాయకులు బిక్క సాని గంగాధర్. బజ్జూరి వెంకటరామిరెడ్డి,. చెరుకుపల్లి వీరయ్య. తాళ్లూరి వెంకటేశ్వరరావు. ఐఎఫ్టియు మండల అధ్యక్షుడు కాంపాటి మధు, కార్యదర్శి కనకం గోపయ్య. సిఐటియు మండల కార్యదర్శి ప డిశాల శేషయ్య మాట్లాడుతూ, కేంద్ర ప్రభుత్వం 29 కార్మిక చట్టాలను రద్దుచేసి ఆ స్థానంలో నాలుగు లేబర్ కోడ్లను తీసుకువచ్చి కార్పొరేట్ శక్తుల కాళ్ళ ముందు కార్మికులను కట్టు బానిసలను చేయటం కోసం కుట్ర చేస్తుందని. ఈ నాలుగు లేబర్కోడ్లను వెంటనే రద్దుచేసి 29 కార్మిక చట్టాలను పునరుద్ధరించాలని కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. 1886లో చికాగో అమరవీరులు ప్రాణ త్యాగం చేసి




సాధించుకున్న ఎనిమిది గంటల పని విధానాన్ని రద్దుచేసి 10 నుంచి 12 గంటలు పని విధానాన్ని అమలు చేయడం కోసం తెచ్చిన 282 జీవోని వెంటనే ఉపసంహరించుకోవాలన్నారు. వ్యవసాయ రంగ మూడు నల్ల చట్టాలను ఉపసవ రించుకోవాలని. ఢిల్లీ వేదికగా పోరాడిన రైతాంగానికి పార్లమెంట్ సాక్షిగా మోడీ ఇచ్చిన హామీలు అమలు చేయాలని.రైతులపై పెట్టిన అక్రమ కేసు లను ఎత్తివేసి చనిపోయిన రైతులకు ఎక్స్రేసియా. రైతులు పండించిన పంటలకు స్వామినాథన్ సిఫారసుల ప్రకారం సీటు ప్లస్ 50 ప్రాతిపదికన కనీస మద్దతు ధర ఎంఎస్పి కీ చట్టబద్ధత కల్పించాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వ రంగ పరిశ్రమలను ప్రైవేటుపరం చేయటన్ని తీవ్రంగా తప్పుపట్టారు. విహెచ్పి ఆర్ఎస్ఎస్ బజరంగ్ దళ్తో హిందూ మతం పేరుతో ప్రజల మధ్య వైశ్యామ్యాలు రేపి కేంద్రం పబ్బం గడపకుంటు ఈ దేశాన్ని అప్పుల పాలు చేసిందన్నారు మోడీ పాలనలో విద్య వైద్యం. నిర్లక్ష్యానికి గురి అయింది అన్నారు నిరుద్యోగం పేదరిక%శీ%. ఆకలి కేకలు పెరిగిపోయాయని మండిపడ్డారు. రాజ్యాంగాన్ని రద్దుచేసి మనువాదాన్నీ తీసుకోరాలని అనే కోణంలో బిజెపి పరిపాలన సాగుతుందని మండిపడ్డారు ప్రజలు చైతన్యంతో పోరాడి కేంద్ర ప్రభుత్వాన్ని గద్దె దించాలన్నారు . ఈ కార్యక్రమంలో సిపిఐ ఎం డివిజన్ నాయకులు ఎడవెల్లి రమణారెడ్డి మండల నాయకులు వెంగల్ రావు. కొక్కిరేణి వెంకన్న. గోపి వెంకన్న. గిరిజన సంఘం పాలే డివిజన్ కార్యదర్శి గన్యా నాయక్.న్యూ డెమోక్రసీ జిల్లానాయకులు కలకొండ సురేష్. డివిజన్ నాయకులు బుర్ర సైదులు. పో కల ఎంకన్న. మండల నాయకులు దాట్ల వీరస్వామి.పడిశాల మైసయ్య.వేల్పుల వెంకన్న. దాట్ల నాగేశ్వరావు. పడిశాలగిరి. వీర నాగులు. దాసరి ఉప్పలయ్య. ఐఎఫ్టియు గ్రామపంచాయతీ కార్మికులు పిట్టల వీరయ్య. కొక్కిరేణి గురవయ్య. గోపే బిక్షం. గోపి సత్యం. నలగాటి ఉపేందర్. అచ్చాలు. శ్రీను.ఐఎఫ్టియు హమాలి మండల కార్యదర్శి బానోతు లింగ. మల్లె పోయిన అశోకు. బానోతు చంద్రు. వినోదు.నాగరాజు రామ్మూర్తి జనార్ధన్. నలగాటి రమేష్.గోపే అనీలు.కొండ నాగేశ్వరరావు. నలగాటి నరేష్. ఆరోపల్లి శ్రీను. అరవపల్లి. పరశురాం. ఇరుగు బాలకృష్ణ.గోపి నాగేశ్వరావు. చెరుకుపల్లి ఉపేందర్. తదితరులు పాల్గొన్నారు.

# నిరుపేద పేద మహిళలను సంఘాలలో చేర్పించి ఆర్థిక తోడపాటు అందించి కోటి మందిని కోటీశ్వరులు చేయడమే ఇంద్రా మహిళా శక్తి లక్ష్యం

■ బోథ్ ఏపిఎం మాధవ్

**తెలంగాణ పత్రిక-బోథ్ ఆర్సీ షేక్ షాకీర్ -జులై 09 :-**స్వయం సహాయక సంఘాలలో లేని మహిళలను సంఘాలు చేర్పించి వారికి ఆర్థిక తోడ్పాటుతో స్వయం ఉపాధి అందించి కోటి మంది మహిళలను కోటీశ్వరులు చేయడమే ఇంద్రా మహిళా శక్తి యొక్క లక్ష్యం అని బోత్ మండల్ ఐకెపి ఎపిఎం మాధవ్ ఉన్నారు. ఇంద్ర మహిళా శక్తి సంబరాలలో భాగంగా బుధవారం ఆదిలాబాద్ జిల్లా బోత్ మండలంలోని దన్నూర్ గ్రామపంచాయతీ కార్యాలయంలో జై హనుమాన్ గ్రామ సంఘం తో సమావేశం నిర్వహించి ఇంద్ర మహిళా శక్తి కార్యక్రమాలు అమల్లో భాగంగా గత సంవత్సరం నుంచి ఈ సంవత్సరం వరకు ఇంద్ర మహిళా శక్తి కార్యక్రమంలో ఆ సంఘం పరిధిలో ఉన్న ఎంతమంది ఆర్థికంగా బలపేతమయ్యారు ఎంతమంది వ్యాపారులు చేస్తున్నారు ఎంతమందికి బ్యాంకు రుణాలు శ్రీనిధి



రుణాలు వడ్డీ లేని రుణాలు రుణబీమా ప్రమాద బీమా ఎంతమంది లబ్ది పొందారు. ఎంతమంది ఆర్థికంగా బలోపేతమయ్యారు అని రాబోయే 2025 26 సంవత్సరానికి గ్రామ సంఘాలలో చేపట్టబోయే ఆర్థిక ప్రణాళిక గురించి చర్చించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామంలోని సంఘాలు లేని ప్రతి మహిళలని సంఘాలలో చేర్పించాలి కిషోర్ బాలికలు 15 నుంచి 18 సంవత్సరాలలోపు ఉన్న కిషోర్ బాలికలను నూతన సంఘాలు ఏర్పాటు చేయాలి 60 ఏళ్ల పైబడిన వృద్ధ మహిళలతో వృద్ధ సంఘాలు వికలాంగుల సంఘాలు ఏర్పాటు చేస్తే ఆరు నెలల తర్వాత ప్రభుత్వం నుంచి రివాల్వింగ్ ఫండ్ రూపంలో 15 వేల రూపాయలు ఆ సంఘం ఖాతలో జమ చేసి వారికి బ్యాంకు నుంచి లక్ష రూపాయలు రుణ రూపేనా అందచేయడం జరుగుతుందని అన్నారు. ప్రతి సంఘంలో ఉన్న ప్రతి మహిళకు బీమా భద్రత చేసుకోవాలని చెప్పడం పీఎం జె జె బి వై పి ఎం ఎస్ బి వై బ్యాంకు రుణ బీమా ప్రమాద బీమా వ్యక్తిగత ప్రమాద బీమా తదితర నియమాలపై అవగాహన కల్పించారు. ఉండి బకాయిలు ఉన్న సంఘాలు పాత మొండి బకాయిలు కట్టిస్తే వారికి బ్యాంక్ మేనేజర్ తో మాట్లాడి మరింత రుణాలు మంజూరు చేపిస్తామని అన్నారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు మహిళా సంఘాల కోసం ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలను వివరించారు ఈ కార్యక్రమంలో గ్రామ సంఘం అధ్యక్షురాలు తీసి బిక్క గంగాధర్. వివో ఏలు రమాదేవి అలీ పాష మధుసూదన్. గ్రామ సంఘాల కార్యనిర్వాహక సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# దేశవ్యాప్తంగా సార్వత్రిక సమ్మె

**పెద్ద గూడూరు/ కొత్తగూడ/ గంగారం:-** జులై 9. (తెలంగాణ పత్రిక ప్రతినిధి):- మహబూబాబాద్ జిల్లా, దేశవ్యాప్తంగా సార్వత్రిక సమ్మెలో భాగంగా గూడూరు మండల కేంద్రంలో, సిఐటియు, అంగన్వాడీ, ఆశ వర్కర్ కార్మికులు, ఎం సిపిఐ (యు), సిపిఐ ఎమ్మెల్ మాస్ లైన్, ఆధ్వర్యంలో స్థానిక అంగడి సెంటర్ నుండి అంబేద్కర్ విగ్రహం వరకు నిరసన ర్యాలీ చేసి, అంబేద్కర్ విగ్రహం ముందు నిరసన కార్యక్రమం చేపట్టారు. ఈ కార్యక్రమంలో నాయకులు మాట్లాడుతూ.. 139 సంవత్సరాల క్రితం సాధించుకున్న కార్మిక చట్టాలను నరేంద్ర మోడీ ప్రభుత్వం రద్దు చేస్తూ, కొత్త చట్టాలను తీసుకువచ్చి కార్మిక హక్కులను




కాలరాస్తుందన్నారు. కార్మిక చట్టాలను రక్షించుకోవడం కోసం ప్రజా ఆందోళన లు చేపట్టాలని, నాలుగు లేబర్ కోడ్లను రద్దు చేయాలని డిమాండ్ చేస్తూ, కేంద్ర ప్రభుత్వం కార్మిక వ్యతిరేక నల్ల చట్టాలు రద్దు చేయాలని, నరేంద్ర మోడీ ప్రభుత్వం డౌన్ డౌన్ అంటూ నినాదాలు చేశారు. ఈ కార్యక్రమంలో సిఐటియు నుండి సమ్మెట రాజమౌళి, నాలబాల పురుషోత్తం, తిరుపతక్క, రేణుక. ఎం సి పి ఐ (యు )నుండి నూకల ఉపేందర్, ఈసం రామయ్య ,గుండ గాని సత్తయ్య, కటకం బుచ్చి రామయ్య. సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ నుండి ఎర్రబెల్లి రాజు, పెద్దకాసు కొమరుమల్లు, గ్రామ పంచాయతీ వర్కర్ నాయకులు బత్తుల వెంకటయ్య, మైనుద్దీన్, ఆశా వర్కర్లు, అంగన్వాడీ టీచర్లు, గ్రామ పంచాయతీ కార్మికులు, తదితరులు పాల్గొన్నారు.

# కార్మికుల వ్యతిరేక చట్టాల తీర్మానాలను కేంద్రం మానుకోవాలి

**రాజేంద్రనగర్ ప్రతినిధి జూలై 09 తెలంగాణ పత్రిక :**దేశ వ్యాప్తంగా సార్వత్రిక సమ్మెలో భాగంగా శంషాబాద్ లో సీఐటీయూ ప్రజా సంఘాల మద్దతుతో సమ్మెలో వివిధ ప్రజా సంఘాలు , ఎస్ఎఫ్ఐ, కెవిపిఎస్ ,డివైఎఫ్ఐ , ఐద్వా రైతు సంఘం తదితర సంఘాలు పాల్గొని ఎమ్మార్వో ఆఫీస్ నుండి అంబేద్కర్ చౌరస్తా వరకు ర్యాలీ తీసి సభ నిర్వహించి అనంతరం కేంద్ర ప్రభుత్వం తెచ్చిన ఈ 4లేబర్ కోడ్ ల జీవోను వ్యతిరేకించారు. ఈ కార్యక్రమంలో సిఐటియు జిల్లా నాయకుడు నీరటి మల్లేష్ రైతు సంఘం జిల్లా ఉపాధ్యక్షుడు జి విక్రమ్ కుమార్, ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్షుడు కేవై ప్రణయ్, జిల్లా నాయకురాలు నీరటి అనురాధ డివైఎఫ్ఐ మండల అధ్యక్షుడు ఏపూరి పవన్ కుమార్, కెవిపిఎస్ జిల్లా నాయకులు ఎర్ర వెంకటేష్, మున్సిపాలిటీ మండల అధ్యక్షుడు ప్రవీణ్,శంషాబాద్ మున్సిపాలిటీ అధ్యక్షుడు జగ్గల సామిల్,మున్సిపాలిటీ సంగం జిల్లా నాయకులు జయేందర్,ఆశ వర్కర్ల సంఘం జిల్లా కార్యదర్శి బైతి సునీత, తదితర ప్రజాసంఘాల నాయకులు పాల్గొన్నారు.. ఈ సందర్భంగా సిఐటియు జిల్లా నాయకుడు నీరటి మల్లేష్ మాట్లాడుతూ దేశంలో జరుగుతున్న బిజెపి ప్రభుత్వం మోడీ అనుసరిస్తున్న విధానాలకు వ్యతిరేకంగా కేంద్రంలోని తొమ్మిది కార్మిక సంఘాల పిలుపు మేరకు శంషాబాద్ లో వివిధ రంగాల కార్మికులు ప్రజాసంఘాల నాయకులు తదితరులు పెద్ద ఎత్తున




పాల్గొని సమ్మె నిర్వహించారు.కేంద్ర ప్రభుత్వం దేశంలో 44 చట్టాలు కార్మికులకు అనుకూలంగా పనిచేస్తున్నాయి కానీ ఈ ప్రభుత్వం ఈ 44 చట్టాలను కార్మికులకు వ్యతిరేకంగా 4 రకాల కోడ్ లను తెచ్చి కార్మికులకు ఎలాంటి హక్కు లేకుండా యజమానులకు పెట్టుబడిదారులకు మాత్రం పూర్తిగా కార్మికుల శ్రమను దోచుకునేందుకు ఈ కోడ్ లు ఉపయోగపడుతున్నాయని ఆయన అన్నారు. ఇలాంటి కార్మికులకు ఉపయోగపడని కోడ్ లు ఎందుకు అని అన్నారు . ఈ ప్రభుత్వం అధికారంలో రాకము ందు ఈ దేశాన్ని ఈ కార్మికులను రక్షణగా ఉంచుతానని అన్ని రకాలుగా దేశాన్ని అభివృద్ధిలో నడిపిస్తానని హామీ ఇచ్చిన కేంద్ర ప్రభుత్వం ఇప్పుడు మాత్రం ప్రజల యొక్క నడ్డి విడిచి కార్మికుల బతుకులతో ఆడుతూ పేద ప్రజలను మహిళలను ఈ దేశ ప్రజలను కాపాడకుండా భక్షిస్తున్నాడని అన్నారు ఇలాంటి ప్రభుత్వం ఉన్న ఊడిన ఒకటే ఒకవేళ ఈ 4 కోడ్ లను రద్దు చేయకుంటే కార్మికులు ప్రజలు కలిసి నీ ముడ్డి కింద ఉన్న సీటును పీకేస్తారని మండిపడ్డారు.ఇకనైనా మోడీ స్పందించి ఇలాంటి విధానాన్ని వెనక్కి తీసుకొని కార్మికులకు ప్రజలకు ఉప యోగపడే విధానాలు అవలంబించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో సిఐటియు మండల నాయకుడు విజయ్ దర్శన్ శంషాబాద్ మున్సిపాలిటీ నాయకులు యాదమ్మ సుజాత రావేలా నర్సింగ్ రావు శ్రీను ఆశ వర్కర్స్ యూనియన్ నాయకులు నవనీత సులోచన మంజుల తిరుమల తదితరులు పాల్గొన్నారు.

# ఎస్సీ ఎస్టీ ఆర్టీసీ ఉద్యోగుల అసోసియేషన్ ఫ్లెక్సీ చించివేత

■ దుండగులను గుర్తించి శిక్షించాలని పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు



**ఇబ్రహీంపట్నం జులై 09 ( తెలంగాణ పత్రిక):-**ఇబ్రహీంపట్నం ఆర్టీసీ డిపో గేటు ప్రక్కన ఉన్న హెూడింగ్ కి ఎస్సీ,ఎస్టీ ఆర్టీసీ ఉద్యోగుల అసోసియేషన్ కి సంబంధించిన ఫ్లెక్సీ ని గుర్తుతెలియని వ్యక్తులు చింపి వేయడం జరిగింది.అట్టి వ్యక్తులను గుర్తించి చట్టపరమైన చర్యలు తీసుకోవాలని ఇబ్రహీంపట్నం పోలీస్ స్టేషన్ సిఐ ని కలిసి ఫిర్యాదు చేయడం జరిగింది.ఈ యొక్క కార్యక్రమంలో బిజెపి రాష్ట్ర క్రమశిక్షణ సభ్యులు బోసుపల్లి ప్రతాప్,ఇబ్రహీంపట్నం మున్సిపల్ స్థానిక మాజీ కౌన్సిలర్ ముత్యాల భాస్కర్,ఇబ్రహీంపట్నం మున్సిపల్ బిజెపి అధ్యక్షులు ముత్యాల మహేందర్,రంగారెడ్డి జిల్లా బిజెపి కౌన్సిల్ సభ్యులు ఆడెపు రాఘవేంద్ర స్వామి,బీజేవైఎం నాయకులు కంబాలపల్లి శశిధర్ ఇబ్రహీంపట్నం డిపోకు సంబంధించిన ఆర్టీసీ ఎస్సి,ఎస్టీ ఉద్యోగస్తులు తదితరులు పాల్గొన్నారు.

# నేరస్తులకు శిక్ష పడేలా పిపిలు కీలకపాత్ర వహించాలి

■ పోలీస్ కమిషనర్ డాక్టర్ బి.అనురాధ



**సిద్దిపేట జిల్లా ప్రతినిధి, జులై 09 (తెలంగాణ పత్రిక):** సిద్దిపేట అడిషనల్ అసిస్టెంట్ సెషన్ కోర్టు (అడిషనల్ పీపీగా) ఇటీవల నూతనంగా బాధ్యతలు చేపట్టిన సిహెచ్.కనకయ్య బుధవారం పోలీస్ కమిషనర్ కార్యాలయంలో పోలీస్ కమిషనర్ డాక్టర్ బి.అనురాధను మర్యాద పూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛాలు అందజేశారు.నూతనంగా అడిషనల్ పీపీగా బాధ్యతలు చేపట్టిన కనకయ్యను పోలీస్ కమిషనర్ అభినందించారు. ఈ సందర్భంగా పోలీస్ కమిషనర్ మాట్లాడుతూ కేసులలో నేరస్తులకు శిక్షలు పడే విధంగా పబ్లిక్ ప్రాసిక్యూటర్లు కీలకపాత్ర వహించాలని సూచించారు. కోర్టు కానిస్టేబుళ్లు మరియు పబ్లిక్ ప్రాసిక్యూటర్లు, అసిస్టెంట్ పబ్లిక్ ప్రాసిక్యూటర్లు, సమన్వయంతో విధులు నిర్వహించి కేసులలో శిక్షల శాతం పెంచాలని సూచించారు. నేరస్తులకు శిక్షలు పడ్డప్పుడే నేరాలు తగ్గే అవకాశం ఉంటుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో డిస్టిక్ కోర్టు (పిపి) పబ్లిక్ ప్రాసిక్యూటర్ కే. జీవన్ రెడ్డి, ప్రిన్సిపల్ అసిస్టెంట్ సెషన్ కోర్టు అడిషనల్ పిపి వి. నర్సింలు తదితరులు పాల్గొన్నారు.

# డిఎలు విడుదల చేసి, పిఆర్ సి ని వెంటనే ప్రకటించాలి టిఎస్ యుటిఎఫ్





**తెలంగాణ పత్రిక జిల్లా జులై 09: చిన్నంబావి మండలం :** ప్రభుత్వ ఉద్యోగ, ఉపాధ్యాయులకు రావాల్సిన డిఎలు, పి ఆర్ సి ని వెంటనే ప్రకటించాలి టీఎస్ యుటిఎఫ్ వనపర్తి జిల్లా ప్రధాన కార్యదర్శి డి.కృష్ణయ్య డిమాండ్ చేశారు బుధవారం చిన్నంబావి మండలంలో టీఎస్ యుటిఎఫ్ సభ్యత నమోదు కార్యక్రమం ప్రారంభించారు. ఈ సందర్భంగా వెలగొండ, అమ్మాయి పల్లి,దగడ పల్లి, పెద్ద దగడ, పెద్దమారుర్ తదితర గ్రామాలలోని పాఠశాలలో పర్యటించి ఉపాధ్యాయులతో సభ్యత్వ నమోదు చేయించారు. సమస్యలను వెంటనే పరిష్కరించడానికి, ప్రభుత్వ పాఠశాలల పరిరక్షణ కోసం ఖాళీగా ఉన్న ఉపాధ్యాయుల పోస్ట్'లు భర్తీ చేయాలని ఉపాధ్యాయ సర్దుబాటును శాస్త్రీయ పద్ధతిలో నిర్వహించాలని కోరారు చిన్నంబావి మండల కేంద్రంలో ప్రాథమిక పాఠశాలను ఈ విద్యా సంవత్సరం లోనే మంజూరు చేయాలని ఆయన డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో టిఎస్ యుటిఎఫ్ మండల అధ్యక్షులు భోగరాజు వెంకటేష్, ప్రధాన కార్యదర్శి కె.శివ శంకర్, ఉపాధ్యక్షులు కె.పవన్ కళ్యాణ్, కోశాధికారి డి. బాలరాజు, రాము, గోవింద్, రమేష్, శ్రీనివాసులు తదితరులు పాల్గొనడం జరిగింది.

# మహిళలు అన్ని రంగాల్లో రాణించాలి

■ వి వో ఏ మొకానపెల్లి అంజలి-దేవరాజు



**తెలంగాణ పత్రిక, చందుర్తి మండలం, జులై09 :**చందుర్తి మండలం కిష్టంపేట గ్రామం లో బుధవారం గ్రామపంచాయతీ కార్యాలయం ఎదుట ఇందిరా మహిళ శక్తి సంబరాలు



ఘనంగా నిర్వహించారు.ప్రభుత్వం అందిస్తున్న పథకాలను సద్వినియోగం చేసుకోని మహిళలు అన్ని రంగాల్లో రాణించాలని కిష్టంపేట వి వో ఏ మొకానపెల్లి అంజలి-దేవరాజు అన్నారు. ప్రభుత్వాలు మహిళల ఆర్థిక స్వావలంబనకు అనేక పథకాలు తీసుకొచ్చిందని, స్వయం ఉపాధి, బ్యాంకు లింకేజి రుణాలు, వడ్డీ లేని రాయితీ రుణాలు, ఆర్టీసీ బస్సు ల కోసం పెట్టుబడి, అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీల ద్వారా పాఠశాలల మరమ్మతు చేయడంతో పాటు పలు కార్యక్రమాలు మహిళల ద్వారానే చేపడుతుందన్నారు. ఈ అవకాశాలు వినియోగించుకోని ఆర్థికంగా ఎదగాలన్నారు.ఈ కార్యక్రమం లో కిష్టంపేట గ్రామ పంచాయతీ కార్యదర్శి పర్శరాములు,వి వో అధ్యక్షురాలు ఉగిలే జోష్ణ-ప్రభాకర్, సిసి వనజ మరియు,గ్రామ మహిళా సంఘం సభ్యులు, పాల్గొన్నారు.

# నార్సింగి మండల ప్రెస్ క్లబ్ నూతన కమిటీ ఎన్నిక

**నార్సింగి జులై 11 తెలంగాణ పత్రిక :**మెదక్ జిల్లా నార్సింగి మండల కేంద్రంలో బుధవారం నూతన ప్రెస్ క్లబ్ ను ఏర్పాటు చేసి కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.ప్రెస్ క్లబ్ అధ్యక్షుడిగా కూచంగారి రాఘవేందర్ (మన తెలంగాణా),ప్రధాన కార్యదర్శి గా సలీం షేక్ (సిరి న్యూస్),ఉపాధ్యక్షుడిగా జనగామ అనిల్ గౌడ్ (తెలంగాణ పత్రిక) (టీ న్యూస్) కార్యదర్శి గా రాచర్ల నరేందర్ (మీ టీవీ),కోశాధికారిగా సల్లెంద్రి అరుణ్ కుమార్ యాదవ్(టీ న్యూస్) లను ఎన్నుకున్నారు.ఈ సందర్భంగా ప్రెస్ క్లబ్ అధ్యక్షుడు రాఘవ మాట్లాడుతూ ప్రజలకు అధికారులకు మధ్య వారధిగా ఉంటూ ప్రజా సమస్యలను తీర్చేందుకు కృషి చేస్తానని అన్నారు.జర్నలిస్టుల సమస్యలు పరిష్కరించడంలో ముందుంటానని హామీ ఇచ్చారు.

## మాజీ ఎమ్మెల్యే రేగా మాతృమూర్తి మృతి

■ పూల మాలలతో నివాళులర్పించిన పలువురు పార్టీ నాయకులు





మణుగూరు జులై 9 (తెలంగాణ పత్రిక) :మాజీ ఎమ్మెల్యే , బి ఆర్ ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షులు రేగా కాంతారావు మాతృమూర్తి రేగ నర్సమ్మ బుదవారం తెల్లవారు జాము అనారోగ్యంతో మృతి చెందారు. సమాచారం తెలిసిన మణుగూరు మండల పార్టీ అధ్యక్షుడు కార్యదర్శులు కో ఆప్షన్ సభ్యులు మాజీ జెడ్పిటిసి ఎంపీటీసీలు సర్పంచులు పలువురు హాజరై పార్థివ దేహానికి పూలతో నివాళు లర్పించారు. అనంతరం పలువురు పార్టీ నేతలు భవాని శంకర్, డిసిసిబి డైరెక్టర్ తుళ్లూరు బ్రహ్మయ్య, సిపిఐ నాయకులు సరెడ్డి పుల్లారెడ్డి, దుగ్యాల సుధాకర్ మున్నా లక్ష్మికుమారి, బీ అర్ ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు ఏనుగుల రాకేష్ రెడ్డి, బూర్గంపాడు మాజీ జెడ్పిటిసి దంపతులు, పలు మండలాల పార్టీ నాయకులు పార్తివదేహానికి పూలమాలతో నివాళులర్పించారు. అనంతరం రేగ కాంతారావును అలింగణం చేసుకొని ఓదార్చారు. తల్లి పోయిన దుఃఖంలో ఉన్న రేగా కాంతారావును చూసిన ప్రతి ఒక్కరు కంటతడి పెట్టారు. సాయంకాలం సమయంలో రేగా నరసమ్మ అంత్యక్రియలు మాజీ ఎమ్మెల్యే రేగా కాంతారావు చేతుల మీదుగా జరిగాయి.

## నిజామాబాద్ నగరంలో 1.4 కేజీల గంజాయి పట్టివేత



నిజామాబాద్ జిల్లా ప్రతినిధి ( తెలంగాణ పత్రిక ) జూలై 09 :నిషేధిత గంజాయి విక్రయిస్తున్న ముగ్గురిని పట్టుకున్నట్లు నిజామాబాద్ ఎక్సైజ్ ఎన్ఫోర్స్మెంట్ ఇన్స్పెక్టర్ స్వప్న తెలిపారు.ఆమె తెలిపిన వివరాల ప్రకారం..నిజామాబాద్ నగరంలోని అర్సపల్లి,ఎల్లమ్మ కుంట కు చెందిన ఇద్దరు యువకులు,ఓ మహిళ కలిసి గంజాయి విక్రయిస్తున్నట్లు విశ్వసనీయ సమాచారం మేరకు దాడి నిర్వహించి పట్టుకున్నట్లు తెలిపారు.వారి నుంచి 1.435 కేజీల గంజాయి స్వాధీనం చేసుకున్నట్లు తెలిపారు. అలాగే రెండు ద్విచక్ర వాహనాలు,రెండు సెల్ ఫోన్లు స్వాధీనం చేసుకొని కేసు నమోదు చేసి రిమాండ్ చేసినట్లు తెలిపారు.

## తాసిల్దార్ కు వినతిపత్రం అందజేసినా ఆశ కార్యకర్తలు



చిగురుమామిడి,జూలై 9(తెలంగాణ పత్రిక):కరీంనగర్ జిల్లా చిగురుమామిడి మండలం, దేశవ్యాప్త సార్వత్రికసమ్మెలో భాగంగా సీఐటీయూ యూనియన్ సహాయక కార్యదర్శి మారెళ్ళ శ్రీలత ఆధ్వర్యంలో చిగురుమామిడి బస్టాండ్ నుండి తాసిల్దార్ కార్యాలయం వరకు ఆశా కార్యకర్తలు,ర్యాలీ నిర్వహించనా ఆశ కార్యకర్తలు,ర్యాలీ నిర్వహించి,అనంతరం తాసిల్దార్ రమేష్ కు వినతిపత్రం అందజేసినా ఆశాలు.వారు మాట్లాడుతూ. కార్మికులు ఎంతగానో పోరాడి తమ ప్రాణాలు అర్పించి తీసుకొచ్చిన 29 కార్మిక చట్టాలను రద్దుచేసి, కార్మికులకు నష్టం కలిగించే నాలుగు లేబర్ కోడ్స్ ను తీసుకొచ్చింది,ఈ లేబర్ కోడ్స్ అమలుకై తీవ్రంగా ప్రయత్నిస్తున్నది ఈ చర్యలు భారత రాజ్యాంగంలో ఆర్టికల్19(1)సి ఆర్టికల్21,24 39 (ఈ లేబర్ కోడ్స్ కార్మికులకు నష్టం కలిగించే విధంగా సంఘం పెట్టుకునే హక్కు లేకుండా,8 గంటల పని విధానాన్ని రద్దు చేసి,10 గంటలకు పెంచింది,ఉద్యోగ భద్రత లేదు,అట్లాగే ప్రభుత్వ రంగ సంస్థప్రైవేటీకరణ,చేస్తా ఉన్నది, ప్రభుత్వ రంగ ప్రైవేటీకరణ ఆపాలి,అట్లాగే స్కీంవర్క్ లను కార్మికులుగా గుర్తించి కనీస స్థిర వేతనం 26,000 ఇవ్వాలనీ,ఆశాలకు భారతదేశ వ్యాప్తంగా ఒకే రకమైన పని విధానాన్ని అమలు చేయాలనీ,ఆశాలను 3 వ తరగతి ఉద్యోగులుగా గుర్తించి,45,46 సిఫారసుల ప్రకారం ఆశలకు ఉద్యోగ భద్రత,కల్పించాలని,వారు కోరారు..ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షురాలు నాగలి పద్మ, మండల కార్యదర్శి బోయిని ప్రియాంక, పుష్ప,బెజ్జంకి సరోజనా, సాహిదా బేగం,శ్వేత,కవిత, పూజ,సుగుణ,నాగరాణి, మంజుల,లక్ష్మి, ఆశా వర్కర్లు,తదితరులు ,పాల్గొన్నారు.

## ఎస్ఆర్హెచ్‌తో వివాదం.. హెచ్‌సీఏ అధ్యక్షుడు జగన్మోహనరావు అరెస్టు



హైదరాబాద్ :ఈ ఏడాది ఇండియన్ ప్రీమియర్ లీగ్ (ఐపీఎల్) సందర్భంగా హైదరాబాద్ క్రికెట్ అసోసియేషన్ (హెచ్‌సీఏ), సన్ రైజర్స్ హైదరాబాద్ (ఎస్ఆర్హెచ్) ఫ్రాంచైజీ మధ్య తలెత్తిన రగడ కీలక మలుపు తీసుకుంది. చివరకు అది హెచ్‌సీఏ అధ్యక్షుడు జగన్మోహనరావు అరెస్టు వరకు వెళ్లింది. బహుశా.. ప్రతిష్ఠాత్మక హెచ్‌సీఏలో ఈ స్థాయిలో ఉన్న వ్యక్తిని అరెస్టు చేయడం ఇదే మొదటిసారేమో? ఎస్ఆర్హెచ్‌తో వివాదంలో జగన్మోహనరావుతో పాటు మరొకరికీ తెలంగాణ సీఐడీ అరెస్టు చేసింది. ఇప్పటికే హెచ్‌సీఏ వ్యవహారాలపై తెలంగాణ ప్రభుత్వం ఆదేశాల మేరకు విజిలెన్స్ విచారణ చేపట్టింది. అది ఇచ్చిన నివేదిక ప్రకారం ఇటీవల సీఐడీ కేసు కూడా పెట్టింది. ఈ కేసులోనే తాజాగా అరెస్టులు చేసింది.ఐపీఎల్ 18వ సీజన్ సమయంలో.. ఎస్ఆర్హెచ్ తమకు మ్యాచ్ టికెట్లు ఇవ్వలేదని ఉప్పల్ స్టేడియంలోని కార్పొరేట్ బాక్స్‌కు హెచ్‌సీఏ అధికారులు తాళాలు వేసిన సంగతి తెలిసిందే. దీంతో ఎస్ఆర్హెచ్ యాజమాన్యం తీవ్ర ఆగ్రహానికి గురైంది. అసంతృప్తితో.. తాము హైదరాబాద్‌ను వీడి వెళ్లిపోతామని కూడా ప్రకటించింది. ఇదే సమయంలో జగన్మోహనరావుపైనా తీవ్ర ఆరోపణలు చేసింది.హెచ్‌సీఏ-ఎస్ఆర్హెచ్ రగడతో తెలంగాణ ప్రభుత్వం విజిలెన్స్ విచారణ జరిపించింది. ఆ ప్రకారం.. ఎస్ఆర్హెచ్‌పై హెచ్‌సీఏ అధ్యక్షుడి హోదాలో జగన్మోహన్‌రావు ఒత్తిడి తెచ్చారని విజిలెన్స్ తేల్చింది.

## నేతల కష్టం: అక్కడ వైసీపీకి నేతల కరువు



గుంటూరు:వైసీపీ అధినేత జగన్‌కు కష్టాలపై కష్టాలు ఎదురవుతున్నాయి. ఒకవైపు నేతల నోటి దురుసు వ్యాఖ్యలు కారణంగా పార్టీ సంస్థాగతంగా దెబ్బతింటుంది. సానుభూతి కూడా కరువవుతుంది. నిజానికి వైసీపీని సమర్థించేందుకు నాయకులు బయటికి వచ్చినా రాకపోయినా ఒక వర్గం సోషల్ మీడియా మాత్రం జగన్ కోసం పనిచేస్తుంది. మరి జగనన్న వాళ్ళకి ఏమిస్తున్నారు? ఏమి ఇవ్వట్లేదు? అనేది పక్కన పెడితే అంకితభావంతో పనిచేస్తున్న సోషల్ మీడియా కూడా తాజాగా ఎదురవుతున్న సమస్యల కారణంగా జగన్‌కు అనుకూలంగా పనిచేయలేని పరిస్థితి ఏర్పడుతుంది.ఇక నియోజకవర్గాల స్థాయిలో ఇటీవల కొంతమంది ఇన్చార్జిలకు బాధ్యతలు అప్పగించారు. వారు కూడా అసలు నియోజకవర్గాల మొహం చూడని పరిస్థితి నెలకొంది. మరి అంతర్గతంగా వారికి ఉన్న అసంతృప్తి లేదా పార్టీపై ఉన్న అసంతృప్తి అని అనుకోవాలో కరువయ్యారు.

# రోడ్డు వెడల్పు వద్దే వద్దు...బైపాస్ రోడ్డే ముద్దు

■ ఫోర్ వే లైన్ సర్వే పనులను అడ్డుకున్న గ్రామస్తులు

■ సుందరగిరిలో గ్రామస్తుల రాస్తారోకో... పెద్ద ఎత్తున నిలిచిపోయిన వాహనాలు



చిగురుమామిడి,జూలై 9 (తెలంగాణ పత్రిక):గ్రామంలో నుండి నాలుగు వరుసల రహదారి నిర్మాణం చేపట్టవద్దని,బైపాస్ మీదుగా ఫోర్ వే లైన్ నిర్మాణం చేపట్టాలని డిమాండ్ చేస్తూ కరీంనగర్ జిల్లా చిగురుమామిడి మండలం సుందరగిరిలో కరీంనగర్ టు హుస్నాబాద్ ప్రధాన రహదారిపై బుధవారం గ్రామస్తులు రాస్తారోకో చేపట్టారు.కొత్తపల్లి నుండి హుస్నాబాద్ వరకు నిర్మిస్తున్న నాలుగు లైన్ల రహదారిని గ్రామంలో నుండి వెయ్య వద్దని పెద్ద ఎత్తున ఆందోళన వ్యక్తం చేశారు.గ్రామస్తులకు ఎలాంటి సమాచారం ఇవ్వకుండా ఇండ్ల వద్దకు వచ్చి సర్వే చేయడం, మార్కింగ్ ఇవ్వడంతో ప్రజలు భయాందోళన గురయ్యారన్నారు.రోడ్డు వెడల్పు వద్దే వద్దు,బైపాస్ రోడ్డే ముద్దు అంటూ నినాదాలు చేశారు.రోడ్డు సెంటర్ నుండి 50ఫీట్లు తీయడంతో చాలామంది పెద్ద ఎత్తున నష్టపోతారని,నాలుగు లైన్ల రహదారి వేస్తే నిర్మాణంలో తమ ఇండ్లు కోల్పోతమని ఆవేదన వ్యక్తం చేశారు.కాయ కష్టం చేసి భూములు అమ్ముకొని లక్షలాది రూపాయలు వెచ్చించి ఇళ్ల స్థలాలు కొనుక్కొని నిర్మించుకున్నామని కన్నీరు మున్నీరయ్యారు.గ్రామ శివారు నుండి బైపాస్ రోడ్డుతో నాలుగు లైన్ల రహదారి వెయ్యాలని అధికారులను, రాష్ట్ర మంత్రిని పలువురు కోరారు.పోలీసులు వచ్చి నచ్చచెప్పిన వినకుండా గ్రామస్తులు నిరసన కొనసాగించడంతో గంటన్నర సేపు వాహనాల రాక పోకలకు తీవ్ర అంతతరాయం కలగడంతో ప్రయాణికులు తీవ్ర ఇబ్బందులు పడ్డారు.తహసిల్దార్,ఆర్డీవో వచ్చి హామీ ఇస్తేనే ఆందోళన విరమిస్తామంటూ రోడ్డుపై నినాదాలు చేస్తూ బైఠాయించారు.సమాచారం తెలుసుకున్న హుస్నాబాద్ వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ కంది తిరుపతిరెడ్డి,తహసిల్దార్ ముద్దసాని రమేష్,ఎస్సై సాయి కృష్ణ,మాజీసర్పంచ్ శ్రీమూర్తి రమేష్ వచ్చి నచ్చ చెప్పడంతో గ్రామస్తులు ఆందోళన విరమించారు.ఈ కార్యక్రమంలో సింగిల్ విండో చైర్మన్ జంగా వెంకటరమణారెడ్డి,బాకం సంపత్,రామోజు కృష్ణమాచారి,తాళ్లపల్లి సంపత్ గౌడ్,బొగ్గుల సంతోష్,కంది శ్రీనివాస్,తాళ్లపల్లి చిన్న చంద్రయ్య,పైడిపల్లి అంజయ్య,కక్కెర్ల వెంకటేష్,మొలుగురి రమేష్,ఎనగందుల రాజు,బొల్లబత్తిని రవీందర్, గందె వెంకటేష్,బుర్ర రాజయ్య, కక్కెర్ల అశోక్, వంతడుపుల బాలయ్య, శ్రీమూర్తి వెంకట ముత్యం,కక్కర్ల రాజయ్య,కందుకూరి శ్రీనివాస్, కక్కెర్ల బాలయ్య,కక్కర్ల శ్రీనివాస్ గౌడ్,తదితరులు పాల్గొన్నారు. సుందరగిరి గ్రామంలో నుండి ఫోర్ వే లైన్ వేస్తే పెద్ద ఎత్తున ఆందోళనలను చేస్తామని పలువురు గ్రామస్తులు హెచ్చరించారు.

# భారతీయ సంస్కృతిలో గొప్ప రోజు గురు పూర్ణిమ

■ లెక్చరర్ ఉమాశేషారావు వైద్య








కామారెడ్డి, జూలై 9,(తెలంగాణ పత్రిక జిల్లా ప్రతినిధి) :గురుపూర్ణిమ.గురువులు లోకానికి వెలుగులుగురువు ఎలా ఉండాలి?ఉత్తమ గురువు అని ఎవరిని పిలుస్తారుగురువుగొప్పతనంమహాభారతం అరణ్యపర్వం లోని యక్ష ప్రశ్నల ఇతి వృత్తం లోని అంశం యక్షుడు మనిషి ఎలా అవుతాడుఅనిధర్మరాజు నుప్రశ్నిస్తాడు.అప్పుడుధర్మరాజు అధ్యాయనం వల్ల గురువు ద్వారా అనిబదులిస్తాడు.గురు వుకున్న శక్తి అంతటి గొప్పది. అధర్వణ వేద సంప్రదాయం ప్రకారం చదువు ప్రారంభించే ముందు శిష్యులు మొదటగా ఇష్టదేవత ప్రార్థన చేస్తాడు. ఆ తర్వాత స్వస్తినో బృహస్పతి అని గురువును స్మరిస్తాడు. గురువు ఎలా ఉండాలంటేఒక గురువు ఎలా ఉండాలోభారతీ య సనాతన ధర్మం స్పష్టంగా సూచించింది గురువుకు ఉండ వలసిన లక్షణాలు గురువు గొప్పతనం గురించి స్కంద పురాణంలో వివరించారు ఈ పురాణంలోని ఉమామహేశ్వర సంవాదం గురుగీతగా ప్రసిద్ధి పొందింది. ఇందులో గురువు అని ఎవరిని పిలవాలి ఆయన అవసరమేమిటి. శిష్యుడు ఎలా ఉండాలి తదితర ఎన్నో విషయాల్ని పరమేశ్వరుడు పార్వతి దేవికి స్వయంగా వివరిస్తాడు.గురువు శాంతంగా ఉండాలి మంచి వేషం డ్రెస్సింగ్ ధరించాలి. సదాచారం ప్రవర్తన పాటించాలి మంచి బుద్ధి మంత్ర తంత్రాల పాఠ్యాంశా లుగా చెప్పుకోవచ్చు. పై చక్క ని అభినవేశం ఉండాలి నిగ్రహ అనుగ్రహ సామర్థ్యాలు కలిగి ఉండాలి. ఈ ఈ లక్షణాలన్నీ గురువుకు ఉండాల నిపరమేశ్వరుడుచెప్తాడు.ప్రస్తుతసమాజానికి కావాల్సిన గురువు ఇలాం టి వాడే చాణక్యుడు చేతిలో రూపొదిద్దుకున్న శిల్పం చంద్రగుప్త మౌర్యుడు సమర్థ రామదాసు తయారు చేసిన వీర ఖడ్గం శివాజీ, రామకృష్ణ పరమహంస సంధించినఆధ్యా త్మిక శిఖరం వివేకానందుడు. భారతీయ గురు శిష్య శక్తికి వీళు ఉదాహరణలుమాత్రమే. ఆది దేవుడితో మొదలైన గురు పరంపర్య వేద వ్యాసుడితో సుసంపన్నమైంది. భారతీయ సంస్కృతిలో నేటికీ అదికొనసా గుతూనే ఉంది సనాతన ధర్మా న్ని పరంపరంగా పరిరక్షిస్తున్న ఆగురుదేవులనుస్మరించుకుంటూ నేటి పిల్లలను పావన, నవజీవన బృందావన నిర్మాత ఉగారాబో వుతరం దూతలుగా తీర్చిదిద్దడా నికిఘనమై నఅడుగులువే యాలనికోరుకుం టూ గురువులందరికీ వందనం అభినందనం.గురువులందరికి గురుపూర్ణమి సందర్భంగా పాదాభివందనం.ఆధ్యాత్మిక జీవన పరంపర లో భాగంగా ముక్తి ఉపాదేశం ఇచ్చిన గురువులు,యోగులు, రాఘ వేంద్రస్వామి ,గణసచ్చిదానంద సరస్వతిపూజించడం,గుళ్ళల్లో ప్రత్యేక పూజలు కూడా నిర్వహిస్తారు.

# విధుల బహిష్కరించి పవర్ హౌస్ లో నిరసన



నిజామాబాద్ జిల్లా ప్రతినిధి ( తెలంగాణ పత్రిక ) జూలై 09 : కేంద్ర ప్రభుత్వం తీసుకుంటున్న విద్యుత్ రంగ ప్రైవేటీకరణ, ఫ్రాంచైజ్ విధానాలకు వ్యతిరేకంగా విద్యుత్ ఉద్యోగ సంఘాల పిలుపు మేరకు బుధవారం టి.జి.ఎన్.పి.డీసీఎల్ నిజామాబాద్ సర్కిల్ కార్యాలయం ప్రాంగణంలో విద్యుత్ ఉద్యోగులు గా పాల్గొన్న పనిముట్టు, నిరసన కార్యక్రమం నిర్వహించారు.ఈ సందర్భంగా ఉద్యోగులు ప్రభుత్వ విధానాలను తీవ్రంగా ఖండించారు. జేఏసీ రాష్ట్ర కార్యచరణ కార్యదర్శి ఎం.శ్రీనివాస్ మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం ప్రతిపాదించిన విద్యుత్ (సవరణ) బిల్లును వెంటనే ఉపసంహరించుకోవాలని డిమాండ్ చేశారు. నిజామాబాద్ జిల్లా జేఏసీ చైర్మన్ రఘునందన్ మాట్లాడుతూ ప్రైవేటీకరణ అమలవుతే ప్రజలకు భారమైన టారిఫ్లు, వ్యవసాయదారులకు సబ్సిడీ తగ్గింపు,ఉద్యోగ భద్రతపై ముప్పు, సామాన్యులపై భారం తప్పదని హెచ్చరించారు. జేఏసీ కో చైర్మన్ పి.గంగాధర్ మాట్లాడుతూ "ఇంకలాబ్ జిందాబాద్", "విద్యుత్ రంగాన్ని ప్రైవేట్ చేయొద్దు", జేఏసీ కన్వీనర్ ఆర్ బాలేష్ కుమార్ మాట్లాడుతూ "ఫాంచేజీ విధానాలను వెంటనే ఆపాలి" నిరసన వ్యక్తం చేశారు.క్రాస్ సబ్సిడీ ఉండదని ఈ నిరసనలో ప్రతి ఒక్కరు కూడా పాల్గొవాలని పిలుపునిచ్చారు.జేఏసీ కో కన్వీనర్ తోట రాజశేఖర్ మాట్లాడుతూ జాతీయ విద్యుత్ జేఏసీ ఎప్పుడు కాల్ ఇచ్చిన గాని మనమంతా సిద్ధంగా ఉండాలని పిలుపునిచ్చారు.విద్యుత్ రంగం ప్రజల హక్కుగా ఉండాలని, లాభాల కోసం ప్రైవేటీకరణ చేయడం సమంజసం కాదని స్పష్టం చేశారు.ప్రజా రంగ విద్యుత్ సంస్థలను బలోపేతం చేయాల్సిన అవసరం ఉందని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో జేఏసీ చైర్మన్ రఘునందన్,కోచ్ చైర్మన్ పి.గంగాధర్, కన్వీనర్ బాలేష్ కుమార్, కో కన్వీనర్ తోట రాజశేఖర్,నాయకులు కాశీనాథ్, ఆర్.చంద్రశేఖర్, నాంపల్లి వేణుగోపాల్, రాజేందర్ రెడ్డి, చెన్నయ్య, అశోక్,ప్రసాద్ రెడ్డి, రాజేందర్ గౌడ్,పిఓ.పోశెట్టి, ఉమాం ాణి,సునీత, సుహాసిని,లింగం మూర్తి, జి.శ్రీనివాస్,రామకృష్ణ, సతీష్ పాల్గొన్నారు.

# ఢిల్లీ నుంచి నరుక్కొస్తున్న రాజాసింగ్



ఢిల్లీ :గోషామహల్ ఎమ్మెల్యే టి. రాజాసింగ్ బీజేపీకి రాజీనామా చేసి ఢిల్లీ కేంద్రంగా రాజకీయ చర్యలు చేపట్టడం ప్రస్తుతం రాజకీయ వర్గాల్లో హాట్ టాపిక్‌గా మారింది. ఇప్పటికే రాష్ట్ర బీజేపీ నేతలపై తీవ్ర అసంతృప్తితో ఉన్న ఆయన, పార్టీకి రాజీనామా చేసిన విషయం తెలిసిందే. తన రాజీనామా లేఖను మాజీ రాష్ట్ర అధ్యక్షుడు కిషన్ రెడ్డికి అప్పగించారు.– రాజీనామా వెనుక కారణాలురాజాసింగ్ ఇటీవల పార్టీ రాష్ట్ర నాయకత్వంపై తీవ్ర అసహనం వ్యక్తం చేశారు. తనను రాష్ట్ర అధ్యక్ష పదవికి పోటీ చేయకుండా అడ్డుకున్నారని ఆయన ఆరోపించారు. తాను బీజేపీకి తగినంత సేవలు అందించినా, తమను పక్కనపెట్టి మిగతా నేతలకే ప్రాధాన్యత ఇస్తున్నారని గట్టి ఆరోపణలు చేశారు. ముఖ్యంగా కొత్త అధ్యక్షుడి నియామక ప్రక్రియ పట్ల ఆయన అసంతృప్తి వ్యక్తం చేశారు.–ఢిల్లీ పర్యటనకు ప్రాధాన్యతరాజీనామా చేసిన అనంతరం ఢిల్లీకి వెళ్లిన రాజాసింగ్, బీజేపీ కేంద్ర నాయకత్వాన్ని కలిసినట్లు సమాచారం. అక్కడ తెలంగాణలో పార్టీ పరిస్థితి, రాష్ట్ర నేతల వ్యవహారం గురించి కేంద్ర నేతల దృష్టికి తీసుకెళ్లినట్లు తెలుస్తోంది. "నాకు కేంద్ర నాయకత్వంతో ఎలాంటి విభేదాలు లేవు, కానీ రాష్ట్ర స్థాయి నాయకుల తీరు అసహనానికి దారితీసింది" అని ఆయన చెప్పినట్టు తెలుస్తోంది. కేంద్రం ఎలాంటి నిర్ణయం తీసుకున్నా తాను అంగీకరించేందుకు సిద్ధంగా ఉన్నట్టు తెలిపారు.– ఎమ్మెల్యే పదవిపై అనర్హత పిటిషన్..?ఇదిలా ఉండగా, బీజేపీ రాష్ట్ర నాయకత్వం రాజాసింగ్ ఎమ్మెల్యే పదవిపై అనర్హత వేటు వేయాలనే యోచనలో ఉంది. ఇందుకోసం స్పీకర్ కు లేఖ రాసేందుకు సిద్ధమవుతోంది. పార్టీకి రాజీనామా చేసినందున ఆయన ఎమ్మెల్యే పదవిని కూడా వీడాలని బీజేపీ వర్గాలు అభిప్రాయ పడుతున్నాయి.– రాంచందర్ రావుకు సూచనలు తాజాగా రాష్ట్ర బీజేపీ అధ్యక్షుడు రాంచందర్ రావుకు రాజాసింగ్ కీలక సూచనలు చేశారు. "మీరు డమ్మీ అధ్యక్షుడి అనే ట్యాగ్‌ను తొలగించుకోవాలంటే ఇప్పుడే అవకాశం. ఓవైసీ కుటుంబానికి చెందిన ఫాతిమా కాలేజ్ పై లీగల్ టీమ్ ఏర్పాటు చేయండి" అంటూ పరోక్షంగా బలమైన మార్గదర్శకత ఇచ్చారు.రాజాసింగ్ ఢిల్లీలో మకాం వేసి, రాజకీయంగా కీలక నేతలతో చర్చలు జరపడం, ఒకవైపు పార్టీ రాజీనామా, మరోవైపు ఎమ్మెల్యే పదవి భవితవ్యం అనే సంక్లిష్ట పరిస్థితులు తెలంగాణ బీజేపీని అయోమయంలోకి నెట్టాయి. ఇకపై రాజాసింగ్ పాత్ర పార్టీ రాజకీయాల్లో కొనసాగుతుందా? లేక కొత్త పార్టీ వైపు అడుగులు వేస్తారా? అన్నది రాజకీయ పరిశీలకుల్లో ఆసక్తికరంగా మారింది. ఒక విషయం మాత్రం స్పష్టం బీజేపీలో వర్గ పోరు ఇంకా ముదురుతోంది.